అయ్యా! మీరోగ లక్షణాలన్నిటిన్నీ
పరీక్షించిన మీదట నేనొక
నిర్ణయానికి వొచ్చాను...



..ఇంకా ఒక ఖాళీ ఇనపపెట్టెను ఎత్తుకు పోయారు.


ఎవడ్రా అది!
నా పెళ్ళాన్ని
ఏడిపించింది...
ఆఁయ్!!
చంద్ర

ఈ సంచికలో...

ఫిబ్రవరి 1972

కథలు

6. నూతనసం॥ శుభా కాంతులు!—ఏ.వీ. మోహన్రావ్
32. లాంగ్ పెండింగ్ కేస్!—వి. యస్. చెన్నూరి.
60. నరమాంస భక్షకులు—శ్రీభగవాన్.
88. గూఢచారి నెం. 088—కె. శివరామ్.
32. కారులో కైలాసం (నవలిక)—శ్రీయుగంధర్.
184. స్మగ్లింగ్ కింగ్—సత్యమూర్తి.
1?7. మాయమైన డబ్బు—శ్రీయుగంధర్.
238. రక్తం చిమ్మిన రాత్రి (సీరియల్)—[illegible]నాధ్

శీర్షికలు

4. చంద్ర కార్టూన్లు.
11. అపరాధ పరిశోధన పోటీ-48.
20. పాఠకుల ప్రశ్నలు?
27. గోపి కార్టూన్.
29. రీడర్స్ క్లబ్.
49. నేరాలు - పరిశోధనలు.
75. వింతలు—విపరీతాలు.
80. అంతర్జాతీయ గూఢచారులు.
87. మీరే న్యాయ నిర్ణేత లైతే?
118. హమేషా-హంగామా.
169. నమ్మలేని నగ్నసత్యాలు.
197. పాఠకుల పరిశోధన పోటీ-25.
208. రచయితతో ఖాఖాఖానీ.
214. క్రైమ్‌లో తమాషాలు!
221. ముఖచిత్ర వ్యాఖ్యల పోటీ.
235. మీకు తెలుసా?
253. లేఖలు

ఇంకా మరెన్నెన్నో ఆకర్షణలు !!!

నూతన సంవత్సర
శుభాకాంక్షలు

జనవరి ఒకటో తేది!

శాంత కుమారి కారు దిగి టెన్నిస్ రాకెట్ ఊపుకుంటూ పోర్టికో దాటి వరండా మెట్లెక్కింది. ఉన్నట్టుండి స్థాణువులా పై మెట్టు పైన నిలబడి, ఎడం చేత్తో పొట్టను ఘట్టిగా అదిమి పెట్టుకుని 'బోళుక్కున' క్లబ్‌లో తాగినకోకో కోలా, మధ్యాహ్నం తిన్న అన్నం, కక్కుకుంది.

వెంటనే కళ్ళు తిరిగి ఆ కక్కులోనే కూలబడి పోయింది.

ధబీలున క్రిందేదో పడ్డట్టు పెద్ద శబ్దం కాగానే హాల్లో కూర్చుని విజయచిత్ర బొమ్మలు చూస్తున్న కనకవల్లి కంగారుగా పరుగెత్తు కొచ్చింది.

ఎదురుగా నేల మీద వెల్లకింతలా పడి, కాళ్ళు, చేతులు కొట్టు కుంటూ, నోట చొంగ కారుస్తున్న శాంత కుమారిని చూడగానే మాటా పలుకు లేకుండా ప్రాన్పడి నిలుచుండి పోయింది.

శాంత కుమారి చేతులు కొట్టు కోవడం ఆగి పోయింది. కాళ్ళు చలన రహిత మైనాయి. కళ్ళు తెల్ల గ్రుడ్లు పడ్డాయి. ఆమె ప్రాణం పోయిందని తెలుసు కొనేందుకు కాట్టే కాలం పట్ట లేదు.

కనకవల్లి లోనికి పరుగెత్తికొని పోయి, ఫామిలీ డాక్టరు ఆనందరావుకూ, భర్తయిన రామనాధానికీ, తమ్ముడు సురేష్‌కు చక చక మని ఫోన్ చేసి, జరిగింది క్లుప్తంగా చెప్పి వెంటనే రమ్మంది.

వెలుపలి కొచ్చి శాంతకుమారి ప్రక్కగా నిలబడి చూచింది.

మరో వారం రోజుల్లో శాంతకు ఇరవై ఒకటో సంవత్సరం నిండుతుంది. సన్నటి ఎర్రటి శరీరం. ఎత్తైన

వక్షోజాలు. కోల్‌ మోహాల్లో కాంతి వంతమైన విశాలమైన నేత్రాలు. వెడల్పాటి నుదురు. బాబ్‌ చేసిన నొక్కుల జుట్టు. అందంగా కట్టుకున్న గులాబీ రంగు చీర, అదే రంగు జాకెట్‌. మెళ్ళో గులాబీ రంగు పూసల దండ. ఆమెను అప్సరసలా తీర్చి దిద్దాయి.

పోర్టికోలో ఆగిన కార్లోంచి డాక్టర్‌ ఆనందరావు క్రిందకు దిగాడు. గబ గబ పరుగెత్తుకొచ్చి వరండా మెట్ల పైన పడున్న శాంతకుమారిని పరీక్షించి చూశాడు.

"లాభం లేదు! ప్రాణం పోయింది. విషం తిన్నట్టుంది. పది నిమిషాల ముందు కబురు అందించినా ఆమెను బహుశా బ్రతికించి వుండే వాణ్ణి" అన్నాడు కనకవల్లి కేసి చూస్తూ.

"అంత టైమెక్కడుంది డాక్టర్‌. రావడం. పడటం, నేను చూడటం, మీకు ఫోన్‌ చేసి వచ్చేసరికి ప్రాణం పోవడం అన్నీ క్షణాల పైన జరిగాయి." అంది కనకవల్లి.

"పోలీసులకు ఫోన్‌ చేశారా ?"

"లేదు! మా వారికి, తమ్ముడికి ఫోన్‌ చేశాను. ఈ పాటికి వస్తుంటారు. వాళ్ళొచ్చాక వాళ్ళ చేత చేయిద్దామనుకున్నాను."

"అలా వీల్లేద! నేను ఫోన్‌ చేస్తానుండండి?!!" అంటూ ఆమెను తప్పించుకొని లోనికి పోయి, ఫోన్‌ చేయసాగాడు.

అంతలో మరో కారొచ్చి ఆగింది. అందులో నుండి రామనాథం దిగొచ్చాడు. పరిస్థితి గమనించి గుండెలు బాదుకుంటూ "ఏమయింది? ఎలా జరిగిందీ దారుణం??" అడిగాడు భార్యను.

కనకవల్లి తడబడకుండా క్లుప్తంగా విషయం

చెప్పింది. లోపలి నుండి డాక్టరొచ్చాడు. ఇద్దరూ రెండు నిముషాలు మాట్లాడుకున్నారు.

సైరన్ ప్రమోగించుకుంటూ పోలీస్ వాన్ వచ్చి ఆగింది. ఇన్స్పెక్టర్ మూర్తి, ముందుగా శవం దగ్గర కొచ్చాడు. పోలీస్ డాక్టర్, ఫొటోగ్రాఫర్, మిగిలిన పటాలం వెనకగా నిలుచున్నారు.

మూర్తి శవాన్ని నిశితంగా పరిశీలించి చూసి, వెనక్కి జరిగి, డాక్టర్‌ను మీ పని కానిమ్మనట్లు సైగ చేశాడు. డాక్టర్ శవం పైకి వొంగి, ప్రాథమిక పరీక్ష ప్రారంభించాడు. "మిస్టర్ మూర్తి! పోస్ట్‌మార్టం చేస్తే గానీ లాభం లేదు!" అన్నాడు. ఆ తర్వాత ఫొటోలు తీసి శవాన్ని మార్చురీకి తరలించారు.

* * *

"శాంతకుమారి మా కడుపున పుట్టిన బిడ్డ కాదు. పది హేను సంవత్సరాల క్రితం, మా మిత్రుడొకాయన, పసి కందును పెంచలేక మాకు ఒప్పగించాడు. ఆయనకున్న ఆస్తి మొత్తం ఐదులక్షలు చేస్తుంది. ఆ డబ్బంతా బాంకులో వేసి, అమ్మాయికి 21వ సంవత్సరం నిండాక, ఆమె అనుభవించేందుకు వీలుగా, బాంకు వాళ్ళకు రాసిచ్చాడు. అందాకా దానిపైన వచ్చే వడ్డీతో మమ్మల్ని ఆ పిల్లను పోషించమన్నాడు. శాంతకు మరో వారం రోజుల్లో 21 వ సంవత్సరం నిండుతుంది. ఇంతలోనే ఈ ఆపద ముంచుకొచ్చింది." కన్నీళ్ళు తుడుచుకుంటూ చెప్పింది మూర్తికి కనకవల్లి.

"ఆయన ఇప్పు డెక్కడున్నాడు?" అడిగాడు మూర్తి.

"తెలీదు!" రామనాథం, కనకవల్లి ఒకేమారు సమాధానం చెప్పారు.

"ఆయన పేరు తెలుసా?"

"ఆఁ! మన్మథ రావు!"

"ఆయన ఫోటో ఒక టుంటే ఇవ్వండి!"

" లేదండీ! మేమప్పుడు అడిగాము కూడా! ఆయనే ఇవ్వ నిరాకరించాడు."

"ఈ శాంతకుమారి ఇలా అర్ధంతరంగా చనిపోతే బాంకులో వున్న ఆ డబ్బు ఏమవుతుంది?" అడిగాడు మూర్తి.

"తెలీదండి ! ఆమె చనిపోతుందన్న అనుమానం మాకు తేనే లేదు" అంది కనకవల్లి.

"మీ కేమయినా తెలుసా?" అడిగాడు రామనాథాన్ని మూర్తి.

"నాకు తెలీదండీ!" అన్నాడు రామనాథం.

"శాంతకుమారి ఈ మధ్య దేన్ని గురించయినా భయ పడుతున్నట్లు లేదా కంగారు చెందినట్లు మీకు తోచిందా ?" అడిగాడు మూర్తి భార్యాభర్తల నిద్దరినీ, వుద్దేశించి.

"లేదండీ! ఆ అమ్మాయి చాల ఉషారుగా వుంది." అన్నారిద్దరూ.

"శాంతకుమారి ఎక్కడకు వెళ్ళిందో తెలుసా?"

"తెలుసు. అవిడ మంజీరా ఆయిల్ ఇండస్ట్రీస్ మేనేజింగ్ డైరక్టరు మనోహర రావు గారికి సెక్రెటరీగా పని చేస్తోంది. ఆఫీసయ్యాక అక్కడకు దగ్గర్లో వున్న క్లబ్‌లో టెన్నిస్ ఆడుకొని, కంపెనీ కార్లో యింటికొస్తూంటుంది. ఇవాళ కూడ అలాగే వచ్చింది." అంది కనకవల్లి.

"ఈ ఇంట్లో మీరు గాక యింకెవ రున్నారు?"

"మా ఆవిడ తమ్ముడున్నాడు. ఉద్యోగం కోసం

అపరాధ పరిశోధన పోటీ-43

ఈ క్రింద కొన్ని ప్రశ్నలు, వాటి ప్రక్కనే జవాబులు కూడా ఉన్నవి. మీరు సరియైనదని వూహించిన జవాబును, నెంబరు వారీగా ఒక తెల్ల కాగితంపై వ్రాసి, దానితో 50 పైసల విలువగల పోస్టలు స్టాంపులు జతపరిచి పంపండి. ఆల్ కరెక్టుగా పంపినవారికి ఒక సంవత్సరము పాటు "అపరాధ పరిశోధన" మాస పత్రికగాని, లేదా, ఆ విలువకు సరిపడే డిటెక్టివ్ నవలలు గాని, ఏవి కోరుకుంటే అవి ఉచితంగా పంపగలము.

ఒక్కొక్కరు మూడుకూపన్లకు మించి పంపరాదు. ప్రతి కూపనుకి 50 పైసల స్టాంపులు జతపరచాలి. ప్రతి కూపను వెనకా మీ పూర్తి చిరునామా స్పష్టంగా వ్రాయాలి. కూపను లన్నీ ఒకే కవరులో పంపవచ్చు.

మీ కూపనులు 29-2-72 తేదీ లోగా మాకు చేరేటట్లు పంపండి. తుది నిర్ణయం సంపాదకులదే. ఫలితాలు ఏప్రెల్ '72 నెల సంచికలో ప్రకటిస్తాము.

1. 'హైదరాబాదు' అనే పట్టణం మన పొరుగు దేశంలో కూడా వుంది-? (పశ్చిమ పాకిస్తాన్‌లో, బంగ్లాదేశ్‌లో.)

2. మన తెలుగు 'క్రైమ్' చిత్రాల్లో ఇవి ఎక్కువగాఉంటున్నాయి-?(అర్ధనగ్ననృత్యాలు,ముష్టియుద్ధాలు)

3. నేటి యీ సినీ రచయిత- ఒకప్పుడు ప్రముఖ డిటెక్టివ్ కథారచయిత-?(ఆరుద్ర,ఎన్.ఆర్.నంది.)

4. ఇది కరిస్తే 'బ్రతకటం కల్ల' అంటారు-?(ఎర్ర తేలు, కోడె త్రాచు.)

5. దేశంలో ఇప్పుడు వున్నది-?(అత్యయిక పరిస్థితి, ఎన్నికల హడావుడి.)

ప్రయత్నం చేస్తున్నాడు. పేరు సురేష్ కుమార్. ఒక పని పిల్ల కూడా వుంది. దానికి వెనుకా ముందూ ఎవ్వరూ లేరు. అందు వల్ల మాతోనే వుంటుంది" అన్నాడు రామనాథం.

కనకవల్లిని వెంట బెట్టుకొని ఇల్లంతా కలియ తిరిగాడు మూర్తి. కనకవల్లి బెడ్ రూం తలుపులు తాళం వేసి వున్నాయి. ఆమే తలుపులు తెరచింది. సెంటు వాసన గుభాళించుకొని వచ్చింది. అందమైన రోజ్ వుడ్ డబుల్ కాట్ పైన లేతనీలం రంగు పట్టు కవరుతో వున్న ఫోమ్ బెడ్, తలవేపు ఎత్తైన రెండు దిండ్లు, కాళ్ళవేపు అంత ఎత్తు కాని గుండ్రటి దిండొకటి వున్నాయి. గోడలకు రెండు వేపుల అద్దాలు బిగించి వున్నాయి. మూర్తి లో లోపలే నవ్వుకున్నాడు. వెలుపలి కొచ్చి శాంత కుమారి గదికేసి దారి తీయించాడు కనకవల్లి చేత. ఆమెను వెలుపలే వుంచి తను మాత్రం లోనికి వెళ్ళి, అల్మారాలు, సూట్ కేసులు, డ్రెస్సింగ్ టేబుల్, అన్నీ గాలించాడు. అనుమానాస్పదమైన వస్తువేదీ అతని కక్కడ కనుపించ లేదు వెలుపలి కొచ్చాడు.

"ఆ అమ్మాయిని మేమే విషం పెట్టి చంపామని మీరనుకుంటున్నారా?" అడిగింది కనకవల్లి.

"అలాగని నేనన లేదు. ఇది పోలీసు తతంగం. మామూలుగా ఎక్కడ హత్య జరిగినా, మేము చేయ వలసిన ప్రాథమిక పరిశోధనలోని భాగమిది. అయినా ఆప్యాయంగా మీ బిడ్డలా పెంచి పెద్ద చేసిన వారు. అలా చంపుతారని ఎలా అనుకుంటాము." అన్నాడు మూర్తి.

" నవమాసాలు మోసి కనలేదు తప్ప, కడుపులో పెట్టుకుని కంటి పాపలా కాపాడు కొస్తూ పెంచాను.

ఇంత దారుణంగా శాంత చనిపోతుందని నేనెన్నడూ అనుకోలేదు." అంది కనకవల్లి.

"ఆమె విష ప్రయోగం వల్లే చనిపోయింది. అది ఎవరు ప్రయోగించిందీ నేను పరిశోధిస్తాను. అతన్ని లేదా ఆమెను పట్టుకొనే దాకా నిద్రపోను," అంటూ చక చకమని మెట్లు దిగి క్రింది కొచ్చి, పోర్టికోలో వున్న వాన్ ఎక్కి వెళ్ళాడు.

*　　　　*　　　　*

పోలీస్ వాన్ మనోహరరావు బంగాళా ముందు ఆగింది. మూర్తి దిగి, వరండా మెట్లెక్కి కాలింగ్ బెల్ నొక్కాడు. రెండు నిముషాలు నిరీక్షించాడు. తలుపులు తెరుచుకున్నాయి. ఒక ముసలి నౌఖరు ప్రత్యక్షమై మూర్తిని లోనికి ఆహ్వానించాడు.

"మనోహర రావు గారున్నారా?" అడిగాడు హాల్లోకి రాగానే.

"పైనున్నారు. మీరు కూర్చోండి! వెళ్ళి చెప్తాను!" అన్నాడు నౌఖరు. మూర్తి సోఫాలో జేరబడ్డాడు. నౌఖరు మేడ మెట్లెక్కి పైకి వెళ్ళాడు.

ఐదు నిముషాలు గడిచాయి. మనోహరరావు గారు మెట్లు దిగి క్రింది కొచ్చారు. ఆయన్ను చూసి మూర్తి లేచి కరచాలనం చేసి కూర్చున్నాడు.

"ఏమిటి చాలా దూరం వచ్చారు?" అడిగాడు మనోహరరావు.

"మీ దగ్గర సెక్రెటరీగా పని చేస్తున్న శాంత కుమారి, ఇంతకు ముందే విష ప్రయోగం వల్ల మరణించింది ఆ కేసు నేను పరిశోధిస్తున్నాను. నాకు కొన్ని వివరాలు కావాలి. చెప్తారా?" అడిగాడు మూర్తి సూటిగా

"శాంతకుమారి ...మరణించిందా?" అడిగాడు ఆత్రుతగా ముందుకు వంగి మనోహర రావు.

"అవును. శవాన్ని పోస్ట్‌మార్టం చేసేందుకు మార్చురీకి తరలించి నేనిలా వచ్చాను."

మనోహర రావు నిలువెల్లా వణికి పోయాడు. కళ్ళు మూసుకొని వంగి తల నొక్కుకున్నాడు. ఆపుకున్నా ఆగని దుఃఖం వెల్లువికి వచ్చింది. పసి పిల్లవాడి కన్నా అన్యాయంగా గ్రుక్క పెట్టి ఏడవ సాగాడు.

ఆయన అంత బాధ పడతాడని ఊహించని మూర్తి ఆశ్చర్య పోవడం మినహా మరేం చెయ్యలేక మౌనంగా కూర్చున్నాడు. పదినిముషాలు గడిచాక, మనోహర రావు గార్కి ధైర్యం చెప్పి "ఆమెపై మీకు చాలా అభిమాన మున్నట్లుంది. సాయంత్రం మీ ఆఫీసు వెనుక నున్న టెన్నిస్ కోర్టులో ఆడుకొని, యింటికి వచ్చిందట. రాగానే మెట్లు పైన కుప్పగా కూలిపోయిందని చెప్పింది కనకవల్లి. ఆఫీసు నుండి ఇంటికి మీ కంపెనీ కార్లోనే వెళ్ళిందట. ఆఫీసు వద లింది మొదలు టెన్నిస్ ఆటకు వెళ్ళినప్పుడు గానీ, లేదా కార్లో వస్తూగానీ, ఆమె ఏమైనా తినిందా? అలా ఆమెకు ఎవరు తినిపించారు? ఈ ప్రశ్నలకు జవాబులు కావాలి ఏమంటారు?" అడిగాడు మూర్తి.

"ఆఫీసు ఐదు గంటల దాకా పని చేస్తుంది. ఈ దినం ఐదూ పదిహేను దాకా నాతోనే వుండింది. తర్వాత, శాంత, సుమన అనే అమ్మాయి ఇద్దరూ కలిసి టెన్నిస్ ఆడు కునేందుకు వెళ్ళారు. ఆ తర్వాత నాకు తెలీదు. సుమనను కారు డ్రైవర్ని పిలిపించ మంటారా?" అడిగాడు మనోహర రావు.

"అఖరేదు! అడ్రసులు చెప్పండి! నేనే వెళ్ళి కలుసు

కుంటాను." అన్నాడు మూర్తి. మనోహరరావు పాడ్ తెప్పించి, అడ్రసులు రాసి అందించాడు. మూర్తి సెలవు పుచ్చుకు వెళ్ళాడు.

*　　　*　　　*

"అయితే టెన్నిస్ కోర్టులో ఆమె ఆడుకుంటూండగా, మనోహరరావు గారు క్రొత్త సంవత్సరం శుభాకాంక్షలంటూ స్వీటు పంపారని గదూ తెలిసింది. ఆమె స్వీటు తినిందా!" అడిగాడు డిటెక్టివ్ సుధాకర్.

"లేదు! కారెక్కాక తిని వుండ వచ్చు." చెప్పాడు ఇన్స్పెక్టర్ మూర్తి.

"ఆ పాకెట్ ఏమయింది."

"ఆమె తీసుకెళ్ళ లేదు. కార్లో లేదు."

"ఈ విషయం ఎవరు చెప్పారు?.'

"సుమన."

"డ్రైవ రేమన్నాడు."

"కార్లో పాకెట్ కనిపించ లేదన్నాడు." అన్నాడు మూర్తి.

స్టేషను నుండి మనోహరరావుకు ఫోన్ చేసి స్వీటు పాకెట్ విషయం అడిగాడు సుధాకర్. తను అలాంటిదేమీ పంప లేదని చెప్పారు ఆయన. ఇద్దరూ వెలుపల కొచ్చి ఇంపాలా కారెక్కి సుమన ఇంటికి వెళ్ళారు. చిన్న పెంకుటిల్లు. ఆమెతో పాటు ముసలి తల్లి మాత్రం వుంది.

మళ్ళీ మూర్తిని చూడగానే ఆమె గతుక్కు మంది. ఆమె బెంబేలు పడటం చూశాడు సుధాకర్.

"మీ రాడుతున్నప్పుడు మనోహర రావు స్వీట్ పాకెట్ ఎవరి చేతనో పంపారని చెప్పారు ఎవరు తెచ్చిందీ తెలుసా?" అడిగాడు సుధాకర్.

"ఎవరూ తేలేదండీ! ముందు శాంత వెళ్ళింది టెన్నీస్ కోర్టుకు. నేను బయలు దేరుతుంటే పిలిచి, స్వీట్ పాకెట్ ఇచ్చి, శాంత కివ్వమని వారే చెప్పారు. నేను వెళ్ళి ఇచ్చాను."

"గుడ్. ఆమె తీసుకుందా?"

"ఆఁ! కానీ అప్పుడు తినలేదు."

"మీరు కోకో కోలా త్రాగారా?" అడిగాడు సుధాకర్

"ఆఁ! బాయ్ ఎదురుగా వున్న కొట్లో తెచ్చాడు." అంది సుమన.

"మీ ముందు కార్కులు తీశాడా? లేక ముందే తీసుకొచ్చాడా?"

"ముందే తీసుకొచ్చా డనుకుంటాను. వాడొచ్చే సరికి మేము కారు దగ్గరున్నాం. తిన్నగా వచ్చి బాటిల్స్ అందించాడు. పుచ్చుకున్నాం." అంది సుమన.

"మీరు ఇంట్లోనే వుండండి మీతో అవసరం రావచ్చు" అన్నాడు సుధాకర్.

"అలాగే సార్!" అంది సుమన. మూర్తి వెలుపలకు నడిచాడు. సుధాకర్ రాబోతూ "సురేష్ తరపున గూఢ చారిగా పని చేసినందుకు మీకేదైనా డబ్బిచ్చే వాడా?" అడిగాడు.

"అతనెవరో నాకు పరిచయం లేదు." అంది సుమన

"సారీ! తెలు సనుకున్నాను." అంటూ వెలుపలి కొచ్చాడు.

అక్కడ్నుంచి తిన్నగా సెంట్రల్ బ్యాంక్ ఏజంటుని కలుసు కునేందుకు బయలు దేరారు. ఆయన చెప్పిన దాన్ని బట్టి, శాంతకుమారి 21 వ సంవత్సరం రాక

మరణిస్తే ఆ డబ్బంతా కనకవల్లికి. చెందాలనీ ఫైలు నామాలో వుందని తెలుసుకున్నారు.

వస్తూ వస్తూ మ. జీరా ఇండస్ట్రీస్ కాంపౌండ్‌లోని టెన్నిస్ కోర్టులో తమకు కావలసిన వస్తువుల కోసం చూశారు. అవి దొరికాయి. వాట్ని సుధాకర్ జేబులో వేసుకున్నాడు. కంపెనీ కారు డ్రైవరు ఆర్ముగం ఇంటి ముందు కారాపి లోనికి వెళ్ళారు

"ఆర్ముగం! ఆ స్వీట్ పాకెట్ ఎక్కడ పెట్టావ్? ఇలా ఇవ్వు!" అన్నాడు సుధాకర్

"నాకేం తెలీదు బాబూ!" అన్నాడు ఆర్ముగం.

"మూర్తీ! వీణ్ణి స్టేషనుకు లాక్కుపోయి మెత్తగా వుతకాలి. అప్పుడు కానీ నిజం చెప్పడు." అన్నాడు సుధాకర్.

"వద్దు బాబూ! ఇసాను పిల్లలు గలవాణ్ణి." అంటూ మూలనున్న ట్రంకు పెట్టె తెరిచి, చిన్న అట్ట పెట్టె అందించాడు.

"నీకెలా చిక్కింది?" గద్దించి అడిగాడు మూర్తి.

"శాంతమ్మ రెండు తిని పాకెట్ కార్లోనే మరచి పోయింది. అసలిది కనకవల్లి అమ్మగారు మధ్యాహ్నం

తల్లి తన ఆయిదేళ్ళ కొడుకు చిట్టిని పిలిచింది.

"ఏరా, ఆ బీరువాలో నాలుగు లడ్డూలు దాచి పెట్టాను. ఇప్పుడు ఆక్కడ ఒక్కటే వుంది. ఏం చేశావ్?" గదమాయించింది గట్టిగా.

"అరే! అక్కడ మూడే వుందనుకున్నాను. ఇంకొకటి కూడా వుందన్న మాట. చీకటిలో నాకు కన్పించలేదు" జవాబిచ్చాడు చిట్టి.

నా కిచ్చి అయ్యగారి కిమ్మన్నారు. పట్టుకొచ్చాను. వారు లేరు. శాంతమ్మ గారు కూడా లేరు. సుమనమ్మ దగ్గర యిచ్చాను. సాయంత్రం ఆమె దాన్ని పట్టుకొని వెళ్ళింది. అది మళ్ళీ శాంతమ్మగారి దగ్గర కనుపించింది. నాకు నవ్వు వచ్చింది. శాంతమ్మతో చెప్పాను ఆ పాకెట్ ఎక్కడి నుండి వచ్చిందో, అక్కడికే తిరిగి వస్తూందని. ఆమె నవ్వింది." అన్నాడు ఆర్ముగం.

"ఆ పాకెట్ నువ్వెందుకు తెచ్చావ్ !!"

"పిల్లల కిద్దామని."

"పిచ్చివాడా ? వాటిల్లో విషం కలిపారు. ఇచ్చి వుంటే ఈ పాటికి వాళ్ళు శాంతకుమారిలా చనిపోయే వాళ్ళు" అని అక్కడ్నుంచి బయలు దేరారు. డిటెక్టివ్ సుధాకర్ తిన్నగా మనోహర రావు దగ్గర కెళ్ళి, కొన్ని విషయాలు ఆయనతో మాట్లాడి తిరిగి మూర్తిని స్టేషనులో కలుసు కున్నాడు.

"మిస్టర్ మూర్తీ! ఈ హత్య అంత పద్ధతి ప్రకారం చేశారు. మన్మధరావు అనే అతను పదిహేను సంవత్సరాల క్రితం హైదరాబాదులో వుండే వాడు. అతను తన భార్యను హత్య చేశాడు. ఆమె మరో పురుషుడితో సంబంధం పెట్టుకోవడం అతన్ని అలా ప్రేరేపించింది. జైలు శిక్ష పడింది అప్పుడే అతని కున్న ఒక్కగా నొక్క కూతుర్ని కనకవల్లికి అప్పగించి, తన ఆస్తి మొత్తం వీలునామా రాసి వెళ్ళాడు ఆ తర్వాత కొంతమంది బందిపోటులతో పాటు అతను జైలునుండి తప్పించుకొని ఇక్కడకు చేరి మనోహరరావులా మారి, చలామణీ కాసాగాడు. అతను తిరిగి రావడం కనకవల్లికి కంటకమైంది.

శాంతకుమారిని తన తమ్ముడికిచ్చి చెయ్యాలని చూసింది. అలా జరిగితే ఆస్తంతా దక్కుతుం దనుకుంది కాని మనో హరరావు కది ఇష్టం లేదు ఆ విషయం తెలుసుకొని ఆయన్ను చంపాలని, సుమనతో కలిసి పథకం వేసింది. క్రొత్త సంవత్సరం శుభా కాంక్ష లంటూ ఎంతో మంది మనోహరరావుకు స్వీట్సు పంపు తుంటారు. వాటిల్లో దీన్ని చేర్చి ఆయన చేత తినిపిస్తే ఎవరు పంపిందీ అర్థంగాక హత్య ఎవరు చేసిందీ తేలకుండా పోతుందని ఆలోచించారు. అంతా సవ్యంగానే జరిగింది. కానీ ఆఖరు నిముషంలో సుమన మనసు మార్చు కుంది. సురేష్ అంటే ఆ పిల్లకు ప్రేమ. శాంతకుమారిని చంపితే సురేష్ తన్ను చేసు కుంటాడని ఆలోచించి, ఆ పాకెట్ మనోహరరావు పంపా డని శాంతకు అందించింది ఆమె ఆప్యాయంగా అందులోని కోకో బిళ్ళలు తినింది. ప్రాణాలు పోగొట్టు కుంది. కనక వల్లిని, సుమనను అరెస్టు చెయ్యి. వాళ్ళు నిజం ఒప్పు కుంటారు'' అన్నాడు డిటెక్టివ్ సుధాకర్.

కోర్టు గుమాస్తా హడావుడిగా గదిలోకి వచ్చాడు. గదిలో. ఎవరో ముగ్గురు సాక్ష్యులు కూర్చుని వున్నారు.

''లాయర్ గారూ! మీ తరుపున రాబోయే సాక్ష్యులు వీరేనా?'' అడిగాడు గుమాస్తా.

''అవును'' జవా బిచ్చాడు లాయరు.

''అయితే భయం లేదు. ఈ కేసులో గెలుపు మీదే. రోజుకు నాలుగు కేసుల్లో అయినా వీరు ప్రతినిత్యం సాక్ష్యులుగా కోర్టుకు వస్తుంటారు. అందుకని!'' అన్నాడు గుమాస్తా.

సెం.

పాఠకుల ప్రశ్నలు?

పూడిపెద్ది సూర్యనారాయణ, తె. కోటపాడు.

శ్యామ్ గారూ! వేశ్యకు సినీతారకు గల సంబంధ మెటువంటిది?

ఇద్దరూ తమ అందాన్ని ప్రదర్శించు కొంటూ, నటిస్తూ బ్రతక వలసిన వారే!

వి. ఇల్లారెడ్డి సికింద్రాబాద్.

'రచయితతో బాతాఖానీ' శీర్షికలో శ్రీ విశ్వ ప్రసాద్ గారితో కూడా ఇంటర్వ్యూ ఇప్పించ గలరా?

తప్పకుండా. కాస్త ఓపిక పట్టండి.

వి.వి. సుబ్బరాజు, శ్రీకాకుళం.

శ్యామ్ గారూ! 'రీడర్స్ క్లబ్'కు మేము పంపిన జవాబులలో రెండు కరెక్టుగా వ్రాస్తే చాలా, లేక మూడు జవాబులూ కరెక్టుగా వుండాలా?

మూడు జవాబులూ కరెక్టుగా వ్రాస్తేనే మీ పేరు ప్రచురించటము జరుగు తుంది.

వి. రాజమోహనరావు, నీలావతి

అన్నయ్యా! బంగారానికి సువాసన కూడా వుంటే?

దానిని పరిమళ ద్రవ్యం క్రింద వాడే వాళ్ళము.

యు.వి.యం. బాబు, రాజమండ్రి.

'క్రైమ్‌లో తమాషాలు' శీర్షికలో బహుమతి పొందిన వారికి డబ్బు పంపిస్తారా లేక, ఆ విలువకు తగిన పుస్తకాలేవైనా పంపిస్తారా?

డబ్బునే పంపుతాము. కోరితే పుస్తకాలు కూడా పంపగలము.

మల్లెపూల సంయుక్తాదేవి, అమనగల్.

అన్నయ్యా! మీరు 'లేఖలు' శీర్షికలో, పొగుడుతూ వచ్చిన ఉత్తరాలకు తప్ప విమర్శనాత్మకమైన ఉత్తరాలకు స్థానం కల్పించ రెందుకు?

వచ్చేవన్నీ ప్రశంసలే అయినప్పుడు, విమర్శలు ఎలా ప్రచురించాలో మాకూ అర్థం కాకుండానే వుంది.

నిరంజన్ దొశాయి, వైజాగ్-౭.

శ్యామ్‌జీ! మన పత్రికలో 'మూడవ ప్రపంచ యుద్ధం' సీరియల్ ముగిసింది మరి ప్రస్తుత ప్రపంచ రాజ్యాల పరిస్థితిని చూస్తే, 'మూడవ ప్రపంచ యుద్ధం' తప్పక జరుగుతుందంటారా?

పిచ్చివాడి చేతిలోని రాయి మాదిరిగా నేడు ప్రపంచ పరిస్థితి వుంది. ఆ పిచ్చి వాళ్ళకు తిక్క తిరిగితే 'మూడవ ప్రపంచ యుద్ధం' ఏ క్షణంలోనైనా రావచ్చు!

ఎన్. శ్రవణ్ కుమార్, సోమాజిగూడ.

మానవుడు, దానవుడుగా మారటానికి కారణం?

నిస్సందేహంగా పరిస్థితుల ప్రాబల్యమే.

బి.వి. పట్నాయిక్, శ్రీకాకుళం.

రెడ్డిగారూ! 'అపరాధ పరిశోధన' దిన దిన ప్రవర్ధమానమై నేటికి మహా వృక్షమైంది. మీ అభిరుచి మెచ్చుకో తగ్గది. కంగ్రాచ్యులేషన్స్!...

థాంక్స్. ఇదంతా మీలాంటి సహృదయులైన పాఠకుల అభిమానమే!

ఇల్లారెడ్డి, సికింద్రాబాదు.

ఏ మాస పత్రికకు లేనంత మంది ఎడిటర్స్ మీ

పత్రికకు వుండుటకు కారణం తెలుపుతారా?

పత్రికను అత్యున్నత స్థాయిలో తీర్చి దిద్దుటకు వీరందరి సహకారం అవసర మవుతుంది.

టి.ధనలక్ష్మి & టి. వి. రాఘవులు, తాడేపల్లిగూడెం

శ్యామ్‌జీ! 'అపరాధ పరిశోధన' స్థాపించక ముందు మీరేం చేసేవారు?

బుద్ధిగా కాలేజీకి వెళ్తూండే వాడిని. డిగ్రీ కోసం!

కె.వి.ఎస్. ప్రసాద్, విశాఖపట్నం-1

డియర్, రెడ్డిగారూ! సామాన్యంగా ఒక సంచిక లోని కథలు ఎన్ని నెలలు ముందుగా ప్రచురించ బడతాయి?

ఆర్టికల్సు దాదాపు 3, 4. నెలలు ముందుగానే ప్రిపేర్ చేయ బడతాయి. ప్రింటింగ్ మాత్రం ఏ నెల కా నెల అవుతుంది.

మద్రి సూర్యనారాయణ, పుల్లేటికుర్రు.

మేము పంపే కథలతో పాటు తగినన్ని స్టాంపులు అతికించిన కవరు కూడా పంపవలెనా?

అవసరం లేదు. కథలు నచ్చక పోతే మేమే తిప్పి పంపుతాము.

వి. ఇల్లప్ప రెడ్డి & ఇల్లమ్మ, సికింద్రాబాదు.

మనిషికి మించిన విలువ దేనికైనా వుందా?

మీరు వట్టి అమాయకుల్లాగున్నారే! అసలు డబ్బుకు మించిన విలువ మనిషి కెక్కడిది?

బి. సునీతాదేవి, ఇందల్‌వాయి.

ఎడిటర్ గారూ! బల బలాలలో అమెరికా, రష్యాలలో ఏది గొప్ప దేశం?

నిస్సందేహంగా అమెరికాయే.

కావాలో వ్రాయండి. చెబుతాను.
తిరుమలశెట్టి రాధాకృష్ణ, కాకినాడ–3.

మనకు కనిపించని దేవుని నమ్మకంటే, కనిపించే మనుష్యుల మీదనే ఎక్కువ నమ్మకముంచాలని నా వాదన. మీరేమంటారు?

నిజమే. కనీసం ఆపత్సమయంలోనైనా ఆదుకుంటారు తోటి మానవులు.
బిల్లి లక్ష్మణ్, అలీసాగర్.

మీరు 'క్రైమ్‌లో తమాషాలు'ను ఒక పుస్తక రూపంలో ప్రచురించినచో నేనొక కాపీని తీసుకొనగలను. ఏమంటారు?

అది పుస్తకంగా ప్రచురిస్తే కొనటానికి పాఠకులు 'క్యూ' లో నిలుచున్నారు. కాని ప్రచురించటానికే కాలం కలిసి రావటం లేదు. త్వరలో ఆ ప్రయత్నం నెరవేరగలదని ఆశిస్తున్నాము
టి.వి.ఎన్. కమలాకర్, నాగిరెడ్డిపల్లి.

ఎడిటర్ మహాశయా! మీరు ఏడాది చందా కట్టే వారికి రు. 8–00 లు కన్సెషన్‌గా ఇస్తున్నారు. అదే అర్ధ సంవత్సర చందా కట్టే వారికి కొంచెమైనా కన్సెషన్ ఇవ్వకూడదా?

బాగుంది మీ సలహా! అసలు మేము అర్ధ సంవత్సర చందా తీసుకోవటమే లేదుకదా!!
పెరుమాండ్ల నాగేశ్వరరావు, సికింద్రాబాదు.

రెడ్డిగారూ! రాత్రి మా ఇంట్లో దొంగలు పడ్డారు. తీరా ప్రొద్దున చూస్తే, ఎక్కడి వస్తువులు అక్కడే వున్నాయి. కాని, నా ప్రియమైన "అపరాధ పరిశోధన" మాత్రం లేదు–?

పోలవరపు ఆనందరావ్, మద్రాసు-14.

రెడ్డిగారూ! మీ ఆఫీసులో ఏదైనా దొంగతనం జరిగితే, ఆ కేసుని ఏ డిటెక్టివ్‌కు అప్పగిస్తారు?

మా ఆఫీసులో అరివీర భయంకరుడు 'బుట్టయ్య' వుండగానే దొంగతనమే? ఎవడికున్నాయి అన్ని గుండెలు!!

రామ్‌కుమార్, దేవరకొండ.

గురూ! మన హైద్రాబాదులో ప్రైవేటు డిటెక్టివ్‌లు ఉన్నరా?

ప్రైవేటు డిటెక్టివ్‌లు అంటూ ఎవరూ లేరు. కాని అవసరాన్ని బట్టి ప్రైవేటుగా ఇన్వెస్టిగేషన్ చేసే అడ్వొకేట్సు చాలా మంది వున్నారు.

రంకి రెడ్డిరాము, కాకినాడ-3.

మీరు మనిషి కొక ప్రశ్న కంటే ఎక్కువ సమాధాన మివ్వరేం?

అ నియమము మీకు (పాఠకులకు) పత్రికకు కూడా ఆరోగ్యంగా వుంటుందని...!

రాణిశ్రీ కామేశ్వరి, విజయవాడ-3.

అన్నయ్యా! 'రీడర్స్ క్లబ్' పోటీలో ఒక సమస్య ఇచ్చిన వాళ్ళు అదే పోటీలో మిగిలిన సమస్యలకు సమాధానాలు రాయవచ్చునా?

నిరభ్యంతరంగా రాయవచ్చు, చెల్లాయి.

ఎమ్.కె. కేశవరావు, తెనాలి

మీరు డిటెక్టివ్ రచయితలను పరిచయం చేస్తున్నారుగానీ, మీ గురించి మా కెప్పుడూ పరిచయం చేయలేదు. మీ గురించి తెలుసుకోవాలని వుంది-?

నా అభిప్రాయాలు, భావాలు పత్రికలో కొల్లలు కొల్లలుగా కనిపిస్తున్నాయి. ఇంకా మీకే వివరాలు

పాపం! పూర్ ఫెల్లోస్! కూలి కూడా గిట్టు బాటు కావటం లేదన్న మాట!!

బూర్ల రాజేశ్వరరావు, హైద్రాబాదు — 1

డియర్ ఎడిటర్! విద్యార్థులలో రచనాశక్తిని పెంపొందించే శీర్షిక ఒకటి. విద్యార్థులకు ప్రత్యేకంగా ప్రారంభిస్తే బాగుంటుంది-?

ఇది 'డిటెక్టివ్ పత్రిక' అని మర్చి పోతున్నారు మీరు! విద్యార్థులకు ప్రత్యేకంగా ఒక శీర్షిక అంటూ ప్రారంభించటము వీలు పడదు. ఇప్పుడు నిర్వహించే అన్ని శీర్షికలలోను విద్యార్థులు పాల్గొన వచ్చును. పాల్గొంటు న్నారు కూడా.

ఎమ్. రామిరెడ్డి, తాడిపత్రి.

మేము సీరియల్ నవల పంపా లనుకుంటే కథంతా మీకు ఒకేసారి పంపాలా? నెల నెల పంపాలా?

సీరియల్ నవలలు మేము అసలు తీసుకోవటంలేదు. సాధారణంగా మేమే కొన్ని సూచనలు, సలహాలు యిచ్చి

చందాదారులకు గొప్ప అవకాశం!

"అపరాధ పరిశోధన" మాసపత్రికకు ఏడాది చందా రు. 26-00 లు. మీరు 31-3-72 తేదీలోగా చందాదారులుగా చేరితే అందులో రు. 8-00 లు కన్సెషన్ లభిస్తుంది.

అంటే, మీరు కేవలం రు. 18-00 లు పంపితే చాలు. ఏడాది పాటు నెలనెలా "అపరాధ పరిశోధన" మీ ఇంటికి పోస్టులో వస్తుంది.

ఒకసారి చందాదారులుగా చేరిన వారికి, ఆ పైన కూడా ప్రతి ఏటా చందా రుసుములో తప్పనిసరిగా కన్సెషన్ లభిస్తుంది. కావున మీరు కూడా నేడే చందా దారులుగా చేరి, యీ మహదవకాశమును పొందండి

ముఖ్య రచయితల చేత ప్రత్యేకంగా వ్రాయించటము జరుగుతుంది

మర్రి సూర్యనారాయణ, వుల్లేటికుర్రు.

మేము కథలను మీకు రిజిష్టరు పోస్టులో పంపాలా లేక బుక్ పోస్టులో పంపాలా?

కవరుపైన 'ప్రెస్ మేటర్' అని వ్రాసి, బుక్ పోస్టులో పంపితే చాలు రిజిష్టరు పోస్టులో పంపితే అనవసరంగా డబ్బు దండగ!

వి. గణేశ్, కోరుట్ల.

కోర్టులో, ప్రమాణం చేసి 'అంతా నిజమే చెబుతాను. అబద్ధం చెప్పను'. అని దేవునిపై ఒట్టు వేసి కూడా అబద్ధమే చెప్తారు కొంతమంది. అలాంటి వారికి ఎటువంటి శిక్ష విధిస్తే బాగుంటుంది?

పాపం, అబద్ధాలతోనే పొట్ట నింపుకునే వారికి ఇంకా వేరే శిక్ష ఎందుకు? అలాంటి వారిని 'అశాంతి' ఎప్పుడూ వెంటాడుతూ, వేధిస్తూనే వుంటుంది.

ఎన్. చెంచు కృష్ణన్, కడప.

రెడ్డిగారూ! నిక్సన్ వంటి నమ్మకద్రోహి, కిసింగర్ వంటి భారత వ్యతిరేకి లేడంటాను. మీరేమంటారు?

నిక్సన్ వంటి నమ్మకద్రోహి లేకపోవచ్చు గాని కిసింగర్‌ని మించిన భారత వ్యతిరేకులు చాలా మంది వున్నారు. పశ్చిమ పాకిస్తానీ ప్రజలలో అణువణువున భారత వ్యతిరేకత ప్రవహిస్తూ వుంటుంది. మతం పేరుతో వారిని అలా తయారు చేశారు వారి పాలకులు.

రాను రాను అతని దౌర్జన్యం మరీ మితిమీరి పోతుంది!
ఒంటుక్కో - ప్లాటుఫారం టికెట్టుకొని హైదరాబాదొచ్చేస్తానంటున్నావ్!
హైదరాబాద్ లో కూడా ప్లాటుఫారం ఉంటాది గదండీ!
Gopi

రీడర్స్ క్విజ్

13

1. ఒకతను తన మిత్రుడికిలా కోడ్ లెటర్ వ్రాశాడు. అందులో రహస్యం మీరు చెప్పగలరేమో ప్రయత్నించండి చూద్దాం—?

212, 123, 212, 134, 21

223, 212, 87, 76, 98, 112,21,212, 223-101

—'జోకర్', విజయనగరం-2

2. ముగ్గురు వజ్రాల వర్తకులు వజ్రాలు అమ్మటకు కలిసి మద్రాసు వెళ్ళారు. వారిలో మొదటి వాని వద్ద 10 వజ్రములు, రెండవ వాని వద్ద 30 వజ్రములు, మూడవ వాని వద్ద 50 వజ్రములు ఉన్నవి.

వారు ముగ్గురు మద్రాసులో ఒకే రేటున కొన్ని వజ్రములను అమ్మారు. కాని గిరాకీ సరిగా లేనందున వారు అక్కడి నుండి బొంబాయికి బయలు దేరారు.

బొంబాయిలో వారు మిగిలిన వజ్రములను ఒకే రేటుకు అమ్మివేసి ఇంటికి తిరుగు ముఖం పట్టారు. అయితే విచిత్రం ఏమిటంటే, వజ్రాలు అమ్మగా వచ్చిన డబ్బు ముగ్గురికి సమానంగా వుంది.

మరి అదెలా సాధ్యం? వారు మద్రాసు, బొంబాయిలలో వజ్రాలను యే ధరకు అమ్మారో చెప్పగలరా?

—టి. వి. వి. కామరాజు శెట్టి, విశాఖపట్టణం.

3. ఒక సంఖ్య వుంది. ఆ సంఖ్య 111, 222, 333, 444, 555, 666, 777, 888, 999 లచే నిశ్శేషంగా భాగింప బడుతుంది ఆ సంఖ్య ఏది?

—కె. వి. రాజా రావ్, హిందూపురం.

[ఇవి యీ నెల ఇవ్వబడిన సమస్యలు. మీరు బాగా ఆలోచించి, పై మూడు సమస్యలకు సరియైన సమాధానాలను నెంబరు వారీగా వ్రాసి, ఈ నెల 15 వ తేదీ లోగా మాకు చేరేటట్లు పంపండి. సరియైన సమాధానాలు వ్రాసిన వారి పేర్లను వచ్చే సంచికలో ప్రచురించగలము.]

పోటీ నెం. 12 [జవాబులు]

(1) ఆ వర్తకుడి దగ్గర వున్న నాలుగు తూనిక రాళ్ళ బరువులు విడివిడిగా 1, 3, 9, 27 కిలో గ్రాములవి. పై నాల్గింటిని ఉపయోగించి ఒక కిలో నుండి నలభై కిలోల దాకా కోరినట్లుగా తూచ వచ్చును.

'తారాబలం—చంద్రబలం'

3

17	24	1	8	15
25	5	7	14	16
4	6	13	20	22
10	12	19	21	
11	18	25	2	9

(ఎటు కూడినా 65 వస్తుంది)

ఈ నెలా ఎక్కువ మంది పాఠకులు ఆల్ కరెక్టుగా వ్రాయలేక పోయారు. ముఖ్యంగా రెండవ సమస్యకు ఎక్కువ మంది సరియైన సమాధానం వ్రాయలేదు. ఇందులో కేవలం మొదటి, మూడవ అక్షరాలు స్థానాలు మారతాయి. అంతే!

పై సమాధానాలతో ఆల్ కరెక్టుగా వ్రాసి పంపిన వారి పేర్లు ఇవి.

1. ఎమ్. నాగమల్లికార్జున వరప్రసాద్ బాబు, విజయవాడ. 2. నారపరాజు సత్యనారాయణ, బెంగుళూరు 3. వి. చంద్రప్రకాష్, విజయవాడ. 4. కె. పరమేశ్వరి, తురండి 5. ఎ డి. మల్లేశ్వర రావు, విజయవాడ. 6. కె.బి. నాగేశ్వరరావు, గుంటూరు. 7. కారంశెట్టి సీతారాం, గుంటూరు. 8. ఆర్. ఎస్. శర్మ, విజయవాడ 9. వి వి. సత్యనారాయణ శెట్టి, తిరుపతి. 10 కె. శంకర రావు గుంటూరు.

11. కుమారి రాణిశ్రీ కామేశ్వరి, విజయవాడ. 12 సలాన జీవరత్నం, వసంద్ర 13 ఎస్. వి. ఎన్. శర్మ, బెంగళూరు. 14. సింహా, విజయవాడ.

"అన్నట్టు 'గూఢచారి' పత్రిక ఎడిటర్ మీకు దగ్గరి బంధువా?" ప్రశ్నించాడు ఒక చోటా రచయిత, మరో పెద్ద రచయితని.

"కాదు ..ఏం?"

"మరేం లేదు. ప్రతి నెలా మీరు రాసేవన్నీ ఎంత చెత్తగా వున్నా ప్రింటవుతోంది కదా?,. అందుకని!"

—కురుమద్దాలి విజయలక్ష్మి, విజయవాడ—

చెప్పుకోండి చూద్దాం?

1. 'ప్రపంచపు కప్పు' అని దేని నందురు?
2. గుండుసూది కనిపెట్టిన వారెవరు?
3. ప్రపంచములోకెల్లా పెద్ద నగర మేది?
4. ప్రపంచములోకెల్లా ఎత్తైన శిఖరమేది?
5. గన్ పౌడరును ఎవరు కనిపెట్టిరి?
6. నోబుల్ బహుమతి పొందిన భారతీయు లెవరు?
7. ప్రపంచములోకెల్లా ప్రసిద్ధికెక్కిన గుహాలేవి?
8. ప్రపంచములోకెల్లా ఎత్తైన విమాన కేంద్రమేది?
9. రాడార్ నెవరు కనిపెట్టారు?
10. ప్రపంచములోకెల్లా పురాతన నాగరికత గల దేశమేది?
11. ప్రపంచములోకెల్లా పెద్ద చర్చి ఏది?
12. భారతదేశంలోని పెద్ద ఆనకట్ట ఏది?

—కె. వి. అశోక్ కుమార్, మచ్చబొల్లారం

జవాబులు: 1. టిబెట్. 2. వాల్తెర్ హంట్. 3. టోక్యో. 4. ఎవరెస్టు శిఖరము. 5. ఫెర్ సెవార్ట్స్. 6. రవీంద్రనాథ్ ఠాకూర్ (1913లో.). సి. వి. రామన్ (1930 లో.) 7. అజంతా, ఎల్లోరా. 8. లడక్(కాశ్మీర్) 9. టేలర్ మరియు యంగ్. 10. ఈజిప్టు. 11. చర్చి రోమ్ 12. బాక్రానంగల్.

లాంగ్ వెయిటింగ్ క్యూ

పి.యస్. చెన్నూరి

గోడ గడియారం 'టంగ్' మని గంట కొట్టింది. మల్లమ్మ మంచం మీంచి ఉలిక్కి పడి లేచింది. గోడ గడియారం కేసి చూచింది. పదిన్నర!-

సరిగ్గా పదిన్నరకి సికింద్రాబాద్ స్టేషన్ లోంచి బైలు దేరుతుంది బొల్లారం లోకల్. మరో పది నిముషాల్లో స్టేషన్ చేరుకుంటుంది. సురేష్ యీ బండి కయినా వస్తాడో లేదో!-

మల్లమ్మ మంచం మీంచి లేచి కిటికీ వద్దకి నడిచింది. బైటికి తొంగి చూచింది. చెల్లా చెదురుగా వున్న ఇళ్ళు! అమావాస్య చిమ్మ చీకటితో పోరాడ లేక లోక ముడిచిన భీరువుల్లా బిక్కు బిక్కుమనే విద్యుద్దీపాలు!-

మల్లమ్మ స్టేషన్ కేసి దృష్టిసారించి చూస్తూ నిలబడి పోయింది.

గోడ గడియారం టక్కు టక్కు మంటూ కాలాన్ని లాగిలాగి కొలుస్తోంది. కూతురు కాంచన నిశ్చింతంగా నిద్రపోతోంది.

స్టేషన్లో రైలు కూత వేసింది.

మల్లమ్మ ఆత్రంగా ఎదురు చూడసాగింది.

సురేష్ యిల్లు విడిచి వారం రోజు లవుతోంది. రోజూ వాడి రాక కోసం ఎదురు చూడడం ఆమె వంతయింది. అలగా పిల్లలతో చేరి వాడి మధ్య పూర్తిగా చెడి పోయ్యాడు. ఇల్లు వదలితే ఎప్పుడు తిరిగి వస్తాడో ఎవరూ చెప్పలేరు. తీరా యింటికి వస్తే ఏది దొరికితే, అది పట్టుక పోవడం, అడ్డు పడితే అల్లరి చెయ్యడం అలవాటయి పోయ్యింది. త్రాగుడూ, జూదం మొదలయిన దుర్వ్యసనాలన్నీ అలవాటయినయ్. అయినా

వాడు యిల్లు వదలితే తిరిగీ యిల్లు చేరుకునే దాకా ఎదురు చూడడం మల్లమ్మకి పరిపాటయిపోయింది. ఎంతయినా కన్న కడుపు కదా మరి!

గోడ గడియారం పదకొండు కొట్టింది. మల్లమ్మ అశనిశాశైంది. బరువుగా నిట్టూర్చి మంచం మీదికి చేరుకుంది.

ఆడదాని చేతి అర్థం, మగవాడి చేతి బిడ్డా బ్రతికి బట్ట కట్టడం అరుదంటారు. కాని తన భర్త యాదగిరి పోయిం తరువాత, అతని తాలూకు ప్రావిడెంటు ఫండూ గ్రాడ్యుటీ తన చేతి కందింది పదివేలే. అతడు పోయిన పదేళ్ళకి ఆ పది వేలుని పాతిక వేలుదాకా పెంచింది. మల్లమ్మ.

ఆ స్తిని పెంచడంలో చూప గలిగిన శ్రద్ధ మగ పిల్లవాడ్ని అదుపాజ్ఞల్లో వుంచు కోవడంలో చూప లేక పోయింది.

మల్లమ్మ భర్త యాదగిరి సెంట్రల్ రైల్వేలో ఇంజన్ డ్రైవర్‌గా పని చేసేవాడు. అతడు పోయేనాటికి ఆ కుటుంబం డోర్నకల్‌లో స్థిర పడ్డారు. యాదగిరి సంపాదనంతా త్రాగుడికి ముండలకీ తగలేశాడే కాని దమ్మిడీ వెనకెయ్యలేక పొయ్యాడు.

అతడు పోయిం తరువాత, రైల్వే డిపార్టుమెంటు వాళ్ళు అందజేసిన పైకాన్ని, ఆ రైల్వే వుద్యోగస్థులికే అప్పులిచ్చి, పదివేలుని పాతిక వేలుచేసింది. కాని కొడుకు మాత్రం ఆకతాయిగా తయారయ్యాడు. తండ్రిలాగే కొడుకు కూడా ఓ లంబాడీ దాన్ని మరిగి ఇల్లు గుల్లచేసి. దాన్ని రాణినిచెయ్యడం ఆ తల్లి ఓర్చుకోలేక పోయింది. కొడుకు పాడైనాడు. కూతుర్నయినా ఓ యింటిదాన్ని చేసి తన బాధ్యతను నెరవేర్చుకోవాలని ఆ తల్లి అభి

లాష. ఇక అక్కడుంటే కొడుకు బాగుపడక పోగా కూతురికి పెళ్ళవుతుందన్న ఆశకూడా కనిపించడం లేదు.

మల్లమ్మ అహోరాత్రులు ఆలోచించి, చివరికి ఆ వూరుని విడిచి పెట్టి 'మల్కాజ్‌గిరి' చేరుకుంది. పది వేల రూపాయలకో పాత మేడ అమ్మకానికి రాగా కొని రిపేరు చేయించి అందులోకి బస మార్చుకుంది. పాత వ్యాపారం విడిచిపెట్టి నాలుగు పాడె గేదలు కొని పాల వ్యాపారం పెట్టింది. వ్యాపారం బాగానే జరుగుతోంది. కాని కొడుకు మాత్రం బాగుపళ్ళేదు. ఇంతక్రితం యింటి పట్టు నయినా వుండేవాడు. ఇప్పుడు యింటి పట్టున కూడా వుండడం లేదు.

కూతురు కాంచన అచ్చం తన పోలిక. బుద్ధిగా చదువు కుంటూ తల్లిమాట జవదాటేది కాదు. కాంచనను ఓ అయ్య చేతిలో పెట్టేదాకా మల్లమ్మ బాధ్యత తీరదు.

మల్లమ్మ గతాన్ని నెమరు వేసుకుంటూ అలా కన్ను మూసింది. బయట ఎవరో దబదబా తలుపు తట్టిన చప్పుడు వినిపించగా గబుక్కున లేచి, గబ గబా మెట్లు దిగి వీధి గుమ్మం వద్దకి చేరుకుంది. గడియ తీసి తలుపు తెరిచింది.

సురేశ్ గబుక్కున లోపలికి దూరి తలుపు మూసి గడియ పెట్టాడు.

మల్లమ్మ ఏదో అనగ బోయింది.

"ఇశ్! అరవకు! తిన్నగా వెళ్ళి నీగదిలో పడుకో!" గుడ్లెర్రచేశాడు సురేష్.

మల్లమ్మ గుండె గుబ గుబ లాడింది.

అతని ముఖం చెమటతో తడిసి వికృతంగా వుంది.

ఆతనికళ్ళల్లో భయాందోళనలు దోబూచు లాడుతున్నయ్. కళ్ళు చింతనిప్పుల్లా మండు తున్నయ్. ఆయాసంతో రొప్పుతున్నాడు.

మల్లమ్మ కిక్కురు మనలేదు. వచ్చిన దారే మేడ మీద గదిలోకి చేరుకుంది. సురేష్ ఆమె వెనువెంటనే వచ్చి గది తలుపుకి బైట గొళ్ళెం పెట్టాడు.

అతడెందుకలా ప్రవర్తిస్తున్నాడో ఆమె కర్థం కాలేదు. పైగా అతని చేతిలో సూట్ కేసొకటుంది. దాన్ని ఎక్కడ్నించి తెచ్చాడో ఏమో!

ఆలోచిస్తూ అలాగే మంచం మీద వాలిపోయింది. మగతగా కళ్ళు మూతలు బడ్డయ్. వొళ్ళు మరచి నిద్ర పోయింది.

2

తెల్ళన తెల్లవారింది.

పనిమనిషి బంగారమ్మ చీపురు చేత బట్టుకుని మల్లమ్మ యింటి కేసి బయలు దేరింది. ఊరిబయట పాతమేడ! చుట్టూ కాంపౌండు. కాంపౌండులో గొడ్లపాక.

బంగారమ్మ చీపురు చేత పట్టుకుని గొడ్లపాక శుభ్రం చేస్తోంది. మల్లమ్మ మేడ దిగి క్రిందికి చేరుకునే సరికి పాక శుభ్రం చేసి, పాలు పితుకుతూ వుండాలి. ఆలస్య మయితే మల్లమ్మ కేకలేస్తుంది. ఈ రోజు బాగా ఆలస్యమై పోయింది. చీవాట్లు తప్పవు. బంగారమ్మ వొంచిన తల పైకెత్తకుండా పనిలోకూరుకు పోయింది.

గడ్డి మోపు మోసుకొచ్చి గొడ్లపాకలో పడేసి, పైపంచె దులిపి తలకు చుట్టుకుంటోన్న రాములి దృష్టి అకస్మాత్తుగా ఇంటి కిటికీ ఊచల మీద పడింది. ఉలికిపడి

"ఓలమ్మో! గిదేంది? కమ్మీలట్లా వొంచేసిన్రు? దొంగోల్లు గాన దూరిన్రా గీ యింట్లో" అన్నాడు ఆశ్చర్యంగా నోరు తెరిచేసి.

"ఔ మల్లి! కానరావటంలా? దొంగోల్లు" పనే! బంగారమ్మ అతగాడి అనుమానాన్ని ధృవపరిచింది.

"ఓలమ్మో! ఓలయ్యో! గిట్టరాన్రి! గీయింట్లో దొంగోల్లు ఘుసాయించిన్రు" గట్టిగా కేక లేసింది బంగారమ్మ.

ఆమె కేకలికి ఆ వీదంట వెళుతున్న జనం యింటి ముందు పోగయ్యారు.

అందులో ఒకడు ధైర్యం చేసి ఊచలు వొంచిన కిటికీలోంచి లోపలికి దూరి వీధి తలుపు గడియ తీసి బార్లా తెరిచాడు. అందరూ లోపలికి చేరుకున్నారు. దొడ్డి గుమ్మం బార్లా తెరిచి వుంది. ఇంట్లో వస్తువులన్నీ చిందరవందరగా పడివున్నయ్. మేడమీది గదికి బైట గొళ్ళెం పెట్టబడి వుంది.

పని మనిషి బంగారమ్మ గబ గబా మేడ మెట్లెక్కి గది బైట గొళ్ళెం తీసింది.

మల్లమ్మ, ఆమె కుమార్తె కాంచన కంగారుగా గదిలోంచి బైట బడి క్రిందికి చేరుకున్నారు. ఊచలు వొంచబడిన కిటికీ, బార్లా తెరవ బడిన దొడ్డి గుమ్మం, చెల్లా చెదరుగా విరచిమ్మబడిన వస్తూవులూ దర్శన మిచ్చాయి. రాత్రి యిల్లు చేరుకున్న సురేష్ జాడ లేదు. మల్లమ్మ కేమీ అర్థం కాలేదు.

సురేష్ ఏమయ్యాడు?— కిటికీ వూచలు ఎందు కలా వంచ బడి వున్నయ్?— దొడ్డి గుమ్మం తలుపులు బార్లా తెరిచిం దెవరు? ఇంట్లోని వస్తువులన్నీ యిలా విరజిమ్మ బడి వుండడానికి కారణ మేమిటి?

మల్లమ్మ ఆలోచిస్తూ నిల్చున్నచోటనే కూలబడి పోయింది.

"మీరలా దిగులు పడి కూర్చుంటె లాభంలేదు. ఇంట్లో వస్తువులేవయినా పోయిన వేమో చూడండి! పోలీసు రిపోర్టివ్వండే దొంగల ఆచూకీ బైటపడదు" అన్నాడో పెద్ద మనిషి మల్లమ్మను వుద్దేశించి.

మల్లమ్మ మెల్లగా లేచి ఇల్లంతా ఓ మాటు కలియ తిరిగింది. విలువైన వస్తువు లేవీ పోయినట్టు కనిపించ లేదు.

"ఇంట్లో వస్తువులేవీ పోలేదు. కాని ఆ దొంగ లెవరో యీ యింట్లో ఎందుకు దూరారో అర్థం కావడం లేదు" అన్నది మల్లమ్మ.

ఆమె మాటలకి అందరూ ఆశ్చర్యపొయ్యారు.

"గట్టనా పోరసాని? దొంగోల్లు దోచుకు పోయిన్రే మోనని పరేశానై పోయినాను" అంది బంగారమ్మ తేలిగ్గా వూపిరి పీల్చుకుంటూ.

అక్కడ పోగైన జనం ఎవరికి వారే చల్లగా జారుకున్నారు.

3

ఉదయం ఆరయింది. అప్పుడే పక్కమీంచి లేచిన కాంచన మత్తుగా ఒళ్ళు విరుచుకుంది. కుచ్చెళ్ళు విదిలించుకుని, పమిట సర్దుకుంటూ వెళ్ళి, టీపాయి మీద పడి వున్న న్యూస్ పేపరు నందుకుంది కాగితాలు తిరగేస్తుండగా ఆమె దృష్టి అకస్మాత్తుగా ఆగిపోయింది. చూస్తుండగానే ఆమె ముఖంలో రంగులు మారాయి. ఆపాదమస్తకం గజగజలాడి పోయింది.

ఎలాగో సంబాళించుకుని న్యూస్ పేపర్ని చేత పట్టుకుని, గబగబా మెట్లుదిగి, వంట గదికేసి పరుగులు తీసింది.

"ఏమిటమ్మా! ఏమిటా గంతులు?" వంట గది లోంచి అప్పుడే బైటికొచ్చిన మల్లమ్మ గద్దించింది.

కాంచన మాట్లాడలేదు. ఆమెకళ్ళల్లోంచి కన్నీరు చెక్కిళ్ళ మీదుగా జారి పమిటను తడిపేస్తోంది.

మల్లమ్మ కంగారు పడిపోయింది.

"ఏమిటే, ఏం జరిగిందే?"

"ఇంకే ముందమ్మా? అన్నయ్యనెవరో హత్య చేశారు!" బావురు మంటూ కాంచన చేత నున్న న్యూస్ పేపర్ని తల్లికందించింది.

మల్లమ్మ ఆత్రంగా పేపరందుకుని, పేజీ మధ్య బాక్స్ కట్టి ప్రచురించ బడ్డ వార్తని చదివి, శిలాప్రతిమలా నిల్చుండి పోయింది. రెండు సెకండ్లపాటు తల్లీ కూతుళ్ళ మధ్య భయంకర నిశ్శబ్దం రాజ్యం చేసింది. మరుక్షణం ఇద్దరూ ఒక్కసారిగా బావురు మన్నారు.

సికింద్రాబాద్
ఆదివారం 5-12-71.

మొన్న శుక్రవారం నాటి రాత్రి రాష్ట్రపతి రోడ్డు లోని భాగ్యలక్ష్మి బ్యాంకులో దొంగలు పడి, దాదాపు లక్షరూపాయలు విలువ చేసే కరెన్సీని దోచుకు పోయ్యారు. ఐరన్ సేఫ్ మీద దొరికిన వ్రేలి ముద్రల్ని బట్టి బ్యాంకు దోపిడీలో పాల్గున్న వ్యక్తులు యిద్దరేనని అభిప్రాయ పడుతున్నారు పోలీసులు.

శనివారం నాటి వుదయం బొల్లారం రైల్వే స్టేషనుకి సమీపంలో దాదాపు పాతికేళ్ళ

యువకుడి శవం ఒకటి కనిపించింది. భాగ్యలక్ష్మి బ్యాంకు ఐరన్ సేఫ్ మీది వ్రేలిముద్రల్లో ఒకటి శవం తాలూకు వ్రేలి ముద్రలతో సరిపోవడం వల్ల, అతడు దోపిడీ దొంగల్లో ఒకడై వుంటాడనీ, డబ్బు విషయంలో తోడు దొంగ లిద్దరూ తగాదా పడి, ఘర్షణలో రెండవ వ్యక్తి యితగాడి మీదికి రివాల్వర్ పేల్చి దోచుకోబడ్డ మొత్తాన్ని ఒక్కడే అపహరించి పలాయనం చిత్తగించి వుంటాడనీ పోలీసులు వూహిస్తూన్నారు.

హాతు డెవరో అతని వూరు పేరు ఏమిటో తెలలేదు. పోలీసులు దర్యాప్తు సాగిస్తున్నారు.

బాక్సు కట్టి ప్రచురించ బడ్డ పై వార్త క్రింద హాతుడి శవం తాలూకు ఫోటో కూడా ప్రచురింపబడి వుంది.

పుట్టెడు దుఃఖాన్ని గబుక్కున మింగి ముఖం తుడుచుకుంది మంగమ్మ. ఆమె ముఖం గంభీరంగా మారి పోయింది.

"వూరుకో కాంచన, ఏడ్చినంత మాత్రాన పోయిన వాడ్ని బ్రతికించుకో గలమా? బ్రతికి వుండగా మనల్ని సుఖ పెట్టాడు గనకనా పోయినందుకు దుఃఖించాలి?" అంటూ పమిట కొంగుతో కూతుర్ని కళ్ళు తుడిచింది. "వాడు మీ అన్నయ్యని తెలిస్తే పోలీసులు మనల్ని ప్రాణాలతో విడిచి పెట్టరు. వాడు మీ అన్నయ్యే కాదనుకో!"

కాంచన ఎక్కిళ్ళు పెడుతూ తల్లి కేసి చూచింది.

"పోయిన వాళ్ళ కోసం వున్న వాళ్ళు తమ బ్రతుకుల్ని బండలు చేసుకోరు. నువ్వు పెళ్ళి కావలసిన దానివి. నీ అన్న ఓ దోపిడీ దొంగ అని తెలిస్తే నిన్నెవడూ చేసుకోడు. కనీసం మన బాగు కోసం మనమూ రహ

స్యాన్ని బట్ట బయలు చెయ్యకూడదు. ఎరిగిన వాళ్ళేవరైనా మీ అన్నయ్య ఎక్కడని ప్రశ్నిస్తే, యింట్లోంచి పారిపోయి సైన్యంలో చేరిపొయ్యాడని చెప్పాలి! రహస్యాన్ని బైట పెట్టనని మాట యివ్వు"

"అలాగేనమ్మా!" కాంచన పమిట కొంగుని నోట కుక్కుకుని, గబాబా మెట్లెక్కి తన పక్క గదికేసి పారిపోయింది.

తల్లి మల్లమ్మ కూతురి కేసే చూస్తూ నిల్చుండి పోయింది.

4

చూస్తుండగానే రెండేళ్ళు గడిచి పోయినయ్. తల్లీ కూతుళ్ళ మధ్య 'రహస్యం' రహస్యంగానే వుండి పోయింది.

మల్లమ్మ పుత్రశోకంతో నానాటికీ క్షీణించ సాగింది కాంచన మాత్రం ఆ విషయాన్ని ఎప్పుడో మరిచి పోయింది.

కాంచన కిప్పుడు పద్దెనిమిదేళ్ళు. వయసుతో పాటు వొళ్ళు పెరిగింది. వొంపుల్లోని సొంపు పెరిగింది. చూపుల్లో చురుకుదనం, మాటల్లో నాజూకు దనం, నడకలో వొయ్యారం వాటికవే తరుము కొచ్చినయ్. పి. యు. సీ పాసై ప్రస్తుతం సికింద్రాబాద్‌లో టైపు నేర్చుకుంటోంది. ఆమె యిప్పుడు ముందులా ముతక బట్టలు కట్టడం లేదు. నైలెక్స్ చీరలూ లోనెక్ జాకెట్లూ తొడుగుతుంది. చేతికి వాచీ, చెవుల్లో రింగులూ, ఎత్తు మడిమల జోళ్ళూ, వానిటీ బాగు— అప్టుడేట్‌గా తయారై యింట్లోంచి మూడింటికి బైలు

దేరుతుంది. సాయింత్రం ఆరుదాటాక ఇల్లు చేరుకుంటుంది. నానాటికీ స్నేహితులూ, స్నేహితులతో బాటు నేని మాలు, పికార్లూ పెరగ సాగినయ్.

మల్లమ్మ కూతురు వాలకం చూచి దిగులు పడేది. కాని పల్లెత్తు మాట అనేది కాదు. ఆమెకు కొడుకయినా కూతురైనా కాంచనే. ఆమె మనసుని నొప్పించడం మల్లమ్మ కిష్టం లేదు.

కాంచన చక్కగా ముస్తాబై గడపదాటితే వీధి లోని కుర్రకారు వెర్రికుక్కల్లా వెంటబడేవారు. కాని కాంచన ఎవర్నీ లెక్కచేసేది కాదు. ఇష్టమైన వాళ్ళతో ఆడమగ బేధం లేకుండా నిర్భయంగా మాట్లాడేది. ముక్కుకి సూటిగా ప్రవర్తించేది.

ఆ రోజు ఆమె క్లాసు ముగించుకుని ఇన్స్టిట్యూట్ లోంచి బైట పడేసరికి సాయింత్రం ఐదైంది. గుమ్మంలోనే ఎదురయ్యాడో షోకిలా. గొట్టం పాంటు హిప్ పాకెట్ లోంచి ప్లాస్టిక్ దువ్వెన్ను బైటికి తీసి, నారపీచులాంటి క్రాపుని ఎగదువ్వుతూ, నటరాజ విగ్రహం భంగిమలో నిల్చుని వున్నాడు. కాంచన దురుసుగా ముందుకొచ్చి, దారి కడ్డు నిల్చున్న అతగాడి కాలి బొటనవ్రేలిమీద మడమతో కసిక్కిన నొక్కి, పడబోయి, అడుగు ముందుకి వేసి నిలదొక్కుకుంది. గొట్టంపాటువాడు దెబ్బ తిన్న కాలుని అమాంతం పైకెత్తి, వొట్టి కాలిమీద గిరికీలు కొట్టి "అయాం సారీ మేడమ్" అన్నాడు ఆ మాట ఎవరనాలో అర్థం కాక.

"నెవర్ మైండ్!" ఓ చిరునవ్వూ, ఓ చిలిపి చూపూ వాడి ముఖాన పడేసి, ముసి ముసి నవ్వులు నవ్వుకుంటూ ముందుకు నడిచింది కాంచన.

ఆ చిరునవ్వుకీ, ఆ చిలిపి చూపుకీ ఐసై పోయిన ఆ అపర మన్మధుడు, ఆ బాధని కూడా లెక్క చెయ్యకుండా కుంటుకుంటూనే ఆమె వెంటపడ్డాడు.

"ఈ పేడి ముఖాన్ని ఎక్కడ చూచాను చెప్మా!" కాంచన తన జ్ఞాపకాలను నెమరువేసుకుంటూనే నడుస్తోంది.

అతడామెను వెంబడిస్తూనే వున్నాడు.

స్టేషన్ ముందు 'మల్కాజ్‌గిరి' బస్ స్టాప్ వద్ద ఆగి వెనక్కి తిరిగింది కాంచన. ఆమెను వెంబడిస్తోన్న అందాల యువకుడు అతోలా నవ్వాడు. చంద్రవంకలా ముఖమంతా వ్యాపించిన పొగచూరిన పెదాలని చూచి "అయ్యోపాపం!" అనుకుంది కాంచన అసలే టీబి పేషెంటులా వున్నాడు. పైగా పక్షవాతం కూడానా? సానుభూతిగా ఓ దీర్ఘ నిశ్వాస వొదిలింది.

అంతలో మల్కాజ్‌గిరి బస్సురావడం, జనం దాని కేసి ఎగబడడం, ఆడవాళ్ళతో బాటు కాంచన కూడా బస్సులోకి చేరుకోవడం జరిగి పోయింది. కండక్టర్ బెల్లు మోగించాడు. బస్సు కదిలింది. కాంచన ఆ రమణారెడ్డి కోసం బస్సంతా కలియ జూచింది. అతగాడు గుమ్మం దగ్గర వ్రేలాడుతున్నాడు.

"సాహసివేరా డింభకా!" మనసులోనే అతగాడ్ని అభినందించింది కాంచన.

అంత జనంలోనూ అతగాడి చూపులు ఆమె కోసం పరితపిస్తున్నాయ్.

బస్సు మల్కాజ్‌గిరి బస్ స్టాండులో ఆగింది. కాంచన బస్సు దిగేసరికి ఆమెకోసం ఎదురుచూస్తూ నిల్చుని వున్నాడు రోమియో. కాంచన వాడి కేసి ఓ కొంటె చూపు

పారేసి, పమిట సర్దుకుంటూ ఇంటికేసి బయలు దేరింది. రోమియో ఆమెను వెంబడిస్తూన్నాడు. కాంచన ఏమను కుందో ఏమో, జనం అట్టే నడమాడని ఓ రోడ్డు మలుపులో చేతిలోని కర్చీఫ్ ని కాస్త క్రిందకి దిగ జార్చింది.రోమియో వొంగి దాన్నందుకున్నాడు.

"మేడమ్ మీ కర్చీఫ్!"

కాంచన తిరిగి చూచింది. రోమియో నోరువాం కర తిరిగింది.అతగాడందించిన కర్చీఫ్ నందుకంటూ అతని కళ్ళల్లోకి చూచి "థాంక్ యూ వెరిమచ్" అంది కాంచన

5

మల్లమ్మ ఇంటి కాంపౌండులో చీకటి రాజ్యం చేస్తోంది. మేడ మీద గదిలో బెడ్ రూము లైటు బిక్కు బిక్కు మంటోంది. దొడ్లో పొట్ల పాదు క్రింద ఎవరో తచ్చాడుతున్నారు. నేలపై చేత్తో గొయ్యి తీస్తున్నారు

గంటలు గడిచిపోతున్నాయ్. అతని శరీరం చెమటతో తడిసి ముద్దయిపోయింది. కాని అతడు తన పని తాను చేసుకపోతున్నాడు దీక్షగా.

ఠాణాలో పన్నెండు గంటలు కొట్టారు.

అతని ప్రయత్నం ఫలించింది. అతని ముఖం సంతోషంతో విప్పారింది. తేలిగ్గా వూపిరి పీల్చుకున్నాడు. గోతిలోంచి ఓ సూట్ కేసుని బైటికి తీసాడు. జేబులోంచి కర్చీఫ్ తీసి శుభ్రంగా తుడిచాడు. సూట్ కేసు పట్టుకుని పైకి లేచాడు. అంతలో పక్క నున్న మొక్క చాటున ఏదో కదిలినట్టయింది. అతడు సూట్ కేసుని గట్టిగా పట్టుకుని నిశితంగా మొక్క కేసి చూశాడు.

అతని భుజం మీద ఏదో బరువుగా పడింది. వులిక్కి పడి వెనక్కి తిరిగాడు.

"మిస్టర్ ప్రేమ్‌కుమార్! యు ఆర్ అండర్ అరెస్ట్! వెర్రి మొర్రి వేషాలు వెయ్యకుండా నా వెంట నడువ్!" అన్నాడో ఆజానుబాహుడు.

అతని చేతిలో రివాల్వర్ గురి పెట్టబడి వుంది.

ప్రేమ్‌కుమార్ బిక్క మెహం వేశాడు. పక్క నున్న చెట్టు చాటు నుండి మరో యిద్దరు వ్యక్తులు అక్కడికి చేరుకున్నారు. ప్రేమ్‌కుమార్ చేతులికి బేడీలు తొడిగారు.

అంతలో దొడ్డి తలుపులు తెరిచిన చప్పుడు వినిపించింది. లైటు కూడా వెలిగింది.

"మీ పని పూర్తయినట్టేగా ఇన్‌స్పెక్టర్?" అంటూ కాంచన అక్కడికి చేరుకుంది. ఆమె వెనకాలే ఎదురింటి పద్మ, మల్లమ్మ కూడా వున్నారు.

"థాంక్ యూ మిస్ కాంచనా. మీ సహాకారం వల్ల ఒక హంతకుడిని పట్టుకున్నాము" అన్నాడు ఇన్‌స్పెక్టర్.

"ఏమిటి బాబూ యిదంతా? ఎవరతను? అతడ్ని ఎందుకు అరెస్టు చేసినట్టు?" అని ప్రశ్నించింది మల్లమ్మ ఇన్‌స్పెక్టర్ని వుద్దేశించి.

"మీకుమారుడు సురేష్ బాబు తో తిరుగుతూ వుండే వాడు యీ ప్రేమ్‌కుమార్. రెండేళ్ళ క్రితం భాగ్యలక్ష్మి బాంకుని దోచుకున్నది వీరిద్దరే. సురేష్‌కి ఎందుకో మిత్రుడ్ని మోసగించి దోచుకున్న డబ్బంతా తానే కాజెయ్యాలన్న తలంపు కలిగింది. అతనికళ్ళల్లో కారంచల్లి సూట్‌కేసుతో పారిపోయి ఆ రాత్రి ఇల్లు చేరుకున్నాడు. ప్రేమ్‌కుమార్ మిత్రుడి వుద్దేశాన్ని ఎలాగో పసికట్టాడు.

అప్పటి కప్పుడే అతడ్ని వెంటాడాడు.

"ఆ రాత్రి ప్రేమ్‌కుమార్ ఇక్కడికి చేరుకుని కిటికీ వూచల్ని వొంచి ఇంట్లో ప్రవేశించాడు. సురేష్ బాబు ముందుగానే జాగ్రత్త పడి సూట్ కేసుని దొడ్లో పొట్ల పొదు క్రింద పాతి పెట్టాడు. ప్రేమ్‌కుమార్ యింట్లో ప్రవేశించగానే దొడ్డి గుమ్మం లోంచి బైట పడి పారి పోయ్యాడు. ప్రేమ్‌కుమార్‌కి సూట్ కేసు గానీ మిత్రుడి ఆచూకీ గానీ అంతుపట్ట లేదు. ద్రోహంచేసిన మిత్రుడ్ని ఎలాగో మట్టు పెట్టాలని బయలు దేరాడు. ఎలాగో అతడి ఆచూకి తెలుసుకొని ఆ రాత్రికి రాత్రే సురేష్‌ని బొల్లారం రైల్వేస్టేషన్‌కి సమీపంలో హత్య చేసి పారి పోయ్యాడు.

"బాంకు దోపిడీ విషయం తెలియగానే మేము కార్య రంగంలోకి ప్రవేశించాము. ఐరన్ సేఫ్ మీద దొరికిన వ్రేలి ముద్రల సాయంతో హత్య చెయ్య బడిన సురేష్ దోపిడి దొంగలో ఒకడని మాత్రం తెలుసుకున్నాం. కాని హత్య చేసిన వ్యక్తి ఆచూకీ గానీ, దోచుకో బడిన డబ్బు ఆ చూకిగానీ మాకు అంతు పట్టలేదు.

"అయితే, ఆ రాత్రి సురేష్ బాబు సూట్ కేసుతో ఇంట్లో ప్రవేశించడం, అతడ్ని వెతుక్కుంటూ ప్రేమ్ కుమార్ ఆ తరువాత యిక్కడికి చేరుకోవడం మీ కెదు రింట్లో వుంటున్న మిష్టర్ శేఖర్ చూశారు ఆ తరువాత బాంకు దోపిడీ విషయమై పత్రికల్లో చదివే వరకూ అసలు విషయం వీరికి అర్ధం కాలేదు. తనకు తెలిసిన విషయాన్ని కూడా శేఖర్ అప్పుడు మాకు తెలియపరిచ లేదు.

"కాని ఒక బాధ్యతగల పౌరుడిగా వారావిషయమై అనుక్షణం ఆలోచిస్తూనే వున్నారు.ఆ మధ్య అంటే రెండు

మూడు వారాల క్రితం ప్రేమ్ కుమార్ మీ ఇంటి పరిసరాల్లో తచ్చాడడం మిస్టర్ శేఖర్ చూశారు. వెంటనే వారికి రెండేళ్ళ క్రితం జరిగిన సంఘటన గుర్తుకొచ్చింది. సురేష్‌ని హత్య చేసింది ప్రేమ్‌కుమారే అయివుంటాడనీ, బాంకులోంచి తస్కరింప బడిన పైకం ప్రేమ్‌కుమార్ కి అందలేదని, అందుకనే అతడలా ఇంటిచుట్టూ తచ్చాడు తున్నాడనీ వూహించారు. వెంటనే తన చెల్లెలు పద్మ ద్వారా కాంచనతో పరిచయం కలిగించుకుని, తన అనుమానం కాస్తా కాంచనకి తెలియపరచాడు. తాను ప్రేమ్‌కుమార్‌ని ప్రేమిస్తున్నట్టు నటించి అతని నిజ స్వరూపం తెలుసుకోమని ఆదేశించారు. కాంచన తన అన్నయ్యను హత్య చేసిన దుర్మార్గుడ్ని పోలీసులు కప్పగించేందుకు నడుం కట్టుకుంది. మిస్టర్ శేఖర్ ఆదేశాన్ననుసరించి ప్రేమ్ కుమార్‌ని ఆకర్షించింది. ఆమె ప్రయత్నం ఫలించింది. పొట్లపాదు క్రింద పాతిపెట్ట బడిన సూట్ కేసుతో సహా మీ సురేష్‌ని హత్య చేసిన దుర్మార్గుడు పట్టు బడ్డాడు" అన్నాడు ఇన్స్‌పెక్టర్, కాంచన వంక కృతజ్ఞతగా చూస్తూ.

ఇన్స్‌పెక్టర్, వచ్చితన్ని మరి క్రాస్ ప్రశ్నలు వేసి చంపేస్తున్నాడు.

"అయితే కోపంలో మీ స్నేహితుడ్ని కొట్టానంటారు?" అడిగాడు ఇన్స్‌పెక్టర్.

"అవునండి"

"మీ స్నేహితుడు ఏమన్నాడు?"

"నా కివ్వ వలసిన డబ్బు ఇవ్వలేదు సరికదా 'ఇష్టం వచ్చిన వెధవ దగ్గరికి వెళ్ళి చెప్పుకో' అన్నాడండి. అందుకే కదండి మీ దగ్గరకు వచ్చి చెప్పుకోవడం!" అంటించాడు చురక మెల్లగా.

నేరాలు-పరిశోధనలు

—టెంపోనాద్

14. డాక్టర్ మార్టిన్ లూథర్ కింగ్ హత్య

(ఎఫ్.బి.ఐ. వారి పరిశోధన)

ఆ రోజు ఏప్రిల్ నాలుగు, పందొమ్మిది వందల అరవై ఎనిమిది.

సాయంత్రం అయిదున్నర గంటల సమయం.

అమెరికా, టెన్నెస్సీ రాష్ట్రంలోని మెంఫిస్ పట్టణంలో ఒక చిన్న హోటల్. అతి సాధారణంగా కనిపిస్తున్న ఒక వ్యక్తి తన గదిలో నుండి ప్రక్కనే వున్న నీళ్ళ గది లోకి ప్రవేశించాడు. తలుపులు వేసుకున్నాడు.

తన చేతిలో వున్న చిన్న సంచినీ తెరిచి, లో నుండి ఒక ఏ-క్లాస్ టెలిస్కోపిక్ రైఫిల్‌నీ, డండం తూటాలనీ పైకి తీశాడు. తూటాలను రైఫిల్ లోకి ఎక్కించి, కిటికీ దగ్గరకు వచ్చాడు.

కిటికీ తలుపును తెరిచి అంచు మీద రైఫిల్‌ని ఆపు ర్చాడు. 'టెలిస్కోప్ సైట్' ద్వారా ఎదురుగా రెండువందల అడుగులు దూరంలో వున్న 'లోరైన్ మోటల్' బాల్కనీ వైపు గురి చూసుకొని, ఓపికగా ఎదురు చూస్తూ నిలబడ్డాడు.

సరిగ్గా ఆరుగంటల ఒక నిముషం అయింది.డాక్టర్

మార్టిన్ లూథర్ కింగ్ సరిగ్గా ఆ సమయంలో బాల్కనీ మీదకు వచ్చాడు. ఆ క్షణంలోనే ఆగంతకుడు, రైఫిల్ ని లూథర్ కింగ్ గుండెల మీదకు గురిచూసి ట్రిగ్గర్ నొక్కాడు.

రైఫిల్ 'ఢాం' అంది. అంతే! డాక్టర్ కింగ్ నిర్జీవంగా నేల కూలాడు!

కిటికీ దగ్గరున్న హంతకుడు తృప్తిగా నవ్వుకొన్నాడు ఎలాంటి అదురు బెదురు లేకుండా రైఫిల్ ని ఒక కాగితంలో చుట్టి సంచీలో పడేశాడు. కిటికీ తలుపులను రుమాలుతో శుభ్రంగా తుడిచి. నీళ్ళగదినుండి బయట పడి, హోటల్ వరండాలోకి వచ్చాడు.

"అరే! ఎక్కడో పిస్టల్ పేలిన శబ్దం విన్పించిందే" అన్నాడు హోటల్ మేనేజర్.

"ఆఁ! అవును. నేనూ విన్నాను" అన్నాడు హంతకుడు. హోటల్ బయటకు వచ్చి అక్కడ పార్క్ చేసివున్న తన 1966 మోడల్ ఫోర్ ముస్టాంగ్ లోకి దూరాడు. కారు అక్కడి నుండి దూసుకుంటూ వెళ్ళిపోయింది.

* * *

డాక్టర్ మార్టిన్ లూథర్ కింగ్ హత్య ఆ విధంగా, ఎలాంటి అవాంతారాలు లేకుండా పకడ్బందీగా జరిగిపోయింది.

డాక్టర్ కింగ్ ని గురించి తెలియని వారు అరుదు. అమెరికాలో నీగ్రో ప్రజల అభిమాన నాయకుడు. మనం గాంధీ అంటే ఎంతగా గౌరవిస్తామో, అక్కడి నీగ్రోలు అయన్ని అంతగా గౌరవిస్తారు. ఆయన అమెరికన్ గాంధీ!

అమెరికన్లు అంతా ఒకటే నని తెల్ల వాళ్ళు—నల్లవాళ్ళు అనే తారతమ్యాలు లేవనీ, శాంతి కోసం జీవించడమే అందరి ధ్యేయమనీ ప్రబోధించిన గొప్ప సివిల్ రైట్స్ లీడర్, శాంతి కాముకుడు డాక్టర్ కింగ్.

హత్య జరిగిన తరువాత మరో అయిదు నిముషాల కల్లా మెంఫిస్ పోలీసులతో పాటే ఎఫ్.బి.ఐ. ఏజెంట్లు కూడా రంగంలోకి వచ్చారు.

డాక్టర్ లూథర్ కింగ్ హత్యావార్త అమెరికా మొత్తాన్ని దుఃఖంలో ముంచి వేసింది.

వాషింగ్టన్‌లో వున్న ఎఫ్.బి.ఐ. సంస్థ అధికారి, డైరెక్టర్ అయిన జె. ఎడ్గార్ హూవర్ స్వయంగా కేసు పర్యవేక్షణకు పూనుకున్నాడు.

నిముషాల మీద దర్యాప్తులో చిన్న చిన్న 'క్లూ' లు బయట పడసాగాయి. హత్యా స్థలానికి ఎదురుగా వున్న హోటల్లో నుండే హంతకుడు రైఫిల్ పేల్చి వుండాలని పోలీసులు ధృవీకరించారు. ఆ తర్వాత హంతకుడు ఉపయోగించిన నీళ్ళగదిని కూడా పోలీసులు క్షుణ్ణంగా గాలించారు. అయితే అక్కడ వారికి హంతకుణ్ణి గురించి తెలిపే ఆధారాలేవీ దొరకలేదు.

"జాన్ విల్లార్డ్ అనే వ్యక్తి ఆ గదిని ఈ రోజు మధ్యాహ్నం మూడున్నరకు ఖాళీ చేసి వెళ్ళిపోయాడు" అన్నాడు హోటల్ మేనేజర్. అతనిఆనవాళ్లు వివరించాడు.

"మరీ పొట్టి అనడానికి వీల్లేదు. మీడియం హైట్. ఊదా రంగు జుత్తు. నుదుటి మీద, కుడి కంటి నొసలు పై భాగాన చిన్న గాయం గుర్తు కూడా వున్నట్టు గుర్తు" అన్నాడు.

అప్పుడే పోలీసులకు మెంఫిస్ పట్టణంలోనే మరో

చోట రోడ్డు ప్రక్కన పడివున్న చిన్న ప్లాస్టిక్ సంచీ కని పించింది. ఆ సంచిలో ఒక రెమింగ్టన్ పెలిస్కోప్ రైఫిల్, ఒక నలిగిపోయిన దుప్పటి, బనియన్, అండర్ వేర్ డ్రాయరు, మరికొన్ని టాయ్‌లెట్ వస్తువులు కనిపించాయి.

రైఫిల్ మీద గానీ, మరో దాని మీద గాని పోలీసులు ఎలాంటి వ్రేలి ముద్రల్ని లాగ లేక పోయారు. లాబొరేటరీలో, తమకు దొరికిన రైఫిల్లో నుండి 'టెస్ట్ ఫైర్' చేసి, తూటాను పరిశీలించి అదే హత్యాయుధం అని నిర్ణయించారు.

ఆ తర్వాత రోజు పరిశోధనలో పోలీసులు తమకు దొరికిన రైఫిల్, బిర్మింగ్ హామ్ పట్టణంలో వున్న ఒక 'కంపెనీ' ద్వారా అమ్మడు పోయినట్లు కనుక్కున్నారు. ఆ కంపెనీ పాత రికార్డులు, బిల్లులు తిరగేసి ఒకానొక హార్వే లోమైర్ అనే వ్యక్తి దానిని కొన్నట్లు ధృవీకరించారు. అయితే అందులో వున్న చిరునామా మాత్రం బోగస్ అని తేలిపోయింది. దాన్నిబట్టి లోమైర్, జాన్ విల్లార్డ్ కూడా ఒకడేననీ, అతనే హంతకుడు అయి వుండాలని పోలీసులు నిశ్చయించుకున్నారు.

అయితే ఆ తర్వాత వారి పరిశోధన మందగించింది. హంతకుడ్ని గురించి పూర్తిగా తెలియదు. ఆనవాళ్ళు కూడా పూర్తిగా లేవు. వ్రేలిముద్రలు ఏవైనా దొరికి వుంటే, దాన్ని బట్టి అయినా అతను పాత నేరస్థుడేమోనని ఫైళ్ళు తిరగేసి వుండేవారు.

పోలీసులు మరో ప్రక్కనుండి, హంతకుడు పారిపోడానికి ఉపయోగించిన ఫోర్డు కారు కోసం కూడా గాలిస్తున్నారు.

చివరకు ఏప్రిల్ 11 వ తేదీన ఆ కారు, మెంఫిస్

పట్టణానికి 350 మైళ్ళ దూరంలో వున్న అట్లాంటా నగర పొలిమేరల్లో రోడ్డు ప్రక్కన వదిలి వేయబడినట్టు పోలీసులు కనుక్కున్నారు.

ఆ కారును కూడా పోలీసులు 'శల్య పరీక్ష' చేయడం ప్రారంభించారు. కారు వెనుక సీట్లో వాళ్ళకి కొన్ని పచ్చరంగు దారపు పోగులు కనిపించాయి. మెంఫిస్‌లో హంతకుడు తన ప్లాస్టిక్ సంచిలో వదిలి పెట్టి వెళ్ళిపోయిన దుప్పటి తాలూకు దారపు పోగులని వాటిని నిర్ణయించారు. ఆ ఒక్క క్లూని బట్టి ఆ కారు హంతకుడిదేనని తెలిపోయింది

ఆ కారు పరీక్షల్లో మరో ముఖ్యమైన విషయం కూడా బయట పడింది. గ్లోవ్ కంపార్ట్‌మెంటులో దొరికిన కొన్ని పాతబిల్లుల వల్ల ఆ కారు లాస్ ఏంజెల్స్‌లో సర్వీస్ చేయబడినట్టు తెలిసింది. రెజిస్ట్రేషన్ నెంబర్ని బట్టి దర్యాప్తు చేయగా బర్మింగ్‌హామ్ పట్టణంలో ఒకానొక ఎరిక్ స్టార్వో గేల్ట్ అనే వ్యక్తిదని తెలిసి వచ్చింది. పోలీసులు వెంటనే గేల్ట్ కోసం పరిగెత్తారు. అయితే ఆ పాటికే హంతకుడు అక్కడి నుండి కూడా పరారయ్యాడు!

పోలీసులు అంతటితో కేసు వదిలి పెట్టలేదు. రోజులు గడుస్తున్న కొద్దీ మరి కొంత మంది డిటెక్టివ్‌లు, నిపుణులు కూడా నియమింపబడ్డారు.

పోలీసులకు దొరికిన సంచిలో అండర్ వేర్ డ్రాయర్ కూడా వున్నట్టు చెప్పబడింది కదా? ఆ డ్రాయర్ మీద లాండ్రీ వాళ్ళ గుర్తులు కూడా వున్నాయి. అయితే అవి చేతితో వేసినవి కావు. ఏదో ఒకవిధమైన ప్రెస్సింగ్ మెషిన్ ద్వారా ఆ గుర్తులు వేయబడ్డాయి.

దేశంలో వున్న ఎన్నోలక్షల లాండ్రీ షాపుల్లో, ఆ

డ్రాయర్ మీదున్న గుర్తులు ఎవరు వేసారో కనుక్కోవా లంటే మాటలు కాదు.

అందుకే పోలీసు అధికారులు సరాసరి న్యూయా ర్కులో వున్న ఆ మెషీన్‌లు తయారు చేసే ఫ్యాక్టరీకి వెళ్ళారు మేనేజర్‌తో సంప్రదించి, డ్రాయర్ మీద కనిపించిన గుర్తు యొక్క నమూనాను చూపించారు.

ఫ్యాక్టరీ మేనేజర్ కూడా ఓపికతో పాత రికార్డులు, మోడల్స్ తిరగేసి అలాంటి మెషీన్లని కొనుక్కున్న పది లాండ్రీ షాపుల అడ్రసులు ఇచ్చాడు.

పోలీసులు హంతకుడి చుట్టూ నెమ్మదిగా ఒక్కొక్క పోగుతో ఆ విధంగా వల అల్లడం ప్రారంభిం చారు. లాండ్రీ షాపుల దర్యాప్తులో చిట్ట చివరకు లాస్ ఏంజెల్స్ నగరం లోని ఒక షాపు వాడు హంతకుడి ఉడుపులను తామే 'డ్రైక్లీన్' చేసే వాళ్ళమని ఒప్పు కున్నాడు

ఆ షాపు వాడు చెప్పిన వివరాలను బట్టి హంత కుడు అతడేనని పోలీసులకు మరింతగా ధృవ పడింది. ఆ షాపు వాడు అందించిన చిరునామాకు వెళ్ళి చూసారు. కాని 'పంజరంలో పక్షి' ఈసారి కూడా పోలీసుల కంటే ముందే జాగ్రత్త పడి ఎగిరి పోయింది!

అయినా పోలీసులు నిరాశ చెందలేదు

ఆ ఇంటి చుట్టు ప్రక్కల వాళ్ళను విచారిస్తే, అతను డాన్సింగ్ స్కూల్‌కు వెళ్ళేవాడని ఒకతను క్లూ అందించాడు.

లాస్ ఏంజెల్స్‌లో నాలుగువందలకు పైగా డాన్సింగ్ నేర్పించే 'ట్రైనింగ్ సెంటర్స్' వున్నాయి దాంతో మొత్తం మూడు వందల మంది ఏజెంట్లు లాస్

ఏంజెల్స్ నగరాన్ని పూర్తిగా గాలించి వదిలి పెట్టారు. ఒకానొక స్కూల్లో ప్రిన్సిపాల్ మాత్రం ఎరిక్ గేల్ట్ అనే వ్యక్తి తమ వద్ద శిక్షణ పొందినట్టు ఒప్పుకున్నాడు. శిక్షణానంతరం అతను వున్న గ్రూప్, ప్రిన్సిపాల్ తో కలిసి గ్రూప్ ఫోటోను తీయించుకున్నారట! ప్రిన్సిపాల్ ఆ ఫోటోను తెప్పించి, అందులో నుండి ఎరిక్ ని వేలెత్తి చూపించాడు.

పోలీసులకు రొట్టె విరిగి నేతిలో పడ్డట్టయ్యింది. ప్రిన్సిపాల్ అంగీకారంతో ఆ ఫోటోను తమతో పట్టుకొచ్చేశారు.

మరుపటి రోజే హంతకుడి ఫోటోకి పోలీసులు వేలకొలది కాపీలు తయారు చేయించారు.

లాస్ ఏంజెల్స్, కాలిఫోర్నియా నగరాలలో వున్న ప్రతి హోటల్, బార్, క్లబ్బు, రెస్టోరెంట్ కి అతడి ఫోటోని పంచి పెట్టారు. ఎక్కడ ఏక్షణంలో కనిపించినా తమకు తెలియజేయవలసిందని ఆదేశాలు జారి చేశారు.

అయితే పోలీసులకు హంతకుడి అసలు పేరు ఏదై వుంటుందో మాత్రం అర్థం కాలేదు. వారి దర్యాప్తులో విల్లాల్ట్—లోమైర్—గాల్ట్ అందరూ ఒక్కరేనని నిర్ధుష్టంగా తేలిపోయింది.

హంతకుడి ఆచూకీ కోసం పోలీసులు పేపర్లలోనూ, స్పెషల్ బుల్లెటిన్స్ లోనూ ప్రకటనలు చేయించారు. అతని గురించి ఆచూకీ తెలిసిన వారికి వేయి డాలర్ల నగదు బహుమానం కూడా ఏర్పాటు చేయించారు.

బహుమానం అనేటప్పటికి అంతవరకు లేని ఉత్సాహం ప్రజల్లో కూడా మొలకెత్తింది. హంతకుడి ఆనవా

శృతో సరిపడే ఫలానా వ్యక్తిని ఫలానా చోట చూశా మనీ, ఫలానా థియేటర్లో కనిపించాడనీ రకరకాలుగా వార్తలు పోలీస్ హెడ్ క్వార్టర్స్‌ని చేరుకోసాగాయి.

పోలీసులు అన్నీ కూడా ఓపికగా దర్యాప్తు చేసి, ఎలాంటి ప్రయోజనం లేకపోవడంతో, నిరాశతో వెది మెలు విరచడం ప్రారంభించారు.

ఒకరోజు హఠాత్తుగా వారి పరిశోధన మలుపు తిరిగింది. 'ఎరిక్ ఎస్ గాల్ట్' అనే వ్యక్తి తన వద్ద అద్దెకు వుండే వాడనీ, గత నెల రోజుల నుండీ అతని గది తాళం వేయబడి వుందనీ ఒక ఆవిడ పోలీసులతో ఫిర్యాదు చేసింది.

పోలీసులు వెంటనే ఆమెను కలుసుకున్నారు. ఆమె చూపించిన గది తలుపులు విరగ్గొట్టి లోనికి ప్రవేశించారు. లోపల పరీక్షించిన అధికారులకు అది హంతకుడి స్థావరమేనని తెలిపోయింది.

అక్కడ వారికి కొన్ని పాత వస్తువులు, రేడియో, మార్టిన్ లూథర్ కింగ్ యొక్క వివిధ సైజుల ఫోటోలు, మెంఫిస్ పట్టణం యొక్క రోడ్డు మ్యాపులు మొదలైనవి కనిపించాయి. 'హత్యా పథకం' ఆ గదిలో కూర్చునే వేసుకో బడినట్లు తెలిపోయింది.

వ్రేలి ముద్రల కోసం పరీక్షించిన నిపుణులు అక్కడి వస్తువుల శుభ్రతకు ఆశ్చర్యపోయారు. నాలుగు గంటల పాటు శ్రమ పడిన వారికి, చివరన ఒక్క వ్రేలి ముద్ర తప్పితే మరేదీ దొరక లేదు.

ఆ ఒక్క వ్రేలి ముద్రతో హంతకుడి పూర్తి వివరాలు తెలుసుకోవాలంటే, సముద్రం తీరాన వుండే ఇసుక రేణువులను లెక్క పెట్టినంత కష్టం.

ఎఫ్.బి.ఐ. హెడ్ క్వార్టర్స్‌లో మొత్తం 820 లక్షల మంది యొక్క వ్రేలి ముద్రల రికార్డులు వున్నాయి. ఏదైనా,ఎవరిదైన మొత్తం పది వ్రేళ్ళ ముద్రలు వుండే 'సెట్' ని ఇచ్చి, అవి ఎవరివో చెప్ప మంటే అది వ్రేలి ముద్రల నిపుణులకి నిముషాల మీద పని.

అయితే దొరికిన ఒక్క వ్రేలి ముద్ర- ఏ వ్రేలిదో కూడా తెలియదు. ఆ ఒక్క దానితోపూర్తి వివరాలు తెలుసుకోవాలంటే మొత్తం 8200 లక్షల కార్డులు పరీక్షించాలి! అంటే సామాన్యమైన విషయం కాదు

ఏదో ఒక 'షార్ట్ కట్' లేనిదే పని జరగదని అధికారులు గ్రహించారు. హంతకుడు వేస్తున్న రకరకాల వేషాల్ని బట్టి, అతను మారు పేర్లతో తిరుగుతున్న దాన్ని బట్టి అతను ఇంతకు ముందే జైలుకు వెళ్ళి వచ్చిన పాత నేరస్థుడై వుండాలని అధికారులు వూహించారు.

పాత ఖైదీల రికార్డులు తిరగేద్దామన్నా అవి కూడా మొత్తం 53,000 దాకా వున్నాయి వాటిని మరి కొంత తగ్గిద్దామనే ఉద్దేశ్యంతో 25 నుండి 50 సంవత్సరాల మధ్యన వయస్సు వున్న నేరస్థుల రికార్డులు మాత్రమే బయటికి తీసారు. అవి మొత్తం 2,000 దాకా తేలాయి.

'బెస్ట్ ఎక్స్‌పర్ట్స్' అని పిలవబడే నిపుణులు అందరూ కూర్చుని తమ పరీక్షను ప్రారంభించారు చివరకు వారి పరిశోధన ఏప్రిల్ 19 వ తేదిన ఉదయం పది గంటలకు హఠాత్తుగా ఆగిపోయింది.

వాళ్ళ ఫైళ్ళలోని కార్డు నెంబరు 405,942 G తో హంతకుడి వ్రేలిముద్ర సరిపోయింది.

పోలీసులు అనుకున్నట్టుగా అతను పాతనేరస్థుడే. పేరు జేమ్స్ ఎర్ల్ రే. ఇల్లినాయిస్‌లో 1928 లో జన్మిం

అపరాధ పరిశోధన పోటీ—41 [ఫలితాలు]

డిసెంబర్ '71 నెల "అపరాధ పరిశోధన"లో నిర్వహించబడిన 'అపరాధ పరిశోధన పోటీ—41' కి సరియైన సమాధానాలు.

1. లెన్ డైటన్.
2. దక్షిణాయణం.
3. సత్యాగ్రహం.
4. జొన్నల గడ్డ.
5. పానశాలలు.

పై సమాధానంతో ఒకే ఒక్కరు శ్రీ ఈ వూరి బ్రహ్మానందము, ఈ వూరి పాలెం, గొట్టిపాడు పోస్టు, నర్సారావుపేట తాలుకా— వ్రాశారు. అయితే వారి కూపన్‌తో పాటు ప్రవేశ రుసుము (స్టాంపులు) జత పరచనందున అది చెల్లకుండా పోయింది. కాబట్టి ఆల్ కరెక్టుగా ఎవ్వరూ ఈసారి బహుమతి పొందనందుకు విచారిస్తున్నాం.

ఈ పోటీ ప్రారంభించినప్పటి నుండీ, ఒక నెలలో ఎవ్వరూ బహుమతి పొందకుండా పోవడం ఇదే మొదటి సారి. కాబట్టి ఇక మీదనైనా పాఠకులు పోటీ నిబంధనలన్నీ పూర్తిగా పాటించ వలసిందని కోరుతున్నాము.

—ఎడిటర్.

చాడు. ఆనాటి వరకు అతను మొత్తం రకరకాల నేరాల మీద 9 సార్లు జైలుకి వెళ్ళి వచ్చిన వాడే! మారణాయుధాలతో అతనికి బాగా పరిచయం వుంది!

హంతకుడి పూర్తి పేరు, వివారలు తెలుసుకోగానే పోలీసుల ఉత్సాహం ఇనుమడించింది.

సుమారు 500 మంది ఏజెంట్లు మళ్ళీ పరిశోధనలోకి దిగారు. హంతకుడి బంధువులను, స్నేహితులను కలుసుకొని ప్రశ్నించడం ప్రారంభించారు.

అయినా రోజులు గడుస్తున్నా అతను ఎక్కడా దొరక్కపోయేటప్పటికి అమెరికాదేశం వదిలి పెట్టి వెళ్ళిపోయాడేమోనని పోలీసులకు అనుమానం వేసింది.

మరో 80 మంది అధికారులు వైట్‌హౌస్ దగ్గరున్న 'పాస్‌పోర్టు ఆఫీసు' బిల్డింగులో కూర్చొని, జేమ్స్ ఎర్ల్ రే చివరిసారిగా జైల్లో నుండి విడుదలైన తర్వాత తారీఖు నుండి ఆ నాటి వరకు పాస్ పోర్ట్స్ కోసం వచ్చిన ఫైళ్ళను, అప్లికేషన్ ఫారాలనుపరిశీలించడం ప్రారంభించారు. అవి కూడా మొత్తం 15 లక్షలదాకా వున్నాయి.

చివరకు వాటిల్లో నుండి మొత్తం పాతిక దాకా ఫోటోలు, హంతకుడి ఆనవాళ్ళకి దగ్గరగా వుండడం చేత అధికారులు వెలికి తీశారు. వాటిని కూడా 'క్రాస్-ఎగ్జామిన్' చేయగా అంతవరకు వాళ్ళకు దొరికాడన్న హంతకుడు ఏనాడో జారిపోయాడని చివరకు తేలిపోయింది!

మే నెల 2 వ తేదీన హంతకుడు కొద్దిగా వేషం మార్చుకొని రేమన్ జార్జ్ స్నేడ్ అనే మారు పేరుతో లండన్‌కి పయనమైనట్టు అధికారులు తెలుసుకున్నారు.

ఎఫ్.బి.ఐ. హెడ్ క్వార్టర్స్ నుండి రహస్యంగా 'స్పెషల్ బుల్లెటిన్స్'అటు లండన్, కెనడా, మెక్సికో దేశా

లకీ, యూరోప్ దేశాల నగరాలకీ చేరుకున్నాయి.

జేమ్స్ ఎర్ల్ రే ఫోటో, వివరాలతో పాటే ప్రస్తుతం అతను రేమన్ జార్జ్ స్నేడ్ అనే మారు పేరుతో సంచరిస్తున్నాడనే విషయాన్ని కూడా తెలుపుతూ, ఎక్కడ ఎప్పుడు కనిపించినా తక్షణమే అరెస్టు చేయాలని కోరుతూ ఎఫ్.బి.ఐ. అధికారులు ఇచ్చిన వార్తలు ఆ బులెటిన్ల సారాంశం.

అంతే గాకుండా, పరిశోధన స్వయంగా సాగించడానికై రెండు వందల మంది స్పెషల్ ఏజెంట్లు కూడా విదేశాలకు పయనమయ్యారు.

చిట్ట చివరకు వారి శ్రమకు తగ్గ ఫలితం దొరికింది.

జూన్ 8 వ తేదిన, లండన్ విమానాశ్రయంలో బ్రుస్సెల్స్ కి వెళ్ళే విమానం ఎక్కబోతున్న రేమన్ జార్జ్ అలియాస్ జేమ్స్ ఎర్ల్ రే స్కాట్లాండ్ యార్డు పోలీసుల చేత అరెస్టు అయ్యాడు.

ఎఫ్.బి.ఐ. అధికారులు అతనిని జూలై 19 వ తేదిన అమెరికాకు విచారణకై తీసుకొచ్చారు. అతని మీద ఇంకా విచారణ జరుగుతోంది.

ఆ విధంగా హంతకుడి కోసం ఎఫ్.బి.ఐ. అధికారులు రెండు నెలలు శ్రమ పడవలసి వచ్చింది. ఆ రెండు నెలల్లోనూ మొత్తం 3,014 మంది ఏజెంట్లు పరిశోధనలో పాల్గొన్నారు. 5 00,000 మైళ్ళు ప్రయాణించారు మొత్తం 15 లక్షల రూపాయలు ఖర్చు పెట్టారు.

ఏమైతేనేం, పోలీసులు తలుచుకుంటే, సప్త సముద్రాలలో దాగినా నేరస్థుడిని పట్టుకో గలరని మరోసారి రుజువైంది.

నరమాంస భక్షకుడు

శ్రీ భగవాన్

సీరియల్

[జరిగిన కథ: బేగంపేట విమానాశ్రయం ప్రాంతంలో ఎనిమిది మంది నరమాంస భక్షకులు, ఒక వ్యక్తిని సజీవంగా పీక్కు తినటం ప్రొఫెసరు ధనంజయ చూశాడు. ఆ విషయం ఎంక్వయిరి చేయడానికి వెళ్ళిన మరో ముగ్గురు కానిస్టేబుల్స్ కూడా ఆ నరమాంస భక్షకులకు ఆహార మయ్యారు. ప్రొఫెసర్ ధనంజయ శరీరంలో కూడా విపరీతమార్పులు వచ్చి నరమాంస భక్షకుడుగా మారిపోయాడు. —ఇక చదవండి.]

[గత సంచిక తరువాయి]

3

"నాన్సెన్స్! దిసీజ్ టూమచ్! నగరంలో నరమాంస భక్షకులు తిరుగుతున్నారా? వాళ్ళని పట్టుకోడానికి వెళ్ళిన సబిన్స్పెక్టర్ జయరాం ప్రాణాలతో బయట పడి హాస్పిటల్లో చికిత్స పొందుతున్నాడా? వాళ్ళని కళ్లారా చూసిన ప్రొఫెసర్ ధనంజయ తనూ నరభక్షకుడిగా మారి పోయి, నౌకర్ని చంపి పీక్కు తిని, పూరి మీద పడ్డాడా? యూజిట్ పాసిబుల్!" గద్దించాడు కమీషనర్ ఆఫ్ పోలీస్ కోపంగా.

"యస్ సర్! దటీజ్ ఫాక్ట్! నరమాంస భక్షకులని మేము కళ్లారా చూడ లేదు కానీ ఆరుగురు కానిస్టేబుల్స్ చూశారు. అందులో ఒకతను సబిన్స్పెక్టర్ జయరాం కోసం తన ప్రాణాలు బలి వేసి అంతమై పోయాడు. నరభక్షకుడిగా మారి పోయిన ప్రొఫెసర్ ధనంజయని నేనూ చూశాను వాకళ్ల ఎదురే నడి రోడ్డు మీద యిద్దరు మనుషుల్ని చంపి పీక్కు తిన్నాడు. అతన్ని కస్టడీలోకి తీసుకోవడం మాకు సాధ్యం కాలేదు ఎన్ని సార్లు పిస్తోలుతో

కాల్చినా అన్ని బులెట్స్ూ ఆయన శరీరానికి తగిలి నిర్వీర్యంగా నేల రాలి పోయాయి. దానికి కారణం ఏమిటో, ఆయన శరీరంలో అలాంటి మార్పు ఎలా సంభవించిందో అర్థం కావడం లేదు." వినయంగా చెప్పాడు క్రైం బ్రాంచ్ డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ ఆనందరావ్.

కమీషనర్ అతని వైపు విసుగ్గా చూసి "నో! నేను నమ్మను. నాకు ఇరవై రెండేళ్ల సర్వీసు వుంది. ఎక్కడో మారు మూల ప్రాంతాల్లో నరభక్షకులు ఉన్నారని వినడమే గానీ, క్షణం క్రితం దాకా బాగా వున్న వాడు అలా మారి పోవడం కథల్లో జరగాల్సిన విషయమే కానీ వాస్తవం కాదు! మిస్టర్ ఆనంద రావ్! యీ విషయం పది మందికీ తెలిస్తే పోలీసు డిపార్ట్మెంట్ అసమర్థతకి నవ్వి పోతారు" అన్నాడు.

"యస్ సర్! కానీ ధనంజయని నేను స్వయంగా చూసి ఎటాక్ చేశాను. అందువల్ల ..." నసిగాడు ఆనందరావు.

"ఒకోసారి మన కళ్ళే మనల్ని మోసం చేస్తాయి. అందువల్ల చూసిందంతా నిజమనీ, విన్నదంతా యదార్థమనీ మనం భావించ కూడదు. పరిశోధన చేయ్యాలి. ఆధారాలు సంపాదించాలి." కటువుగా చెప్పాడు కమీషనర్.

"యస్ సర్! మీరు కూడా ఒకసారి ప్రొఫెసర్ ధనంజయని చూస్తే మంచిదనుకుంటాను. కార్లో నగరంలో తిరిగితే ఎక్కడో ఒక చోట ఆయన మనకి అవుపిస్తారు. పైగా ఆయన్ని ఫాలో అవమనీ, ఆయన బారి పడకుండా ముందుగానే ప్రజల్ని హెచ్చరించి కాపాడమని సి.ఐ.డి. లను నియమించాను. కనుక ఆయన ఏ ప్రాంతంలో సంచరిస్తున్నదీ మనం తెల్సుకోవచ్చు."

డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ ఆనందరావు తనని నమ్మించ డానికే ప్రయత్నిస్తున్నాడని గ్రహించిన కమీషనర్ సీరి యస్‌గా అతని వైపు చూసి "ఆల్ రైట్! పదండి! ఆ విచిత్రం ఏమిటో నేనూ చూస్తాను" అంటూ లేచాడు.

రాత్రి పదకొండు గంటలు కావస్తోంది. పోలీసు అధికార్లు ఎక్కిన జీప్ హైద్రాబాద్ రోడ్ల మీద వేగంగా పరిగెడుతోంది. నరభక్షకుడైన ధనంజయ ఏ ప్రాంతాల సంచరిస్తున్నదీ యింకా వర్తమానం అందలేదు

అబిడ్స్‌కి రాగానే "డ్రయివర్! స్టాప్." ఆదేశిం చాడు కమీషనర్. ఇంకా తెరిచివున్న బార్ లోంచి జనం కంగారుగా రోడ్డు మీదకి పరిగెత్తుకు వస్తున్నారు. కమీ షనర్ అభిప్రాయం గ్రహించినట్లు ఆనందరావు జీప్ దిగి వెళ్ళి పరిగెడుతున్న మనిషిని ఆపి విషయం ఏమిటని ప్రశ్నించాడు.

"ఎవరో ఇద్దరు దొంగలనుకుంటాను సార్! బార్ లోకి వచ్చి బాగా తాగారు. ఏదో దొంగ సొమ్ము విష యాంలో వాటాలు కుదరక తగాదా పడికొట్టుకున్నారు. అడ్డు వెళ్ళిన ఇదర్ని పొడిచి పారేశారు. కుర్చీలూ, టేబిల్సూ, బ్రాందీ బాటిల్సూ విసురుకుటున్నారు."ఆయా సపడుతూ చెప్పాడా మనిషి.

"ఆనందరావ్! లెటజ్ సీది మేటర్."అంటూ జీప్ దిగాడు కమీషనర్. ఆయన, ఆనందరావ్, సార్జెంట్లూ గబగబా బార్ వైపు నడిచారు. లోపల్నించి పరిగెత్తు కొస్తున్న జనం వాళ్ళని తోసుకుంటూనే వెళ్ళిపోయారు. పరిగెడుతున్నారు. లోపల కుర్చీలూ. సీసాలు, పట...పట మంటున్న శబ్దం స్పష్టంగా విన్పిస్తోంది.

కమీషనర్ బృందం బార్‌లో అడుగు పెట్టారు.

పాంట్లు వేసుకున్నయిద్దరు యువకులు దారుణంగా కొట్టుకుంటున్నారు. కుర్చీలు బల్లలూ విసురుకుంటూ రంకెలు వేస్తున్నారు. పోలీసులు అక్కడికి వచ్చారన్న ధ్యాసే లేదు వాళ్ళకి!

"చందూ మర్యాదగా ఆ డబ్బెక్కడ దాచి పెట్టావో చెప్పకపోతే యివాళ నీ ప్రాణం తీస్తాను." అన్నాడో యువకుడు బ్రాందీ సీసా గాలిలోకి ఎగరేస్తూ.

"అరేయ్ బిందూ! ఆ నగల విషయం ముందు చెప్పి నీ ప్రాణాలు కాపాడుకో! ఇవేళ నీ అంతం చూస్తాను." గర్జించాడు చందూ అనబడే యువకుడు కుర్చీ ఎత్తి విసురుతూ.

"సర్! వారం రోజుల క్రితం సేట్ కిషన్ చంద్ యింట్లో జొరబడి యింటిల్లపాదినీ హత్య చేసి రెండు లక్షల రూపాయల డబ్బూ నగలూ దోచుకు పోయింది వీళ్ళే సర్! వీళ్ళ కోసం నగర మంతా గాలిస్తున్నాం ఇప్పటికి దొరికారు వెళ్ళి కస్టడీలోకి తీసుకుంటాను." అని చెప్పి అడుగు ముందుకు వేశాడు ఆనందరావ్.

అతన్ని వారిస్తూ "ఆగు! తొందర పడక! ఇంతలో వాళ్ల ప్రాణాలేమీ పోవు! ఆ డబ్బూ, నగలూ ఎక్కడ దాచారో, ఇంకా ఎన్ని దొంగ తనాలూ. హత్యలూ చేశారో వాళ్లనే బయట పెట్టు కోనియ్" అన్నాడు కమీషనర్

ఆయన మాట సమంజస మనిపించింది ఆనందరావ్ కి. చందూ, బిందూలు ఆరి తేరిన దొంగలు. చాలా కాలంగా పోలీసుల కళ్ళు గప్పి ఎన్నో దొంగ తనాలూ. హత్యలూ చేస్తున్నారు. వీళ్ళు పట్టు బడక పోగా దొంగ సొమ్మంతా ఎక్కడ దాస్తున్నారో అంతు చిక్క లేదు పోలీసులకి.

ఇప్పుడు అప్రయత్నంగా వాళ్లు అవుపించారు. వంట యింటి కుందేళ్లలా ఎక్కడికి పారిపో లేరు. కాగా ఒకళ్లు విసిరిన ఆయుధాన్నుంచి మరొకరు తప్పించు కుంటూ ఆవేశంలో సర్వం మరచి పోయి అరుచు కుంటున్నారు. తమ గుట్టంతా బయట పెట్టు కుంటున్నారు! అలా కొట్టు కున్నంత సేపు వాళ్లకి ప్రమాదం జరగదు! ఒకళ్లు విసిరిన వస్తువు మరొకరికి తగలడం లేదసలు! మధ్యలోనే నేల రాలి పోతున్నాయి.

"బిందూ! దొంగ నాయాలా! నన్ను మోసం చేసి దోచిందంతా నువ్వొక్కడివే కాజెయ్యాలనుకుంటున్నా వటరా! నువ్వు దాచిన నగల్లో భాగం పంచితేనే గానీ యివాళ నిన్ను ప్రాణాలతో వదలనురా, బేవకూఫ్" అరుస్తూ టీపాయ్ పైకెత్తి విసిరాడు చందూ.

ఆ దెబ్బ నించి తప్పించుకొని పక్కకి ఎగురుతూ "ముందు నీ దగ్గరున్న కరెన్సీలో భాగం పంచరా! నా కళ్ళుగప్పి కలకత్తా పారి పోదామనుకున్నా వటరా! పుండాకోర్..." అంటూ రౌండ్ టేబిల్ ఎత్తి విసిరాడు బిందూ! అది మధ్యలోనే నేల మీద పడి ఫటక్ మని విరిగి పోయింది.

"రేయ్ బిందూ! ఇవాళతో నీ ఆయువు మూడింది. చావు" అంటూ బ్రాందీ సీసా విసిరాడు చందూ. తన మీదకి వచ్చిన బ్రాందీ సీసాని వొడుపుగా పట్టుకుని వికటంగా నవ్వాడు బిందూ.

"ఎవరి ఆయువు మూడిందో యిప్పుడు తెలుస్తుందిరా... నా కొడుకా..." అంటూ అదే బ్రాందీ సీసాని చందూ వైపు గురి చేసి విసిరాడు బిందూ. ఆ దెబ్బ నించి

తప్పించుకోడానికి క్రిందకి వంగాడు చందూ. వంగడంలో అతను కాలు జారి నేల మీద బోర్లా పడిపోయాడు.

కమీషనర్ కంగారు పడ్డాడు. పరిస్థితి విషమిస్తోం దని గ్రహించి ఆనందరావు వైపు చూశాడు. అతను లెదర్ కేసులోంచి రివాల్వర్ తీసి సిద్ధంగా పట్టుకుని సేఫ్టీ కాచ్ వూడ దీశాడు.

బిందూ వికటంగా నవ్వుతూ పరిగెత్తుకు వెళ్ళి బోర్లా పడ్డ చందు వీపు మీద బూటు కాలితో బలంగా తన్నాడు. మరుక్షణం పుట్ బాల్ లా ఎగిరి తూలి వెళ్ళి కింతలా పడిపోయాడు.

డిటెక్టివ్ ఇన్ స్పెక్టర్ ఆనందరావు రివాల్వర్ పోజిషన్ లో పట్టుకుని అడుగు ముందుకు వేశాడు. అదే సమయంలో...

బోర్లా పడివున్న చందూ స్ప్రింగ్ లా పైకి లేచి వెనక్కి తిరిగి చందూ వైపు వికృతంగా చూశాడు.

"మైగాడ్ ...." అన్నాడు కమీషనర్ ఆశ్చర్యంగా. ఆనందరావ్ అడుగు వెనక్కి వేశాడు.

చందూ కను గుడ్లు ఎర్రగా మారిపోయి ముందుకు పొడుచుకు వచ్చాయి. మోహం జేవురించింది. పై పెద వివి తోసుకుంటూ నాలుగు పై పళ్ళు కోరల్లా బయటకి పొడుచుకు వచ్చాయి. చేతుల గోళ్ళు పారల్లా విడిగా పెరిగిపోయి వున్నాయి.

చందూ భీకరంగా నవ్వుతూ బిందూ మీదికి దూకి అతని మెడ చుట్టూ గోళ్ళు దిగేశాడు! అంతే! బిందూ ఆర్తనాదం కర్ణ కఠోరంగా, హృదయ విదారకంగా ప్రతిధ్వనించింది.

రక్తం జివ్వున పైకి విర జిమ్మింది.

ఆనందరావు చేతిలోని రివాల్వర్ అప్రయత్నంగా నిప్పులు కక్కింది. దూసుకు వెళ్లిన ఆరు బుల్లెట్లూ చందూ శరీరాన్ని తాకి ఖంగు ఖంగు మని శబ్దం చేస్తూ నిర్వీర్యంగా నేల రాలి పోయాయి.

చందూ వికృతంగా నవ్వుతూ, కొన వూపిరితో వున్న బిందూ కుడి చెయ్యి పెరికి నోట్లో పెట్టుకుని నమల సాగాడు.

4

మూడో నాటి ఉదయం ఆరు గంటలైంది. డాక్టర్ భట్ అప్పుడే వచ్చిన న్యూస్ పేపరు అందుకున్నాడు. హెడ్ లైన్స్ వెంట ఆయన చూపులు వేగంగా పరిగెత్తాయి...

జంట నగరాల్లో నరమాంస భక్షకుల స్వైరవిహారం.

ప్రజల్లో భయాందోళనల నివారణకు ప్రభుత్వ ప్రయత్నం: పరిశోధనకు డిటెక్టివ్ నర్సన్ విముఖత.

హైదరాబాద్ : జనవరి 11— గత మూడు రోజులుగా జంట నగరాల్లో నరమాంస భక్షకులు విచ్చల విడిగా సంచరిస్తూ అందిన వాళ్ళని అందినట్లు చంపి తింటున్న విషయం మా పాఠకులకు విదితమే! ఇందుకు సంబంధించిన అతి ముఖ్యమైన వార్తలు కొన్ని యిక్కడ ప్రచురిస్తున్నాము.

జనవరి 8 వ తేది రాత్రి ప్రొఫెసర్ కపాడియాని బొంబాయి వెళ్లే విమానం ఎక్కించి తిరిగి వస్తున్న నోబెల్ బహుమతి గ్రహీత, పద్మభూషణ ప్రొఫెసర్ ధనంజయ మొదటి సారిగా నరమాంస భక్షకుల వునికిని గమనించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. దర్యాప్తు జరప

డానికి వెళ్లిన సబిన్‌స్పెక్టర్ జయరాం తీవ్రమైన ప్రమా దానికి లోనై గాయాలతో ఆసుపత్రికి చేర్చ బడ్డారు. యీ సంఘటన జరిగిన కొద్ది సేపటికే తన నివాసంలో వున్న ప్రొఫెసర్ ధనంజయ కూడా నరమాంస భక్షకుడిగా మారి పోయారు. తన నౌకర్ని చంపి వాన్ని భక్షించడం కళ్లారా చూసిన ఆయన కుమార్తె డాక్టర్ రాగిణి మతి చాంచలనం పొంది ప్రస్తుతం చికిత్స పొందుతున్నారు.

ప్రొఫెసర్ ధనంజయ నరమాంస భక్షకుడిగా మారిన విషయం విన్న పోలీసు కమీషనర్ స్వయంగా దర్యాప్తు జరపటానికి బయల్దేరి మార్గ మధ్యంలో తోడు దొంగ లయిన బిందూ, చందూలను బంధించ బోగా—ఇద్దరిలో ఒకడైన చందూ హఠాత్తుగా నర భక్షకుడిగా మారిపోయి తన సహచరుణ్ని చంపి తినేశాడు. పోలీసు లకి అందక నగరం మీద పడి మనుషుల్ని చంపి తింటు న్నాడు ప్రొఫెసర్ ధనంజయ, చందూలతో సహా యిప్పటికి దాదాపు ఇరవై మంది హఠాత్తుగా నర భక్ష కులుగా మారి పోయినట్లు యిప్పటి వరకూ అందిన వార్తల ద్వారా తెలుస్తున్నది.

నరమాంస భక్షకుల వివరాలు:—

నర భక్షకులుగా మారి పోతున్న వారు వికృత రూపాలను దాలుస్తున్నారు. పొడుగాటి పళ్లు, చేతులకి కోరల్లాంటి గోళ్లు మొలుచు కొస్తున్నాయి. మానవ త్వాన్ని పూర్తిగా మర్చి పోతున్నారు. భయంకరంగా గర్జించడము తప్ప మాట్లాడ లేకపోతున్నాడు. ఒకటి రెండు నిముషాల వ్యవధిలో మనుషులుగా వున్న వాళ్ళు హఠా త్తుగా నరభక్షకులుగా మారిపోవడం ప్రముఖులని కలవర పరుస్తున్నది. కేవలం కొద్ది తేడాలో వారిలో అలాంటి

మార్పు ఏ విధంగా సంభవిస్తున్నదో వైజ్ఞానికులు సైతం చెప్పలేక పోతున్నారు. పిస్తోళ్లతో కాల్చినా బుల్లెట్స్ నిర్వీర్యంగా నేల రాలి పోవడం ప్రపంచ వైజ్ఞానికుల నందర్ని కలవర పరుస్తున్నది. నర భక్షకులుగా మారి పోయిన వాళ్లని మళ్ల మామూలుగా మార్చడం సాధ్యం కాక పోవచ్చని సైంటిస్టులు కొందరు భావిస్తున్నారు.

మనుషులుగా వున్న వారు అర్థంతరంగా నర భక్షకులుగా ఎలా మారి పోతున్నారు? పిస్తోలు గుళ్ళు వారి శరీరాలని తాకినా ఎలాంటి హానీ ఎందుకు కల్గటం లేదు? అన్న సమస్య మీద చర్చలు జరపడానికి బొంబాయి సైంటిఫిక్ రిసెర్చి లేబరేటరీ నుండి కొందరు ప్రముఖులు ఆంధ్ర రాజధానికి రానున్నట్లు తెలుస్తున్నది.

పరిశోధనకు డిటెక్టివ్ నర్సన్ విముఖత:--

నర భక్షకుల కేసు విషయంలో పరిశోధనకు పూనుకుని రాష్ట్ర ప్రభుత్వాన్ని, ప్రజలను యీ గడ్డు సమస్య నుండి కాపాడమని ప్రభుత్వం అర్థించగా ప్రఖ్యాత డిటెక్టివ్ నర్సన్ అందుకు తీవ్ర విముఖతను ప్రదర్శించినట్లూ, ఆ సమస్యను పరిష్కరించడానికి తమ అసంతృప్తిని తెలియ పర్చి నట్లు విశ్వసనీయంగా తెలియ వస్తున్నది. అందుకు గల కారణాలను వివరించడానికి ప్రభుత్వ ప్రతినిధి నిరాకరించారు.

జంట నగరాల పోలీస్ కమీషనర్ ఆత్మారాం సారథ్యంలో డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ ఆనందరావు యీ నర భక్షకులను మట్టు పెట్టడానికి తీవ్రంగా కృషి చేస్తున్నారు. అవసరమైతే నరభక్షకులను మిషన్ గన్‌ల సహాయంతో అంతం చెయ్యడానికి ప్రభుత్వం ప్రత్యేక అధికారాలను యిచ్చినట్లు తెలుస్తున్నది. జంట నగరాలలోని

ప్రజలను తమ తమ ఇళ్ళల్లోనుండి బయటికి రావద్దని పోలీసు కమీషనర్ హెచ్చరిస్తున్నారు.

ఆ వార్తని అసాంతం చదివి గాఢంగా నిట్టూర్చాడు డాక్టర్ భట్. పేపరు మడిచి క్రిందికి దృష్టిని సారించాడు. అక్కడ తాజా వార్త!

హైద్రాబాద్. జనవరి 11:— ఇప్పుడే అందిన తాజా వార్తలని బట్టి నర భక్షకులను రూపు మాపడానికి వుపయోగించ బడిన మిషన్ గన్స్ వ్యర్థమైనాయనీ వాటి గుళ్ళు నర భక్షకులను ఏమి చెయ్యలేక పోయినాయని తెలుస్తున్నది. డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ ఆనందరావు ప్రత్యామ్నాయ ప్రయత్నాలను ఆరంభించారనీ. బొంబాయి నించి వస్తున్న సైంటిస్టులతో సమాలోచనలు జరిపిన అనంతరం తగు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చెయ్యగలరనీ తెలుస్తున్నది.

ఆ వార్త పక్కనే మరోచోట—

ప్రొఫెసర్ కపాడియా అదృశ్యం!

హైద్రాబాద్, జనవరి 11:- యీ నెల 8 వ తేది రాత్రి హైద్రాబాదు నుండి విమానంలో బయల్దేరిన ప్రొఫెసర్ కపాడియా నేటివరకూ బొంబాయి చేరలేదని తెలుస్తున్నది. అసలు ఆయన విమానంలో ప్రయాణం చేశారా? అన్నది ప్రభుత్వాన్ని కలవర పరుస్తున్నది. ప్రొఫెసర్ కపాడియా తను ప్రయాణించ వలసిన విమానం వైపు నడుస్తుండగా చాలమంది చూశారు. కానీ ఆయన విమానంలో ప్రయాణం చెయ్యలేదని వైమానికోద్యోగులూ, అందులో బొంబాయి వెళ్లిన యితర పాసింజర్లు తెలియ జేస్తున్నారు. ప్రొఫెసర్ కపాడియా కోసం పోలీసులు తీవ్రంగా పరిశోధన చేస్తున్నారు. ఆయన

కూడా యీ నగర భతుకులకి ఆహారమై పోయివుండ వచ్చునని అభిజ్ఞులు వూహాగానం చేసున్నారు. ఈవిషయమై ఒక నిర్ణయం తీసుకోడానికి రాష్ట్రస్థాయిలో ప్రభుత్వ ప్రతినిధుల— పోలీసు అధికారుల మధ్య సమావేశం యీ ఉదయం జరగ నున్నది.

ఆ వార్త లన్నీ చదివేసరికి డాక్టర్ భట్ మొహంలో రంగులు మారాయి. ఆవేశంతో పిడికిళ్లు బిగుసుకున్నాయి పటపట పళ్ళు కొరుకుతూ న్యూస్ పేపర్ని విసిరి కొట్టాడు. అంతలో—

"బాబూజీ... కాఫీ..." అంటూ నౌకరు కాఫీ కప్పు తెచ్చి డాక్టర్ ఎదురుగా టీపాయ్ మీద పెట్టి "అమ్మగారూ, పిల్లలూ వూర్నించి ఎప్పుడొస్తారు బాబూజీ ..." అని అడిగాడు.

"ఏమో! నాకు తెలియదు." చిరాకుగా అన్నాడు డాక్టర్ భట్. ముని వేళ్ళతో కణతలు నొక్కుకుంటూ "నాకోటు జేబులో టాబ్లెట్ వుంది. యిలా పట్టుకురా ..." అని చెప్పాడు. నౌకరు బట్టలస్టాండ్ వైపు వెళ్లాడు.

డాక్టర్ భట్ లోలోపలే మధన పడిపోతున్నాడు. ఎవ్వరికీ చెప్పుకోలేని మానసికాందోళనతో సత మతమై పోతున్నాడు. పేపర్లలో వార్తలు చదివే సరికి బాధతో, ఆవేదనతో ఆయన గుండెలు బరువెక్కాయి. అప్రయత్నంగా నేత్రాలు చెమ్మ గిల్లాయి.

"బాబూజీ! టాబ్లెట్ ...." అన్నాడు నౌకరు. అదే సమయంలో గదిమూల స్టాండ్ మీదవున్న టెలిఫోన్ రింగ్ అయింది. డాక్టర్ భట్ అదిరి పడ్డాడు. నౌకరు వైపు చూసే సహనం కూడా లేక టాబ్లెట్ అందుకొని నోట్లో వేసుకుని మింగి, ఒక్క గుక్క కాఫీ తాగి లేచి

చరా చరా టెలిఫోన్ వద్దకు వెళ్లి, విసురుగా రిసీవర్ అందుకుని, "యస్. డాక్టర్ భట్ స్పీకింగ్ ...." అన్నాడు. అవతల్నుంచి మెల్లిగా నవ్వు వినిపించింది.

"డాక్టర్! పేపర్లో న్యూస్ చదివారా?" అడిగాడు అవతలి మనిషి నవ్వుతూ.

డాక్టర్ భట్ జవాబివ్వలేదు. యిష్టం లేనట్లు మౌనంగా వుండిపోయాడు. అవతలి మనిషి ఒసారి పొడిగా దగ్గాడు.

"డాక్టర్! యీ ప్రకారంగా నరభక్షకుల సంఖ్య దినదిన ప్రవర్ధ మాన మవుతుంటే జంట నగరాల్లోని ప్రజల్లో సాల్గో వంతు మంది మరి రెండు రోజుల్లో నర భక్షకులుగా మారిపోయి మిగతా మూడొంతుల ప్రజల్ని ఆహారంగా కబళించి వేస్తారు. ఆ తర్వాత స్మశానంగా మారి పోయిన జంట నగరాల్లో పీక్కుతినడానికి మనిషనే వాడు దొరక్క నరభక్షకులంతా దేశం మీదా, దేశ ప్రజల మీద విరుచుకు పడతారు. దేశం యావత్తూ, అల్లకల్లో లమై పోతుంది గగ్గోలు పెడుతుంది. తన అసమర్థతను అంగీకరించలేని ప్రభుత్వం పేక మేడలా కూలిపోతుంది. అలాంటి తరుణం కోసమే మేము ఎదురు చూస్తున్నాము, డాక్టర్! బహుశా మరో వారం రోజుల్లో దేశం మా ఆధీనమై పోతుంది. అప్పుడు మీకు భారత రత్న బిరుదు యిచ్చి మేము సత్కరిస్తాము. మిమ్మల్ని విజ్ఞాన పీఠం మీద కూర్చో బెడతాము మీ ప్రతిభనూ, మేధస్సునూ గుర్తించని యీ ప్రభుత్వాధి పతులకు తగిన గుణపాఠం నేర్పుతాము. ఆ ఆనందాన్ని మీరు అనుభవించే రోజు అతి దగ్గర్లో వుంది వింటున్నారా డాక్టర్?"

డాక్టర్ భట్ మాట్లాడ లేదు. రెండు మో చేతులూ

బల్ల మీద ఆనించి తల వంచుకున్నాడు. ఆ మనిషి చెబుతున్న మాటలు ఆయన గుండెల్లో తుపాకి గుండ్లల్లా దూసుకు పోతున్నాయి. ఆయన శరీరంలోని అణువణువూ కంపిస్తోంది.

"మాట్లాడరేం డాక్టర్! నా మీద కోపం వచ్చిందా? అయాం సారీ! ఏం చెయ్యను చెప్పండి! మీకు ఆగ్రహం కలిగించడం నా అభిమతం కాదు! కానీ తప్పలేదు. డాక్టర్! మీ భార్యా, పిల్లలూ యిక్కడ క్షేమంగా వున్నారు. వాళ్ళకి ఏ లోటూ కలగకుండా కంటి రెప్పల్లా చూసుకుంటున్నాను. ఇంకెంత కాలం లెండి! డాక్టర్! జాగ్రత్తగా వినండి? ఇరవై నాలుగు గంటల్లోగా— నరభక్షకులని మామూలు మనుషులుగా మార్చే సిరప్ ఫార్ములా మీరు పూర్తి చెయ్యండి అది మా చేతికి యిచ్చిన మరుక్షణం మీ వాళ్ళు మా యింట్లో వుంటారు. ఏమంటారు?"

అప్పటికీ డాక్టర్ భట్ మాట్లాడలేదు. ఆయన మోహం కంద గడ్డలా ఎర్రగా తయారైంది.

"ఆలోచిస్తున్నారా డాక్టర్! ఇప్పుడు విచారించి ప్రయోజనం ఏమిటి చెప్పండి! నరభక్షకులని మళ్ళీ మనుషులుగా మార్చే ప్రయోగం మీరు పూర్తి చెయ్యాలి! ఇరువై నాలుగు గంటల్లోగా! అప్పుడే మా ప్రణాళిక విజయవంత మవుతుంది! ఈ పని మీరు తప్ప ఎవ్వరూ చెయ్యలేరు! మీరు ఫార్ములా రూపొందించి మా పరం చేస్తేనే గానీ మీ భార్యా బిడ్డల్ని కళ్ళ చూడలేరు! అర్థమైందా! కనుక..."

"అఁయ్...." మధ్యలోనే గర్జించాడు డాక్టర్ భట్. అరుపుకి గదిలో వున్న నౌకరు ఉలిక్కిపడ్డాడు.

"ఏమిటి డాక్టర్? ఏమైంది?" కంగారుగా అడిగాడు అవతలి మనిషి. ఆ ప్రశ్నకి సమాధానంగా టెలిఫోన్ చటుక్కున తెంపి వెనక్కి తిరిగాడు డాక్టర్ భట్! అంతే!

ఇంటి నౌకరు గుండెల్లో రాయి పడింది. గుడ్లప్పగించి గడగడ వణుకుతూ డాక్టర్ భట్ వైపు చూశాడు.

డాక్టర్ మొహం జేవురించింది. కనుగుడ్లు చింత నిప్పుల్లా ఎర్రగా తయారై ముందుకు పొడుచుకొచ్చాయి. పై పెదవిని తోసుకుంటూ కోరల్లాంటి నాలుగు పళ్ళు బయటికివచ్చాయి. చేతి గోళ్ళు పారల్లా పొడుగ్గా పెరిగిపోయాయి. డాక్టర్ భట్ నరభక్షకుడిగా మారిపోయాడు.

"అమ్మ బాబోయ్...." అరుస్తూ నౌకరు గాభరాగా వెనక్కి తిరగాడు.

డాక్టర్ భట్ భీకరంగా నవ్వుతూ ఒక్క అంగలో నౌకర్ని పట్టుకున్నాడు. అతన్ని కింద పడేసి గుండెల మీద కూర్చుని గోళ్ళతో పొట్ట పర్రున చీల్చి పారేశాడు. పేగులు బయటికి తీశాడు. రక్తం జివ్వు మంది.

నౌకరు ప్రాణాలు ఎగిరి పోయాయి. శరీరం గిలగిలా కొట్టుకుంటోంది.

డాక్టర్ భట్ వికటంగా నవ్వుతూ అరచెత్తో శవం మొహం మీద చరిచాడు. ఫట్ మంది. తల పగిలి పోయింది. మెదడు బయటికి వచ్చింది. డాక్టర్ భట్ శవం మీదకి వంగి నాలుక చాచి ఆత్రంగా కారుతున్న రక్తాన్ని జుర్రుకో సాగాడు.

—[సశేషం]

వింతలు విశేషాలు · విపరీతాలు

వంటింట్లో రైలు ప్రమాదం!

లీమాయ్ ఒక ఇంట్లో వంటవాడు. ఆ ఇంట్లో వంట గదికిటికీ వున్న వైపు వంద గజాల దూరంలో ఒక రైల్వే లైను వుంది. రైళ్ళ రాకపోకల శబ్దం విని అతను వాటి విషయంలో మంచి ఎక్స్‌పర్ట్ అయ్యాడు. కేవలం వస్తున్న బండి చేస్తున్న శబ్దాన్ని బట్టే అది ఎక్స్‌ప్రెస్ బండో లేక గూడ్సు బండో లేక వట్టి ఇంజన్ మాత్రమే అనో ఇట్టే చెప్ప గలిగే వాడు.

ఒకసారి అతను వంట పనిలో నిమగ్నుడై వుండగా రైలు వస్తున్న శబ్దం విన్పించింది. వెంటనే అతను తన పనిని అలాగే వదిలి పెట్టి రైల్వే లైను దగ్గరికి పరిగెత్తి, వస్తున్న రైలును ఆపి, పట్టాలలో ఎక్కడ లోపముందని అన్నాడు. అయితే గార్డు అతని మాటలు పట్టించుకోకుండా రైలుని ముందుకు వెళ్ళ నిచ్చాడు.

అంతే! రైలు అలా అరమైలు వెళ్ళిందో లేదో ఒకచోట ఉన్నట్టుండి బండి తిరగబడింది. పది మంది ప్రాణాలు కోల్పోగా, సుమారు వంద మంది తీవ్రంగా గాయపడ్డారు. ఇంజనీర్లు వచ్చి పరిశీలిస్తే, రైల్వే లైనులోని కొన్ని లోపాల వల్ల ఆ ప్రమాదం జరిగిందని నిర్ణయించారు.

ముందే వంటవాడు లీమాయ్ మాటలు వినివుంటే? ఈ సంఘటన డిశెంబర్ 4 న టోక్యోలో జరిగింది.


చిట్టీ- నల్లులన్నిట్నీ- చంపేస్తున్నా-
మనకు రేపట్నుంచి నల్లుల బాధే ఉండదు!

POLICE
Gopi

ఎంత శిక్ష?

ఒక్కో దేశంలో ఒక్కో రకమయిన శిక్షలు అమలులో వుంటాయి. అట్లాగే అట్లాంటిక్ మహాసముద్రం లో వున్న 'మెక్' అనే చిన్న ద్వీపంలో రోడ్ సైడ్ రోమియోలకు విధించే శిక్ష కూడా అతి విచిత్రమైనది.

ఏ యువకుడైనా, ఒక యువతిని ఏదైనా అంటే, అది కోర్టు వరకు గనక వస్తే, న్యాయధిపతులు ఆమెకు ఒక కత్తి, ఒక త్రాడు, ఒక వుంగరం ఇస్తారు. కత్తితో అతని తల నరక వచ్చు. త్రాడుతో వురి తీయ వచ్చు. లేదా ఉంగరాన్ని అతనికి తొడిగి వివాహం చేసుకోవచ్చు.

విశేషమేమిటంటే గత పదేళ్ళుగా ఇంత వరకు ఏ యువతి కూడా 'రోమియో' ను శిక్షించ లేదట. బహుశా ప్రేమ పడులే వివాహం చేసుకోడానికి ఇంట్లో పెద్దలు అనుమతించక పోయేసరికి, కూడబల్కుకొని కోర్టుకు ఎక్కుతున్నారేమో అని న్యాయాధికార్లులకు ప్రస్తుతం పెద్ద సమస్యగా తయారైంది.

ప్రమాదంలో ప్రమోదం!!

డేన్నీ లాడన్ సింగపూర్ లో నివసించేవాడు. అతను వఠి మూగ వాడే కాదు. చెవిటి కూడాను. అతని తల్లి తండ్రులు అతని కోసం ఎంతో డబ్బు ఖర్చు పెట్టారు కాని ఎలాంటి ప్రయోజనం లేక పోయింది. చదువు కోడానికి ఎటూ దారి లేక అతను పైలా పచ్చీసు లా తయారయ్యాడు.

మొన్న ఒక రౌడీల మూకతో అతను ఎందుకో ఘర్షన పడ్డాడు. దాంతో ఒక పది మంది రౌడీలు అతన్ని

చుట్టు ముట్టి, చావ చితక దన్ని, తలను బ్రద్దలు కొట్టి పారి పోయారు. తల్లి తండ్రులుఅతన్ని హాస్పిటల్లో చేర్పించడం, ఆపరేషన్ చేయడం జరిగి పోయింది.

ఆశ్చర్యం! అతనికి ఆ దెబ్బల వల్ల మాటలు రావడమే కాదు, హాయిగా అందరిలాగా వినడం కూడా జరిగింది. అంతటి 'మిరకిల్' ఎలా సాధ్యమైందో డాక్టర్లకి కూడా అర్థం కాలేదు.

1971 కి 'మేన్ ఆఫ్ ది ఇయర్' సింగపూర్ కి సంబంధించి నంత వరకు డేన్నీ లాడనే!

విధి వ్రాత!

థాయ్ పేయ్ లో నవంబర్ లో రాబర్ట్ అనే యువకుడు, పట్ట పగలే దారిని వెళ్తున్న మరో మహిళ పర్సు కాజేసి, అక్కడి పోలీసులకు దొరికి పోయాడు. అలా ఎందుకు చేశావు అని అడిగిందానికి అతను చెప్పిన జవాబు చాలా ఆశ్చర్యం కలిగించింది.

అతనొక ట్రక్కు డ్రైవరు. అంతకు క్రితం ఒకానొక జోతిష్కుడు అతనికి జోస్యం చెబుతూ, ప్రస్తుతం అతనికి క్లిష్టమైన దశ ప్రారంభమైందనీ, ఆ ట్రక్కే అతని చావుకు కారణమవుతుందని చెప్పాడట. ఆ చావు నుండి తప్పించుకోవాలని, అందు కని జైల్లో గడపాలనే ఉద్దేశ్యంతో, దొంగతనం చేసాడట.

ఇన్స్పెక్టర్ అతన్ని క్షమించి వదిలి పెట్టేస్తానన్నాడు. కావాలంటే ట్రక్కును ఓనరుకి అప్ప చెప్పి వచ్చి, తన ఇంట్లో నౌఖరుగా కుదర మన్నాడు. రాబర్ట్ అందుకు ఒప్పుకున్నాడు. ట్రక్కును తన యజమాని దగ్గరకు అతి జాగ్రత్తగా డ్రైవ్ చేసుకుంటూ తీసు కెళ్ళాడు.

యజమానికి అసలు విషయం చెప్పి, లెక్కలు చూసుకొని ట్రక్కును గారేజీలో పెట్టి తలుపులు మూస్తున్నాడు. అంతే! సరిగ్గా ఆసమయంలోనే చిన్న భూకంపం వచ్చింది. ట్రక్కు వున్నట్టుండి ముందుకు ఉరికి రాబర్ట్‌ని బలంగా గుద్దుకొంది. పాపం, ఆ క్షణంలోనే రాబర్ట్ తలుపుకి, ట్రక్కుకి మధ్యన చితికిపోయి ప్రాణాలు కోల్పోయాడు.

విధి వ్రాత అంటే ఇదేనేమో!

దుష్ట కారు!!

విస్కాన్సిన్‌లో జాన్ బోత్ వెల్ అనే వ్యాపార స్థుడి దగ్గర ఒక కారు వుండేది. ఆ కారుని ఎలాంటి దుర్ముహూర్తంలో కొన్నాడో గాని దానివల్ల అతనికి అన్ని సమస్యలే ఎదురయ్యాయి. రోజుకో సారైనా ఆ కారు ప్రమాదం పాలయ్యేది. పోలీసులకు 'జరిమానాలు' చెల్లించ లేక బాగా విసిగి పోయ్యాడు.

చివరకు కోపం వచ్చి దాన్ని అతి చౌకగా అమ్మేశాడు. కొనుగోలు దారు దాన్ని కొన్న 24 గంటల్లోనే టైరు ప్రేలి పోయి పెద్ద ప్రమాదానికి లోనైంది. మెకానిక్కులు ఆ కారును తమ ట్రక్కు వెనక బెల్టుతో కట్టుకొని గారేజీకి తీసుకు పోసాగరు.

మధ్య దూరంలో ఉన్నట్టుండి బెల్టు తెగి పోయింది. కారు కంట్రోల్ లేక పోవడంచేతరోడ్డు లో విపరీతమైన స్పీడులో ముందుకు ఉరికి, అలాఅలా మెలికలుతిరిగి పోతూ బోత్‌వెల్ మని తన మాజీ యజమాని జాన్ నడుపుతున్న ఫ్యాన్సీ స్టోర్సులోకి చొచ్చుకు పోయింది. పాపం దుకాణం లోని సీసా లన్నీ బద్దలయ్యాయి! కారులోని పెట్రోలు లీక్ అయ్యి పెద్ద మంట చెలరేగింది!

అంతర్జాతీయ గూఢచారులు

—శ్రీ యుగంధర్

10. క్రిస్టీన్ గ్రాన్‌విల్

(విన్‌స్టన్ చర్చిల్ పర్సనల్ గూఢచారిణి)

ఆ రోజు జూన్ 15, 1952, రాత్రి పది గంటల సమయం.

లండన్ మహా నగరంలో అప్పుడు కార్ల రద్దీ కొద్దిగా తగ్గింది. క్రిస్టీన్ గ్రాన్‌విల్, తన డ్యూటీ ముగించుకొని, తాను నివసిస్తున్న షెల్‌బార్న్ హోటల్‌కి తిరిగి వచ్చింది.

హాల్లో కౌంటర్ దగ్గరున్న మేనేజర్ ఆమెని చూసి విష్ చేశాడు.

క్రిస్టీన్ చిన్నగా నవ్వి, ప్రక్కనే వున్న మెట్లమ్మట పైకి వెళ్ళింది. వరండా దాటి తన గది దగ్గరకి వెళ్ళబోతున్న దల్లా తనను ఎవరో పిలిచి నట్టనిపించి అక్కడే ఆగింది.

"ఎవరూ? క్రిస్టీన్ కదూ?" అని ప్రశ్నించారు ఎవరో.

"అవును నేనే. మీకేం కావాలి?" అంటూ దగ్గరకు వచ్చింది ఆమె.

అంతే! బలమైన చేతులు ఆమె మీద పడ్డాయి. ఒక

చేయి గట్టిగా ఆమె నోటిని అదిమి పెట్టింది. రెండో చేయి ఆమె భుజాన్ని పట్టుకొని బలంగా ముందుకు లాగింది.

అకస్మాత్తుగా ఎవరో ఆ విధంగా మీద పడేటప్పటికి క్రిస్టిన్ బెదిరి పోయింది. అతన్ని విదిలించు కోడానికి గట్టిగా ప్రయత్నించింది.

"ఛీ! వదులు!.... ఎవరక్కడ.... నన్ను రక్షించండి!... హెల్ప్ మీ!" అంటూ గట్టిగా హోటల్ భవనం దద్దరిల్లేలా అరిచింది.

క్రింద హాల్లో వున్న మేనేజరికీ, మరి కొంత మందికి ఆ కేకలు వినిపించాయి. మీద లాబీలో ఎవరో పెనుగు లాడుతున్నట్టు గ్రహించ గానే అందరూ గబ గబా పైకి పరిగెత్తారు. నౌఖరు లైట్లు వెలిగించాడు.

అయితే అ పాటికే సమయం మించి పోయింది

వరండాలో క్రిస్టిన్ నేల మీద రక్తపు మడుగులో పడిపోయి వుంది. గుండెల్లో 12 అంగుళాల పొడవున్న ఒక పొడుగాటి కత్తి దిగబడి వుంది. కత్తి పోటు వల్ల రక్తం కారు తుంటే ఆమె బాధతో గిల గిల కొట్టు కుంటోంది.

ఆమె ప్రక్కనే ఒకతను నేల మీద కూర్చొని, చేతులతో మొహం కప్పుకొని చిన్నగా ఏడ్వసాగాడు.

"నా క్రిస్టిన్ డార్లింగ్‌ని నేనే చేతులారా చంపే శాను. నేను హంతకుణ్ణి. నన్ను బంధించండి. జైల్లో పడే యండి" అని కేకలు వేస్తూ లేచి నిలబడ్డాడు.

నౌఖర్లు అతని మీద పడి, ఒక గది లోకి లాక్కెళ్ళి లోపలికి తోసేసి, బయట గొళ్ళెం పెట్టేశారు. మేనేజర్

స్కాట్లాండ్ యార్డు పోలీసులకి, డాక్టర్ కి ఫోను చేశాడు.

అయితే డాక్టర్ వచ్చే లోపలే క్రిస్టిన్ చని పోయింది. ఆమె మరణం పట్ల హోటల్లోని వారందరూ ఎంతో విచారించారు.

గ్రాన్ విల్ క్రిస్టీన్ వయస్సు ముప్పై దాటింది. అయినా పాతికేళ్ళ పడుచులా అందంగా ఎప్పుడూ చలాకీగా వుంటుంది. ఆమె రెండవ ప్రపంచ యుద్ధం 1945 లో అంత మైనప్పటి నుండీ, ఆ హోటల్లోనే పర్మనెంటుగా ఒక గది అద్దెకు తీసుకొని నివసిస్తోంది. అలాంటి మనిషిని అతను ఎందుకు హత్య చేయ వలసి వచ్చిందో వారికి అర్థం కాలేదు.

పోలీసులు వచ్చిన వెంటనే క్రిస్టీన్ గదికి సీలు వేసి హంతకుడికి అరదండాలు వేసి, స్టేషనుకి లాక్కెళ్ళారు.

హంతకుడు పోలీసుల వద్ద ఏదీ దాచ లేదు. తన పేరు డెన్నిస్ జార్జ్ ముల్ డోని అన్నాడు. క్రిస్టీన్ ని తను ప్రాణ సమానంగా ప్రేమించాననీ, అందుకే ఆమెను తను హత్య చేశాననీ అన్నాడు. హత్య చేయడానికి గల కారణాలు చెప్పడానికి మాత్రం అతను నిరాకరించాడు. మతి చలించిన వాడిలా ఏదేదో వాగటం, నవ్వుతూ నవ్వుతూ చటుక్కున ఏడ్వటం, నేల మీద పడి దొర్లటం వగైరా పనులు చేసి, అందర్నీ కన్ ఫ్యూజ్ చేయసాగాడు.

స్కాట్లాండ్ యార్డులో చీఫ్ ఇన్స్పెక్టర్ జార్జ్ జెన్నింగ్స్ దర్యాప్తు ప్రారంభించాడు, హోటల్ మేనేజర్ ఎడ్గార్ వెల్స్ ద్వారా కొన్ని ఆశ్చర్యకరమైన విషయాలు బయట పడ్డాయి.

ఆమె ఆ హోటల్లో గత 1945 నుండి నివసిస్తున్న

ప్పటికీ, పడాదిలో అయిదారు నెలలు ఆమె లండన్‌లో వుండేది కాదట. అక్కడున్నన్ని రోజులూ ఏదో ఒక పర్మనెంటు ఉద్యోగమంటూ చేసేది కాదట.

ఉన్నతమైన కుటుంబానికి చెందిన స్త్రీలా కనిపించే ఆమె, ఒక్కోసారి క్లబ్బుల్లో డాన్సగర్ల్ గానూ వెయిటర్ గానూ, ఉద్యోగాలు చేయడం వారికి చాలా ఆశ్చర్యాన్ని కలిగించేదట.

"సుమారు 10 రకాల భాషలు ఘుణ్ణంగా మాట్లాడేది. ముఖ్యంగా ఆమెకు సముద్ర ప్రయాణమంటే విపరీతమైనా మోజు. అవకాశం చిక్కినప్పుడల్లా దక్షిణాఫ్రికా, అరబ్ దేశాలకు వెళ్ళే టూరిస్టు నౌకలల్లో 'సేల్స గర్ల్' గా చేరి వెళ్ళి వచ్చేది" అన్నాడు మేనేజర్.

హత్య జరగడానికి రెండు రోజుల క్రితమే ఆమె దక్షిణ ఆఫ్రికా నుండి తిరిగి వచ్చిందట.

పోలీసులు వివరాల కోసం, ఆమె గదిని ఘుణ్ణంగా వెతకడం ప్రారంభించారు.

సూట్ కేసులో ఆమె సాధారణంగా కట్టుకునే బట్టలు తప్పితే మరేవీ లేవు. డ్రాయర్‌లో న్నూ, బీరువాలోనూ చెప్పుకోదగ్గవి ఏవీ కనిపించలేదు. గది అతి మామూలుగా వుంది.

టేబుల్ మీద ఒక పెద్ద సైజు పాత రేడియో వుంది. గోడకు వున్న స్టాండు మీద చిన్న అలారం టైంపిస్, గదిలో ఒక మూల పాత రెఫ్రిజిరేటర్ కనిపించాయి.

"ఆ రేడియో పాడుతూండగా నేనెప్పుడూ చూడలేదు. ఆ డొక్కు రేడియోని పారవేసి మరో కొత్తది కొనుక్కోమని నేను అప్పుడప్పుడు చెబుతూనే వున్నాను.

అయినా ఆమె వినిపించుకోలేదు" అన్నాడు మేనేజర్.

ఇన్స్పెక్టర్కి, క్రిస్టీన్ ని గురించి ఆలోచిస్తున్న కొద్దీ ఆమె సాధారణ జీవితం వెనుక ఏదో పెద్ద రహస్యమే ఇమిడి వుండా లనిపించింది.

ఏదో అనుమానంతో ఇన్స్పెక్టర్ రేడియో వెనుక కవరు కున్న స్క్రూలు విడదీసి లోపల పరీక్షించాడు.

లోపల వున్న అతిచిన్న వైర్లెస్ సెట్టును చూడ గానే ఇన్స్పెక్టర్ అనుమానం ధృవపడింది.

వెంటనే మెకానిక్కులను పిలిపించి రెఫ్రిజరేటర్ని కూడా విప్పి చూడమన్నాడు. చివరకు అందులో కూడా ఒక రహస్యమైన అర బయట పడింది.

అందులో ఒక చిన్న లెదర్ బ్యాగ్ నిండుగా ఎన్నో ఫైళ్ళు అతి జాగ్రత్తగా దాచిపెట్టబడి వున్నాయి. మరో చిన్న సూట్ కేసులో అతి విలువైన 'యుద్ధ పతాకాలు' (వార్ మెడల్స్) ఆమె పేరున వున్నాయి.

అతి సాహస కృత్యాల లో ఆరితేరిన వ్యక్తులకు ప్రభుత్వం ఇచ్చే 'క్రాయిర్స డిగూరె' మెడల్ ఒకటి, ధైర్యానికి నిదర్శనంగా బహూక రించే 'కింగ్ జార్జ్' మెడల్స రెండూ, మిలిటరీలో ఉన్నత పదవులను పొందిన వారికి బ్రిటిష్ ప్రభుత్వం ఇచ్చే 'ఆర్డర్ ఆఫ్ బ్రిటిష్ ఎం పైర్' వాటితో పాటే పోలెండ్ దేశానికి చెందిన మరి కొన్ని జాతీయ పతాకాలు, అర్హతా పత్రాలు అందులో వున్నాయ్!

వాటిని చూడగానే ఇన్స్పెక్టర్ కి మతి పోయినంత పనయింది. లెదర్ బ్యాగ్లో వున్న కాగితాలను కూడా పరీక్షించాడు. అవన్నీ కూడా బ్రిటిష్ ప్రభుత్వపు వివిధ

శాఖల నుండి ఆమె సహాయానికి కృతజ్ఞతగా వ్రాసిన ఉత్తరాలే! బ్రిటిష్ ప్రధాన మంత్రి సర్ విన్స్టన్ చర్చిల్ ఆమెను పొగుడుతూ స్వదస్తూరితో వ్రాసిన ఉత్తరాలు, డజనుకు పైగా వున్నాయి!

అన్నీ పరీక్షించిన అధికారులకు క్రిస్టీన్ గ్రాన్ విల్ అసలు రంగు పూర్తిగా అర్థమైంది. ఆమె ఒక అతి సాధారణమైన సేల్స్ గర్ల్ కాదనీ, తమ ప్రభుత్వం తరుపున పని చేస్తున్న ఒక అతి ముఖ్యమైన గూఢచారి అనీ తెలిసి పోయింది.

ఆమె సూట్ కేసులో దొరికిన ఒక చిన్న పాకెట్ డైరీలో హత్యకావింప బడిన తేదీ క్రింద రెండు అడ్రసులు కనిపించాయి.

ఇన్స్పెక్టర్ ఎడ్గార్ వెల్స్ అది ఒక సాధారణమైన ప్రేమ హత్య కాదని, దాని వెనుక ఏదో పెద్ద కుట్ర దాగి వుండాలనీ నిర్ణయించుకున్నాడు.

వెంటనే అతను బ్రిటిష్ ప్రభుత్వపు ఇంటెలిజెన్స్ శాఖకు రిపోర్టు పంపించాడు. ఆ శాఖ అధికారులు క్రిస్టీన్. మరణ వార్త వినగానే షాక్ తిన్నట్టుగా ఫీలయ్యారు

హంతకుడు డెన్నిస్ జార్జిని 'గూఢచారి శాఖ' తమ కస్టడీలోకి తీసుకొని, దర్యాప్తు ప్రారంభించింది.

నాలుగు రోజులు డెన్నిస్ పిచ్చివాడి లాగానే నటించ గలిగాడు కానీ చివరకు అధికారుల ప్రశ్నలకు, వారి చిత్రహింసలకు తట్టుకోలేక పోయాడు. తాను ఒకానొక కమ్యూనిస్టు దేశపు గూఢచారిననీ, తమ దేశం లోని రహస్యాలు చాలా మట్టుకు క్రిస్టీన్ ద్వారా 'లీక్' అవుతున్నాయనే కారణం చేత ఆమెను హత

మార్చ వలసి వచ్చిందనీ నేరం ఒప్పుకున్నాడు.

నిజమే. క్రిస్టీన్ పోలెండు, బ్రిటిష్ దేశాల తరుపున యూరోపు, దక్షిణ ఆఫ్రికాలో 'కౌంటర్ ఇంటెలిజెన్స్ శాఖ' కు అధికారిణిగా ఆరేండ్లు పనిచేసిందట. ఆ ఆరెండ్లల్లోనూ 230 మంది విదేశ గూఢచారులను ఆమె తన చాకచక్యంతో బంధించ గలిగింది.

జర్మనుల మిలిటరీ ఎత్తులకు పై ఎత్తులు వేసి వారి ఆట కట్టించింది ఆమే నంటే ఎంతైనా ఆశ్చర్య మేస్తుంది.

ప్రపంచంలో ఇంగ్లాండు_ తన ప్రతిపత్తిని కోల్పోయే తరుణంలో విన్స్టన్ చర్చిల్ కి అండగా నిలిచి, ఆయన యొక్క అభిమానానికి, పొగడ్తలకి పాత్రురాలైంది ఒక స్త్రీ అంటే ప్రపంచ ప్రజలందరూ నివ్వెర పోక తప్పదు.

చివరకు అంతటి తెలివైన స్త్రీ ఒకడి చేత హత్య కావింప బడి దుర్మరణం పాలైందని వినగానే బ్రిటిష్ ప్రజలందరూ ఎంతో విచారించారు.

'ఇంటెలిజెన్స్ శాఖ' అధికారి మేజర్ ఆండ్రూ కెన్నడీ ఆమెకు పూర్తి మిలిటరీ మర్యాదలతో అంత్య క్రియలు జరిపించాలని ఆర్డరు జారీ చేశాడు.

ఆయన కూడా స్వయంగా అంత్య క్రియకు హాజరై తమ ప్రభుత్వం తరుపున ఆమెకు సెల్యూట్ కొట్టి, ఆమెకు గౌరవాన్ని ఆపాదించాడు.

ఆ తరువాత ఆమె మరణానికి కారకుడైన డెన్నిస్ కి మిలిటరీ కోర్టు మరణ శిక్ష విధించింది. 1952 లో సెప్టెంబరు నెలలో లండన్ లో అతను ఉరి తీయబడ్డాడు.

మీరే న్యాయ నిర్ణేతలు అయితే?—1

'విక్టరీ నర్సింగ్ హోమ్' బాగా పేరు పడ్డ ప్రైవేట్ ప్రసూతి చికిత్సా నిలయం. విశ్వం తన భార్య కమలను అందులోనే చేర్పించాడు.

ఆ హాస్పిటల్లో స్నానానికి కూడా ప్రత్యేకమైన వసతులు ఉన్నాయి. బాత్‌రూంలో వేడినీళ్ళ షవర్ కూడా వుంది. కమల ఒక రోజు స్నానానికని నీళ్ళగదిలోకి వెళ్ళి కొళాయి త్రిప్పే సరికి, సలసలా కాగుతున్న వేడి నీరు జల్లున ఆమె మీద పడింది. తల, భుజాలు, వీపు అంతా ఆ వేడికి బొబ్బలెత్తి, ఎర్రగా కమిలిపోయింది. ఆమె కేకలేస్తూ బయటికి పరిగెత్తింది. డాక్టరు క్షమాపణలు చెప్పుకున్నాడు. ఆ తర్వాత కొన్నాళ్ళకు కమల ప్రసవించింది. మరి కొన్ని రోజులకు డిస్చార్జి చేశారు. విశ్వంకి ఇచ్చిన బిల్లులో, ఆమె ఒళ్ళు కాలి పోయినందుకు గాను, చికిత్స కోసం వాడిన మందులకు కూడా ఛార్జీ చేయబడి వుంది. అది చూసి విశ్వం మండి పడ్డాడు. "ఎక్కువ మాట్లాడితే బిల్లులో ఒక్క నయాపైస కూడా ఇవ్వను. ఆరోగ్య నష్టం కింద దావా వేయగలను. స్నానాల గదిలో నీళ్ళను మరీ అంత వేడిలో వుంచటం పెద్ద తప్పు. ఇది హాస్పిటల్. ఇందులో వుంటున్నవారి క్షేమం చూసుకోవటం మీ ప్రథమ కర్తవ్యం. స్నానానికని వెళ్ళేవారు ప్రతిదీ ఎలా వుందో పరీక్ష చేస్తూ కూర్చోరు కదా?" అన్నాడు వాదిస్తూ.

"మాకు కూడా మందులు ఉచితంగా దొరకవు. వేడి నీళ్ళు ఇంతకంటే ఎక్కువ వేడి వుండరాదు అనే రూలు ఎక్కడా లేదు. నీళ్ళు ఎలా వున్నాయో చూసుకొన్న తర్వాత స్నానానికి దిగి వుండాలి. మీ అజాగ్రత్త వల్ల కొని తెచ్చుకునే వాటికి మేము బాధ్యులం కాము. మొత్తం బిల్లు చెల్లించ వలసిందే" అన్నాడు డాక్టరు.

చివరకు కేసు కోర్టుకెక్కింది. అక్కడ మీరే న్యాయ నిర్ణేతలుగా వుంటే తీర్పు ఎలా ఇస్తారు?

(జవాబు 175 వ పేజీలో)

87.

గూఢచారి. 088

గూఢచారి
088



088

కె.శివరామ్

అతను ఆ యింటి వైపు తదేకంగా చూస్తున్నాడు.

ఆ యింటిలో వున్న వర్మ బయటకు రావడానికి యింకా అరగంట కాల వ్యవధి వుంది. ఆ అరగంటలో తను ఆ యింటి ముందు ఆగి వున్న కారులోకి వెళ్ళి దాగుకోవాలి.

తను చేయబోవు కార్యం అతి సాహసమైనది. తనని ఎవరైనా పసిగట్టితే మరు క్షణం ప్రాణాలుండవు.

వర్మ, వర్మ శ్రీమతి వైశాలి యిద్దరే ఆ యింట్లో కాపురం వుంటున్నారని అతనికి తెల్సు. వర్మకు యెవరో కుట్రదారులతో సంబంధం వుందని అనుమానించాడు. వర్మను నీడలా వెంటాడాడు. తన అనుమానం ధృవపడింది.

ప్రతి రోజూ వర్మ తన కారులో కుట్రదారులను కల్సుకోడానికి ఇండియన్ సిల్క్ హౌస్ అని బోర్డున్న పెద్ద బట్టల కొట్టులోకి వెళ్ళుతాడు. ఆ తర్వాత యెటు వెళ్ళుతాడు? ఏం చేస్తాడు? తన శాయశక్తులా ప్రయత్నించాడు. కానీ తెలుసుకోలేక పోయాడు. వర్మ శత్రువులతో చేతులు కలిపాడని నిర్ధారణ అయింది. శత్రువులు యెవరు? వాళ్ళు చేయు గూడుపుఠాణీ యేమిటి? వర్మ పాత్రేమిటి? తను తెల్సుకోడానికి ఒక పథకం తయారు చేసుకున్నాడు. ఆ పథకం అనుగుణంగా కార్యరంగంలోకి దిగాడు.

తను స్పెషల్ బ్రాంచ్ ఏజెంట్ 088!! శత్రువు అని తెల్సిన తర్వాత తను తన విద్యుక్త ధర్మాన్ని నెఱవేర్చి తీరాలి. వర్మలాంటి చీడపురుగులను సమూలంగా నిర్మూలించాలి. వర్మను అనుసరిస్తూ శత్రువులను తను బంధించి తీరాలి అని ఆలోచించుకున్నాడు 088.

088 అటు యిటు చూసుకున్నాడు. వీధులు నిర్మా
ల్యంగా వున్నై. తనని యెవరూ గుర్తించరని
నమ్మకం కుదిరిన పిదప గబగబా అడుగులు వేశాడు.
ఇంటి అవరణలోకి ప్రవేశించాడు 088. ఇంటిలో
వున్న వర్మకు గానీ, వైశాలికి గానీ, దాసీకి గానీ
తను కన బడకూడదు. క్రోటన్సు ఆసరాగా తీసుకుని
నక్కుతూ కారు వద్దకు చేరుకున్నాడు.

గుండెలు గడగడ లాడుతున్నై. కారు డిక్కీలో
దాక్కుందామా? కారు వెనుక సీటులో దాగుదామా?
ఆలోచించాడు. డిక్కీలో దాగితే తన పథకం పారదు.
వెనుక సీటులోనే దాగి తీరాలి.

వర్మ ఒక్కడే కారులో బయలు దేరుతాడు.
కొంపదీసి అతని భార్యా వస్తే? లేక మరెవరైనా వచ్చి
వెనుక సీటులో కూర్చుంటే? తను అన్నిటికీ తయారు
గానే వుండాలి. ధైర్యం చేసి చప్పుడు గాకుండా కారు
డోర్ని తెరచాడు 088 లోపలకు ప్రవేశించి మళ్ళీ
చప్పుడు లేకుండా డోర్ని మూసుకునేశాడు.

కొద్ది సేపట్లో వర్మ వచ్చాడు యాధాలాపంగా
డ్రైవింగ్ సీటు ప్రక్క డోర్ని తెరిచి కూర్చుని స్టార్ట్
చేశాడు. వెనుక సీటులో వున్న 088 గుండెలు ధమధమ
లాడి పోతున్నై. తనకు అదృష్టం కల్సివచ్చింది. తను
శత్రువుల ముఠాలోకి జొరబడి తీరాలి. వూపిరి వుగ్గ
పట్టుకున్నాడు. కారు కుదుపులకు కదలకుండా వుండ
డానికి 088 అతి శ్రమ పడిపోతున్నాడు.

వర్మ మామూలుగానే డ్రైవ్ చేసుకుంటూ వెళ్ళు
తున్నాడు. 088 తన బలాన్నంతా కూడా గట్టుకున్నాడు
మెల్లగా లేచాడు. గభాలున వర్మ గొంతు పట్టేశాడు.

కారు ఆక్సిడెంటుకు గురవుతుందేమో నన్న శంక 088 మరువ లేదు. అన్నిటినీ సమాళించుకోడానికి సిద్ధంగానే వున్నాడు.

ఈ హాఠాత్సంఘటనకు వర్మ అదిరిపడి తలతిప్ప బోయాడు. అప్పటికే స్పృహ పోయింది. స్పృహపోయిన వర్మను ప్రక్కకు నెట్టేస్తూ స్టీరింగ్ వీల్‌ని పట్టుకుని కంట్రోల్ చేస్తూ, డ్రైవింగ్ సీటులోకి మారి పోయాడు 088. 088కి ముచ్చెమటలు పట్టుతున్నై. వర్మను వాళ్ళ అనుచరు లెవరైనా అను సరిస్తారేమోనని భయంగానే వుంది. తన చేతిలోని కారుని అతిజాగ్రత్తగా నడుపుకుంటూ వెళ్ళాడు.

బసంత్ స్ట్రీట్‌లోని ఎనభై ఎనిమిది నెంబరు గల యింటిలోకి కారుని తిప్పాడు 088.

కారాపి దిగి వర్మను అలాగ్గా ఎత్తుకుని యింట్లో కెళ్ళాడు. ఆ యింటిని 088 అద్దెకు తీసుకుని వారం రోజులే అవుతూంది. వర్మను అక్కడకు తీసుకు రావడానికే ఆ యింటిని అద్దెకు తీసుకున్నాడు. వర్మ వెళ్ళు దారిలోనే ఆ యిల్లుంది!

స్పృహలేని వర్మను తీగెలతో, బలంగా కట్టి పడేశాడు. అరవకుండా వుండడానికి జాగ్రత్త పడ్డాడు. వెంటనే మేకప్ బాక్సు నందుకుని అద్దం ముందు కూర్చున్నాడు 088.

సుమారు వారం పదిరోజుల నుండి వర్మలా మేకప్ చేసుకోడానికి 088 నేర్చుకుని వున్నాడు. తన ముఖాన్ని వర్మ ముఖంలా రోజూ మార్చుకుని తర్ఫీదు పొంది వున్న 088 ఆ రోజు వర్మలా తయారు గావడానికి అంత శ్రమ పడవల్సిన పని లేకుండా పోయింది.

కొన్ని నిముషాలలోనే 088, వర్మలా తయారై పోయాడు. గబగబా వచ్చి కారెక్కి స్టార్టు చేశాడు.

ఇండియన్ సిల్క్ హౌస్‌లో ఏం జరుగుతూంది.? అక్కడ నుండి వర్మ యెటు వెళ్ళుతున్నాడు? శత్రువులు చేయు గూడు పురాణీ ఏమిటి? శత్రువులు యెంత మంది వుంటారు? తను తెల్సుకోగలడా? ఆ శత్రువులను విచ్ఛిత్తి చేయగలడా? ఆలోచించుకుంటూ గుండెల వేగాన్ని తగ్గించుకోడానికి శ్రమపడుతూ 088 డ్రైవ్ చేస్తున్నాడు.

ఇండియన్ సిల్క్ హౌస్ ముందు కారాగింది. వర్మలా దిగి నడుస్తూ షాపులోనికి ప్రవేశించాడు 088. అక్కడేం చేయాలో తనకు తెలియదు. ఏం జరుగుతుందో అంతకంటే తెలియదు. చాలా మంది స్త్రీ పురుషులు బట్టల నాణ్యాన్ని తిలకిస్తూ బేరమాడుతున్నారు. సరాసరి నడుస్తూ వెళ్ళాడు 088. హఠాత్తుగా ఇద్దరు వ్యక్తులు ఆ వైపొకరు, ఈ వైపొకరూ వచ్చి 088 భుజాలను పట్టుకుని, "మార్నింగ్" అన్నారు. 088 అదిరిపడిపోయాడు. తనను పసిగట్టారా? ఎవరు వాళ్ళు? తనేం చెప్పాలి? తడబడి పోయిన 088 "వెరిగుడ్ మార్నింగ్!" అనేశాడు. ఇంతలో —

నాజూకుగా వున్న ఒక యువతి 088 కి ఎదురుగా వచ్చింది. ఆమె చేతిలో ఒక కళ్ళజోడుంది. ఆ జోడును 088కి పెట్టింది. ఆశ్చర్యం— 088కి యిప్పుడు కళ్ళు కనబడడం లేదు. ఆ కళ్ళజోడు చూడడానికి అద్దాలులా కనిబడినా, అవి అద్దాలు కావు. కూలింగ్ గ్లాస్‌లా కనబడు ప్లాస్టిక్ బిళ్ళలు. 088కి కళ్ళకు గంతలు కట్టినట్టయింది. ముందు అడుగు వేయడానికి జంకి పోయాడు.

తడబడి పోయాడు

భుజాలు పట్టుకున్న ఇద్దరు వ్యక్తులు 088 వర్మ అనుకుని నడిపించుకుంటూ వెళ్ళారు.

083 తల్లడిల్లి పోతున్నాడు. శత్రువుల చేతులలోకి జారబడ్డాడు. తను అతి జాగ్రత్తగా వుండాలి. శత్రువుల ఆచూకీని నేర్పుగా తెల్సుకుని బయట పడాలనుకున్నాడు 088.088 నడుస్తున్నాడే గానీ ఎటువైపు వెళ్ళుతున్నాడో తెలియడం లేదు కళ్ళజోడును తను తీయ కూడదు. అలా తీస్తే శత్రువులు అనుమాన పడవచ్చు. గనక కళ్ళజోడును తీయకుండా,బయటకు చూడడానికి ప్రయత్నించకుండానే 038 నడిచాడు. వాళ్ళిద్దరూ భుజాలు పట్టుకుని అనుసరిస్తూనే వున్నారు.

ఒకడు 088కి వున్న కళ్ళజోడును తీసేశాడు. ఎదురుగా పెద్ద హాలుంది. ఆ హాలులో క్రిందనే చాలా మంది కూర్చుని వున్నారు. కుర్చీ ఒక్కటీ లేదు. తనలాగే ఆ హాలుకు నాల్గు వైపులనుండి కళ్ళజోళ్ళు పెట్టి చాలామందిని ఒక్కొక్కర్నిగా తీసుకొస్తున్నారు. 088 అందరి లాగే గుంపులో కూర్చున్నాడు. అక్కడేం జరుగుతుందో అంతు పట్టలేదు. సుమారు ఇరవై మంది వుంటారు.

వారి కెదురుగా ఒ పెద్ద స్క్రీన్ వుంది. ఆ తెరను చూడగానే సినిమా హాలని భ్రమపడ్డాడు 088.

అందరూ రాగానే ఆ హాలుకు తలుపులన్నీ మూయ బడ్డాయ్. ఎక్కడో ప్రొజెక్టర్ అన్ అయింది. తెలమీద మావో-సే-టుంగ్ బొమ్మ పడింది. ఆ బొమ్మను చూడగానే కూర్చున్న వారందరూ హర్షధ్వానాలు చేసి తమ భక్తిని చూపుకున్నారు. 088కి అంతా అయోమయంగా వుంది. గుంపులో గోవిందా అన్నట్టు 088

అక్కడి పరిస్థితులను ఆకళింపు చేసుకుంటున్నాడు.

మావో బొమ్మ మారింది. ఇపుడు తెలమీద కొందరు సైనికులు కనబడ్డారు. వారంతా చైనీయులు. గొరిల్లా యుద్ధ వీరులు. గొరిల్లా యుద్ధాన్ని పాటవంగ చేస్తున్నారు. గొరిల్లా యుద్ధం అంటే దాగుకుంటూ చాటు మాటుగా కర్కశంగా విజృంభించి, దాడిచేయడం! గొరిల్లా యుద్ధం గురించి 088కి బాగా తెల్సు.

ఆ హాలులో చలన చిత్రం మూలంగా గొరిల్లా యుద్ధాన్ని యెలా చేయాలో, ఎందుకు చూపుతున్నారో 088 కి బోధ పడలేదు. ఆ తర్వాత వూహించుకున్నాడు. ఇటువంటి చలన చిత్రాలను కేరళలోనూ ప్రదర్శించారని—అందు మూలంగా గొరిల్లా యుద్ధాన్ని చైనా భక్తులు నేర్చుకుంటారని అనుకున్నాడు. చలన చిత్రం చూచినంత మాత్రాన గొరిల్లా యుద్ధాన్ని నేర్చుకోగలరా? అసాధ్యమైన పని. అందుకు శిక్షణ అవసరం! గొరిల్లా యుద్ధం అమానుషమైనది, అక్రమమైనదీను. అతి భీభత్సకరమైనది.

ఆ హాలులో హాజరై వున్న వారందరూ యెక్కడో గొరిల్లా యుద్ధ శిక్షణ యివ్వాలి. ఎక్కడ? ఎవరికి? ఎందుకు? గొరిల్లా యుద్ధంతో చేయబోవు అమానుషం ఏమిటి? తమ తెల్సుకోవడం యెలా? శత్రువులను బంధించే దెలా? ఆలోచిస్తున్నాడు 088.

గొరిల్లా యుద్ధం యెలా శిక్షణ యివ్వాలో, గొరిల్లా సైనాన్ని యెలా నడిపించాలో పాటవం గల చలన చిత్ర ప్రదర్శనం ముగిసింది! అందరూ అలాగే మౌనంగానే కూర్చుని వున్నారు. ఆ తరువాత యేం జరుగుతుందో అనూహ్యంగా వుంది. ఆ శత్రువుల కూటమిలోకి

అంత మంది భారతీయులు యెలా, యెందుకు చేరారో అంతు పట్ట లేదు.

హాలులో లైట్లు వెలిగాయి.అందరూ తెర వంకనే చూస్తున్నారు. అపుడు తెర వెనుక సినీ సౌండ్ బాక్సులో నుండి, " కామ్రేడ్స్ ఆఫ్ మావో.... !! మీరందరూ గొరిల్లా యుద్ధం యెలా నేర్పించాలో అర్థం చేసుకొని వుంటారు. పైగా మీకు శిక్షణ కూడా యివ్వడం జరిగింది. మీ ఒక్కొక్కరికి వంద మంది చొప్పున వ్యక్తులను అప్ప గించ బడతారు. ఆ వంద మంది ని మీరు గొరిల్లా యుద్ధంలో ప్రవీణులను చేయాలి. అంటే మీ ఇరవై మందికీ రెండు వేల మంది గొరిల్లా సైనికులు తయారవు తారన్న మాట!ఆసైన్యంతో చేయబోవు కార్యక్రమాన్ని ఆ తరువాత వివరించ బడుతుంది. మన రహస్య స్థావర మైన యిది ఈ నాటితో అంత మొందింది! మన స్థావరం మామూలు చోటే!!" అని వినబడింది.

088 కి వళ్ళు జలదరించి పోయింది. మామూలు చోటం టే? ఎక్కడ? గొరిల్లా సైన్యాన్ని యెక్కడ కూడ బెట్టు తున్నారు? సైన్యంతో ఏం చేస్తారు? తను తెల్సు కునే దెలా? 088 కి యేమి అంతు పట్ట లేదు. అందరూ లేచి నిల బడ్డారు. వెంటనే కనబడని కళ్ళజోళ్ళు పెట్టి తరలించడం ప్రారంభించారు.

088 ని ఇండియన్ సిల్క్ హౌస్‌లో వదిలి పెట్టారు.గబగబ(వర్మ)కారువద్ద కొచ్చి డోరు తెరిచి లోప లకు అడుగు పెట్ట బోయాడు.

"హల్లో, వర్మా. నేనూ నీ కూడా రావాలి..." అని విన బడింది. తిరిగి చూసి 088, తృళ్ళి పడ్డాడు. తనని భుజం పట్టు కుని నడిపించుకుని వెళ్ళిన ఇద్దరిలో ఒక డతను.

ఏం మాట్లాడాలో, ఏం మాట్లాడ కూడదో తెలియక తికమక పడి పోయాడు. వళ్ళంతా అదురు పుట్టి పోయింది. అతను తనతో ఎందుకు రావాలంటున్నాడు? తనని అనుమానించాడా? మరేవైనా విషయాలు చెప్తాడా? ఏం చేయాలి? గుండెలు గడ గడ లాడుతున్నై.

* * *

"ట్రంక్ కాల్ సార్!" అన్నది ఆపరేటర్.

"యస్... స్పీకింగ్!!" అన్నాడు సుప్రసిద్ధ డిటెక్టివ్ యువరాజ్.

"హల్లో మిష్టర్ యువరాజ్! నేను బడోద్కర్ని మాట్లాడుతుంట." అన్నాడు స్పెషల్ బ్రాంచ్ డైరెక్టర్ ఢిల్లీ నుండి.

"విశేషం యేమిటి?" అడిగాడు యువరాజ్.

"ఈ రోజు ప్రొద్దున పోస్టుతో మా ఏజెంటు 088 నుండి రిపోర్టు వచ్చింది. అతను అతి సాహసానికి పూనుకుని వున్నాడు. శత్రువుల బలం అభేద్యమైనదిగా తోస్తూంది. ఈ రోజు శత్రువుల కూటంలోకి జొరబడతానని, అందుకు తను వేసుకున్న పథకాన్ని వివరించాడు. నాకేదో అనుమానంగా వుంది. మీ గురించి నాకు బాగా తెల్సు. మీ రెలాగైనా దేశక్షేమానికని 088 కి సహాయపడండి. ఖర్చుకు వెనుకాడకండి." బడోద్కర్ చెప్పాడు.

"088 రిపోర్టు విషయాలు చెప్పండి."

"వర్మ అనునతనిని అనుమానించాడు. వర్మ రోజూ శత్రువులను కల్సుకోడానికి ఇండియన్ సిల్క్ హౌస్ బట్టల కొట్టుకు వెళ్ళు తున్నాడు. 088 వర్మను నెం.88 బసంత్ స్ట్రీటులో బంధించి- తను వర్మలా తయారై శత్రువుల ముఠాలోకి జొరబడతానని వ్రాశాడు."

"ఈ రోజేనా?"

"అవును. మా ఏజెంట్లకు టెలెక్స్ ద్వారా సందేశాలు పంపాను. మీ సామర్థ్యం తెల్సు కాబట్టి 088 ని ఆదుకోమ్మని చెప్తున్నాను. మా బ్రాంచ్ తరఫున పని చేయండి." చెప్పాడు బడోద్కర్.

"అలాగే. నా శాయశక్తులా ప్రయత్నిస్తాను" రిసీవర్ పెట్టేశాడు యువరాజ్. అసిస్టెంటు సూరి ప్రశ్నార్థకంగా చూశాడు. చెప్పాడు. డిటెక్టివ్ లిద్దరూ బయటకు వచ్చారు.

"సూరి! నువ్వు బసంత్ స్ట్రీట్ నెంబరు 85 యింటి కెళ్ళు. అక్కడ 088 వర్మను బంధించి వుంటే నాకు వెంటనే ట్రాన్సిస్టర్ టెలిఫోన్ లో చెప్పు." చెప్పాడు యువరాజ్.

"మరి, మీరు?" సూరి అడిగాడు.

"నేను ఇండియన్ సిల్క్ హౌస్ కు, వర్మ యింటికీ వెళ్ళుతాను. బి కేర్ ఫుల్! అవసరమైనపుడు ట్రాన్సిస్టర్ టెలిఫోన్‌లో ఇన్స్పెక్టర్ ధనార్జనరావుకో, కమీషనరుకో, ఫోన్ చెయ్!" హెచ్చరించాడు యువరాజ్.

యువరాజ్ స్ట్రతన్‌లోనూ, సూరి వోల్క్స్ వాగన్‌లోనూ బయలు దేరారు.

* * *

"ఓ.కె. కమిన్" తడబడుతూ చెప్పాడు 088.

"ఏమిటివేళ కమిన్ అంటున్నావ్!? వైశాలి చేత కాఫీ యిప్పిస్తావా? నీ భార్య చేతి కాఫీ బ్రహ్మాండంగా వుంటుంది." అనంటూ ఆ వ్యక్తి కారులో ఎక్కి కూర్చున్నాడు.

088 కి దడపుట్టినంత పనైంది. ఇతను వర్మ

యింటికి రాకపోకలు సాగిస్తున్నాడా? ఇతని పేరేమిటి? తనేం మాట్లాడాలి? తప్పనిసరి తను వర్మ యింటి కెళ్ళాలి. వర్మ భార్య వైశాలితో ఎలా మెలగడం? దంపతుల మధ్య అంతరంగిక విషయాలు యెన్నో వుండొచ్చు. తను వైశాలి వద్ద వర్మలా నటించడం అసాధ్యం! అక్కడ తను పట్టుబడతాడా? తప్పించుకో గలడా? ఆలోచిస్తూ 088 కారు స్టార్టు చేశాడు.

కారు నడుపుతున్నాడన్న మాటేగాని, 088 కి గుండెల్లో గుండెల్లేవు. క్రీగంట ప్రక్కన కూర్చున్న వ్యక్తిని చూశాడు. కండలు తిరిగిన శరీరం. అతను తనతో యెందుకు వస్తున్నాడో అర్థం కావడం లేదు. అతని బారి నుండి తను తప్పించుకో గలడు. తప్పించుకుంటే శత్రువుల ఆచూకీ తెల్సుకోవడం దుస్సాధ్యం కావచ్చు. వైశాలి తనని గుర్తిస్తుందా? వెళ్ళే కారులో అతనేదైనా మాట్లాడు తాడేమో? తనెలా మాట్లాడలి? 088 వుగ్గపట్టుకుని డ్రైవ్ చేస్తున్నాడు. కారు వర్మ యింటి ముందాగింది.

ఇద్దరూ దిగి తలుపుల వద్దకెళ్ళి తట్టారు.

"ఓ జాక్సన్ గారా, రా రా" అనంటూ జాక్సన్ని వైశాలి ఆహ్వానించింది. 088 గుభేలుమని గడగడలాడు తున్నాడు. వైశాలి తనని గుర్తిస్తుందా? గుర్తిస్తే...? అతని పేరు జాక్సనా? ఇప్పుడు తనేం చేప్పాలి? ఏదైనా ప్రమాదం సంభవించు పక్షంలో ఎదుర్కోడానికి 088 సిద్ధంగా వున్నాడు.

ఎక్కడలేని ధైరం తెచ్చుకుని, "కాఫీ ప్రియుడు వచ్చాడు. నీ చేతి కాఫీ కావాలట మరి... ఊఁ ఊఁ కానివ్!" అన్నాడు 088.

"ఈయన వచ్చేది కాఫీకేగా! కూర్చోండి. క్షణంలో

కాఫీ తెస్తాను." అంటూ వైశాలి 088 ని లోపలకు రమ్మని సైగ చేసింది.

088 గుండెలు ధమ ధమ లాడాయి. తనని ఎందుకు పిలుస్తూంది? తనని పసిగట్టిందా? లోపలకు పిలిచిన వైశాలి ఏం మాట్లాడుతుంది? తనెలా మాట్లాడాలి? వర్మ భార్య దగ్గఱ ఎలా వుండేవాడో తనకేం తెల్సు?!

ఆలోచిస్తూ, భయాన్ని దిగమ్రింగుకుంటూ, తడారిన నోటిని నాలుకతో తడుపుకుంటూ వంటింట్లోకి అడుగు పెట్టాడు 088.

"ఏమిటండి, యివేళ అదో మాదిరిగా వున్నారు!" అంటూ వైశాలి స్టౌ వెలిగించింది.

"బాగానే వున్నాను. నాకేం!" అని అన్నాడేగాని 088 కి జలదరించి పోతూంది. వైశాలి డికాషన్‌కు నీళ్ళు పెట్టి 088 ని గ్రుచ్చి గుచ్చి చూసింది. 088 కి తారెత్తి పోయింది. తమాయించుకున్నాడు. ఏం చేయాలో అంతు పట్టి లేదు. హఠాత్తుగా వైశాలి 088 ని కావలించుకునే సింది. అతను వుక్కిరి బిక్కిరి అయిపోయాడు. ఈ సమయంలో వర్మ యేం చేసేవాడు? తనేం చేయాలి? తను వైశాలి చేతిలో చిక్కుతాడా? 088 మనసు అల్లకల్లోలితమై పోతూంది.

* * *

సూరి తన వోల్క్స్‌వాగన్ కారుని బసంత్ స్ట్రీట్ లోకి నెం. 88 యింటి ఆవరణలోకి తిప్పాడు. నిర్మానుష్యంగా వుంది. ఎటువంటి చడీ చప్పుడు లేదు తలుపుకి తాళం వ్రేళ్ళాడుతూంది. తాళం యెవరు వేసివుంటారు? 088 వర్మను బంధించడానికే ఈ యింటిని అద్దెకు తీసుకున్నాడా? అయితే తాళం యెందుకు పెట్టాడు? సూరి

మారు తాళపు చెవులతో తాళం తీశాడు. మెల్లగా లోప లకు అడుగు పెట్టాడు. పెద్ద మూల్గు వినబడింది. గబగబ అటు వైపు వెళ్ళాడు.

బంధితుడై వున్న వర్మను చూసి, ఖంగారుగా, "ఎవరు నువ్వు?" అని ప్రశ్నించాడు. నోటిలో క్రుక్కిన గుడ్డను లాగేశాడు.

"నువ్వెవరివో చెప్పు ముందు." అడిగాడు వర్మ రొప్పుతూ.

అతను బంధితుడు. నిజం చెప్తే మునచుకు పోయేది యేమీ లేదనుకుని నిజం చెప్పేశాడు సూరి. వర్మ తటపటా యించాడు. కాస్త ఆందోళన చెంది పోయాడు. సూరిని మోసం చేసి తను విముక్తుడు కావాలి.

"మిష్టర్ సూరీ! నేనే స్పెషల్ బ్రాంచ్ ఏజెంటుని. వర్మను బంధించబోయాను. నా అసమర్థత మూలంగా నేనే పట్టుబడి పోయాను. ప్లీజ్, నా కట్లు విప్పు-క్విక్ క్విక్-శత్రువులు పారి పోవచ్చు" అని వర్మ ఆవేశంగా, బాధగా నటిస్తూ అబద్ధాలాడాడు.

సూరికి అయోమయం అయిపోయింది.

స్పెషల్ బ్రాంచ్ ఏజెంట్ల సంగతి తనకు బాగా తెల్సు. అదే సమయంలో శత్రువుల శక్తి యుక్తులూ అజేయమైనవి! తను 088 యెలా వుంటాడో చూడలేదు. వర్మ రూపం ఏమిటో తనకు తెలియదు. 088 వర్మను బంధించి వర్మలా, తయారై శత్రువులలో ప్రవేశించాలను కున్నాడు. రిపోర్టు వ్రాశాడు. వర్మను బంధించబోయి ఏజంటే బంధితుడై వుండొచ్చు. 088 వర్మను బంధించ లేక బంధితుడై వున్నాడు, కాబోలు. శత్రువులు గూఢ చారులు. ఏజెంట్ల విషయాలలో తొందర పడకూడదు.

అతను శత్రువా? స్పెషల్ బ్రాంచ్ ఏజెంటా?

ఆ గదిని పరికించి చూశాడు. అద్దం ముందు మేకప్ వస్తువులు చెల్లా చెదురుగా వున్నవి. వర్మను 088 బంధించి మేకప్ వేసుకుని వెళ్ళి వుండాలని వూహించాడు సూరి. కానీ అనుమానం నివృత్తి కాలేదు.

వర్మ బాధను భరించలేక అతి దారుణంగా మూల్గుతున్నాడు. ఆ మూల్గులో కృత్రిమం వుందని సూరి గుర్తించలేక పోయాడు. వెంటనే యువరాజుకు ఫోన్ చేసి ఆయన సలహా పొందాలనుకున్నాడు. ట్రాన్సిస్టర్ టెలిఫోన్ సూరి చంకకు వ్రేలాడుతోంది. అచ్చంగా ట్రాన్సిస్టర్ రేడియో లాగే వుంది. రిసీవర్, ఫోన్ డయలూ వుంది. డయల్ చేస్తే ఆ నంబరుగల ట్రాన్సిస్టర్ ఫోన్ మ్రోగుతుంది. ఆ తర్వాత వైర్‌లెస్ సెట్‌లో మాట్లాడినట్లు మాట్లాడుకోవచ్చు.

"మిస్టర్ సూరీ! మీరు నన్ను అనుమానించకండి. శత్రువుల ఆచూకీ తెల్సుకోవాలంటే తరుణం తప్పితే తెల్సుకోలేం'' అని వర్మ ఆందోళన వ్యక్త పరచాడు,

"నువ్వు ఏజెంటువైతే నీ కోడింగ్ ఏమిటి?" సూరి అడిగాడు.

"088'' చెప్పాడు వర్మ. ఆ గదిలో క్రిందపడ్డ 088 నెంబరున్న పర్సుని చూచి చెప్పాడని సూరికి తెలియదు.

సూరి ఆదరా బాదరా కట్లు విప్పాడు.

"కట్లు విప్పడానికి ఆలస్యం చేసినందుకు... ఎక్స్‌క్యూజ్..." అని పూర్తి చేయులోపే వర్మ రాక్షసంగా సూరిని కొట్టేశాడు. అంత మోసం జరుగుతుందని సూరి యెదురు చూడలేదు. మోసం జరిగిందనీ, తను పొరపాటు చేశాడనీ అనుకును లోపుగానే సూరి కుప్పగా

కూలిపోయాడు.

* * *

"ఏమిటిది? బయట జాక్సన్ వున్నాడు" తడబడ్డాడు 088.

"ఉంటే నేం! అతనికి తెలియంది కాదుగా! ప్రొద్దున మీరు వెళ్ళేటపుడు మరిచే పోయారు." మత్తుగా చూస్తూ అన్నది వైశాలి.

వర్మ ఏం మరిచి పోయాడు? తన కెలా తెలుస్తుంది? వైశాలి చేతిలోనుండి తప్పించుకునే దెలా? జాక్సన్ తన అవస్థను గమనిస్తాడేమో? కొట్టు మిట్టుకులాడు 088కి ముచ్చెమటలు పట్టి పోతున్నై. పంచప్రాణాలను నిగ్గ పట్టుకున్నాడు.

"ఏమీ మరిచి పోలేదు. ముందు వదలి పెట్టు. స్నేహితుడ్ని అక్కడ కూర్చో బెట్టిన తరువాత ఏమిటి నీ చేష్టలు?!" తియ్యగా కసురుకున్నాడు 088.

"వదిలి పెట్టను. ప్రొద్దున మీరు మరిచిపోయిన ముద్దును పెట్టితేనే!?" ఆమె చూపులో మత్తు, కొంటెతనం 088 కి ద్యోతకమైనవి. 088 మనసు కాస్త స్తిమితపడింది. వర్మ భార్యను ముద్దు పెట్టుకోవడం మరిచిపోయాడన్నమాట!

ఆమె యింకొకరి భార్య. తను ముద్దు పెట్టుకోవడమా? మానడమా? ముద్దు పెట్టుకోకపోతే అనుమానిస్తుందేమో? ముద్దును వర్మ యెలా పెట్టేవాడు? ముద్దు పెట్టుకుంటే వైశాలి అనుమానిస్తుందేమో? ఏమీ తోచక 088 తికమక పడిపోతున్నాడు.

వైశాలి అందంగానే వుంది. ఆమె పెదాలు పనస తొనలు లాగున్నై. తన దేశం కోసం పరాయి స్త్రీని

ముద్దు పెట్టు కుంటేనేం? అనుకుని 088 వైశాలి పెదాలను తన పెదాలతో అదిమి పట్టుకున్నాడు.—?

"ఏమిటి, యివేళ క్రొత్త రకంగా ముద్దెట్టారు?" అన్నది వైశాలి చిలిపిగా.

"అది, అంతేలే! ముందు నువ్ కాఫీ పెట్టు, తర్వాత చెప్తాను." అని తియ్యగా విదిలించుకుని బంగారు పంజరంలో నుండి బయట పడ్డ చిలుకలా హాలులో'కి వచ్చాడు 088.

జాక్సన్ బల్లముందు కూర్చుని యేవేవో 'కాగితాలు తిరగేస్తున్నాడు. జాక్సన్ కెదురుగా 088 కూర్చున్నాడు.

"వాట్ మిస్టర్ వర్మా! ఇవేళ అంత వుత్సాహం నీలో కనబడడం లేదెందుకని?" అడిగాడు జాక్సన్.

"నథింగ్ ..." అని 088 వుత్సాహాన్ని ప్రదర్శించాడు.

"అయితే చూడు.... నేను మన మెంబర్స్ అందరి వద్దకూ వెళ్ళాలి..." అనంటూ జాక్సన్ బల్లమీద ఇండియా దేశపటాన్ని పరిచాడు..."నువ్వు నీ వ్యక్తులను తీసుకుని అంటే సైన్యాన్ని ప్రథమంగా ఈ గ్రామాన్ని ...అటు తరువాత ఈ గ్రామాన్ని...." చెప్ప బోతున్నాడు జాక్సన్....

"ఆగు జాక్సన్! అతను స్పెషల్ బ్రాంచ్ ఏజెంట్. నన్ను మోసం చేసి వచ్చినవాడు. ఏమీ చెప్పకు!!" అని సింహ గర్జన వినబడింది. జాక్సన్ అటువైపు చూశాడు.

అసలు వర్మ పిస్తోలుతో వుగ్రరూపుడై నిలబడి వున్నాడు. 088కి గుండెలు ఝల్లు మన్నాయ్! గడగడా

వణికి పోయాడు. వర్మ యెలా తప్పించుకున్నాడు. తను ప్రాణాలతో బయట పడేదెలా ? గిజగిజ తన్నుకున్నాడు 088.

జాక్సన్ కూడా హఠాత్తుగా పిస్తోలుని బయటకు తీశాడు. 088కి ఏమీ పాలుపోలేదు. గుమ్మం వద్ద వర్మ నిలబడ వున్నాడు. ఎదురుగా జాక్సన్. తప్పించుకోగలడా? అటువంటి దుర్మార్గులకు 088 జంకడు. వాళ్ళ చేతుల లోని పిస్తోళ్ళకు జంకి తీరాలి.

088 రెప్పపాటు కాలంలో క్షూర్చునేశాడు. జాక్సన్ చేతిలోని పిస్తోలు ధాం అని ప్రేలింది 088 కూర్చోవడం మూలంగా ఆ గుండు గురి తప్పింది. కూర్చోగానే జాక్సన్ కాళ్ళు పట్టుకు లాగేశాడు. వర్మ గురికి 088 నిలబడకుండా దొర్లాడు, పారాడు. వర్మను ఢీకొట్టుకున్నాడు. అంత చురుగ్గా పని చేశాడు వర్మ తూలగానే బయటకు గెంతాడు. కానీ- జాక్సన్, వర్మలు అదరా బాదరా పిస్తోళ్ళను ధాంధాం అని ప్రేలుస్తున్నారు.

088 తన బలాన్నంతా వుపయోగించాడు. వెనుక పిస్తోళ్ళ మోత! ప్రాణాలను అరచేతిలో పట్టుకుని పడుతూ లేస్తూ పారి పోతున్నాడు. పిస్తోలు గుండ్లు తనని బ్రతకనిస్తాయా?.......?

* * *

డిటెక్టివ్ యువరాజ్ కారుఇండియన్ సిల్క్ హౌస్ ముందాగింది. ఆశ్చర్యం, ఆ బట్టల షాపు మూయ బడి వుంది! ఈ రోజే 088 శత్రువుల కూటమిలోకి ప్రవేశిస్తాడని బడోద్కర్ చెప్పాడు. అయితే షాపు ఎందుకు మూయ బడి వుంది? శత్రువులు మేల్కొన్నారా? తమ స్థావరాన్ని మార్పిడి చేసుకున్నారా? తెలియక యువ

మీరే న్యాయనిర్ణేతలు అయితే :—2

'రాయల్ జనరల్‌స్టోర్సు' చాలా పెద్దది. ఎంతో మంది వున్నత కుటుంబీకులు కూడా ఆ దుకాణంలో ఖాతాలు పెట్టడం సహజం. అలాంటి వారిలో రవి ఒకడు.

ఒక రోజు వుదయం రవి దుకాణానికి వచ్చాడు. యజమాని లేడు. సేల్స్‌మాన్ మాత్రం వున్నాడు. రవి అతనితో తన ఖాతా క్రింద పూర్తిగా ఎంత కట్టాలో చూసి చెప్ప మన్నాడు. సెల్స్‌మాన్ లెక్క చూసి రు. 356 లు అన్నాడు. రవి డబ్బు చెల్లించి తిరిగి వచ్చేశాడు.

అది జరిగి పది రోజులకు పైగా అయింది. ఒక రోజు బజారు వెంట పోతున్న రవిని చూసి ఆగమన్నాడు రాయల్ దుకాణం యజమాని గుప్త. "రవిగారూ! మీ లెక్క క్రింద మొత్తం రు. 536 లు రావలసి వుంది. మా సేల్స్‌మాన్ పొరపాటున మీకు తప్పు చెప్పి రు. 356 లు మాత్రమే వసూలు చేశాడు. ఈ రోజు లెక్కలు తనిఖీ చేస్తుండగా ఈ విషయం తెలిసింది. మిగిలిన డబ్బు ఇప్పించాలి" అన్నాడు.

అయితే రవి అందుకు ఒప్పుకోలేదు. "నా బాకీ మీకు చెల్లించి పదిరోజుల పైనే అయింది. మీ మనిషి చెప్పినంత ఇచ్చి వచ్చాను. ఎలాంటి తగరారు కలిగించలేదు. బిల్లు కూడా నేను తనిఖీ చేయలేదు. తక్కువ చెప్పివుంటే అది సేల్స్‌మాన్ పొరపాటు. అతని దగ్గరే వసూలు చేసుకోండి. నా కేమీ తెలియదు." అన్నాడు. రవి మొండిగా

వాద ప్రతివాదనలు పెరిగి కేసు కోర్టు కెక్కింది. అక్కడ న్యాయస్థానంలో మీరే వుంటే తీర్పు ఎలా యివ్వగలరు?

(జవాబు 175 వ పేజీలో)

రాజ్ చుట్టు ప్రక్కల వారిని విచారించాడు.

బట్టల షాపును ప్రొద్దున తీశారు. గంట క్రితమే కట్టేశారని తెల్సింది. యువరాజుకు యేమీ అంతు పట్ట లేదు బట్టల షాపును శత్రువులు వుపయోగించుకుని వుండాలి. లేదా శత్రువులే పెట్టి వుండాలి. ఖాళీచేశారంటె యెక్కడికో వెళ్ళి వుండాలి. తను తెల్సుకో గలడా? ఆలోచించుకుంటూ యువరాజ్ కారెక్కి స్టార్ట్ చేశాడు.

కారు బయలు దేరింది అల్లంత దూరంలో సూరి వోల్క్స్ వాగన్ వెళ్ళడం గమనించాడు. సూరి యిక్కడ కెందుకు వచ్చాడు? తన కారుని చూచి ఎందుకు వెళ్ళు తున్నాడు? ఆ కారులో సూరి వున్నాడా? యువరాజుకు యేదో అనుమానం కల్గింది. హారన్ మోగించుకుంటూ వేగం హెచ్చించాడు. ముందు వెళ్ళు సూరి కారు అమిత వేగంగా వెళ్ళుతూంది. యువరాజు పరికించి చూశాడు. కారులో వున్నది సూరి కాదని గ్రహించగానే ఒళ్ళు జలదరించింది. ఎవరతను ? సూరి ఏమయ్యాడు ? అతను ఇండియన్ సిల్క్ హౌస్ వద్దకొచ్చి వెళ్ళుతున్నాడెందుకు? యువరాజ్ తన కారుని స్పీడెక్కించాడు.

కానీ వోల్క్స్ వాగన్ కారు వర్మ యింటి ముందాగింది. అందులోనుండి వర్మ దిగి గబగబా యింట్లో కెళ్ళుతూ పిస్తోలును బయట తీయడం యువరాజ్ చూశాడు. ఎందుకు? ఏం చేస్తాడు? 088 వర్మను బంధించి వుంటే--వర్మ యెలా వచ్చాడు? సూరి మోసపోయాడా? పొరపాటు చేశాడా? ప్రమాదంలో యిరుక్కున్నాడా? ఆలోచిస్తూ యువరాజ్ కార్లో నుండి దిగాడు. ఇంతలో ఢాం అని వినబడింది. యువరాజ్ అదిరి పడి తన పిస్తో లందుకుని వర్మ యింటి వైపు అడుగులు వేశాడు.

ఆ సమయంలో వర్మ ప్రాణభీతితో పారిపోయి రావడం కళ్ళబడింది. కాని వర్మ, జాక్సన్ ప్రేల్చిన పిస్తోలు గుళ్ళు 088 కి గ్రుచ్చుకున్నై. విరుచుకు పడి పోయాడు. భయంకరంగా ఆ బాధకు మూల్గుతూ వున్నాడు. యువరాజ్ ఆ దృశ్యాన్ని చూచి చలించి పోయాడు. ఉగ్రుడై పోయాడు.

తన పిస్తోలుని వర్మకు, జాక్సన్‌కు గురి పెట్టి ధాం ధాం అని పేల్చాడు. జాక్సన్ చేతికి గుండు తగిలింది. పిస్తోలు వదిలేసి అబ్బా అని కేక పెట్టేశాడు. వర్మ యువ రాజుకు గురి పెట్టి పిస్తోలు పేల్చాడు. యువరాజ్ నేర్పుగా తప్పుకుంటూ కారు ప్రక్కనే నక్కాడు. జాక్సన్ వర్మ కారులోకి ఎక్కడం యువరాజ్ చూశాడు గానీ ముందుకు అడుగు వేస్తే వర్మ బుల్లెట్టుకు గురికావాలి. తిక మక పడి పోయాడు.

వర్మ కారు స్టార్టు అయి సిద్ధంగా వుంది. వర్మ యువరాజున్న వైపు పిస్తోలును పేలుస్తూ కారెక్కాడు. కారు బయలుదేరింది. యువరాజు వాళ్ళ చాకచక్యా నికి అచేతనుడై పోయి వుండి పోయాడు. ఆ కారుని వెంటా వెంటిగా వెంబడించా లనుకున్నాడు. 088 చావు బ్రతుకుల మధ్య పోరాడుతున్నాడు. అతనికి ప్రథమ చికిత్స చేయాలి. పారిపోయిన దుండగులను పట్టు కోవచ్చు. కానీ ప్రాణం పోతే......?

088 ని చూడగానే అతనే స్పెషల్ బ్రాంచ్ ఏజెంటనీ. యువరాజ్ గ్రహించాడు. వర్మ యెలాగో తప్పించుకుని వచ్చాడని వూహించాడు. ఇంతలో లోపల నుంచి వైశాలి వచ్చింది. తన భర్త అనుకుని ఆ నెత్తురు, 088 బాధను చూశ్లేక, "ఏమండీ...!" అంటూ తెలివి

తప్పి పడిపోయింది. యువరాజ్ ఆమెనాడిని చూచి, ఆమె యింట్లోకి మోసుకెళ్ళి పడుకోబెట్టాడు. 088 ని కారులో తీసుకుని హాస్పిటల్ కు బయలు దేరాడు.

088 ని ఆపరేషన్ థియేటరు లోనికి తీసుకెళ్ళు తూంటే యువరాజ్ మనసు చివుక్కు మంది. సూరి ఏదో పొరబాటు చేశాడు. అందుకే 088 ఆపదకు గురయ్యాడు. తను రంగంలోకి ప్రవేశించి వుండకపోతే 088 శత్రువులను బంధించి వుండేవాడేమో??

"సార్, ఇది అతని బట్టల మధ్య వుంది డాక్టర్ మీకు యిమ్మన్నాడు." అని చెప్పింది నర్సు. యువరాజ్ అందుకుని చూశాడు ఆశ్చర్యం వుత్సాహం కల్గాయి. అది మినియేచర్ టేప్ రికార్డర్. 088 శత్రువుల కూటం లోకి ప్రవేశించబోయే ముందు, 088 పడ్డ జాగ్రత్తను తలుచుకుని గర్వపడ్డాడు.

టేప్ ని రివర్స్ చేసి ఆన్ చేశాడు. బట్టల కొట్టులోకి ప్రవేశించినప్పటి నుండి రికార్డు అయివుంది. తరువాత చలనచిత్రంలో వినబడిన ఢుమీల్ ఢుమీల్ మన్న చప్పుళ్ళు, సౌండ్ బాక్సులో వినబడ్డ మాటలు యువరాజ్ శ్రద్ధగా విన్నాడు. తరువాత జాక్సన్ కూ 083 కి జరిగిన సంభాషణా విన్నాడు. గ్రామాలు సూచించడం వినగానే యువరాజ్ కు భయం వేసింది. గొరిల్లా సైన్యం అనగానే వళ్ళు జలదరించింది.

శత్రువుల పన్నాగం యేమిటి? తను తెల్సుకునేదెలా! సూరి ఏమయ్యాడు? ఆలోచించుకుని నెం. 088 బసంత్ స్ట్రీటులోకి వెళ్ళి చూశాడు. అక్కడ సూరి లేడు. అక్కడ కొన్నికొన్ని సూచనలను బట్టి సూరిని శత్రువులు తీసుకుని వెళ్ళి వుండాలని గ్రహించాడు. ఎందుకు? తన

కర్తవ్యం ఏమిటి? ఎలా తెల్సుకోవడం? యువరాజ్ తీవ్రంగా ఆలోచించాడు.

వర్మ చనిపోయాడని వైశాలి అనుకుంది. కానీ వర్మ చనిపోలేదు. వర్మ, వైశాలి దాంపత్యం నిండైనదని యువరాజ్ టేప్ రికార్డులోని మాటలను బట్టి గ్రహించాడు. గనక... వర్మ తన భార్యను చూడడానికి వచ్చి తీరాలని యువరాజ్ అనుకున్నాడు. 088 వర్మలాగున్నాడు 088 ని పిస్తోలుతో వర్మే పేల్చాడు. తను చనిపోయాడని వైశాలి అఘాయిత్యం ఏదైనా చేస్తుందేమోనని భయపడి వర్మ యింటికి వస్తాడా? రాడా? అతను వచ్చినా, రాకపోయినా తను కాపలా కాచి వర్మకోసం యెదురు చూడాలనుకున్నాడు యువరాజ్.

దొంగ చాటుగా యువరాజ్ వర్మ యింట్లోకి ప్రవేశించాడు. వైశాలి యింకా అలాగే పడుకుని వుంది. వర్మ వస్తాడా? మరెవరైనా వస్తారా? యువరాజ్ ఓపికగా కాచుకుని వున్నాడు.

*　　　*　　　*

"ఎవరితను?" అడిగాడు జాక్సన్.

"ఇతనే యువరాజ్ అసిస్టెంట్ సూరి." చెప్పాడు వర్మ.

"ఇతను మన కెందుకు?"

"ఎందు కంటా రేమిటి! మన వుద్యమంలో డాక్టర్లు, పోలీసులు, ధనవంతులు, నాయకులు, నాయకుల కొడుకులు ఒక రేమిటి అందరూ చేరుతున్నారు. ఈ డిటెక్టివ్ ఒక లెక్కా. ఊ పట్టు...తీసు కెళ్ళుదాం" చెప్పాడు వర్మ.

"ఇతను మన రహస్యాలేవైనా తెల్సుకుని వుంటాడేమో? తీసు కెళ్ళడమే మంచిది" అనుకుని జాక్సన్

వర్మలు, సూరిని మోసుకొచ్చారు.

సూరికి అప్పుడే తెలివివచ్చింది. తనని తీసుకెళ్ళు తున్నారని గ్రహించాడు. వాళ్ళ ఆచూకీని, ఎక్కడుండేది, చేసే గూడుపుఠాణీ తెలుసుకుని ఫోన్ చేయాలని సూరి నిశ్చయించుకున్నాడు. సూరి చంకలో ట్రాన్సిస్టర్ టెలిఫోన్ అలాగే వ్రేళ్ళాడుతూంది.

సూరిని పడేసిన కారు బయలు దేరింది.

*　　　*　　　*

వర్మ తన యింటిలోకి నిర్భయంగా వచ్చాడు. వైశాలి ముఖం మీద నీళ్ళు చల్లి స్పృహను తెప్పించాడు. వైశాలి భర్తను చూసి దెయ్యమనుకుందో ఏమో పాపం, బేర్ బేర్ మని అరిచేసింది. భయంతో అల్లల్లాడిపోయింది. వర్మ వైశాలికి జరిగిన మోసాన్ని తుణ్ణంగా వివరిస్తున్నాడు.

యువరాజ్ అతని మాటలు వింటున్నాడు. సూరిని బంధించి తీసుకెళ్ళడం కూడా వర్మ తన భార్యతో చెప్పుకున్నాడు. వైశాలిని వెంటనే తన పుట్టింటికి వెళ్ళిపొమ్మని పురమాయించాడు. యువరాజ్ వర్మను ఎలా వెంటాడాలో అంతు పట్టడం లేదు.

తను బయటకు రావాలి. వర్మ కారులో వెళ్ళుతాడో, నడిచి వెళ్ళుతాడో తెలియదు. శత్రువుల ఆచూకీ తెలియగానే ఇన్స్పెక్టర్ ధనార్జనరావుకూ, సెంట్రల్ ఇంటెలిజెన్స్ బ్యూరోకు వార్తను అందజేయాలి. ఎలా? యువరాజ్ ధైర్యం చేశాడు.

పిల్లిలా బయటకు వచ్చాడు. వర్మ బయటకు వచ్చి గబ గబ నడిచి వెళ్తున్నాడు. నీడలా వెంటబడ్డాడు యువరాజ్. సూరిని ఎందుకు బంధించారో, ఎలా వున్నాడో, ఏం

చేస్తున్నాడో వూహా కందడం లేదు. వర్మ ప్రక్కనే ప్రొహిబిషన్ పోలీస్ లున్న లారీ ఒకటి ఆగింది ఆ లారిలోకి వర్మ యెక్కేశాడు. శత్రువుల యుక్తి యువరాజుకు బోధపడి పోయింది. తనిపుడు యేం చేయాలి? ఆ లారీలో వున్న వారందరూ శత్రువులే! యువరాజుకు అయోమయం అయిపోయింది. తల్లడిల్లి పోయాడు. ఆ లారీని ఆపాలి. పోలీసులకు వార్తను పంపాలి. ఎలా? ఎలా?

ఆ వైపు ఖాళీ టాక్సీ ఒకటి రాగానే ఆపి ఎక్కాడు. టాక్సీ డ్రైవర్ని లారీని ఓవర్ టేక్ చేయమన్నాడు. డ్రైవర్ చేస్తున్నాడు. యువరాజ్ ట్రాన్సిస్టర్ టెలిఫోన్ని కమిషనర్ కు, ఇన్స్పెక్టర్ ధనార్జన రావుకు డయిల్ చేశాడు. చెప్పవల్సినది చకచక చెప్పాడు.

టాక్సీ వేగంగా వెళ్ళుతూంది. వెనుక వచ్చు లారీ ఓవర్ టేక్ చేయడానికి స్థలం లేని ప్రదేశం రాగానే డ్రైవర్ని టాక్సీని నడిరోడ్డు మీదనే షడన్ బ్రేకుతో ఆపమన్నాడు.

కీచుమంటూ ఆగిపోయిందిటాక్సీ. ఆగీ ఆగక ముందే డోర్ని తెరిచిందే తడవు డ్రైవర్ని బయటకు లాగేశాడు యువరాజ్, డ్రైవర్లిద్దరూ రోడ్డుమీద పడిపోయి దొర్లారు.

లారీ టాక్సీని భీకరంగా నడిరోడ్డు మీద మోదింది. టాక్సీ నుగ్గు నుగ్గై పోయింది లారీకదలలేక ఆగిపోయింది.

ఇంతలో పోలీస్ బలగం చుట్టు ముట్టేసింది.

* * *

"మొత్తం ఇరవై ముగ్గురు పట్టుబడ్డారు. అందరూ యేదో సిద్ధాంతాలు కోసం, ఏవో లక్ష్యాల కోసం విప్లవం చెలరేగ దీయాలనీ కుట్ర చేస్తున్నారు." చెప్పాడు ధనార్జన్ రావ్.

"సూరిపమయ్యాడ ?" ఆదుర్దాగా అడిగాడు యువరాజ్.

"ఆ వర్మ తనకు తెలియదని ఒకే మాట మీద వుంటున్నాడు."

యువరాజుకు భయ భయంగా వుంది. సూరి ప్రమాదంలో చిక్కుకున్నాడా? ఎక్కడుంటాడు. శత్రువుల చేతిలో... కలవరపాటు చెందాడు యువరాజ్. కాలు కాలిన పిల్లిలా తిరుగుతూ తీవ్రంగా ఆలోచిస్తున్నాడు. అపుడు ట్రాన్సిస్టర్ మ్రోగింది. ఆత్రంగా రిసీవర్ అందుకున్నాడు.

"పిల్లమేడు కొండల వద్ద గల కీకారణ్యంలో శత్రువుల సైన్యం వేల సంఖ్యలో వున్నారు. వెంటనే హెలికాప్టర్ సైన్యంతోను, పారాచూట్ బలగంతోనూ చుట్టు ముట్టాలి. క్విక్ క్విక్" అని సూరి సందేశం అందజేశాడు. అంతే——

సైన్యం అరణ్యం వైపు పురకలు వేసింది. బాంబు ప్రేలుళ్ళతో, పారాచూట్ సైన్యం దిగడం, హెలికాప్టర్ల మోతతో కీకారణ్యమంతా దద్దరిల్లి పోయింది.

"ఇంత పెద్ద కుట్ర యెందుకు చేస్తున్నారు?"

"మావో-సే-టుంగ్ చైనాలోని గ్రామాలను ఒక్కొక్కటిగా స్వాధీన పర్చుకుంటూ, చివరకు చైనా భూభాగాన్నంతటినీ చియాంగ్ షేక్ వద్దనుండి తన కైవశం చేసుకున్నాడు. ఆ విధంగా మన దేశాన్ని కబళించాలని గొరిల్లా సైన్యాన్ని తయారు చేసి, తను దుష్కృత్యాల మూలంగా సాధారాణ ప్రజానీకాన్ని దౌర్జన్యంతో లోబఱుచుకుని, దుర్మార్గంగా దేశ వ్యాప్తంగా ఏకకాలంలో యుద్ధం ప్రారంభించి రాష్ట్ర ప్రభుత్వాలను హస్తగతం చేసుకుని — చివరకు కేంద్ర ప్రభుత్వాన్ని కబళించాలని పథకం!" చెప్పాడు యువరాజ్.

హమేషా
హంగామా

హంతకుల నెలా పట్టుకుంటారు?

రచన : శృంగారం సింగరాచార్య

అప్పుడే తెల తెల వారుతోంది. పకులు మేతకై బయలు దేరాయి. చల్లని గాలి నా గది నంతా నింపి వేసి నన్ను పడుకో నివ్వ కుండా చేస్తూంది. చలి గాలి తగల కుండా ఉండ డానికి తలకు పెట్టుకునే ఉన్ని టోపీని చెవుల వరకు లాగు కొని మెల్లగా నా గదిలోనుండి వరండా లోనికొచ్చాను. దూరంగా కొండల మీద దట్టంగా మంచు పేరుకొని సూర్య కాంతికి ధగ ధగా మెరిసి పోతున్నాయి.

నేను విడిది చేసిన హోటల్ పూర్తిగా కొండ మీద ఉంది. అక్కడి నుండి క్రిందికి చూస్తే, సిమ్లా నగరం చిన్న బొమ్మల కొలువు అమర్చినట్లు వింతగా కనిపిస్తూంది.

నేను హైదరాబాదు వాసిని. నా యావ దాస్తి దాదాపు పది లకుల వరకుంటుంది. కాని ఎంత ఆస్తి ఉండి మాత్రం ఏం లాభం. నాకు మన శ్శాంతి లేదు. అందుకే అన్ని మరచి పోవడానికి నేను నా సర్వసంపదను నౌకర్ల మీద వేసి దేశదిమ్మరిలాగా తిరుగు తున్నాను. నాకు మన శ్శాంతి లేకుండా చేసింది నా భార్య. దాన్ని తలచుకో గానే నా మొత్తం పండ్లు పటపట మన్నాయి.

నాకు క్రొత్తగా పెళ్ళయి ఏడాది గడచి పోయింది

నా భార్య చాలా అంద మైనది. ఆవి డంటే నాకు పంచ ప్రాణాలు.

ఓ రాత్రి మా ఇంటి తోటలో నా భార్య, పక్కింటి జనార్ధనంతో కులుకు తుండడం కళ్ళారా చూచాను. వాళ్ళు కూడా నన్ను చూచారు. నేను కోపంగా తుపాకీ తీసుకొని రావడానికి లోపలి కెళ్ళాను. అంతే వాళ్ళిద్దరూ పారి పోయారు. ఇంత వరకూ వారిద్దరూ నాకు కనిపించ లేదు. ఎలాగైనా వారిద్దరినీ నా చేతులతోనే చంపాలి. అందుకే భారత దేశంలోని ప్రతి ఊరూ, ప్రతి పట్టణమూ గాలిస్తున్నాను నేను సిమ్లా నగరానికి కొచ్చింది వారిని పట్టుకోవడం కోసమే

ఇదే నా ఆఖరి మజిలీ: దీనితో నా భారత దేశ యాత్ర పూర్తవు తుంది. ఈ మజిలీలో వారు గాని తటస్థ పడక పోతే ఇక వారి మీద ఆశను వదులు కో వల సిందే.

భోజనం పూర్తి చేసుకొని టాక్సీలో నగర మంతా తిరిగాను. వారు కనిపించ లేదు. సాయత్రం వరకు తిరిగి నిరాశగా నా గదికి తిరిగొచ్చాను.

సాయంత్రం ఒకటి నిర్ణయించుకున్నాను. ఎలాగూ ఇక వారు నాకు దొరకరు. తరువాత ఈ సిమ్లానే నాచివరి మజిలీ. నేను భారత దేశంలో ఎన్నో ప్రసిద్ధమైన పెద్ద పెద్ద నగరాలను చూస్తూ వస్తున్నాను. కాని ఇంతటి సుందర నగరం, ప్రశాంత నగరం నాకెక్కడా తటస్థ పడ లేదు. విశ్రాంతి నిమిత్తం ఓ నెల రోజులు ఇక్కడే ఉండి పోవాలని నిశ్చయించు కున్నాను.

జీవితంలో మళ్ళీ పెళ్ళి చేసుకో వద్దని ఎప్పుడో నిశ్చ యించు కున్నాను. నా తరువాత నా ఆస్తికి వారసుడు

కూడా లేదు. నేను పోయిన తరవాత నా యావ దాస్తి ప్రభుత్వ పర మౌతుంది. అందుకే ఒకటి నిర్ణయించుకున్నాను. హైదరాబాదుకు వెళ్ళ గానే అనాధలకు ఒక ట్రష్టును స్థాపించా అనుకున్నాను. ఆలస్యం చేయ కుండా, నే నొచ్చే సరికి ట్రష్టుకు సంబంధించిన రిజిష్ట్రేషను మొదలైనవి పూర్తి చేయించ వలసిందని, హైదరాబాదులోని నా ప్రియ మిత్రుడు రఘుకు ఓ ఉత్తరం రాసి పడ వేశాను.

సిమ్లాలో వారం రోజులు ప్రశాంతంగా గడిచింది. బాధలన్నీ మరచి పోయాను. వీలయితే ఇంకా నెల రోజులైనా ఇక్కడే ఉండి పోవా లనుకున్నాను.

ఓ నాడు బాల్కనీలో నిలబడి ప్రశాంత మైన వాతావరణాన్నీ, మంచు కొండలనూ చూస్తున్నాను. అప్రయత్నంగా క్రిందికి చూచాను. ఆశ్చర్యం! నా కళ్ళను నేనే నమ్మలేక పోయాను. నే నెవరి గురించైతే భారత దేశమంతా తిరుగు తున్నానో ఆ జనార్ధనం మరియు పదాది వరకూ నా భార్యగా చలామణి నైన ఆ కులటా, నే నున్న హోటల్ వైపుకే సామానులతో సహా వస్తున్నారు. నా చేయి జేబులోని పిష్టల్ పై కెళ్ళింది. ఆవేశ పడకు అంది మనస్సు. జేబులో నుండి చెయ్యి తీసివేశాను.

వెంటనే పరుగెత్తి రిశెప్షన్ గదిలో దూరాను. వాళ్ళిద్దరు కూడా సామానులతోసహా రిశెప్షన్ గది లోనికొచ్చారు. వారికి కనిపించ కూడా ఓ మూల నిలబడి గమనించ సాగాను.

కాస్సేపటికి జనార్ధనం, రిసెప్షనిష్టు ఇచ్చిన తాళం చెవిని తీసుకొని మేడ మీదకి రా సాగాడు. అతని వెనకే సామానులతో సహా ఆ కులట కూడా రాసాగింది. నేను వారికి తెలియ కుండా అనుసరించ సాగాను. జనార్ధనం

ఇరవయ్యోవ నంబరు గది దగ్గర కొచ్చి ఆగాడు. తరవాత తాళం చెవితో తలుపులు తెరిచాడు. ఇద్దరూ సామాను లతో లోని కెళ్ళి తలుపులు మూసు కున్నారు. నా గది కూడా అదే వరుసలో ఇరవయి ఎనిమిదవ నంబరుది. విజయగర్వంగా జేబులోని పిష్టల్ ని తీసి ముద్దు పెట్టుకొని. నా గది వైపుకు నడిచాను.

*　　　　*　　　　*

మంచం మీద పడుకొని పై కప్పు కేసి చూస్తూ ఆలోచిస్తున్నాను. పైన ఫ్యాను గిర గిరా తిరుగు తోంది. నా బుర్రలో ఆలోచనలు గూడా ఫ్యాను లాగా తిరగ సాగాయి.

ఇంకా కొద్ది క్షణాలలో నేను హంతకుడిగా మారి పోతాను. తరవాత పోలీసులు నన్ను పట్టుకుంటారు. ఇద్దరిని హత్య చేశాను కాబట్టి నాకు ఉరి శిక్ష తప్పదు. పోతే పోయింది వెధవ ప్రాణం. నా కక్ష తీరుతుంది. అయినా నా గూర్చిపడ్చే వారెవ్వరు? నేను పోతే నష్ట మేముంది? బ్రతి కుంటే అనాథలకు సేవ చేస్తూ కాలం గడపా లను కున్నాను. కాని వారిద్దరూ కనిపించిన తరవాత బ్రతుకు మీద తీపి చచ్చిపోయింది. అయినా ఎలాగూ హత్య చేయ బోతున్నాను. ఈ హత్య చాలా జాగ్రత్తగా చెయ్యాలి. పైగా నేను పర రాష్ట్రీయుడిని. హత్యచేసిన తరవాత సిమ్లాను వదిలి వెళ్ళి పోతే అడిగే వారెవ్వరు?

పోలీసు డిపార్టుమెంటు చాలా తెలివిగల దంటారు. హంతకుడిని తప్పకుండా పట్టుకుంటుందంటారు. అదిచూద్దాం. ఒక వేళ పట్టు బడితే ఉరి శిక్ష. బ్రతికితే అనాథసేవ.

"సై" అంది నా మనస్సు. ఉత్సాహంగా లేచాను. చేతికి గ్లౌవ్సు వేసుకున్నాను. బాకును నా బొడ్లో దోపు

కుని నా ముఖం కనిపించ కుండా నల్లని ముసుగు ధరించాను. కాళ్ళ అడుగు జాడలు గానీ, బూట్ల అడుగు జాడలు గానీ, పడతాయేమోనని కాళ్ళకి మేజోళ్ళు మాత్రమే ధరించాను.

రాత్రి వొంటి గంటయింది. గది తలుపులు తెరిచే ముందు లైటు ఆర్పాను. గది లోని వెలుతురు బైట పడ కుండా జాగ్రత్తపడి ఓసారి వోరగా నిలిచి నడవా అటూ ఇటూ చూచాను. అన్ని గదులూ తలుపులు బిగించి ఉన్నాయి. నడవా అంతా చీకటిగా ఉంది. మెల్లగా అడుగులో అడుగు వేసుకుంటూ ఇరవయ్యేవ నంబరు గది దగ్గర కొచ్చి నిలిచాను.

చేతిలోని ఒక ప్రత్యేకమైన ఆయుధముతో తలుపులు తెరిచాను. ఎదురుగా మంచం ప్రక్కన సన్నని బెడ్ ల్యాంపు వెలుగు తోంది. మంచం మీద జనార్ధనం మరియు నా మాజీ భార్య గాఢంగా నిద్రిస్తున్నారు.

ఆ దృశ్యం నా కళ్ళతో చూడలేక పోయాను. నా నరాలు మొత్తం దగ్గరగా లాక్కుపోయినవి. మెల్లగా మంచం దగ్గరికి వెళ్ళాను. ఉద్రేకంలో తప్పటడుగు వేస్తానో ఏమోనని ఓ సారి నా చేతి గ్లోవ్సును చూచుకున్నాను. అవి సరిగ్గానే వున్నాయి. చేతిలోని బాకు తళ తళ లాడింది. ఒక్క పోటు గుండెలో దిగబడితే చాలు. అరవ కుండా ఎంతటి వాడైనా చావడం ఖాయం.

ఓ సారి నా భార్యగా చలామణి యైన ఆ కులటను చూచాను. తరువాత ఆమె గుండెలోనికి బలంగా బాకును గుచ్చాను. అంతకు ముందే చచ్చిన దానివలె నిశ్చలనంగా ఉండిపోయింది. రక్తం చిమ్మి నా గ్లోవ్సును తడిపేశాయి. ఆ బాకును అలాగే పైకి లాగి ఏమాత్రం ఆలస్యం చేయ

కుండా జనార్ధనం గుండెలోనికి గుచ్చాను. అతను రెండు సెకండ్లు కాళ్ళు ఆడించి నిశ్చలంగా ఉండిపోయాడు.

ఇద్దరూ చని పోయినట్లు నిర్ధారించుకున్నాను. ఆధారాలు దొరక కుండా ఉండాలని మళ్ళీ ఓ సారి అన్నీ పరిశీలించాను. అసలు నా పాదముద్రలూ, వేలిముద్రలూ లభించడానికే ఆస్కారం లేదు. నా చాకును కూడా నా వెంటే తీసుకొని వెడుతున్నాను నావి అంటూ అక్కడ ఒక్క వస్తువు కూడా లేదు.

నా పని సమాప్తమయింది. ప్రతీకారం నెర వేరింది. బైటికొచ్చాను. తలుపులు వేస్తే నా గ్లోవ్సుకున్న రక్తపు మరకలు అంటుకుంటాయి. అందుచేత నాకాలితో తలుపులను దగ్గరగా లాగాను. తరవాత నా గదిలోనికొచ్చాను. వచ్చీరాగానే ముందు నా గది తలుపులు బిగించి, తరవాత తాపీగా నా చేతికున్న గ్లోవ్సును బైటికి లాగాను. వాష్ బేసిన్ వద్ద కెళ్ళి ఒక చేత రెండు గ్లోవ్సును పట్టుకొని రెండో చేత సిగార్ లైటర్ వెలిగించి వాటిని పూర్తిగా కాల్చివేశాను. ట్యాపును త్రిప్పగానే "జుర్రు..."మంటూ నీళ్ళుబైటకొచ్చి మొత్తం బూడిదను కొట్టేసుకొని వెళ్ళి పోయింది. అదే నీటిలో చాకును గూడా కడిగి దాన్ని హ్యాండ్ బ్యాగులో పడేశాను.

ఉదయం ఆరయ్యేసరికి, సామాన్లు సర్దుకొని వైటర్ని పిలిచి వాటిని క్రిందికి తీసుకొని పొమ్మన్నాను. నేను మళ్ళీ ఓసారి గదంతా బాగా పరిశీలించి, తలుపులకు తాళం వేసుకొని ఈల వేసుకుంటూ మెట్లు దిగి రిశెప్షన్ వద్ద కొచ్చాను. పది నిముషాలలో డబ్బులు కట్టి వేయడం, సామానులు టాక్సీలో పడవేయడం, టాక్సీ కదలడం జరిగిపోయింది.

కానిస్టేబుల్తో రైల్వే స్టేషన్ వద్దకొచ్చాను. మరి పది నిముషాలలో రైల్వే కంపార్టుమెంటులో ఉన్నాను. ఇక నా ప్రయాణం ఎక్కడా ఆగడం లేకుండా సరాసరి హైదరాబాదుకే......

*　　　*　　　*

ఇది ఆధారం లేని హత్య. ఎంతటి మొనగాడైనా నేనే హంతకుడినని ఎలా కనుక్కోగలరు? నేను హైదరాబాదుకు వచ్చి మూడు వారాలు దాటిపోయాయి. అయినా నా దగ్గరికి ఒక్క పోలీసు వాడు కూడా రాలేదు.

ఇంకో వారం కూడా గడిచి పోయింది. ఒకనాడు నా బంగళా డాబా మీద నిలిచి ఊరంతా చూస్తున్నాను. అప్రయత్నంగా మా మైన్ గేట్ వైపుకు చూచాను. గేటు ముందు ఓ పోలీసు జీపు ఆగి ఉంది. కానిస్టేబుల్ మా వాచ్ మెన్‌తో ఏదో మాట్లాడి తిరిగి జీపులోని కెక్కాడు. జీపు తిన్నగా కదిలి పోర్టికోలోని కొచ్చి ఆగింది.

నేను నిర్భయంగా క్రిందికి దిగాను.

"సుందరరావుగారు మీరేనా" అడిగాడు ఇన్స్పెక్టర్. అవునన్నట్లు తల ఊపాను.

"మీరు సిమ్లాలో జనార్ధనాన్ని, విమలనీ హత్యచేసినందుకు మిమ్మల్ని అరెస్టు చేస్తున్నాము" అన్నాడు ఇన్స్పెక్టర్.

నేను అందుకు సిద్ధంగా వున్నాను కాబట్టి వెంటనే నా నేరాన్ని అంగీకరించాను.

"ఇంత గుట్టుగా హత్యచేసినా, నేనే హంతకుడినని ఎలా కనుక్కున్నారో వివరిస్తే సంతోషిస్తాను" అన్నాను.

'ఓస్ ఇంతేనా 'అన్నట్లు చూచాడు ఇన్స్పెక్టర్.

"అసలు మీరు దొరికే వారే కాదు" అంటూ ప్రారంభించాడు ఇన్స్పెక్టర్.

"హత్యా వార్త ఆ ఉదయం ఏడింటికి హోటల్ మొత్తానికి తెలిసి పోయింది. వెంటనే సిమ్లా పోలీసు ఇన్స్పెక్టర్ పరిశోధన ప్రారంభించారు. ముందు తను హత్య జరిగిన గదిలోని కెళ్ళాడు అక్కడ అతనికి పాదముద్రలు గాని, వేలి ముద్రలుగానీ ఏవీ లభించలేదు. కనీసం ఆ ధారానికి హత్యాయుధమైన కత్తి కూడా కనిపించలేదు

ఆ రోజు హోటల్నుంచి ఎవరెవరు ఖాళీచేసి వెళ్ళిపోయారో వారి వివరా లడిగాడు ఇన్స్పెక్టర్. ఒకే ఒక వ్యక్తి ఖాళీచేసి వెళ్ళి పోయినట్లు, అతని గది నంబరు ఇరవై ఎనిమిదని, పేరు రతన్‌లాల్, 18, మెరిన్ డ్రైవు బొంబాయి అని తెలిసింది. వాకబు చేయగా బొంబాయిలో పద్దెనమిదవ నంబరులో అలాంటి పేరుగల వారెవ్వరూ లేరనీ, అంటే హంతకుడు మారు పేరుతో హోటల్లో చేరాడని తేలింది

ఇరవై ఎనిమిదవ నంబరు గదిని పూర్తిగా పరిశీలించగా వాష్ బేసిన్ అంచుల వద్ద కొద్దిపాటి రక్తపు మరకలు కనిపించాయి. రక్త పరీక్ష వలన ఆ రక్తం, హతుల రక్తం ఒకటేనని తేలింది.

పోతే హంతకుడిని పట్టుకోవడమెలా యని సతమత మౌతున్న పోలీసులకు, రిసెప్షనిస్టు ఇచ్చిన ఒక ఉత్తరం వలన మిమ్మల్ని పట్టుకోవడానికి ఆధార మయింది. ఆ ఉత్తరము ఇక్కడి నుండే రఘు అనే మీ మిత్రుడు రాశాడు. అయితే మీ చిరునామా గాని, మీ మిత్రుడి చిరునామా గాని లేవు. కాని వుత్తరంలో మీ పేరాధీన జనోద్ధరణ ట్రస్టు' ఒకటి రిజిష్టరు చేయబడినట్లు వుంది.

Chiere
Table
B.G.R

B.G.R.

పోస్టల్ ముద్ర ఆధారంగా వెంటనే యీ పూరొచ్చి రిజిస్ట్రారు ఆఫీసులో మీ విరునామా సంపాదించాము.

ఇక్కడ మీ పూర్వ చరిత్రను విచారించగా విమల మీ భార్యయనీ, జనార్ధనంతో లేచి పోయిందని తెలిసింది. అదే కక్షతో మీరు హత్య చేశారని ఊహించాము" అంటూ ఆగి జేబులో నుండి ఒక ఉత్తరాన్ని తీసి నాకిస్తూ "రఘు, మీకు రాసిన ఉత్తరం ఇదే. చదవండి" అన్నాడు.

ఉత్తరం విప్పి మనస్సులో చదువుకున్నాను.

"ప్రియమైన సుందరానికి,

నీవు సిమ్లా నుండి రాసిన ఉత్తరం ముట్టింది. నీవు రాసినట్టు వెంటనే రిజిస్ట్రారు ఆఫీసులో నీ పేర 'దీనజనోద్ధరణ ట్రస్టు'నురిజిష్టరు చేయించాను.

నీవు హైదరాబాదుకి తిరిగి ఎప్పుడొచ్చేది రాయగలవు. సెలవు.

ఇట్లు
నీ రఘు"

అంతే. ఉత్తరాన్ని ఇన్స్పెక్టరుకు ఇచ్చి వేసి మారు మాట్లాడకుండా పోలీసుల వెంట నడిచాను. ❁

దేశద్రోహి

రచన : ఎల్. ఎస్. దేవ్

"గాంధి పుట్టిన దేశమా యిది — నెహ్రూ కోరిన సంఘమా యిది"

రేడియోలో వస్తున్న పాట సౌండ్ తగ్గించి,

మ్రోగుతున్న ఫోన్‌ను రిసీవ్ చేశాడు, ప్రొఫెసర్ పిళ్ళై.

"ప్రొఫెసర్! మీరు కనుక్కొన్న కొత్త ఆర్మీటాంక్ డిజైన్‌ను భారత దేశానికి యిచ్చే బదులు మా దేశానికి అమ్మండి..." అవతలి కంఠం అడిగింది.

"మీ దేశం అంటే ఏ దేశం?" ప్రొఫెసర్ పిళ్ళై ప్రశ్నించాడు.

"ఏ దేశం అయినా కావచ్చు. మీకనవసరం. మీరు డిజైన్‌ను మాకందచేస్తే పదికోట్ల రూపాయలను యిస్తాం ఏమంటావ్?"

"నేను దేశ ద్రోహం చెయ్యను"

"పిచ్చివాడా! నీవు స్వతహాగా కష్టపడి సాధించావ్. ఆడిజైన్‌ను నీ యిష్టం వుంటే భారతకు యివ్వ వచ్చు లేకుంటే లేదు.పన్నెండు కోట్లు,చెప్పు"

"మీరెవరో నాకు తెలీదు."

"నన్ను ఏజంట్ ఎక్స్ అని పిలువ్."

"అలాగే మిష్టర్ ఎక్స్. మీకు యివ్వకుండా భారత్‌కు ఆ డిజైన్‌ను యిస్తే...."

"మీ శవాన్ని కూడా వారికి మేం యిస్తాం. నీకు కోట్లు కావాలా? లేక,కోరి తెచ్చుకున్న చావు కావాలా?"

"పది హేను కోట్లయితే నా డిజైన్స్ యిస్తా."

"అలాగే. రాత్రి ఒంటిగంటకు డిజైన్స్‌తో నీ లేబరేటరిలో రెడిగా వుండు. నేను వచ్చి డబ్బులిచ్చి, డిజైన్‌ను పట్టుక పోతా."

"కాని, నాకో అనుమానం. మీరు యిచ్చే నోట్లు నకిలివి కావని."

"నోనో, ఆలాంటి భయం వుంచుకోకండి. మీరు డబ్బును లెక్క చూసుకొని, నోట్లు మంచివో, కావో

పరీక్షించుకున్న తర్వాతే ఆ డిజైను అంద చెయ్యండి."

"క్వయిట్ ఓకె" అంటూ, ఫోన్‌ను హుక్ మీద తగిలించాడు పిళ్ళె.

ప్రొఫెసర్ తీవ్రంగా ఆలోచించ సాగాడు. పది హేను కోట్లు!నోట్లు తన కళ్ళెదట కనిపిస్తుంటె, పిళ్ళె కళ్ళు మెరవ సాగాయి.

చటుక్కున ఏదో జ్ఞాపకం వచ్చి వెంటనే టెలిఫోన్ డైరక్టరి తీసి 'ఎస్' సీరిస్‌ను తీశాడు. కొంచెం సేపు ఎవరితోనో మాట్లాడి,తర్వాత'వి'పేజీని తీశాడు,పిళ్ళె.

* * *

రాత్రి ఒంటి గంటయింది.ప్రొఫెసర్ లేబరేటరిలో లైట్లు దేదీప్యమానంగా వెలుగుతున్నాయ్. క్షణాల్ని లెక్కిస్తున్నాడు ప్రొఫెసర్ పిళ్ళె.

తలుపుల్ని తోసుకుంటూ ప్రౌన్ కలర్ సూట్ ధరించిన వ్యక్తి ఆదుర్దాగా లోనికి వచ్చాడు. ప్రొఫెసర్ పిళ్ళె నవ్వుతూ, ఆ వ్యక్తికి కరచలనం చేశాడు

"ఇదిగో డబ్బు – ఆ డిజైన్స్ యిలా యివ్వండి ప్రొఫెసర్ అందులో నయాపైస కూడా తక్కువ లేదు." అంటూ ఏజంట్ ఎక్స్ ఒక బేగ్‌ను అందించాడు. జిప్ లాగి చూసాడు ప్రొఫెసర్. కళ్ళు జిగేల్‌మనే నోట్ల కట్టలు. ఆ డబ్బు సంచిని టేబుల్ పైనుంచి, టేబుల్ సొరుగు లాగి,ఒక ఫైల్‌ను తీసి ఏజెంట్ ఎక్స్‌కు అందించాడు. ఇప్పుడు ఆ ఒక్క ఫైల్ విలువ పదిహేను కోట్లు.

ఏజెంట్ ఎక్స్,ప్రొఫెసర్ యిచ్చిన ఫైలును అందుకున్నట్లె అందుకొని, అకస్మాత్తుగా డబ్బు సంచిని కూడా అందుకొని ప్రొఫెసర్‌ని ఎగిరితన్ని తలుపు వైపు పరుగెత్తసాగాడు. ప్రొఫెసర్ వెల్లకిలా పడ్డాడు. వెంటనే

తమాయించుకొని, కోటుజేబులోని పిస్టల్‌ని తీసి, పైకి రెండు సార్లు పేల్చాడు.

"మిష్టర్ ఎక్స్,అడుగుముందుకు వెయ్యకు." అరిచాడు పిళ్ళై.

ఏజెంట్ ఎక్స్ అలాగే నిలబడ్డాడు.

"మిష్టర్ ఏజెంట్ ఎక్స్! చేతులెత్తుతావా? చంపమంటావా?"

ఏజెంట్ ఎక్స్ నిర్లక్ష్యంగా చేయెత్తాడు. ఒక్క చెయ్యిని క్రిందే వుంచాడు. పైకెత్తిన చేతిలో డిజైన్స్ వున్న ఫైల్, క్రింద వున్న చేతిలో డబ్బు సంచి వున్నాయి

"ఎక్స్, ఒక్కొక్క అడుగు వేసుకుంటూ నా వద్దకురా.. ఆ.. చాలు..ఆ డబ్బు సంచిని, ఫైల్‌ను యిలా యివ్వు.. మోసం చేసేవ్.. జాగ్రత్త.."

ఏజంట్ ఎక్స్ బేగ్‌ని యిస్తున్నట్లేయిచ్చి, పిళ్ళై కుడి చేతిలో పిస్టల్ కేసి బలంగా విసిరేడు. మరుక్షణంలో పిస్టల్ దూరంగా పోయి పడింది.ఏజంట్ ఎక్స్, ఆఫైలును, డబ్బు సంచిని జాగ్రత్తగా పట్టుకొని పరుగెత్త సాగాడు.

ప్రొఫెసర్ పిళ్ళై నిస్పృహాగా, నిరాశగా చూడ సాగాడు.

ఏజంట్ ఎక్స్ తలుపును తీశాడు.

మరుక్షణంలో ఒక వ్యక్తి వచ్చి బలంగా ఎక్స్ గుండెల మీదఎగిరి తన్నాడు. ఏజంట్ ఎక్స్ వెల్లకిలా పడి, దొర్లుకుంటూ ప్రొఫెసర్ కాళ్ళ వద్దకువచ్చి పడ్డాడు.

ప్రొఫెసర్‌కి అంతా అయోమయంగా వుంది.

ప్రొఫెసర్ పిళ్ళై ఆశ్చర్యంతో తన పిస్టల్ కోసం పరుగెత్త సాగాడు.

"మిష్టర్ పిళ్ళై!ఆగు.. నీ పాపం పండింది. దేశ

ద్రోహి!" అన్న ఘర్జింపు వినబడింది. తృళ్ళి పడుతు వెనక్కి తిరిగి చూశాడు.

తలుపుకు ఆనుకొని పిస్టల్‌ని ధరించిన వ్యక్తిని చూసి పిళ్ళె అదిరి పడ్డాడు. ఆ వ్యక్తి పోలీస్ ఇన్‌స్పెక్టర్ పాల్. ఫుల్ యూనిఫారంలో వున్నాడు.

పోలీస్ ఇన్‌స్పెక్టర్‌కి ఈ విషయం ఎలా తెలిసింది? ఏజంట్ ఎక్స్ కంగారుతో మెల్లగా పైకి తేచి ఒళ్ళు దులుపు కున్నాడు.

"మిష్టర్ ఏజంట్ ఎక్స్.. అండ్ మిష్టర్ పిళ్ళె.. బోత్ ఆఫ్ యు హాండ్సప్" అన్నాడు పాల్ గంభీరంగా.

పోలీస్ ఇన్‌స్పెక్టర్ వంక ఒక్క పోలీస్ కూడా లేక పోవటాన్ని గమనించాడు ప్రొఫెసర్ పిళ్ళె. వెంటనే, పాల్ లాగానే ఎవరైనా ద్రోహి మేకప్‌తో వచ్చారేమో నని అనుమానించాడు పిళ్ళె.

"మిష్టర్ డూప్లికేట్ ఇన్‌స్పెక్టర్ ...." పళ్ళు కొరు కుతూ అన్నాడు పిళ్ళె.

"షటప్. మీరే డూప్లికేట్ ప్రొఫెసర్ ఎందుకు కాకూడదు?" పాల్ గర్జించాడు.

ప్రొఫెసర్ వులిక్కి పడ్డాడు.

"మిష్టర్ ఇన్‌స్పెక్టర్ చూశారా? ఎంత ఘోరం జరిగిందో.. ఈ దేశ ద్రోహి ప్రొఫెసర్.. టాంక్ డిజై న్స్‌ను విదేశీ ఏజంట్లకు అమ్మటానికి ప్రయత్నించాడు. నేను రంగంలోనికి ప్రవేశించకుంటే ఏమయ్యేదో గదా.." అన్నాడు ఎక్స్.

"యూ ఆల్సో షటప్. ఇంతకి నీ వెవ్వరు?"

"నేనా— సి.బి.ఐ. ఏజంట్ శివరామ్ రాజన్‌ని.."

ఇద్దరు అదిరి పడ్డారు. ఇన్‌స్పెక్టర్ వణకసాగాడు.

చేతిలోని పిస్టల్ కూడా తదనుగుణంగా వణక సాగింది తను యింతవరకు అగౌరవంగా ప్రవర్తించింది సి.బి.ఐ. ఏజంట్ తోనా? పాల్ నోటమ్మట మాటరాక పిళ్ళై వైపు కోపంగా చూశాడు.

ప్రొఫెసర్ గొంతులో తడారి పోయింది. పెదాలు ఎండిపొయ్యాయి. దీనంగా పాల్ వైపు చూశాయి పిళ్ళై కళ్ళు.

పిళ్ళై కళ్ళు దీనంగా చూస్తుంటే.. పాల్ కళ్ళు కోపంతో ఇంకా ఎరుపెక్కాయి.

ఏజంట్ ఎక్స్ వురఫ్ సి.బి.ఐ. ఏజంట్ గంభీరంగా యిద్దరి వైపు చూడసాగాడు.

"సారి సర్. ఈ ప్రొఫెసర్ టాంక్ డిజైన్స్‌ను యితర దేశాలకు అమ్మా లనుకుంటున్నట్లు మీకెలా తెలిసింది?" తడ బడే మాటలతో ఏజంట్ ఎక్స్‌ని అడిగాడు పాల్.

"ప్రొఫెసర్‌ని ఇన్వెస్ట్ గేట్ చెయ్యాటానికే ఢిల్లీ నుండి వచ్చా. ఇలాంటి ప్రొఫెసర్లు భారత్‌లో ఒక్క క్షణం వున్నా దేశానికి విపరీతమైన ప్రమాదం. మిష్టర్ పాల్, నేనిప్పుడే బైటకి వెళ్ళి వస్తా. నిన్ను స్టేషనులో కలుసు కొంటా.." అంటూ గంభీరంగా అడుగులు వెయ్య సాగాడు ఎక్స్ వురఫ్ రాజన్.

ఇన్‌స్పెక్టర్ తలూపాడు. ప్రొఫెసర్ తలవంచాడు.

"దేశద్రోహులయిన ఇలాంటి ప్రొఫెసర్లను పట్టించకుంటె.." అంటూ పిళ్ళై వైపు నడవ సాగాడు పాల్.

ఇన్‌స్పెక్టర్‌కి ఈ విషయం ఎలా తెలిసిందో ఏజంట్ ఎక్స్‌కు కాని, ప్రొఫెసర్‌కి కాని అర్థంకాలేదు.

ప్రొఫెసర్ అవమానంతో తలొంచుకున్నాడు.

కాని చటుక్కున తలెత్తి చూశాడు. రెండు మూడు అడుగుల్లో ఏజంట్ ఎక్స్ లైటికి వెళ్ళగలడు. అతడు నిజంగా సి.బి.ఐ. ఏజంట్ అని నమ్మలేదు పిళ్ళె.

భారత దేశానికి ద్రోహం తలపెట్టి దేశద్రోహి క్రింద పరిగణించబడుతున్నాడుతను. పిళ్ళెదిగులుగా కళ్ళు మూసుకున్నాడు.

ఇన్స్పెక్టర్ పాల్ ట్రిగ్గర్ మీద వేలుంచాడు.

మరుక్షణం 'అబ్బా' అంటూ చావుకేక. చావుకేక వేసింది ప్రొఫెసర్ కాదు మరి ఎవరు?

ఆశ్చర్యంతో వెనక్కి తిరిగాడు పాల్. ఎదురుగా కనిపించిన దృశ్యాన్ని చూసి యిద్దరూ భయకంపితులయ్యారు. ఏజంట్ ఎక్స్ వురఫ్ సి.బి.ఐ. ఏజంట్ కుడి కాలు ద్వారానికి బయట. ఎడం కాలు లాబరేటరీ లోను వుంది. ఎక్స్ శవం రక్తపు మడుగులో తన్నుకలాడుతోంది

క్షణ కాలం యిద్దరికి నోటమ్మట మాట రాలేదు. ఏజంట్ ఎక్స్‌ను చంపిందెవరు? ప్రొఫెసర్ వంక చూశాడు ఇన్స్పెక్టర్

ప్రొఫెసర్ తను కాదన్నట్లు కళ్ళతో జవాబిచ్చాడు.

మరి చంపిం దెవరో అర్థం కాలేదు యిద్దరికి.

"మిష్టర్ పాల్.. కాలు ముందుకు వేస్తే నీ కాళ్ళు గాలిలో కెగురుతాయ్. మర్యాదగా అడుగుల్ని వెనక్కి వెయ్యి —" నవ్వుతూ ఆజ్ఞాపించిందో స్వరం.

ఆ శబ్దం ఎక్కడి నుండి వచ్చిందో ఎవరికి అర్థం కాలేదు.

అనుమానంతోను, ఆశ్చర్యంతోను పిళ్ళె వైపు చూశాడు పాల్. పిళ్ళె యింకా ఆశ్చర్యంలో వున్నట్లు

పసిగట్టాడు పాల్.

ఆ ఆజ్ఞను ఇన్‌స్పెక్టర్ నిర్లక్ష్యం చేశాడు. దుంథగు తెవరయింది అర్థం కాలేదు ఇన్‌స్పెక్టర్ కి." ...సి.బి.ఐ. ఏజంట్‌ని హత్య చేశాడంటె, విదేశీ ఏజంట్ల వుద్దేశ్యం ఏమిటి? సి.బి.ఐ. ఏజంట్‌ని హత్య చేసిన ఆ హంతకుణ్ణి వదలకూడదు-" గట్టిగా నిశ్చయించుకున్నాడు పాల్. అంతే! పాల్ చేతిలోని పిస్టల్ గట్టిగా బిగుసుకొని పోయింది. పిస్టల్‌ని చుట్టూ త్రిప్పసాగాడు.

మరుక్షణం-పిస్టల్ ఢంమంటూ ఎక్కడో దూరంగా పడినట్లుంది. రెండు సెకండ్ల తరవాత ఖంగ్ అన్న శబ్దం. ఇన్‌స్పెక్టర్ కుడి చేతి వ్రేళ్ళు రక్తంతో తడిసి పొయ్యాయి.

ప్రొఫెసర్ దిగులుగా పాల్ వంక చూశాడు.

"ఇన్‌స్పెక్టర్ ...ఇప్పటికన్నా నామాటలు విను.. దూరంగా జరుగు.." అంటూ ఒక వ్యక్తి బీరువా చాటు నుండి వారి వద్దకు వచ్చాడు. ఆ వ్యక్తి చేతిలో నల్లని రివాల్వర్ మెరుస్తోంది.

అతన్ని చూసి యిద్దరు కంగారు పడ్డారు. ఆ వ్యక్తి ఎవరో కాదు- స్పెషల్ బ్రాంచిలో పని చేస్తున్న స్పెషల్ బ్రాంచ్ ఏజంట్ విశ్వజిత్.

"నువ్వా! డూప్లికేట్ విశ్వజిత్! నీవు చైనా గూఢచారివో .. ఎవరివో కాని, అచ్చం--విశ్వజిత్ లాగానే తయారయ్యావ్--" పాల్ కోపంతో అన్నాడు.

"నోర్ముయ్. డూప్లికేట్ ఎవరో, ఒరిజనల్ ఎవ్వరో నిర్ణయించేది నువ్వు కాదు. నువ్వే డూప్లికేట్ ఇన్‌స్పెక్టర్ వి కాదన్న నమ్మకం ఏమిటి?" అంటూ ఏజంట్ ఎక్స

వైపు చూశాడు విశ్వజిత్. ఏజెంట్ ఎప్పుడో ప్రాణాలు విడిచాడు.

"మిస్టర్ విశ్వజిత్.. నువ్వు నిజమైన విశ్వజిత్ వైతే సి.బి.ఐ. ఏజెంట్ ని ఎప్పుడూ చంపవ్. నీవు డూప్లికేట్ ఏజెంట్ అంటానికి ఇంత కంటె ఎక్కువ నిదర్శనాలు కావాలా!" అడిగాడు పాల్.

"మిస్టర్ విశ్వజిత్! మిస్టర్ ఇన్ స్పెక్టర్ పాల్! మిస్టర్ ఏజంట్ ఎక్స్! మిస్టర్ సి.బి.ఐ. ఏజంట్! ఎవరు నకిలీ? ఎవరు నిజమైన వ్యక్తులు?" పిళ్ళె ఆశ్చర్య పడ్డాడు. యిద్దరూ కోపంతో పిళ్ళె వైపు చూశారు.

"నీవు నిజమైన ప్రొఫెసర్ వని మాకు నమ్మకం ఏమిటి? నీవు నిజమైన ప్రొఫెసర్ వవుతే లంచం తీసుకొని ట్యాంక్ డిజైన్లు అమ్మవ్. అలాంటప్పుడు నీవు డూప్లికేట్ కాదని గ్యారంటీ ఏమిటి?" పాల్ అడిగాడు.

"మిస్టర్ పాల్.. నీవు నిజమైన ఇన్ స్పెక్టర్ వని నమ్మకం ఏమిటి? నిజమైన పోలీస్ ఆఫీసర్ వవుతే నీ వెంట ఒక్క పోలీస్ కానిస్టేబుల్ కూడా రాకపోవటానికి కారణం ఏమిటి ? నీవు డూప్లికేట్ ఇన్ స్పెక్టర్ వి కాకుంటె ప్రొఫెసర్ ని ఎందుకు చంపాలనుకుంటావ్? ఏజంట్ ఎక్స్ పారిపోతుంటె చూస్తూ ఎందు కూరుకుంటావ్? మాట్లాడవేం?" గర్జించాడు విశ్వజిత్.

ఇన్ స్పెక్టర్ పాల్ బెంబే లెత్తాడు.

ఇద్దరు తల లొంచుకున్నారు.

అదే సమయంలో బయట ఏదో వాన్ వచ్చి ఆగిన శబ్దం అయింది.

"కంగ్రాట్స్ ప్రొఫెసర్.." అంటూ, స్పెషల్

బ్రాంచ్ డైరక్టర్ నటేష్ లోనికి అడుగు పెట్టాడు.

జరిగిందంత పూసగ్రుచ్చి నట్లు చెప్పాడు విశ్వజిత్.

"మీ దేశభక్తి అపారం" అంటూ శ్లాఘించాడు నటేష్.

"మీరెలా వచ్చారు?" పాల్ ని అడిగాడు విశ్వజిత్.

"ప్రొఫెసర్ టాంకు డిజైన్స్‌ను ఏజెంట్ ఎక్స్‌కు అమ్ముతున్నట్లు చెప్పి, అర్జెంట్ గా నన్ను రెయిడ్ చెయ్యమన్నాడు ఫోన్ లో, ఎవడో ఆకాశరామన్న."

"ఆ ఆకాశరామన్నను నేనే నయ్యా" అన్నాడు నటేష్.

పాల్ అదిరి పడ్డా, జరిగిన పొరపాటుకు వాతిక కొరుక్కున్నాడు.

"అయితే, ప్రొఫెసర్ లంచం తీసుకోవటం అబద్ధమా?" అడిగాడు పాల్.

"ఔను. విదేశీ ఏజంట్ల తరపున ఎజంట్ ఎక్స డిజైన్లను అడిగినట్లు, బెదిరించినట్లు ప్రొఫెసర్ నాతో చెప్పాడు. అలాంటి పరిస్థితులలో నా సలహా అడిగాడు. నిజంగానే ప్రొఫెసర్ ని హత్య చెయ్యవచ్చు. పిళ్ళని కాకుండా సైంటిస్టుతో, మిగతా ప్రొఫెసర్లను లోబరుచుకోవచ్చు. లేకుంటె చంప వచ్చు. ఇలాంటి ఏజంట్లను బంధించాలి. కాని వారిక లొంగ రాదు. అందుకనే తను లంచం తీసు కొంటున్నట్లు నటించాడు. ప్రొఫెసర్ ని కంటికి రెప్పలా రక్షించటానికి విశ్వజిత్ ని నియమించాను" అన్నాడు నటేష్.

కొరల్లో కైలాసం



శ్రీయుగంధర్

చిన్నినవల

జయరాం, టేబుల్ మీదున్న సిగరెట్ ప్యాకెట్ అందుకొన్నాడు. ఒక సిగరెట్టు బయటికి తీసి వెలిగించుకున్నాడు. గుండెల నిండా పొగపీల్చి గుప్పుమని బయటికి వదిలాడు.

టైము పదకొండు దాటుతోంది.

తన పథకం అమలులో పెట్టడానికి ఇక పది గంటల వ్యవధి మాత్రమే వుంది. ఈ రాత్రికి తన దశ మారుతుంది, అన్నీ సవ్యంగా జరిగితే. తన పథకాన్ని గురించి ఇంతవరకు ఒక వంద సార్లయినా ఆలోచించి వున్నాడు కాబట్టి, అంతా ప్లాను మేరకు పకడ్బందీగా జరిగి పోతుందని తన గట్టి నమ్మకం.

సునీత కూడా ధైర్యంగానే వుంది. తన పథకం ఎలక్ట్రిక్ కరెంటు లాంటిదైతే, సునీత స్విచ్ లాంటిది. స్విచ్ లేకపోతే కరెంటు వుండీ ప్రయోజనం లేదు. స్విచ్ లో ఎలాంటి లోపముండకూడదు. లేదా కరెంటు షాక్ తినవల్సి వస్తుంది.

ఆలోచిస్తూండగానే గదిలోకి సునీత పరిగెత్తుకుంటూ వచ్చింది. గది తలుపులు వేసి అక్కడే నిలబడిపోయింది. జయరాం ఆమె వంక చూశాడు. అతని కళ్ళు జిగేలుమన్నాయి ఎర్రని షిఫాన్ చీర, పచ్చని బ్లౌజ్— ఆమెకు సరిపోయాయి. ఆమెకు ఇరవయ్యేళ్ళు. వయస్సుకు తగ్గ అందం ఆమెది. సునీత త్వరలోనే తన భార్య కాబోతోంది అనే విషయం గుర్తుకు రాగానే జయరాం ఒళ్ళు పులకరించింది.

"మాలతి ఇంట్లో లేదూ? ఇంత ధైర్యంగా గదిలోకి

వచ్చావ్," ప్రశ్నించాడు జయరాం.

"మాలతి ఎలాంటి ముహూర్తంలో నీకు పెళ్ళాం అయిందో కానీ, ఆమెకు తెలిసీ పరాయి ఆడది ఒంటరిగా నీ గదిలోకి రావడమా?" ఎదురు ప్రశ్నించింది సునీత.

జయరాం నవ్వాడు.

"ఆమె స్నానానికని బాత్‌రూంకి వెళ్ళింది. వెళ్ళడానికి ముందుగా 'లేడీస్ క్లబ్'కి ఫోన్ చేసింది. ఈ రాత్రి తొమ్మిది గంటలకు మీటింగుకు హాజరవుతానని మాలతి మాట యిచ్చింది. ఆ విషయం నీతో చెబుదామనే ఇటు వచ్చాను" అంది నవ్వుతూ.

జయరాం చటుక్కున లేచి నిలబడ్డాడు. సిగరెట్‌ని అష్‌ట్రేలో పడేసి ఆమె దగ్గరకు వచ్చాడు.

"సునీతా, నిజం చెప్పు. మనం వేసుకున్న ప్లాను అమలులోకి రావాలంటే నేను ఎంత కష్టపడాలో నువ్వూ అంతే జాగ్రత్త పడాలి. మనం దీనిని సాధించలేమేమో అని నీకు అనుమానంగా వుంటే చెప్పేసెయ్. ఇప్పటికీ మించిపోయిందేమీ లేదు. చేతులు కాలక ముందే ఆకుల్ని దగ్గర వుంచుకోవడం వివేకవంతుల లక్షణం," అన్నాడు జయరాం ఆమె భుజాల మీద చేతులు వేసి.

సునీత, జయరాం కళ్ళల్లోకి సూటిగా చూసింది.

"జయ్ డియర్! నా విషయం ముందే చెప్పాను. ఈ ఇంట్లో మాలతి దగ్గర సెక్రటరీగా పనిచేయడం నాకిష్టం లేని పని. అయితే నేనున్న పరిస్థితులు నన్ను ఈ ఉద్యోగంలో నుండి బయట పడనివ్వటం లేదు. మా అమ్మ టి.బి.తో హాస్పిటల్లో చావు బ్రతుకుల్లో వుంది. తమ్ముడు మద్రాసులో చదువుకుంటున్నాడు. వాళ్ళను పోషించాలంటే మాటలు కాదు. మాలతి దగ్గర సెక్రటరీగా వుండుంటున్న

వల్ల ఈ మాత్రమైనా నిలబడ గలుగుతున్నాను. ఆమె ఇస్తున్న జీతం ఎంత ఎక్కువో నీకు తెలియనిది కాదు. అయినా ఆ డబ్బు కూడా మా అమ్మను బాగు చేయించ డానికి సరిపోవడం లేదు" అంది నెమ్మదిగా"

"సునీత...ఇక నీ కష్టాలు ఎంతో కాలం వుండ వుతే. ఈ రాత్రికి మన పథకం జయప్రదంగా ముగియాలి. మాలతి చావాలి. ఆ తరువాత నువ్వు నా భార్యవు కావాలి. మన జీవితం మూడు పూవులూ ఆరు కాయల్లా సుఖమయం అవుతుంది." అన్నాడు.

సునీత మెల్లగా నవ్వింది

"అన్నట్టు సునీతా, మాలతి మళ్ళీ వీలు మార్చడం లాంటి పనేదీ చేయలేదు కదా? ఆమె బుద్ధి ఏ క్షణంలో ఎటు తిరుగుతుందో మనం చెప్పలేం ఆ అందవికారికి ఆలోచనలు కూడా వక్రంగా నే వస్తూంటాయి,"అన్నాడు జయరాం.

"లేదు జయ్...మళ్ళీ ఆ విల్లు మార్చలేదు. తన ఆస్తిమొత్తం—సుమారు నాలుగు లక్షలుంటాయి—నీకే చెందాలని వ్రాసింది పోతే నాకూ,వంట మనిషి జోసెఫ్ కి, 'లేడీస్ క్లబ్'కి చెరో అయిదైదు వేలూ ముట్టాలని వ్రాసింది. నిజం చెప్పాలంటే నేనూ ఆ ఐదు వేలు ఆశించే నీతో చేతులు కలుపుతున్నానేమో" అంది సునీత నవ్వుతూగా.

జయరాం, సునీత వంక నవ్వుతూ చూశాడు. కౌగిట్లోకి లాక్కొని వ్యుదువుగా ఆమె బుగ్గల్ని స్పృశించాడు.

"ఆ ముష్టి ఐదువేలు మాట మర్చిపో. నాలుగు లక్షల్లో అలాంటి అయిదువేలు ఎన్ని వుంటాయో లెక్క వేసుకో. అదంతా మనిద్దరికే."అన్నాడు జయరాం.

సునీత మరేం మాట్లాడలేదు.

2

జయరాం తన గదిలో కూర్చుని తన ముందున్న ఉత్తరాల నన్నింటిని అతి జాగ్రత్తగా పరికించాడు. అవి అన్నీ బిజినెస్ లెటర్సు. వాటి నన్నింటికీ ఏ ఏ జవాబులు ఇవ్వాలో అన్నీ ఒకసారి మననం చేసుకున్నాడు.

టేబుల్ మీద బ్యాటరీతో నడిచే పవర్ ఫుల్ టేప్ రికార్డర్ తయారుగా వుంది. తన పథకం ఎలాంటి వొడిదుడుకులు లేకుండా సాఫీగా సాగాలంటే, ఆ టేప్ రికార్డర్ లో తను రికార్డు చేసే పద్ధతి సెకనులతో సహా సరిపోవాలి. అప్పుడు కాని తను నిర్దోషి అని చెప్పుకో లేడు.

జయరాం ఆలోచనలు గతంలోకి పరిగెత్తాయి.

మాలతి హైదరాబాదులో ఒక లక్షాధికారిణి. ఒంటరి పిల్ల ఉన్న ఒక్కగా నొక్క తండ్రి రెండేళ్ళ క్రితం తన ఆస్తినంతటినీ ఆమెకు ఒప్పగించి కళ్ళు మూశాడు. మాలతి దగ్గర డబ్బు వుంది కాని అందం లేదు.

మాలతి చామన చాయ రంగులో వుంటుంది. సన్నగా, గట్టిగా వూదితే పడిపోయే మనిషి. ఒంట్లోని ఎముకలు బయటికి కొట్టవచ్చినట్టు కనిపిస్తాయి. అయినా డబ్బు వుంది కాబట్టి, అట్టహాసంగా అలకరించుకొని, వజ్రాల నగలతో ఒంటిని కప్పెట్టుకుంటుంది.

జయరాం ఆమెను తొలిసారిగా మలక్ పేట రేసు కోర్సులో చూశాడు. అతని కళ్ళు ఆమె ఒంటి మీదున్న నగలపైనిలిచిపోయాయి. వాటి మీద నుండి తన దృష్టిని

మరల్చుకోలేక పోయాడు.

జయరాం ముప్పై ఏళ్ళ యువకుడు. ఏదో చిన్న కంపెనీలో చిన్న ఉద్యోగం చేసుకుంటూ కాలం వెళ్ళ బుచ్చుతున్నాడు. మనిషి ఎత్తుగా, బలంగా, దృఢంగా వుంటాడు. అతని మగసిరి, అతని కళ్ళల్లోని అయస్కాంత శక్తి అమ్మాయిల హృదయాల్ని ఇట్టే కరిగించేస్తాయి.

మాలతి మొదటి సారిగా జయరాంని చూడగానే ఆమె మనస్సు అదుపు తప్పి పోయింది. తొలి సారిగా మగవాడి స్పర్శ కోసం ప్రాకులాడింది. బలిష్టమైన అతని బాహువు బంధాల్లో నలిగిపోతే ఎంత హాయిగా వుంటుందో అనుకుంటూ పరవశించిపోయింది. మెల్లగా అతనితో పరిచయం చేసుకొని, తన వైపు త్రిప్పుకోడానికి ప్రయత్నించింది మాలతి.

జయరాం, మాలతి ఎవరో తెలుసుకొనేటప్పటికి, ఆమె ఆస్థి మీద కన్ను పడింది. వెంటనే ఆమె కోరిన వెంటనే వివాహం చేసుకున్నాడు. ఈ నాటికి పెళ్ళయి ఆరు నెలలకు పైగా అయింది.

అయితే పెళ్ళయిన మొదటి రోజే జయరాం తన పొరపాటును గ్రహించాడు. ఆమె దగ్గర డబ్బు వుంటే వుండవచ్చు కాని, మగవాడికి కావలసిన తృప్తినీ, సంతోషాన్ని ఇచ్చే తాహతు, శక్తి ఆమె శరీరానికి లేక పోయింది. అసంతృప్తి అతన్ని ఆవహించింది.

రోజులు గడిచే కొద్దీ భార్య మీద ప్రేమ కన్నా కోపం, ద్వేషం జయరాంలో నానాటికీ ఎక్కువ కాసాగింది. అయితే మాలతికి జయరాం అంటే పిచ్చి మోజు. అతనెప్పుడూ తన కళ్ళముందే వుండాలని కోరుకుంటుంది. బయటికి వెళ్తే, తననెక్కడ వదిలి పెట్టేస్తాడో అని భయం.

జయరాం అంటే ప్రాణాలు ఇవ్వడానికికూడా తయారవు తుంది కాని, తన దృష్టిలో నుండి అతను దూరంగా పోడానికి మాత్రం అంగీకరించదు.

అందుకే తాము నివసిస్తున్న 'ప్రేమభవన్' లోకే, ముందు తన నాన్నగారి ఆధ్వర్యంలో నడిచే కంపెనీ ఆఫీసుని మార్పించింది. జయరాం ఆ కంపెనీకి జనరల్ మేనేజర్ గా ఆఫీసు పనులు అవీ ఇవీ చూసుకుంటూంటాడు.

మాలతి దగ్గర సెక్రటరీగా సునీత వ్యవహరించేది. సునీత అంటే మాలతికి అదోరకమైన అభిమానం. సునీత కట్టుకునే చౌకరకం ఉడుపుల్ని అవీ చూసి బాధ పడుతూంటుంది. సునీత వట్టి అమాయకురాలని ఆమె అభిప్రాయం. దానికి తగ్గట్టే సునీత కూడా అలా నటిస్తూ వుండేది. ఆమె అలా అభిమానం చూపించేంత కాలం తన కెలాంటి లోటు వుండదని సునీత ఐడియా.

మాలతితో విసిగి పోతున్న జయరాం సునీత మీద కన్ను వేశాడు. తన భార్య కన్నా వంద రెట్లు మేలిమి బంగారంలో మెరుస్తున్న సునీతను చూడగానే, ఆమెనెలాగైనా తన ప్రక్కకు త్రిప్పుకోవాలని ప్రయత్నించసాగాడు. ఈ ఆరు నెలల్లోను చాలా వరకు సాధించాడు. ఇప్పుడు జయరాం అంటే పడి చచ్చేది ఒకరు కాదు ఇద్దరు.

ఒకరు మాలతి, మరొకరు సునీత.

సరిగ్గా ఆ సమయంలోనే విల్లు విషయం సునీత ద్వారా జయరాంకి తెలిసివచ్చింది. మాలతి తన మొత్తం ఆస్థిని జయరాం కి చెందాలని మార్పు చేయించిందట. అయిదువేలు సునీతకు కూడా వ్రాసింది.

అంటే జయరాం ఇప్పుడు సుమారు 5 లక్షల ఆస్థికి వారసుడు. అయిదు లక్షలు అనుకోగానే జయరాం

గుండెలు మరింత వేగంగా కొట్టుకోవడం ప్రారంభించాయి. అయితే అంతలోనే మాలతి రూపం అతని కళ్ళ ముందు కదులాడింది. ఆమె ఉండగా ఆ డబ్బు మీద అతని చేతులు పడటం అసాధ్యం.

ఆ ఆస్తి నంతటినీ కబళించాలంటే తనకు అడ్డంగా వున్న మాలతి దూరంగా తప్పుకోవాలి. లేదా తప్పించాలి!

ఆ ఆలోచన రాగానే జయరాం బుర్రలో మెరుపులు మెరిశాయి. ఆ క్షణం నుండీ మాలతి బెడద ఎలా తొలిగించుకోవాలా అని పథకాలు వేస్తూ సమయం కోసం ఎదురు చూడ సాగాడు. సునీత కూడా మొదట్లో కాస్త జంకినా, చివరకు జయరాం మత్తులో పడి, అతనికి అన్ని విధాలా సహాకరించాడానికి తయారైంది. చివరకు ఆ పథకం ఈ రాత్రికి అమలులోకి రాబోతోంది.

తాము వుంటున్న 'ప్రేమ భవన్' నగరానికి పొలిమేరల్లో వుంది. నగరంలోకి వెళ్ళాలంటే ఒక కొండను చుట్టుకొని వెళ్ళాలి. తారు రోడ్డు చాలా సన్నగా మెలికలు తిరిగి వుంటుంది. ఎడమ ప్రక్క కొండ అంచు అయితే మరో ప్రక్క లోతైన అగాధం. డ్రైవ్ చేసేటప్పుడు ఏమాత్రం అజాగ్రత్తగా వున్నా ప్రాణాపాయం తప్పదు.

ఆ రోడ్డు మీద సగటున నెలకు రెండు మూడు ప్రమాదాలైనా జరుగు తుంటాయి దాంతో చాలా మంది ఆ రోడ్డును వాడుకోవడం మానేశారు అయితే ప్రేమభవన్‌లో వుంటున్న వాళ్ళు నగరంలోకి వెళ్ళాలంటే ఆ రోడ్డు మీదుగా వెళ్ళవలసిందే.

ఈ రోజు రాత్రి 9:30కి 'లేడిస్ క్లబ్' లో ఏదో పెద్ద పార్టీ జరుగ బోతూంది. ఆ క్లబ్‌లో మాలతి మెంబరు. అక్కడ జరిగే అన్ని పార్టీలకు ఆమె సహజంగా వెళ్ళి

వస్తూనే వుంటుంది. కాబట్టి ఈ రోజు కూడా ఆమె 9:00 గంటలకి బయలు దేరడం ఖాయం. ప్రేమభవన్ నుండి బయలుదేరిన మాలతి ఆ రాత్రి క్లబ్‌కు చేరుకోదు. కొండ మీద తారురోడ్డు ప్రమాదంలో ఆమె కారు లోయలోకి పడి పోతుంది. తనే స్వయంగా ఆ కారుని మాలతితో సహా లోయలోకి తోసేయాలి. అదీ ప్లాను.

అయితే ఒక ప్రక్క ఈ పని జరుగుతున్నా మరో ప్రక్క నుండి జయరాం యింట్లోనే వున్నాడనీ, అంత సేపూ ఏదో ఆఫీసు పని చూసుకుంటున్నాడనీ సాక్ష్యం వుండాలి. దానికి ఒక్క సునీత సాక్ష్యం సరిపోదు.

బయటి వాళ్ళది మరిద్దరిది కూడా తను సాక్ష్యం సంపాదించాలి. అప్పుడు గాని పోలీసుల దృష్టి తనపై నుండి మళ్ళదు. అది ప్రమాదవశాత్తు జరిగిన ప్రమాదంగా పోలీసులకు నమ్మకం ఏర్పడా లంటే వీళ్ళ సాక్ష్యం చాలా అవసరం.

అందుకే ఆ రోజు మధ్యాహ్నం జయరాం, తన కంపెనీకి చీఫ్ అకౌంటెంట్ అయిన విశ్వేశ్వర్రావుకి ఫోను చేశాడు. రాత్రి తొమ్మిది గంటల తర్వాత ఒకసారి ఇంటికి రావాలని, కంపెనీ విషయమై కొన్ని ముఖ్యమైన విషయాలు మాట్లాడాలని అన్నాడు. విశ్వేశ్వర్రావు వస్తానని ప్రామిస్ చేశాడు.

విశ్వేశ్వర్రావునే ఎన్నుకోవడంలో జయరాంకి కారణం లేక పోలేదు. అతనికి కారు కూడా వుంది. పైగా క్రైమ్ పంక్చ్యుయాలిటీ బాగా మైన్‌టైన్ చేస్తుంటాడు. సాధారణంగా చెప్పిన టైముకు హాజరవడం అతనికి వున్న మంచి గుణం.

రాత్రి 9 గంటల ప్రాంతంలో మాలతి కారులో

బయలు దేరుతుంది. కొండ మీదకు వచ్చేటప్పటికి 9॥10 అవుతుంది. ఆ సమయంలో ఒంటరిగా, అతి స్పీడుగా వెళ్ళడం తాను గమనించానని విశ్వేశ్వర్రావు సాక్ష్యం కూడా వుంటే ఇక తిరుగు వుండదు. జయరాంని కలుసు కోవాలనుకుని సుమారు తొమ్మిది గంటల ప్రాంతంలో విశ్వేశ్వర్రావు కూడా బయలుదేరి వుంటాడు. కాబట్టి సరిగ్గా ఆ సమయంలో ఇద్దరూ కొండ మీద రోడ్డు మీదే తారసపడటం జరుగుతుంది. విశ్వేశ్వర్రావు సరాసరి ప్రేమ భవన్‌కి వస్తాడు. అతను వచ్చినప్పుడు జయరాం ఆఫీసు గదిలో వుంటే చాలు. అదీ ప్లాను.

అయితే ఒక ప్రక్కన తారురోడ్డు మీద కారుని లోయలోకి తోసేసే ప్రయత్నంలో వుంటూ, మరో ప్రక్క ఇంట్లోనే వున్నట్టు విశ్వేశ్వర్రావుని, మరో సాక్షి అయిన వంటవాడు జోసెఫ్‌ని నమ్మించడం ఎలా?

అందుకే టేప్ రికార్డర్ అవసరమైంది.

ఈ టేప్ రికార్డర్‌తోనే తాను మాజిక్ చేయ బోతున్నాడు!

జయరాం ఆలోచనలను కట్టిపెట్టాడు. చేతిలో వున్న బిజినెస్ లెటర్స్ వంక దృష్టి సారించి, గొంతు సవరించుకున్నాడు. టేప్ రికార్డర్ స్విచ్ ఆన్ చేసి, ఒక్కొక్క ఉత్తరానికి జవాబుని స్పష్టంగా ఆంగ్లంలో చెప్పడం ప్రారంభించాడు. ఒక్కొక్క ఉత్తరం చెప్ప డానికి టైమ్ ఎంతవుతోందో ఒక ప్రక్క అతిజాగ్రత్తగా నోట్ చేసుకున్నాడు.

టేప్ మెల్లగా తిరగ సాగింది.

సుమారు ముప్పావు గంట దాకా అలా ఉత్తరాలు డిక్టేట్ చేస్తూ కూర్చున్నాడు.

ఆ తర్వాత రెస్పాన్స్ ఎలా వుందో ఒకటికి రెండు సార్లు ప్లేబాక్ చేసి విని, సంతృప్తిగా నిట్టూర్చాడు.

3

రాత్రి తొమ్మిది గంటలు కావడానికి ఇంకా కొంత టైముంది.

మాలతి నీట్‌గా సింగారించుకొని, ఆఫీసు గదిలో కూర్చుని వున్న జయరాందగ్గరకు వచ్చింది. జయరాం ఏదో ఉత్తరాలు తిరగేస్తున్నాడు.

"జేరాం, డియర్! క్లబ్బుకి నువ్వూ రాకూడదూ. ఈ రోజు క్లబ్బులో నేనూ ప్రసంగించబోతున్నాను" అంది సంతోషంగా మాలతి.

జయరాం ఆశ్చర్యపోతున్నట్టుగా భార్య వంక చూశాడు.

"అయాంసారీ, డార్లింగ్! పని ఎక్కువగా వుంది. అంతే కాకుండా మన కంపెనీ అకౌంటెంట్ కూడా ఇంకాస్సేపట్లో వస్తానన్నాడు కొన్ని కొన్ని లెక్కలు తనిఖీ చేయాలి. నేను రాలేక పోతున్నాను. సారీ!" అన్నాడు.

"జేరాం, నువ్వెప్పుడూ ఇంతే డియర్. ఏదో ఒక సాకు చెప్తుంటావ్. ఆల్‌రైట్!" అని మాలతి భర్త దగ్గరకు వచ్చింది.

మొహం ముందుకు వంచి జయరాం పెదవులని అందుకొని గాఢంగా చుంబించింది. చటుక్కున సర్దుకొని, వెనక్కు తిరిగి నవ్వుకుంటూ వెళ్ళి పోయింది.

జయరాం జుగుప్సతో పెదవులు తుడుచుకున్నాడు. చటుక్కున లేచి నిలబడి, డ్రాయర్ తెరిచి, సొరుగులో

వున్న నల్లరంగు ఓవర్ కోటు అందుకొని గబగబా తొడుక్కున్నాడు.

బయట మాలతి, వంటవాడు జోసెఫ్‌తో ఏదో మాట్లాడు తూండటం విన్పిస్తోంది.

సునీత హడావుడిగా ఆపీసు గదిలోకి వచ్చింది. ఆపాటికే జయరాం తయారై, వెనుక ప్రక్కవున్న కిటికీ తలుపుల్ని తెరుస్తున్నాడు.

"మాలతి బయలు దేరింది!" అంది నెమ్మదిగా సునీత.

"యస్. ఇప్పుడే నీ సామర్థ్యం ఏమిటో తెలిసి వచ్చేది. సునీతా! జాగ్రత్త! విశ్వేశ్వరరావుకి నేను ఇక్కడ లేని ఎలాంటి అనుమానం రాకుడదు సుమా!" అని హెచ్చరిస్తూనే కిటికీలో నుండి బయటికి గెంతాడు.

సునీత గుండెలు వేగంగా కొట్టుకోవడం ప్రారంభించాయి.గబగబా జయరాం కూర్చునే కుర్చీని ప్రక్కకు జరిపి గోడకు అభిముఖంగా వుండేటట్లు సర్దిపెట్టింది.జయ రాం విడిచిన కోటును అందుకొని కుడిచేయి దూర్చే చోట, టేబుల్ మీదున్న రూళ్ళ కర్రని దూర్చి కోటును కుర్చీ వెనుక భాగానికి ఆన్చింది. కర్ర దూర్చిన కుడిచేతిని కుర్చీ భుజం మీదుగా వేసి నిల బెట్టింది. ఆ రూళ్ళ కర్రకు ఒక కొసన రెండు చిన్న చిన్న మేకులు ఇదివరకే దించి వున్నాయి.

సునీత డ్రాయర్ లో నుండి సిగరెట్ పాకెట్ తీసి, ఒక సిగరెట్ అందుకొని పెదవుల మధ్య ఇరికించుకుంది. అగ్గిపుల్లతో సిగరెట్ అంటించింది. ఆ తరువాత ఆ వెలుగుతున్న సిగరెట్‌ని రూళ్ళ కర్రకున్న మేకుల మధ్యన నాజూకుగా నిలబెట్టింది

టేబుల్ మీదనే టేప్ రికార్డర్ కూడా తయారుగా వుంది.

సునీత మొహం నిండుగా చెమట పట్టసాగింది. జయరాం, మాలతిని చంపడానికి వెళ్ళాడనే ఆలోచన రాగానే కాళ్ళు చేతులు వణకడం ప్రారంభించింది

నెమ్మదిగా టెలిఫోన్ దగ్గరకు వెళ్ళి, విశ్వేశ్వరావు ఇంటికి ఫోనుఇప్పుడే చేసింది ఆయన బయలు దేరారు, అని అతని శ్రీమతి జవాబు చెప్పింది.

సునీత చేతి రుమాలుతో మొహం తుడుచుకొని ఆఫీసు గది గుమ్మం దగ్గరకు వచ్చి, లోపల అఫీసు కొద్దిగా మాత్రం కనిపించేటట్టు తలుపును కొంచెం తెరిచి హాల్లో సోఫాలున్న చోట వెళ్ళి నిలబడింది.

అక్కడి నుండి ఆపీసు గదిలోకి మామూలుగా చూసింది క్షణకాలం ఆశ్చర్యపోయింది

కుర్చీలో వెనుకనుండి కనిపిస్తున్న కుడిచేయి కోటు అర భాగం, చివరన చేయి కనిపించకుండా వెలుగుతున్న సిగరెట్, సన్నగా పైకెగురుతున్న పొగ— అన్నీ కలిసి లోపల ఒక మనిషి వున్నట్టుగానే అత్యంత సహజంగా కన్పించింది.

ఆ రిజల్ట్‌తో సునీతలో అదురు తగ్గింది; మరో నిముషం అటూ ఇటూ తారాట్లాడి లోపలికి వెళ్ళి టేప్ రికార్డర్ స్విచ్ ఆన్ చేసింది.

మళ్ళీ బయటకు వచ్చి, గబగబాం వంటింట్లోకి వెళ్ళి "అయ్యగారికి కాఫీ పట్రా జోసెఫ్!" అని చెప్పి తిరిగి వచ్చేసింది.

మరికొంత సేపటికి జోసెఫ్ కాఫీకప్పులున్న ట్రేతో ఆపీసు గది దగ్గరికి వచ్చాడు.

సరిగ్గా అదే సమయంలో సునీత బయటికి వచ్చింది. జోసెఫ్ ఫ్రేని సునీతకు అందించుతూ ఆఫీసులోకి తొంగి చూశాడు.

కుర్చీలో కూర్చుని అయ్యగారు ఏవో ఉత్తరాలు డిక్టేట్ చేస్తున్నట్టుందే అనుకున్నాడు. జయరాం గొంతు స్పష్టంగా విన్పిస్తోంది. సిగరెట్ పొగ గది నిండుగా అలుముకుంటోంది.

టైము ఆపాటికి సరిగ్గా 9: 10 అయింది.

4

ఆఫీసు గది కిటికీలో నుండి గెంతి జయరాం క్రిందకు దిగాడు. గబగబా చప్పుడు చేయకుండా కారు గారేజీ దగ్గరకు వచ్చాడు. చీకటిలో పొంచి నిలబడ్డాడు. గారేజీ లోనే మూల వున్న ఒక రెంచ్ ని చేతిలోకి తీసుకున్నాడు.

వరండా దాటి మాలతి హాండ్ బ్యాగ్ వూపు కుంటూ గారేజీలోకి వచ్చింది.

అంతే! ఆలస్యం చేయకుండా జయరాం, రెంచ్ తో మాలతి తల మీద బాదాడు. మాలతి మెడ కలుక్కు మనింది. కొట్టింది ఎవరో కూడా తెలుసుకోకుండానే దబ్బున నేల కూలింది.

జయరాం, ఓవర్ కోటుతో రెంచిని తుడిచి, దూరంగా గిరాటేశాడు. మాలతిని కారు ముందు సీట్లోకి కుక్కి డ్రైవింగ్ సీట్లో కూర్చున్నాడు. హెడ్ లైట్లను వెలిగించ కుండానే కారుని ముందుకి దూకించాడు.

తారు రోడ్డమ్మట కారుని నెమ్మదిగా నడుపుతూ

విశ్వేశ్వర్రావు కారు కోసం చీకట్లోకి చూడసాగాడు.

సరిగ్గా 9 గంటల 10 నిముషాలకి విశ్వేశ్వర్రావు కారు దూరంగా కనిపించింది.

జయరాం వెంటనే ఒకచేత్తో మాలతిని పైకిలాగి, ఆమెను డ్రైవింగ్ సీట్లో కూర్చుండబెట్టి, చేతుల్ని స్టీరింగు వీల్ మీద వేయించి, ఆమె వెనుకగా జయరాం లోపలికి జరిగి కూర్చున్నాడు.

వెంటనే స్పీడు ఎక్కించాడు. డెబ్బై మైళ్ళ వేగంతో కారు యమ స్పీడుతో ముందుకి ఉరికింది.

విశ్వేశ్వర్రావు నడుపుతున్న కారు కూడా దగ్గరైంది. విశ్వం, మాలతిని గుర్తుపట్టినట్టుగా చేయి ఆడిస్తూ హారన్ నొక్కాడు.

జయరాం కూడా జవాబుగా హారన్ నొక్కాడు గాని స్పీడు మాత్రం తగ్గించలేదు.

విశ్వం కారు వెళ్ళిపోగానే, జయరాం చిన్నగా నిట్టూర్చాడు. రోడ్డు బాగా మెలికె తిరిగే చోట కారుని ఆపు చేయించి క్రిందకు దిగాడు. మాలతిని అట్లాగే వదిలి పెట్టి, గేరు వేసి, కారుని ఒక్క తోపు త్రోశాడు.

పెద్ద శబ్దం చేస్తూ కారు లోయలోకి పడిపోయింది.

జయరాం అక్కడ మరో క్షణం ఆలస్యం చేయకుండా వెనక్కి తిరిగి గబగబా నడవడం ప్రారంభించాడు. రోడ్డు చివరన చెట్ల చాటున సునీత తన కారుని ఆ మధ్యాహ్నమే దాచి పెట్టి వచ్చింది. తనా కారులో ప్రేమ భవన్‌కి వెళ్ళిపోవాలి. జయరాం నడక వేగం పెంచాడు.

5

సునీత ఆఫీసు గదిలో మాటి మాటికీ టైము చూసుకుంటూ అటూ ఇటూ పచార్లు చేస్తోంది.

కాలం గడుస్తున్న కొద్దీ ఆమెలో భయసందేహాలు ఉవ్వెత్తున లేస్తున్నాయి అంతవరకు మూడు సిగరెట్లు కాలిపోయాయి.

జయరాం గుర్తుకు చెప్పిన ఉత్తరం కూడా డిక్టేట్ చేయడం అయిపోగానే సునీత టేప్ రికార్డర్ స్విచ్ ఆఫ్ చేసింది.

ఆఫీసు గదిలో నిశ్శబ్దం ఆవరించగానే సునీత గుండెలు మరీ వేగంగా కొట్టుకో సాగాయి. ఏమీ తోచక పోయేసరికి మరో సిగిరెట్ వెలిగించి రూళ్ళ కర్ర మధ్యన ఇరికించింది.

అంతలోనే బయట కారు ఆగిన శబ్దం విన్పించింది. సునీత బాల్కనీలో నుండి బయటకు తొంగి చూసింది.

జోసెఫ్ తలాడించి "అయ్యగారు ఆఫీసు గదిలో వున్నారు" అనడం విన్పించింది. విశ్వేశ్వర్రావు పెద్ద పెద్ద అంగలు వేసుకుంటూ వరండా దాటాడు.

సునీత చటుక్కున గదిలోకి దూరి టేప్ రికార్డర్ స్విచ్ ఆన్ చేసింది.

జయరాం ఉత్తరం డిక్టేట్ చేయడం హాల్లో వస్తున్న విశ్వానికి స్పష్టంగా విన్పించసాగింది.

సునీత అదురుతున్న గుండెలతో ఆఫీసు గది గుమ్మం ముందు బొమ్మలా నిలబడిపోయింది.

సరిగ్గా విశ్వేశ్వర్రావ్ గుమ్మం దగ్గరికి వచ్చేసరికి ఉత్తరం మధ్యలో ఆగిపోయింది.

సునీత గుండెలు ఝల్లు మన్నాయ్.

"హాల్లో! విశ్వేశ్వర్రావు గారూ! కాస్త శ్రమ అనుకోకుండా కూర్చోవాలి. కొన్ని ముఖ్యమైన ఉత్త రాలు డిక్టేట్ చేస్తున్నాను..." అనడం, మళ్ళీ ఉత్తరం కొనసాగడం జరిగింది.

జయరాం మాటలు స్పష్టంగా వున్నాయి.

సునీత చటుక్కున ముందుకివచ్చి హాల్లోని సోఫాలు చూపించి, "కూర్చోండి సార్!" అంది మెల్లగా తడబాటు కనపడనీయకుండా.

విశ్వేశ్వర్రావు నవ్వుతూ అక్కడే కూలబడ్డాడు.

టైము 9 20 అయింది!

6

విశ్వేశ్వర్రావు వచ్చి పది నిముషాలు గడిచి పోయాయి.

సునీతలో ఆరాటం ఎక్కువ కాసాగింది.

మరీ ఎక్కువ సేపు కూర్చుండ బెడితే ఇటు విశ్వే శ్వర్రావుకి అనుమానం రావచ్చు. లేదా గబుక్కున రికా ర్డరో టేపే అయిపోవచ్చు. ఒకవేళ నిజంగా టేపు అయి పోతే ఏం చేయాలి? ఆ ఆలోచన రాగానే సునీతకు కాళ్ళు చేతులు వణక సాగాయి.

ఓపికగా టేబుల్ ప్రక్కన నిలబడి ఉత్తరాలు చదువుతున్నట్లుగా బొమ్మలా నిలబడి కిటికీ వంక చూడ సాగింది.

సరిగ్గా 9:35 అయింది.

కిటికీలో నుండి లోపలకు ప్రవేశిస్తున్న జయరాంని చూడగానే సునీతలో ఆవేశం చల్లారింది. చటుక్కున

వెనక్కు తిరిగి తలుపులు మూసుకొని హాల్లోకి వచ్చేసింది.

జయరాం వెనువెంటనే తొడుక్కున్న టవర్ కోటును తీసి వుండ చుట్టి డ్రాయర్ సొరుగులోకి తోసేశాడు. కుర్చీ మీదున్న కోటు తొడుక్కున్నాడు. పై జేబులోనుండి దువ్వెన తీసి తల దువ్వుకున్నాడు. ఒక మారు తనను తాను పరీక్ష చేసుకున్నాడు.

టేప్ రికార్డర్లో ఒక ఉత్తరం ఆఖరికి రాగానే, స్విచ్ ఆఫ్ చేసేశాడు. లేచి నిలబడి, తలుపులు తెరుచుకొని హాల్లోకి వచ్చాడు.

"అయాం సారీ! విశ్వేశ్వర్రావు గారూ! ఎక్కువ సేపు కూర్చోబెట్టాను" అంటూ చేతులు చాచాడు.

"నెవర్ మైండ్," అంటూ కరచాలనం చేశాడు.

ఇద్దరూ మళ్ళీ ఆఫీసు గదిలోకి వెళ్ళికూర్చున్నారు.

"మీ మిసెస్ మాలతిగారు ఎక్కడికో వెళ్తున్నట్టుంది. తారు రోడ్డులో కనిపించారు. ఆమె మరీ ఫాస్ట్‌గా డ్రైవ్ చేస్తారులే వుంది" అన్నాడు.

"ఆమె ఎప్పుడూ అంతే! చెబితే వినదు! సరే. మనం లెక్కలు చూసుకొందామా......"

జయరాం సిన్సియర్‌గా వ్యాపారం మాట్లాడంలో మునిగిపోయాడు.

7

మరుసటి రోజు ఉదయానికి గాని మాలతి ఆక్సిడెంట్ విషయం జయరాంకి చేరలేదు.

అంతకు ముందే జయరాం 'లేడీస్ క్లబ్' కి ఫోను చేసి, తన భార్య మాలతితో మాట్లాడాలనీ, రాత్రి ఇంటికి ఎందుకు రాలేదో కనుక్కోవాలనీ క్లబ్ సెక్రటరీతో

మాట్లాడాడు. రాత్రి ఆమె క్లబ్బుకే రాతే దనేటప్పటికి ఆశ్చర్య పోతున్నట్టుగా భలే చక్కగా నటించి నాటకం రక్తి కట్టించాడు.

ఆమె మరణం చాలా మందిని విచారంలో ముంచెత్తింది.

పోలీసుల తరుఫున ఇన్స్పెక్టర్ మార్తాండం, డిటెక్టివ్ జమదగ్ని, కర్ణలతో కలిసి వచ్చాడు.

డిటెక్టివ్ జమదగ్నికి ఇదివరకే మాలతితో పరిచయం వుంది. ఒకసారి రేసు కోర్సులో ఆమె వేసుకొచ్చిన నగల్ని చూసి, భ్రమించి ఒకడు ఆమె మీద పడి చేతి కందిన వాటివి లాక్కొని పారి పోతూంటే, అప్పుడు అక్కడే వున్న జమదగ్ని వాడ్ని వెంటాడి పట్టుకొచ్చాడు.

డిటెక్టివ్ జమదగ్ని ఎందుకో మాలతి ప్రమాద వశాత్తు మరణించిందంటే, నమ్మలేక పోతున్నాడు. ఎక్కడో ఏదో అంతర్నాటకం దాగి వుండాలనే అనుమానం పీడిస్తూ వుంది కాని, ఆయనకు ఏం చేయాలో తోచ లేదు.

ఇన్స్పెక్టర్ మార్తాండం వంటవాడు జోసెఫ్ నీ, అకౌంటెంటు విశ్వేశ్వర్రావునీ కలుసుకొని మాట్లాడి వచ్చిన తరువాత జయరాం మీద అనుమానం వుంచుకో లేక పోయాడు

డిటెక్టివ్ జమదగ్ని చూడ్డానికి అసలు ఇంగ్లీషు నటుడు యూల్ బ్రైనర్‌లా వుంటాడు. నలభై ఏళ్ళు దాటినా సడలని కండరాలు. ఉక్కు శరీరం. ఆరడుగుల రెండంగుళాల పొడవుంటాడు. రౌండ్ టేబుల్ లాంటి గుండ్రని తల.

జమదగ్ని ఆలోచిస్తూ ఆమె వీలునామా పత్రాలు

తిరగేశాడు. వీలునామా చూసేటప్పటికి మాలతి సెక్రటరీ సునీతను కూడా కలుసుకోవాలని పించింది.

అయితే ఆపాటికే సునీత బయటికి వెళ్ళి పోయింది. ఆ రోజు ఆదివారం సెలవు దినం కనక, ఎప్పటి లాగే తన తల్లిని చూసి వస్తానని ఆమె బయటికి వెళ్ళి పోయింది.

డిటెక్టివ్ జమదగ్ని జయరాంని కలుసు కున్నాడు.

మొదటి చూపులోనే జమదగ్నికి జయరాం అంటే సదభిప్రాయం కలుగ లేదు.

సునీతను గురించి తెలిసింది చెప్పమని అడిగాడు. జయరాం చెప్పాడు.

"డబ్బు పాపిష్టిది. ఈ డబ్బు మంచివాణ్ణి కిరాతకుడిగా మార్చడానికి అరనిముషం చాలు. సునీత నిన్న రాత్రి ఇక్కడ మీతో పాటే వుండటం నిజమే అయినా, ఆమె ఇంకెవరి చేతనైనా మాలతిని చంపించే ప్రయత్నం చేసి వుంటుందంటే మీ రేమంటారు?" ప్రశ్నించాడు జమదగ్ని.

"దటీజ్ అబ్సర్డ్. సునీత అంతటి ఘోరానికి ఎందుకు ఒడి గడుతుంది. ఆఫ్టరాల్ మాలతి మరణం వల్ల ఆమెకు వచ్చేది అయిదు వేలు. అంత చిన్న మొత్తాన్ని ఆశించి ఒక నిండు ప్రాణాన్ని తీసే పథకాలు వేస్తుందంటారా?" అడిగాడు జయరాం.

డిటెక్టివ్ జమదగ్ని నవ్వాడు.

"అయిదు వేలు అని మీకెవరు చెప్పారు?"

"ఏం? అయిదువేలు కాదా? మాలతి ఆమె కోసం ఏమీ వ్రాయలేదా?" జయరాం ప్రశ్నించాడు.

"అయిదువేలు కాదు. అయిదు లక్షలు! మాలతిగారి ఆస్తి యావత్తూ ఈ ప్రేమభవన్‌తో సహా మిస్

సునీత కే దక్కుతుంది. మాలతిగారికి సునీత దూరపు చెల్లెలు అవుతుందట. మీ వివాహానికి ముందు, ఒకసారి ఎందుకో విసిగి పోయి ఆత్మహత్య చేసుకోదలచి, ఆ ఆవే శంలో విల్లు ఈ విధంగా వ్రాయించిందట. ఆ తర్వాతే మీ వివాహంఅయింది. మళ్ళీ కొత్త విల్లు మార్చి రాయించా లనుకుంటూండగానే లాయర్ జగన్నాథ శాస్త్రి గారు 'ఎక్స్‌పో' టూర్ కని ఫారిన్ వెళ్ళారు. ఆయన రాక ముందే ఈ ఘోరం జరిగి పోయింది. పాత విల్లులో సునీ తను తప్పించితే, ఆమె దగ్గర పని చేసే వారికీ, ఆమెకు దగ్గర సంబంధం వున్న వాళ్ళకీ తలో అయిదువేలు ఇవ్వా లని ఆమె వ్రాయించింది. అంటే మీకు కూడా అయిదు వేలు రావచ్చు!" అన్నాడు జమదగ్ని విలునామా చూపుతూ.

జయరాం కి ఆ మాటలు వేయివోల్టు కరెంటు షాకులా తగిలాయి. కూర్చున్న ఫళంగానే పాతాళంలోకి జరిగి పోతున్నట్టుగా ఫీలయ్యాడు.

తలెత్తి జమదగ్ని వంక చూడలేక పోయాడు.

డిటెక్టివ్ జమదగ్ని, జయరాం వాలకాన్ని గమని స్తూనే వున్నాడు. ఏదో చెప్పబోయి ఎందుకో ఆగి పోయాడు.

" నిన్న మీరు ఇక్కడ ఉత్తరాలు టేప్ రికార్డులో డిక్టేట్ చేశామన్నారటగా. ఏదీ ఆ రికార్డర్ ఇవ్వండి పరీక్షించాలి" అన్నాడు జమదగ్ని.

జయరాం రికార్డర్ ని అందించాడు.

అతని తలలో ఆలోచనలు అతి భయంకరంగా తిరుగుతున్నాయి.

8

డిటెక్టివ్‌లు వెళ్ళిపోగానే జయరాం షాకు నుండి తేరుకున్నాడు. అయితే డబ్బు కోసమే సునీత అంత సన్నిహితంగా సహకరించి తన చేత హత్య చేయించిందా?

జయరాం కోపంతో ఉగ్రుడై పోయాడు. పిడికిళ్ళు బిగిసుకున్నాయి. సరాసరి ఆమె గదిలోకి వెళ్ళి ఆమె సూట్‌కేసుని బ్రద్దలు కొట్టి లోపల కాగితాలను పరీక్షించాడు.

ఆమె తల్లిగారుంటున్న హాస్పిటల్ అడ్రస్ ఏమిటో తెలుసుకోవాలనుకున్నాడు గాని వీలు లేక పోయింది. బట్టల అడుగున కన్పించిన ఉత్తరంలో రెండు అడ్రసులు కనిపించాయి.

ఒకటి: రవిమూర్తి, డీలక్స్ హోటల్, రూమ్ నెంబర్ 216, హైద్రాబాద్ అని వుంది.

రెండు: 'గోల్కొండ' లో వున్న ఒక ఇంటి అడ్రసు కాబోలు.

జయరాం ఆ రెండు అడ్రసులనీ నోట్ చేసుకున్నాడు. భవనం బయటకు వచ్చాడు. తన కారులో కూర్చోబోతున్న వాడల్లా, ఎదురుగా వస్తున్న కారుని చూసి టక్కున ఆగిపోయాడు.

ఆ కారులో నుండి సేట్ కిషన్ చంద్ బరువుగా క్రిందకు దిగాడు. జయరాం వెంటనే ఆయన్ని గుర్తుపట్టాడు. మాలతి ధరించే నగలన్నీ కిషన్ చంద్ కంపెనీ ద్వారా తయారైనవే.

" జయరాంజీ, క్యా ట్రాజడీ హోగయా ఆప్ కా లైఫ్. చిరునవ్వులతో మరో వంద ఏళ్ళు బ్రతక వలసిన మాలతీజీ అకాలమరణం పాలవ్వటం నిజంగా విచారం!"

అన్నాడు కిషన్ చంద్.

జయరాం ఏదో మర్యాద కన్నట్టు నోరువిప్పాడు.

"క్రితం వారంలో మాలతీజీ 'రెడ్ డైమండ్స్' కొన్ని కావాలని ఫోను చేశారు. కొన్ని నెక్లెస్‌లు డిజైన్లు మార్చి ఇమ్మని ఇచ్చారు. వాటి పని అయిపోయింది.వచ్చి తీసుకెళ్ళమని చెప్పడానికి రాత్రి 9:30 ప్రాంతంలో ఫోన్ చేశాను. మీ సెక్రటరీ మాట్లాడింది. మీరు ఏదో లెటర్సు అనుకుంటాను, డిక్టేట్ చేయడం, ఫోనులో స్పష్టంగా విన్పి స్తూనే వుంది. అయినా మీతో మాట్లాడనివ్వకుండా బిజీగా వున్నారు, తర్వాత చేయమంది. పొద్దునే ఈ ఘోరం విన గానే ఉన్నమతి పోయింది. పరామర్శించి పోదామని ఇలా వచ్చాను. ఇవిగో ఈ నెక్లెస్ పెట్టెలు జాగ్రత్తగా అందు కోండి" అంటూ సేట్ కిషన్ చంద్ కొన్ని నగల పెట్టెల్ని జయరాంకి అందించి వెళ్ళి పోయాడు.

జయరాం స్థాణువులా నిలబడి పోయాడు. రాత్రి 9:30 కి ఈయన ఫోను చేసిన విషయం తనకు తెలియదు.

జయరాం కారులో కూర్చుని వెంటనే హోటల్ డీలక్స్ చేరుకున్నాడు.

హోటల్లో రూం నెం: 216 లో రవికుమార్ అనే వ్యక్తి చాలా రోజులుగా వుంటున్నాడని తెలిసింది. గది దగ్గరికి వెళ్ళాడు.కాని బయట తాళం వేసి వుంది.

రూం సర్వీస్ బాయ్‌ని అడిగాడు జయరాం, సునీత అక్కడకు వచ్చిందేమోనని.

సర్వీస్ బాయ్ తలాడించాడు. "ఆమె వచ్చారు సార్. రవి బాబు గారు,ఆమె కలిసి పది నిముషాల క్రితమే క్రిందకు వెళ్ళారు. మా హోటల్ వెనుక వున్న గార్డె న్స్‌లో కూర్చోవడం వారికి అలవాటు సార్" అన్నాడు

జయరాం గబగబా బయటికి వచ్చి, వెనుక వున్న గార్డెన్ లోకి ప్రవేశించాడు.

పది నిముషాలు తిరిగిన తరువాత దూరంగా ఒక పొదల చాటున సునీత కనిపించింది. ఆమె ప్రక్కనే మరో యువకుడు కూడా కూర్చుని వున్నాడు.

జయరాం చప్పుడు కాకుండా దగ్గరికి వెళ్ళి, చెవులు రిక్కించాడు.

సునీత నవ్వుతూ, ఎదురుగా వున్న అతగాడి మీద చేతులు వేసింది.

" రవీ! ఐ పిటీ దట్ పూర్ జయరాం. 'జయ్!' అంటే చాలు.కరిగిపోయాడు పిచ్చి సన్యాసి. మా అమ్మ విషయం అతను పూర్తిగా నమ్మాడనుకో. నేను ప్రతి ఆది వారం అమ్మసాకుతో నిన్ను కలుసుకుంటున్నానని తెలిస్తే వాడి గుండెలు ఆగిపోతాయ్!"

"సోనీ డార్లింగ్! ఏమైనా నువ్వు నిజంగా చలాకీ రాణివే. మాలతి విల్లు విషయం అతనికి తెలియకుండా జాగ్రత్త పడటం మంచిదైంది. 5 లక్షల కోసం తాళి కట్టిన భార్యను చంపిన ఆ దుర్మార్గుడికి, కేవలం 5 వేలు మాత్రమే వస్తుందని తెలిస్తే అగ్గి మీద గుగ్గిలం కాగలడు.జాగ్రత్తగా వుండు!" అన్నాడు రవి మూర్తి.

" రవీ! నువ్వుండగా నాకేమిటి భయం.మన నాటకానికి అతను పావులా ఉపయోగ పడ్డాడు. ఆస్తి అంతా మన పరమైంది. ఆస్తి కోసం, పాపం జయరాం, రిస్క్ తీసుకొని టేప్ రికార్డర్ తో వండ్రఫుల్ ఎలిబీ సృష్టించుకొని మనల్ని గట్టెక్కించాడు. అతను నన్నేమైనా చేయగలడని నువ్వు భయపడకు అది అతనికే ప్రమాదం. నేను నోరు తెరిచానంటే, అతను ఇప్పుడు ఆస్తిని పోగొట్టుకున్నది కాక,

హంతకుడిగా జీవితం కూడా పోగొట్టు కుంటాడు. అతను అలాంటి పిచ్చి పనులు చేయడులే!" అంది సునీత గర్వంగా.

" పోనీ, ఏమైనా కానీ! నాకు మాత్రం ఈ అనుమానం ఇప్పు డిప్పుడే తీరదు. ఒక నాలుగు రోజులు మనం వాడికి దూరంగా వుండటం మంచిది" అన్నాడు రవి.

" అయితే ఏం చేద్దామంటావ్?"

" ఏమీ లేదు. నేను రేపు ఉదయం ఈ హోటల్ రూం ఖాళీ చేసేస్తాను. నువ్వు కూడా రాత్రికి నీ బట్టలూ అవీ సర్దు కొనేశేయ్. తెల్లార గట్టే బయలుదేరి 'గోల్కొండ'లో నేను అద్దెకు తీసుకున్న ఎర్ర రంగు మేడను చేరుకో. నేనూ ఏడు గంటల ప్రాంతంలో అక్కడికి వస్తాను. మనిద్దరం అక్కడ కొన్నాళ్ళు దూరంగా వుండటం ఉత్తమం" అన్నాడు రవి. జేబులో నుండి తాళం చెవి తీసి సునీతకు అందించాడు.

పొదల వెనుక నిలబడి వారి మాటల్ని వింటున్న జయరాం కళ్ళల్లో చింత నిప్పులు కురిశాయ్!

9

జయరాం రేడియం డయల్ వాచీ వంక మరో మారు చూశాడు. పావు తక్కువ తొమ్మిదైంది. అసహనంతో నోట్లోని సిగరెట్ తీసి పారవేయబోతూ కిటికిలో నుండి బయటకు చూశాడు. దూరంగా వస్తున్న కారు హెడ్ లైట్లు కనిపించాయి. టక్కున కదలకుండా నిలబడిపోయాడు.

టాక్సీ వచ్చి 'ప్రేమభవన్' ముందు ఆగింది. సునీత కారులో నుండి దిగింది. డబ్బు చెల్లించి టాక్సీని పంపించి వేసింది.

జయరాం చప్పుడు కాకుండా గుమ్మం ప్రక్కకు వచ్చి తెరవెనుక నిలబడ్డాడు. సునీత గుమ్మం దాటి హాల్లోకి వచ్చింది. హాల్లో లైటులేదు. సునీత లైటు వెలిగించి, "జోసెఫ్!" అని పిలిచింది. ఊహుఁ! ఎవ్వరూ పలకలేదు. మరోసారి అరిచింది. సమాధానం లేదు.

సునీత 'వీళ్ళంతా ఎక్కడికి వెళ్ళారబ్బా!' అనుకుంటూ అన్ని గదులూ వెతుక్కుంటూ మేడ మీదకి వెళ్ళింది.

జయరాం తెరవెనుక నుండి బయటకు వచ్చాడు. వీధి గుమ్మం తలుపులు చప్పుడు కాకుండా వేసి గొళ్ళెం పెట్టేశాడు. సరాసరి మేడ మీదికి చేరుకున్నాడు.

సునీత గదిలో లైటు వెలుగుతోంది.

జయరాం గది తలుపులు తోసుకొని లోన ప్రవేశించాడు. అద్దంలో మొహం చూసుకుంటూన్న సునీత ఉలిక్కిపడి వెనక్కు తిరిగింది. గుమ్మం దగ్గర కాలయముడిలా నిలబడి వున్న జయరాంని చూడగానే ఆమె గుండెల వేగం రెండింతలయింది.

"ఆదివారం కదూ ఈ రోజు? అనారోగ్యంతో బాధ పడే మీ అమ్మను కలుసుకో లేదూ?" నవ్వుతూ అడిగాడు జయరాం.

సునీత గొంతు పెగల్చుకొని, "కలుసుకున్నాను" అంది.

"గుడ్. నిజం చెప్పావు. మీ అమ్మ వయస్సు 30. పేరు రవిమూర్తి. మకాం డీలక్స్ హోటల్, రూమ్ నెంబరు 216. అంతేకదూ?" వ్యంగ్యంగా, కటువుగా అడిగాడు జయరాం.

రవిమూర్తి పేరు వినగానే సునీత గుండెలు

జల్లుమన్నాయ్. బిత్తర పోతూ జయరాం వంకచూసింది.

"సునీతా, ఎంతైనా నీ తెలివికి, నీ నటనా చాతుర్యానికి మెచ్చుకోవాల్సిందే. తడి గుడ్డతో గొంతు కోసే రకం నేనైతే, తేనె పూసిన కత్తివి నువ్వు. నన్ను నమ్మించి వంచించావు. మాలతిని మట్టు పెట్టి అటు ఆస్తిని, ఇటు నిన్నూ పొందాలనుకున్నాను. ఆస్తిలో నాకు ముట్టుతుం దనుకున్నది రాలేదు సరికదా, నువ్వూ నాకు దూరమయ్యావ్. మాలతి వీలునామాలో ఏం వ్రాసుందో తెలుసుకునే నీ ప్రియుడు రవిమూర్తి, నువ్వూ కలిసి నన్ను దద్దమ్మను చేశారు. హత్య చేయించారు. ఆస్తిని దోచుకున్నారు. వంచకురాలా! నిప్పు లాంటి నాతో చెలగాటా లాడావ్. తగిన ఫలితం అనుభవించక తప్పదు." అంటూ సునీత పరుపు క్రింద దాచిన బ్లోపైపుని చేతుల్లోకి తీసుకున్నాడు.

దాన్ని చూడగానే సునీత పై ప్రాణాలు పైనే ఎగిరి పోయాయి. భయంతో వణికి పోతూ ఆమె గోడకు చేరగిలబడింది.

జయరాం చకచక పైపుని అడ్జస్ట్ చేసి స్క్రూ తిప్పాడు. పైపు చివరన వున్న రంధ్రంలో నుండి 'బుస్' మంటూ కనీకనిపించకుండా తెల్లని పొగ సన్నగా రావడం ప్రారంభించింది. జయరాం జేబులో నుండి సిగరెట్ లైటర్ తీసి, వెలిగించి, నిప్పును బ్లోపైపు నుండి వస్తున్న పొగ దగ్గరకు తెచ్చాడు. పొగ గబుక్కున అంటుకుంది. స్ప్రే వేస్తున్నట్టుగా తెల్లటి నిప్పు ఉరకలు వేయసాగింది.

బ్లోపైపుతో సునీత దగ్గరకు వచ్చాడు.

"సునీతా! నీ అందాలు ఆశించి, అమాయకురాలైన మాలతిని చంపాను. నీ కళ్ళల్లో కోటి పౌర్ణి

మలు, గుండెల్లో వంద యమునలు పొంగుతున్నాయను కున్నాను. నా అంచనాలు తప్పయింది. నా గుండెల్లో మంటలు మండుతున్నాయ్. ఆ మంటల్లో నువ్వూ మల మల మాడవలసిందే. తప్పదు" అన్నాడు, బ్లోపైపును ఆమె మొహం మీదకు తె...

సునీత కెవ్వున అరచింది. బకెట్ నిండుగా నిప్పుక ణికలు తెచ్చి మీద పొర్లించినట్టుగా వుండే ఆ వేడికి తట్టు కోలేక పోయింది. నోరు పెగల్చి "జయ్......" అన బోయింది. బ్లోపైపులో నుండి ఉరకలు వేస్తున్న నిప్పు సుజాత కట్టుకున్న చీరను,రవికను క్షణంలో ఆవరించింది. ఆమె ఒళ్ళు భగ్గుమంది. ఒళ్ళంతా అంటుకొని కాలి పోతూంటే గిలగిల తన్నుకుంటూ నేల మీద కుప్పలా కూలి పోయింది

"నన్ను మోసగించి, మీలో ఎవ్వరూ బ్రతికి బయటపడి, బట్ట కట్ట లేరు జాగ్రత్త!" అని అంటూ బ్లోపైపును గది మూలకి విసిరి, కాలిపోతూన్న సునీత వంకైనాచూడకుండా జయరాం గదిబయటకు వచ్చేశాడు.

సరాసరి మాలతి గదిలోకి ప్రవేశించాడు.ఇనప్పెట్టె తెరిచాడు. పై అరలో నవ్వుతూ వున్న మాలతి ఫోటో కనిపించింది. తదేకంగా అరనిముషం సేపు అలే చూసి చిన్నగా నిట్టూర్చాడు.

ఒక సూట్ కేసు నిండుగా, ఇన్ప్పెట్టెలో వున్న నగనట్రా, డబ్బు అంతటిని సర్దుకోవడం ప్రారంభించాడు.

10

తెల తెలవారు తూండగా జయరాం ఉలిక్కిపడి లేచి కూర్చున్నాడు. టైము చూసుకున్నాడు. ఏడుగ

గంటలయింది. తలత్రిప్పి టేబుల్ మీద వున్న సూట్ కేసు వంక ఒక సారి తృప్తిగా చూసుకున్నాడు.

రాత్రి ఇనప్పెట్టెలో వున్న డబ్బునీ నగల్ని సర్దుకొని 'ప్రేమభవన్' నుండి తన కారులో 'గోల్కొండ'కు చేరుకున్నాడు. అక్కడ సునీత, రవిమూర్తిలు కలిసి అద్దెకు తీసుకుని వున్న ఇంటికి చేరుకున్నాడు.

ఈ ఉదయం ఏడు గంటలకు రవిమూర్తి,సునీతను కలుసుకోడానికి ఇక్కడకు వస్తానన్నాడు. అతడు వచ్చేలోగానే తాను చేయదలచుకున్న దేదో చేసేయాలి.

జయరాం ఒళ్ళు విరుచుకొని లేచి నిలబడ్డాడు. నీళ్ళ గదిలోకి వెళ్ళి మొహం కడుక్కొని తిరిగి వచ్చాడు. రెండు గ్లాసుల నీళ్ళు త్రాగి సిగరెట్ వెలిగించాడు.

రాత్రంతా ఆలోచించిన మీదటే ఒక నిర్ణయానికి వచ్చినవాడు కాబట్టి టేబుల్ దగ్గరకు వెళ్ళి కూర్చున్నాడు సూట్ కేసులో నుండి నాలుగు తెల్ల కాయితాలు, కలం తీసుకొని వ్రాయడానికి ఉపక్రమించాడు. "క్రైమ్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ మార్తాండం గారికి, ప్రైవేట్ డిటెక్టివ్ లు జమదగ్ని,కర్ణలు, మరియు ఈ కేసుతో సంబంధం వున్న ఇతర ప్రభుత్వాధికారులు, పెద్దల సమక్షానికి నేను,జయరాంని, బుద్ధి పూర్వకంగా ఇతరుల వత్తిడి లేకుండా తెలుపుకుంటున్న వివరాలు ఇవి:

అంటూ తను మాలతిని, సునీతను ఏవిధంగా చంపినది వివరంగా వ్రాసి—

'చేసిన పాపాలకి వగుస్తున్నాను. ఇప్పుడు నేను మీకు పట్టుబడినా, క్షమాభిక్ష కోరినా మరణ శిక్ష మాత్రం తప్పదని నాకు తెలుసు.నేరస్తుడిగా మీ ముందు కొచ్చి, ప్రజల ముందు ముద్దాయిలా తలవంచుకొని

నిలబడే తాహతు నాలో లేదు. అందుకే నా మాలతి దగ్గరకు నేనూ వెళ్ళి పోవాలనుకుంటున్నాను. ఆమెను ఏదారిసైతే నేను పంపించానో, అదే దారిన నేనూ ఆమెను చేరుకుంటున్నాను. రెండు హత్యల్ని చేసిన నేను ఆత్మహత్య చేసుకొని ఈ పాడు ప్రపంచం నుండి దూర మవుతున్నాను.

ఇది నా మరణ వాఙ్మూలం. దీన్ని మీరందరూ నిజంగా పరిగణించగలరని ఆశిస్తున్నాను. ఎవరు తవ్వుకున్న గొయ్యిలో వాళ్ళే పడతారనే ఒక నగ్న సత్యం నా విషయంలో రుజువవుతోంది! నమస్తే!"

జయరాం ఉత్తరాన్ని ముగించి లేచి నిలబడ్డాడు. తను వ్రాసిన కాయితాలు ఒకటికి నాలుగు సార్లు చదువుకొని తృప్తిగా తలపంకించాడు.

సిగరెట్ వెలిగించి, దీర్ఘంగా ఆలోచిస్తూ కూర్చున్నాడు. టైము గిర్రున తిరిగిపోయింది.

ఏడు గంట లవుతూండగా దూరంగా ఒక పచ్చ రంగు ఫియట్ కారు రావడం గమనించగానే జయరాం లేచి నిల బడ్డాడు.

గది తలుపులు దగ్గరికి వేసి, మూలనున్న చిన్న సైజు సుత్తిని అందుకొని, గుమ్మం ప్రక్కనే కదలకుండా నిలుచున్నాడు. జయరాం గుండెలు వేగంగా కొట్టుకోవడం ప్రారంభించాయి.

ఫియట్ కారు వచ్చి ఇంటి ముందు ఆగింది.

రవిమూర్తి ఈల వేసుకుంటూ హుషారుగా జయరాం దాగి వున్న గది తలుపులను తోసుకొని లోనకు వచ్చాడు.

అంతే! రవి తల మీద తపీమని దెబ్బపడింది. జయరాం కొట్టిన సుత్తి దెబ్బకు రవి స్పృహ కోల్పోయి దబ్బున నేలమీద పడ్డాడు.

జయరాం మరో క్షణం ఆలస్యం చేయలేదు.

గబగబా తను కట్టుకున్న బట్టల్ని, డ్రాయర్‌తో సహా విప్పి ప్రక్కన పడేశాడు. రవిమూర్తి బట్టల్ని విప్పి తమ వేసుకొని, తను విడిచిన బట్టల్ని రవికి కట్టి పెట్టాడు. తన దగ్గరున్న మనీ పర్సు, కాగితాలు, ఇంటి తాళపు చెవులు, చేతి రుమాలు,కలం, డైరీ మొదలైన వన్నీ రవి జేబుల్లోకి కుక్కేశాడు. తన చేతికున్న వుంగరాన్ని తీసి రవి వ్రేలికి తొడిగాడు.

ఆ తర్వాత వెంట్రుకల్ని వెనక్కు దువ్వుకొని, తన రూపు వీలైనంతగా మార్చుకున్నాడు.

రవి వచ్చిన కారుని ఇంటి వెనుక పార్కు చేశాడు.

ఇంటి వెనుక ఆపి వున్న తన కారుని బయటికి తీశాడు.

ముందు తలుపు తెరిచి పెట్టి లోపలికి వెళ్ళాడు. నేల మీద పడున్న రవిని చేతుల్లోకి ఎత్తుకొని వచ్చి ముందు సీటులో పడేశాడు.

వెళ్ళి డ్రైవింగ్ సీట్లో కూర్చున్నాడు.

కారు శరవేగంతో బంజారా హిల్స్ వైపు పరుగులు తీసింది.

మాలతి హత్య జరిగిన చోట నిర్మానుష్యంగా వుంది. రోడ్డుకు అటువైపున వున్న అగాధం భయంకరంగా, అతి నిశబ్దంగా గోచరిస్తోంది.

జయరాం కారుని సరాసరి అదే టర్నింగ్ దగ్గ

రకు తీసుకు వచ్చాడు. రోడ్డు అంచుకు అతి జాగ్రత్తగా మళ్ళించి, గేర్‌లో వుంచి జయరాం గబగబా క్రిందకు దిగాడు.

వెనుక సీట్లో వున్న సూట్‌కేసును అందుకొని ప్రక్కన పెట్టాడు.

తను అంతకు ముందు వ్రాసిన వుత్తరాన్ని ఒక బండరాయి క్రింద అందరికీ కనిపించే టట్లుగా పెట్టి, చుట్టూ పరికించి చూశాడు.

రోడ్డు మీద జనసంచారం లేదు.

జయరాం తృప్తిగా నిట్టూర్చాడు.

ఇంతటితో జయరాంగా తన జీవితాన్ని మరిచి పోవచ్చు. తన దగ్గరున్న ఆ డబ్బుతో దూరంగా వెళ్ళి పోవాలి. పోలీసుల బెడద ఇక జన్మకు వుండదు.

జయరాం ఆలోచనలు కట్టి పెట్టి జాగ్రత్తగా కారు ప్రక్కకు వచ్చాడు. ఎడమ చేతిని స్టీరింగు వీల్ మీద వేసి కొద్దిగా తోపు తోశాడు. కారు కదిలి లోయ లోకి జారింది.

11

డిటెక్టివ్ జమదగ్ని, ఇన్స్‌పెక్టర్ మార్తాండం మాటలను నమ్మలేనట్టుగా చూశాడు. అంతవరకూ వున్న నిద్రమత్తు వదిలిపోయింది. రాత్రంతా పోలీస్ స్టేషన్ లోనే గడిపాడు. విశ్వేశ్వర్రావును ప్రశ్నించే అవకాశం లేకపోయింది. ఇంటికి వెళ్ళే ఓపిక లేక అక్కడ సోఫా లోనే మేను వాల్చాడు.

"నేను చెబుతున్నాగా ఆక్సిడెంట్ జరిగిన రాత్రి విశ్వేశ్వర్రావు, జయరాం కోసం వేచివున్నప్పుడు ఆఫీసు

గదిలో ఒకసారి మాత్రం టెలిఫోన్ మ్రోగిన శబ్దం విన్పించిందన్నాడు. అయితే దానికి సునీత ఏం జవాబు చెప్పిందో అతను గమనించలేదట!"

జమదగ్ని తలాడించాడు. అంతలోనే బుర్రలో ఏదో మెరపు మెరిసింది.

"మై గాడ్, వాట్ ఎ లక్! ఏదీ, జయరాం మన కిచ్చిన రికార్డర్ని ఇలా పట్రా!" అన్నాడు జమదగ్ని ఎగిరి గంతేస్తూ.

మార్తాండం తెచ్చిన రికార్డర్ని జమదగ్ని అడ్జస్ట్ చేసి స్విచ్ ఆన్ చేశాడు. అంతవరకు ఒక మూల నిలబడి, చిక్‌లెట్ పాకెట్ తేవడానికి వెళ్ళిన కానిస్టేబుల్ కోసం వెయిట్ చేస్తున్న అసిస్టెంట్ కర్ణకూడా అక్కడి హడా వుడికి తన దృష్టిని అటు మరలాడు.

టేప్ రికార్డర్ తిరుగుతూ వుంటే జయరాం తన సెక్రటరీ సునీతకు డిక్టేట్ చేస్తున్న ఉత్తరాలన్నీ ఒక్కొక్కటే వరుసగా రాసాగాయి.

హఠాత్తుగా ఒక చోట ఉత్తరం మధ్యలో ఆగి పోయింది. "హలో! విశ్వేశ్వరావు గారూ! కాస్త శ్రమ అనుకోకుండా కూర్చోవాలి. కొన్ని ముఖ్యమైన ఉత్త రాలు డిక్టేట్ చేస్తున్నాను...." అనడం మళ్ళీ ఉత్తరం కొనసాగడం జరిగింది.

మరికొంత సేపటికి జయరాం కంఠం ఆగిపోయింది.

ఆలోచిస్తున్న వాడల్లా డిటెక్టివ్ జమదగ్ని, తన బోడిగుండు తలను నిముగుకుంటూ, "సో! నా అనుమానం నిజమే అయింది. రికార్డర్‌తో జయరాం అద్భుతమైన నాటకం ఆడాడు. ఆఫీసుగదిలో వున్నానని నమ్మించాడు, అక్కడ నిరాటంకంగా హత్యచేసి వచ్చాడు దుర్మార్గుడు"

అన్నాడు.

"నాకు తెలుసు. ముందునుండి అతనంటే నాకు అనుమానమే!" అన్నాడు ఇన్స్పెక్టర్ మార్తాండం వంత పాడుతూ.

"డాడీ! మీ ఉద్దేశ్యం ఆ ఉత్తరాలు డిక్టేట్ చేస్తున్నప్పుడు జయరాం ఆఫీసు గదిలో లేడు అనే కదూ? ఎలా చెప్పగలరు?" అడిగాడు కర్ణ అందులోని లాజిక్ ఏమిటో అర్థం కాక.

"మీ వాడిది వఠి మట్టి బుర్రలా వుందే!" అన్నాడు మార్తాండం సరిగ్గా అప్పుడే.

కర్ణ ఆ మాటలకి మండిపడుతూ మార్తాండం వంక కొర కొరా చూశాడు.

జమదగ్ని చిన్నగా నవ్వాడు. కర్ణ వంక ఆప్యాయంగా చూసి "పూర్ బాయ్! ఆ రికార్డర్‌లో వున్న సూక్ష్మమైన, అతి ముఖ్యమైన క్లూ అది. జయరాం ఉత్తరాలని టేప్ రికార్డర్లో మైక్రోఫోను ద్వారా రికార్డు చేయిస్తున్నాడు. అంటే కాళీ టేపు తిరుగుతూ వుంటే జయరాం చెప్పే వన్నీ రికార్డు అవుతూ వుంటాయి. అంటే ఆ సమయంలో మైక్రోఫోను దగ్గర అయ్యే శబ్దాలు అన్నీ టేప్ లోకి ఎక్కాలి. అలాంటప్పుడు, గదిలో ఫోను మ్రోగినా సహజంగా అదికూడా టేపులోకి ఎక్కవలసిందే. ఫోను మ్రోగింది అనడానికి మనకు సాక్ష్యం వుంది.మరైతే ఆ బెల్ మోత మనకు ఇప్పుడు టేపులో వినిపించ లేదు కదా?"

"అంటే ఆ రికార్డింగ్ అప్పుడు అయింది కాదనా?" కుతూహలంతో ప్రశ్నించాడు కర్ణ.

"కరెక్టు. ఫోను మ్రోగిన శబ్దం మనకు విన్పించ

లేదంటే దానికి కారణం ఒక్కటే. అప్పుడు ఆ రికార్డు ప్లేబాక్ లో వుంది. అంటే ఎప్పుడో రికార్డు చేసి వుంచిన టేపు ఇప్పుడు మనకు తిరిగి వినిపిస్తున్నారన్నమాట. అలాంటి సమయంలో ఆ గదిలో మరేది మ్రోగినా మనకు సహజంగానే వినిపించదు"

"ఐసీ! భలే ఎత్తు వేశాడు. అందర్కీ తాను గది లోనే వున్నానని నమ్మించాడు. అయితే డాడీ, కుర్చీలో చేయి కనిపించడం, సిగరెట్ అవన్నీ —?" అడిగాడు కర్ణ.

"ఇంత చేసిన వాళ్ళకి ఇదో సమస్య కాదు. కోటు చేయిలోకి ఒక పొడుగాటి కర్రలాంటిది ఏదైనా దూర్చి ఆనించి వుంచి, రెండు వ్రేళ్ల మధ్యన సిగరెట్ కాల్చి అంటిస్తే చాలు. నిజంగా నమ్మడానికి కష్టం వుండదు. అంతే కాదు విశ్వేశ్వరరావు, జోసెఫ్ లు కూడా జయరాం మాటల్ని వింటూ, కాలుతున్న సిగరెట్ ని చూసేసరికి అను మానించ వలసిన అవసరమే ఉండదు" అన్నాడు జమదగ్ని.

"అయితే వెంటనే వెళ్ళి అరెస్టు చేస్తాను" అంటూ మార్తాండం బయలుదేర బోయాడు.

డిటెక్టివ్ జమదగ్ని 'ప్రేమ్ భవన్' కి ఫోను చేశాడు. కాని అటు ప్రక్క టెలిఫోన్ కనెక్షన్ తెగిపోయి వుందని రిపోర్టు వినేసరికి జమదగ్ని నొసలు ముడి పడ్డాయి.

"క్విక్! పిల్ల తప్పుకుందో ప్రమాదమే. కమాన్!" అంటూ డిటెక్టివ్ జమదగ్ని లేచి నిలబడ్డాడు.

మరి కొంత సేపటికి పోలీస్ జీప్ దూసుకుంటూ బయలు దేరింది.

12

జయరాం మొహంలో సంతోషపు రేఖలు అలుము

"అరే! మైగాడ్! మళ్ళీ ఏదో ఆక్సిడెంట్. కారు కాలిపోతోంది!" అన్నాడు ఇన్స్పెక్టర్ మార్తాండం జీపు నుండి క్రిందకు దిగుతూ.

డిటెక్టివ్ జమదగ్ని రోడ్డు ప్రక్కన వున్న సూట్ కేసు దగ్గరకు పరిగెత్తాడు దాని ప్రక్కనే ఒక బండరాయి క్రింద వుత్తరం కనిపించింది. దానిని అందుకోబోయి కర్ణ వేసిన కేకకు ఉలిక్కి పడ్డాడు. అసిస్టెంట్ కర్ణ మొట్ట మొదటగా జయరాంని చూశాడు.

డిటెక్టివ్ జమదగ్ని, ఇన్స్పెక్టర్ మార్తాండం లోయలో బండరాయిని పట్టుకు వ్రేలాడుతున్న జయ రాంని చూడగానే నోటమాటరాక నిలబడి పోయారు.

పైన రోడ్డు మీద త్రిమూర్తుల్లా కన్పించిన డిటె క్టివ్ బృందాన్ని చూడగానే జయరాం పై ప్రాణాలు పైనే పోయాయి. మొహం మీద ధారాళంగా చెమటలు పట్ట సాగాయి. నుదుటి మీద నుండి నాలుగైదు చుక్కలు కళ్ళల్లోకి జారి పడ్డాయి.

జయరాం చేతులు కూడా చెమటతో తడిసి పోయాయి. నిలువెల్లా కంపిస్తూ అరచేతిని ఆ బండరాయి చుట్టూ మరింత బిగించాడు. మెల్లగా మోకాలిని పైకె త్తాడు. అయితే ఆ పాటికే బండరాయిలో జయరాం బరు వును తట్టుకునే శక్తి తరిగి పోయింది.

ఉన్నట్టుండి బండరాయి భూమి అంచులో నుండి ఊడి పోయింది!

అంతే!—

జయరాం అంత ఎత్తు నుండి భయంకరమైన చావు కేక వేస్తూ, ఆ అగాధంలోకి దొర్లి పోయాడు.

—(ఐపోయింది)—

కున్నాయి. "జయరాం ఇక లేడు!" అనుకుంటూ కారుని ఒక్క తోపు తోశాడు.

అంతే! కారు స్పీడుగా లోయలోకి ఉరికింది. ఆ విసురులో కారు వెనుక తలుపు గబుక్కున తెరుచుకుంది. పడిపోతున్న కారు తలుపు 'ధన్' మని జయరాం కి తగిలి తోసుకుంటూ అగాధం లోకి పల్టీలు కొట్టింది!

అంతే! జయరాం బాలెన్స్ ఆపుకోలేక కారు లోయలోకి జారిపడ్డాడు. జయరాం వేసిన భయంకరమైన కేక ఆ ప్రాంత మంతా ప్రతిధ్వనించింది!

కారు సూటిగా ఒక పెద్ద బండ మీద పడి బ్రద్దలు కావడం, ఆకస్మాత్తుగా నిప్పు అంటు కోవడం జరిగి పోయింది. మంటలు ఉవ్వెత్తున పైకి లేచాయి!

జయరాం జారుతూ దొర్లిపోయాడు కాబట్టి రోడ్డు అంచుకు పది అడుగుల క్రింద వున్న బండరాయి పట్టు దొరికింది. ప్రపంచ మంతా ఆ బండరాయిలోనే వుందన్నట్టుగా జయరాం రెండు చేతుల తోను దాన్ని ఒడిసి పట్టుకున్నాడు. మిగిలిన శరీరం అంతా గాలిలోనే తేలిపోతోంది!

ఆ క్షణంలో విపరీతమైన భయాందోళనలు జయరాంని ఆక్రమించుకున్నాయి. ముచ్చెమటలు పట్టేశాయి. గుండెలు కొట్టుకోవడం అతనికే స్పష్టంగా వినిపిస్తోంది.

పైకి రావడానికి శతవిధాలా ప్రయత్నించ సాగాడు. కళ్ళ ముందు మాలతి, సునీత, రవి, అందరూ గిర్రున తిరిగారు. పెదవులు బిగపట్టి, అతి కష్టం మీద గొంతు పెగుల్చుకొని 'హేల్ప్!' అని అరవబోయాడు.

అంతలోనే ఏదో మోటరు కారు ఆగిన శబ్దం వినిపించింది. జయరాం ఆశతో దృష్టిని పైకెత్తి రోడ్డు వంక చూశాడు.



నమ్మలేని నగ్నసత్యాలు

—శ్రీయుగంధర్

97. దెయ్యం పట్టిన కారు!

సిల్వియా పీబుల్స్ మొహం చిట్లించి, తన భర్త జేసన్ వంక మరోసారి కోపంగా చూసింది.

"నేను చెప్పింది మర్చిపోయారా? స్నేహితులు విందుకు వచ్చే వేళయింది చేయవలసిన పనులు బోలెడు ఇంకా అట్లాగే వుండి పోయాయి. కాస్త మీరు కూడా దగ్గరుండి సహాయం చేయ కూడదూ?" అంది.

జేసన్ భార్య మాటల్ని వినిపించుకో లేదు. బీరువా లోని మెకానికల్ పనిముట్లు వున్న సంచీని అందుకొని వికృతంగా నవ్వాడు తీక్షణంగా, నిప్పులు కురిపించే కళ్ళతో భార్య వంక చూశాడు.

సిల్వియా భర్త కళ్ళల్లోని తీవ్రతకు గజ గజ వణికి పోయింది. అసలే అతనివి విచిత్రమైన కళ్ళు. అందరికీ సాధారణంగా రెండు కళ్ళూ ఒకే రంగులో వుండటం సహజం. కాని తన భర్తవి మాత్రం తద్విరుద్ధం.

ఒక కన్ను ఊదా రంగులోనూ, మరొకటి నీలంగానూ వుంటాయి. అలా వేర్వేరుగా జేసన్ కి ఎందుకు వున్నాయో ఎవ్వరూ చెప్పలేక పోయారు. అతన్ని పరీక్షించిన డాక్టర్లు కూడా "అతను ఒక 'వింత కళ్ళ' మనిషే!" అన్నారు.

జేసన్ మొహానికి వికృతాన్ని ఆపాదించినవి ఆ

కళ్ళు మాత్రమే కాదు; నోరు కూడాను. ముందు పళ్ళు కాస్త ఎత్తుగా వుండి అవి కోరల్లా కనిపిస్తాయి. అలాంటి అవతారాన్ని రోజూ చూస్తున్నా, సిల్వియా ఆ రోజు మాత్రం ఎందుకో తీవ్రంగా భయపడి పోయింది

జేసన్ బదులు చెప్పకుండానే విసురుగా గది నుండి బయటకు వెళ్ళి పోయాడు. క్రింద వున్న గారేజీలోకి వెళ్ళాడు. లోపల 'మూన్ బీమ్ జవెలిన్' మోడల్ కారు తళ తళ మెరుస్తూ వుంది. ఆ కారంటే అతనికి ప్రాణం. రోజుకు పది సార్లయినా దాన్ని శుభ్రంగా తుడవందే అతనికి నిద్ర పట్టదు. ఎప్పుడూ ఆ గారేజీలోనే గడుపుతూ వుండటం అతనికి బాగా అలవాటు.

సిల్వియా వంటింట్లో నుండే, భర్తను రమ్మని మరో నాలుగైదు సార్లు గట్టిగా కేకలేసింది. టైము గడుస్తున్న కొద్దీ ఆమెలో అసహనం పెరిగిపోయింది. ఆ రోజు వరకు లోనదాగి వుండిన భర్త మీద కోపద్వేషాలు పాము పడగలా పైకి లేచాయి. రాబోయే స్నేహితుల ముందు కూడా జేసన్ అలాగే ప్రవర్తిస్తే తను సహించబోదు. అతని వల్ల తను అనుభవిస్తున్న నరకం ఇక చాలు. భర్త ఆట కట్టించాలి అనుకుంది.

ఆ క్షణంలోనే సిల్వియా బుర్రలో మెరుపు మెరిసింది భర్త ఆటకట్టించి, శాశ్వతంగా సుఖాన్ని సంపాదించాలంటే అతి సుఃభమైన మార్గం ఒక్కటే. అదే భర్తని హత మార్చడం ఆలోచనలతో సిల్వియా పిడికిళ్ళు బిగుసుకున్నాయి.

మరొక్క సారి అవకాశం ఇస్తాను అనుకుంటూ సిల్వియా, జేసన్ కోసం కేక వేసింది:ఊహు, జవాబు లేదు.

"నీ చావు దగ్గర పడింది. నువ్వెందు కొస్తావ్?" అని

అంటూ సిల్వియా ఒక మూల పడున్న ఇనుప సుత్తిని చేతి లోకి తీసుకొంది అరచేతిలో బిగించి పట్టుకొని, క్రిందకి దిగి, చప్పుడు కాకుండా గారేజీలోకి ప్రవేశించింది.

జేసన్ కారు తలుపును పాలిష్ చేస్తున్నాడు. సిల్వియా మరో క్షణం ఆలస్యం చేయకుండా, కుడి చేతి లోని సుత్తిని పైకెత్తి, విసురుగా జేసన్ కణతల మీద తగిలేటట్టు కొట్టింది.

అకస్మాత్తుగా బలమైన దెబ్బ తగిలేటప్పటికి జేసన్ కొయ్యబారి పోయాడు. బలవంతంగా వెనక్కు తిరిగాడు. ఎదురుగా సిల్వియా కనిపించగానే అతని కళ్ళల్లో నిప్పులు కురిశాయి. సిల్వియా, ఆ కళ్ళ వంక చూసి గజగజ వణికి పోతూ, సుత్తితో మరోసారి అతని తల మీద బాదింది. అంతే! ఆ దెబ్బకు జేసన్ నిర్జీవంగా నేల మీదకు ఒరిగి పోయాడు.

సిల్వియా వెనువెంటనే కారు తలుపు తెరిచి, లోన కూర్చుని కారు స్టార్టు చేసింది మరుక్షణమె ఇంజన్ ప్రాణం పుంజుకుంది. ధబధబమనే శబ్దంతో పొగ పైపులో నుండి నల్లటి పొగ రావడం ప్రారంభించింది. సిల్వియా కారులో నుండి క్రిందకు దిగి, గారేజీ తలుపులు దగ్గరకు వేసి ఇంట్లోకి వచ్చేసింది.

అనుకున్నట్టుగానే సాయంత్రం అతిథులు వచ్చారు. వాళ్ళు 'జేసన్ ఎక్కడ?' అని అడిగిన దానికి గారేజీ లో ఏదో రిపెరీ చేసుకుంటున్నాడని చెప్పింది. మరికొంత కాలం గడవనిచ్చి "ఆయనకు ఆ కారు తప్పితే మరో ధ్యాస వుండదు. వుండండి. వెళ్ళి పిలుచుకు వస్తాను" అని చెప్పి బయటకు వచ్చింది

తన నటనలో ఎలాంటి లోపము వుండ కూడదు.

జేసన్ గారేజీలో విషవాయువు ఎక్కువగా పీల్చడం వల్ల చనిపోయినట్టుగా తను కథను సృష్టించాలి. అందుకు ఎంతైనా ఓపిక అవసరం.

అలా ఆలోచించుకుంటూ సిల్వియా గారేజీ దగ్గరకు వచ్చి మెల్లగా తలుపులు తెరిచింది. వెంటనే నల్లటి పొగ దట్టంగా అలుముకు పోతూ బయటకు ఉరికింది. ఇంజన్ ఇంకా పని చేస్తూనే వుంది. అంతే కాదు, కారు మెల్లగా ముందుకు కదులు తోంది!

సిల్వియా ఒక్క క్షణం బ్రమ్మాన్నపడిపోయి అంతలోనే తేరుకొంది. బహుశా తను హేండ్ బ్రేక్ వేయలేదేమో. అందు వల్ల ఇది పల్లంగా వుండటం వల్లనూ, అంత వరకు అడ్డంగా వున్న తలుపు కూడా తీయటం వల్లనూ కారు ముందుకి జారిపోతూందేమో అనుకొంది.

కారు అడ్డం తొలిగి ప్రక్కకు వచ్చి నిలబడింది. ఎలాగైనా కారు డోర్ తెరిచి, లోపలకు ప్రవేశించాలను కొంది.

ఆశ్చర్యం! గారేజీ నుండి ఇంటి గేటు వరకు నేరుగా వున్న సిమెంటు బాట మీద పోవలసిన కారు, అకస్మాత్తుగా తన దారి మార్చుకుంది! హెడ్ లైట్లు చటుక్కున వెలిగాయి! కాళీగా వున్న కారు ఒక్క ప్రక్కకు తిరిగి సరాసరి సిల్వియా మీదకు వచ్చింది.

సిల్వియా కెవ్వున కేక వేసింది. కాళ్ళు చేతులు గజ గజ వణికి పోతూంటే తోటలోకి పరుగెత్తింది. కాళీ కారు ఆమెని వదిలి పెట్ట లేదు! ఆమె ఎటు వెళ్తోంటే అటే పరుగెత్తింది!

సిల్వియా వెనక్కు తిరిగి కారు వంక చూసింది. హెడ్ లైట్లు ఆమె దృష్టికి రాగానే గుండెలు ఝల్లు

మన్నాయి.

ఒక హెడ్ లైటు ఊదా రంగులోను, మరో లైటు నీలం రంగులోనూ ఆమె వంక ఉరుముతున్నట్టుగా చూస్తూన్నాయి. కారు ముందు భాగం 'గ్రిల్' అచ్చం తన భర్త ముందు వరుస పళ్ళను పోలి వుంది!

దాంతో సిల్వియా కాళ్ళు మళ్ళీ ముందుకు కదలలేదు కారు హెడ్ లైట్ల ద్వారా తన భర్తే తన వంక చూస్తూన్నా డనుకొంది. భయంతో కేక లేస్తూ, బలం పుంజుకొని ముందుకు పరిగెత్తింది.

కారు కూడా వేగంగా, అడ్డంగా వున్న రాళ్ళను, పూల మొక్కల్ని కబళించు కుంటూ, సిల్వియాను కింద పడ వేసి, ఆమె మీద నుండి దూసుకుంటూ వెళ్ళి ఒక చెట్టును గుద్దుకొంది!

తనను ప్రాణ సమానంగా చూసుకునే తన యజమాని హంతకురాలిని, ఆ కారే స్వయంగా శిక్షించింది!

అత్యంత విచిత్రమైన ఈ సంఘటన 1963 లో అమెరికాలో ఒక చిన్న పట్టణంలో జరిగినది! ✳

98. విధివైపరీత్యం!

అమెరికా, బోస్టన్ నగర చరిత్రలో నవంబర్ 28, 1942 మరుపు రాని ఒక భయంకర దినం.

ఆ రోజు సాయంత్రం నగర మధ్యంలో వున్న 'కొకోనట్ గ్రోవ్' నైట్‌క్లబ్ కి నిప్పు అంటుకుంది. మిన్నంటిన మంటల్లో నైట్ క్లబ్ ఆవరణలో వున్న చిన్న చిన్న భవనాలు అన్నీ భగ భగ మండి పోయాయి.

ఆ అగ్ని ప్రమాదం వల్ల మొత్తం 491 మంది చని

పోయారు. మరో 181 మంది తీవ్రమైన గాయాలతో హాస్పిటల్ కి తరలించ బడ్డారు. అయితే వారిలో కెల్లా ఎక్కువగా గాయపడ్డ మనిషి ఇరవై రెండేళ్ళ యువకుడు క్లిఫర్డ్ జాన్సన్.

బోస్టన్ హాస్పిటల్లో చేర్చేటప్పటికే క్లిఫర్డ్ జాన్సన్ మీద అందరూ ఆశ వదులు కున్నారు. అతని ఒళ్ళంతా మంటల్లో మాడి మసై పోయిందనడం అతిశయోక్తి కాదు.

అతని శరీరం ఎంతగా కాలిపోయిందంటే. అతనికి శుశ్రూష చేయడానికి వచ్చిన నర్సులకు, అతని ఒంటి మీద కాలి పోగా మిగిలిన గుడ్డ పీలికలు ఎక్కడ ఉన్నాయో, చర్మం ఎక్కడుందో తెలియ లేదు.

అతని వీపు, పిరుదులు, మోకాళ్ళు నిజంగానే మంటల్లో మాడిపోయి మసిబారాయి. నడుము ఎర్రగా కమిలి పోయింది నడుము కుడి భాగం ఎంతగా కాలి పోయిందంటే లోపల వుండే ప్రక్క టెముకలు రెండు స్పష్టంగా బయటకు కనిపించసాగాయి.

ఎడమ తొడంతా, కొలిమిలో వేసి పైకి తీసిన ఇనుప ముక్కలా, ఎర్రగా చర్మం లేకుండా కాలి పోయింది. ఎడమ పాదం అంతా కాలి పోగా కేవలం ఎముకలు మాత్రమే నల్లగా పుల్లల్లా మిగిలి పోయాయి. గుండెల మీద విపరీతమైన బొబ్బలు. మొహంలో బుగ్గలంతా కాలి పోయి లోపల దవడ ఎముకలు స్పష్టంగా కనిపించాయి.

అదొక భయంకర దృశ్యం. క్లిఫర్డ్ జాన్సన్ ఆ మంటలకు ఎలాంటి నరకం అనుభవించాడో వర్ణనాతీతం. షాక్ తినడం వల్ల జాన్సన్ స్పృహ కోల్పోయాడు. కొన ఊపిరితో అతని శరీరం బాధతో ఉలికి ఉలికి పడ

మీరే న్యాయనిర్ణేతలు అయితే?

(జవాబులు)

1. డాక్టర్ వాదించినట్టుగా వేడినీళ్ళ "ఇంత కంటే ఎక్కువ వేడిగా వుండరాదు" అనే చట్టం ఎక్కడా లేదు. అయినా కూడా ఈ కేసులో మాత్రం నిస్సందేహంగా డాక్టర్ దే తప్పు.

అది ఒక హాస్పిటల్. అందులో వున్నవారి యోగక్షేమాలన్నీ చూసుకోవడం వాళ్ళ ప్రథమ కర్తవ్యం. అతిథులు తమ కేదైనా నష్టం వాటిల్లుతుం దనుకుంటే అందులో చేరి వుండేవారే కాదు.

డాక్టరే మరికొంత శ్రద్ధ తీసుకొని వుంటే కొళాయిలో నీళ్ళు మామూలు వేడిలో వుంచ డానికి అవకాశముంది.

కాబట్టి, గెలుపు విశ్వందే!

--(సమస్య 87 వ పేజీలో)

* * * *

2. మనిషి మీద నమ్మకం, మాటకు విలువ ఇవ్వగలిగితే ఇలాంటి కేసులు-కోర్టుకు రానేరావు.

దుకాణం యజమాని చెబుతున్నది ఎంత నిజమే అయినా, దురదృష్టవశాత్తూ, న్యాయశాస్త్రంలోని వివిధ శాసనాలు పర్చరిచే 'మెలికల్లో'పడి కోర్టుకు పోవలసిందే.

సేల్స్‌మాన్ చేసిన తప్పుకు, రవిని అడుగ లేదు. గుప్త నష్టాన్ని తనకు తానై భరించు కోవలసిందే.

అందుకే ప్రతి విషయంలోనూ 'ముందు జాగ్రత్త!' అవసరం అన్నారు పెద్దలు!

--(సమస్య 105 వ పేజీలో)

సాగింది. గుండెలు ఆగి పోవడానికి ఇక అట్టే దూరం లేదనుకున్నారు.

అయినా డాక్టర్లు తమ తమ విద్యుక్త ధర్మాలను నెరవేర్చక తప్పదు కదా?

అతని వీపు భాగం అంతా పూర్తిగా చర్మం కోల్పోయి కేవలం మాంసం తోనే వుంది కనుక జాన్సన్ని పరుపు మీద బోర్ల పడుకో బెట్టారు.

కాలి పోయిన ఆ కండరాలు గాలి లోని దుమ్ము ధూళితో కలిసి పోకుండా వుండటానికి మొదలు 'ట్రిపుల్ డై' అనే మందుతో శరీరాన్ని అతి జాగ్రత్తగా కడిగారు.

ఆ తరువాత వెతగ్గా వెతగ్గా వారికి మోచేయి మీద పనికివచ్చే స్థితిలో ఒక రక్తనాళం కనిపించింది. తద్వారా డాక్టర్లు అతని ఒంట్లోని రక్తం చెడిపోకుండా వుండటానికి వీలుగా 'ప్లాస్మా' ని ఎక్కించారు

జాన్సన్ స్పెషల్ వార్డు లోకి తరలించ బడ్డాడు. రెడ్ క్రాస్ సొసైటీ పంపించిన ఆరు మంది నర్సులు ప్రత్యేకంగా జాన్సన్ శుశ్రూష కై నియమించ బడ్డారు.

ప్రతి నిముషం వాళ్ళకు ఏదో ఒక పని అంటూ వుండేది. రక్తం ఎక్కించటం, ఇంజెక్షన్లు వేయడం, బొబ్బల్లో నుండి కారుతున్న నీరును తుడవటం, గాయాల్ని కడగటం వగైరాలతో వారికి ఒక్క నిముషమైన కాళీ వుండేది కాదు.

క్లిఫర్డ్ జాన్సన్ హాస్పిటల్లో చేరిన ఒక నెల వరకూ అతన్ని డాక్టర్లు స్పృహాలో వుంచ లేదు. ఆ తర్వాత మెల్లగా అతను బాధను, మంటను ఓర్చుకో గలిగాడు. అయినా ఒక్కోసారి ఒళ్ళంతా కాలిపోతున్నట్లు బాధ పడుతూ అరుస్తూంటే, ఆ సమయాల్లో మాత్రం అతనికి

'కోడీన్' అనే మత్తు మందు నిచ్చి బాధ తగ్గించే వారు.

జనవరి, 1943 వచ్చేటప్పటికి అతను కొద్దిగా కోలుకున్నాడు. బాధను తట్టుకొని నర్సులతో డాక్టర్లతో అదీ ఇదీ మాట్లాడే స్థితికి వచ్చాడు. అయినా ఒక విధంగా అతని ఒంట్లో ప్రాణమైతే వుంది గాని శరీరం మాత్రం లేదు. కాల్పుల్లో అంతగా కాలి పోయింది అతని శరీరం. అప్పుడు కూడా అతను పరుపు మీద బోర్లగిలే పడివున్నాడు.

డాక్టర్లకు అప్పుడే మరో సమస్యఎదురైంది. జాన్సన్ వీపు మీద చర్మమే లేదు. శస్త్ర చికిత్స చేసి తగినంత చర్మాని ఆ వీపు మీద ఎక్కించితే గానీ జాన్సన్‌ని పైకి తిప్పడానికి వీలు లేదు.

డాక్టర్లు అందరూ కలిసి వెంటనే జాన్సన్ కి 'స్కిన్ గ్రాఫ్టింగ్' ఆపరేషన్ చేయాలని నిర్ణయించుకున్నారు. అంటే చర్మాన్ని ఎక్కించడం అన్నమాట. అదీ ఒకరకమైన ప్లాస్టిక్ సర్జరీ కిందే వస్తుంది.

వెంటనే ఆపరేషన్ ప్రారంభమైంది. జాన్సన్ ఒంట్లో మోచేతులు, గుండెల దగ్గిర కాలిపోని చర్మం భాగాలలో నుండి 'మినిట్ స్కిన్ గ్రెయిన్స్' ని (అతి సూక్ష్మమైన చర్మ భాగం) తీసి వీపు మీదకు దించడమే అందులోని ముఖ్యమైన పని.

చర్మానికి వున్న ఒక విచిత్రమైన గుణం ఏమిటంటే దానికి అతి త్వరగా పెరుగుదల వుంటుంది. వీపు మీద అక్కడక్కడ దించే చిన్న సూక్ష్మమైన చర్మపు భాగాలు అన్నీ వెంటనే పెరిగి ఒకటికొకటి కలిసి పోయి వీపుకు అంతా ఆక్రమించేటట్లు చేయడమే ఆ ఆపరేషన్ లోని ముఖ్యోద్దేశం.

ఈ విధంగా నాలుగు నెలలు పాటు వివిధ రోజులలో నలుగురు డాక్టర్లు కలిసి 21 అపరేషన్లు చేశారు. మొత్తం 25, 000 నుండి 30, 000 దాకా చర్మపు భాగాలని శస్త్ర చికిత్స ద్వారా వీపు మీదకు దింపారు.

ఏమైతేనేం చివరకు జాన్సన్ శరీరపు వెనుక భాగమంతా కొత్త చర్మంతో కప్పబడి పోయింది.

చివరకు ఏప్రిల్ నెలాఖరులో,అరు నెలల అనంతరం క్లిఫర్డ్ జాన్సన్ ని మొట్ట మొదటి సారిగా పరుపు మీద వెల్లకిలా పడుకో బెట్టారు. అయితే అంతటితో జాన్సన్ కష్టాలు గట్టెక్క లేదు.

అన్ని రోజులుగా కదలకుండా వుండిపోవడం వల్ల టక్కి కీళ్ళన్నీ పనులు చేయడం మాని వేశాయి. మెడ, మోకాళ్ళు, మోచేతులు అన్నీ కర్రలా బిగుసుకు పోయి, అక్కడ చర్మం అంతా రబ్బరులా తయారైంది.

వెంటనే అడెలెనా కెల్లీ అనే 'ఫిసియో థెరపిస్ట్' రంగంలోకి ప్రవేశించాడు. ఆయన, మరో నర్సుతో కలిసి బిగుసుకు పోయిన చర్మాన్ని వెన్నతోనూ, మరి కొన్ని మందుల తోనూ పాముడం ప్రారంభించాడు.

చివరకు జూలై, 1943 లో మొట్ట మొదటి సారిగా జాన్సన్ పరుపు మీద లేచి కూర్చోగలిగాడు.

ఆగష్టు 31 నాటికి బెడ్ మీద నుండి క్రిందకు దిగి మెల్లగా అడుగులు వేయటం ప్రారంభించాడు. సెప్టెంబర్ 14 నాడు అతనే స్వయంగా నడవ గలిగే స్థితికి వచ్చాడు.

ఆ తరువాత వెంటనే అతన్ని 'కోస్టల్ గార్డు' గా బోస్టన్‌లో సముద్ర తీరాన వున్న హాస్పిటల్ కి

తరలించారు.

చివరకు అక్కడ కూడా క్లిఫర్డ్ జాన్సన్ మరో సంవత్సరం వుండి గాయాలన్నీ మాన్పించు కున్నాడు. ఆ తర్వాత సెప్టెంబర్ 5, 1944 లో హాస్పిటల్లో నుండి డిస్చార్జి అయ్యాడు. కొత్త మనిషిగా కొత్త జీవితాన్ని ప్రారంభించాడు.

వైద్య చరిత్రలోనే క్లిఫర్డ్ జాన్సన్ కథ ఆ విధంగా ఒక అద్భుతమై నిలిచి పోయింది డాక్టర్ల అకుంఠిత దీక్షే కాదు, జాన్సన్ పట్టుదల కూడా ప్రపంచాన్ని నివ్వెర పరిచింది.

అయితే జాన్సన్ కథ అంతటితో ఆగిపోలేదు. అతను హాస్పిటల్లో నుండి బయటికి వచ్చేటప్పటికి మొహం లో కాల్పుల గుర్తులు ఒక్కటి కూడా లేకపోయింది. ఇంకా చెప్పాలంటే అతనిలో లేని అందాలు కూడా ఆ మొహంలో వెలగసాగాయి.

సెప్టెంబర్ 10. 1946 లో అతను మేరియన్ డొవా వన్ అనేస్టూడెంట్ నర్సును వివాహంచేసుకున్నాడు. వారి వివాహ జీవితం కూడా ఎంతోసంతోషంగా గడచిపోయింది.

పదేళ్ళు గిర్రున తిరిగి పోయాయి.

క్లిఫర్డ్ జాన్సన్ తన స్వస్థలంలోనే ఒక గేమ్‌వార్డన్ గా ఉద్యోగం చేయసాగాడు.

ఆ రోజు డిసెంబర్ 19, 1956

ఆఫీసు నుండి అతను ఒక జీపులో తిరిగి వస్తున్నాడు. అకస్మాతుగా ఎక్కడినుండో ఒక పెద్దరాయి దొర్లుకుంటూ వచ్చి జీపు చక్రం క్రింద పడింది

అంతే! ఉన్నట్టుండి జీపు బోల్తా పడిపోయింది.

జాన్సన్ జీపు క్రింద ఉండి పోయాడు. గిల గిల తన్ను కుంటూ లేవడానికి ప్రయత్నిస్తూ వుండగానే జీపులోని పెట్రోలు డబ్బా ప్రేలిపోయింది. మంటలు అతన్ని చుట్టు ముట్టాయి.

ఏ మంటల్లో నుండి అయితే బయట పడ్డాడో చివరకు అదే మంటల్లో క్లిఫర్డ్ జాన్సన్ ఈ సారి ప్రాణాలు కోల్పోయాడు.

విధి వైపరీత్యం అంటే ఇదే కదూ? ❋

99. ఆకలి దొంగ !!

గత సంవత్సరం అంటే 1971 నవంబరు నెలలో ఇంగ్లాండులోని 'బర్టన్ ఆన్ ట్రెంట్' అనే చిన్న గ్రామంలో అతి విచిత్రమైన దొంగతనాలు జరగడం ప్రారంభమయ్యాయి.

దొంగతనం జరిగిన ఇంట్లోని వాళ్ళు నష్టపోతున్న దల్లా కేవలం తినుబండరాలే!

ఒకరి ఇంట్లోని రెఫ్రిజరేటర్ లోని మాంసము, కోడి గుడ్లు, వెన్న పాకెట్లు మొదలైనవి మాయమవుతూంటే, మరో ఇంట్లో పాలూ, పళ్ళూ మాయం కాసాగాయి!

ఇంకొకరింట్లో పప్పు, బెల్లం!

వేరొకరింట్లో రొట్టెలూ, బ్రెడ్డు ముక్కలు!

ఒకరింట్లో అయితే కేవలం చక్కెర, ఐస్ క్రీమ్!

అయితే పై దొంగతనాల వివరాలన్నీ వెలుగులోకి రావడానికి కారణం కిట్ మేకర్.

కిట్ మేకర్ ఒక ఫ్యాక్టరీలో మామూలు గుమాస్తా.

అతను బర్టన్‌లో చిన్న గది అద్దెకు తీసుకొని వుంటున్నాడు అతనికి ప్రతి రోజూ డిన్నర్‌లో మాంసం కూర వుంటేనే గాని ముద్దదిగేది కావట.. అందుకని అతను ప్రతి - రోజూ ఉదయం ఆఫీసుకి వెళ్ళడానికి ముందుగా బజారు నుండి కూర తెచ్చుకునేవాడు.

తెచ్చుకున్న కూరను శుభ్రంగా వండి, రెఫ్రిజరేటర్‌లో అట్టే పెట్టి డ్యూటీకి వెళ్ళి పోయేవాడు.

అయితే మొట్ట మొదట సారిగా అతను నవంబర్ 4 న షాక్ తిన్నాడు. ఆ సాయంత్రం ఆత్రుతగా ఫ్రిజ్ తెరచిన అతనికి ఖాళీ ప్లేటు వెక్కిరిస్తూ కనిపించింది!

గదిలో ఏ వస్తువూ పోకుండా కేవలం తను వండి పెట్టిన కూర మాయం కావడం కిట్ మేకర్‌కి ఒక ప్రపంచ వింతగా కనిపించింది. అయితే వరుసగా అలా వారం రోజులు జరిగేటప్పటికి అతను పెత్రేగి పోయాడు. ఉక్రోషంతో సరాసరి పోలీస్ స్టేషనుకి వెళ్ళి కంప్లైంట్ యిచ్చాడు!

అతను అలాంటి కంప్లైంట్ ఇచ్చేటప్పటికి, అంతవరకు ఏదో పోనిమ్మని వూరుకున్న వారందరూ అంతు చిక్కని ఆ ఆకలి దొంగ చేస్తున్న ఘనకార్యాలన్నీ ఏకరువు పెట్టారు.

ఫిర్యాదుల జాబితా చూసే సరికి అక్కడి ఇన్స్పెక్టరికి మతి పోయింది. ఆయనే మరో అసిస్టెంటును వెంట బెట్టుకొని పరిశోధనలోకి దిగాడు.

అయినా ఆ 'ఆకలి దొంగ' ను ఎలా పట్టుకోవాలో వాళ్ళ కెవరికీ అర్థం కాలేదు. ఫిర్యాదు చేసిన వాళ్ళను

ప్రశ్నించడం లోనూ, అక్కడి ప్రాంతాల్ని పరీక్షించడం తప్పితే వారికి మరో దారి లేకపోయింది.

ఎవరో వీధిలో తిరిగే నలుగు రైదుగురు బిచ్చగాళ్ళని, మరో ఇద్దరు ముగ్గురు నిరుద్యోగుల్ని అనుమానం మీద అరెస్టు చేసాడు కానీ చివరకు సాక్ష్యాలు లేక ఇన్స్పెక్టర్ వాళ్ళని వదిలి పెట్టేశాడు.

ఒక ప్రక్క ఇలా దర్యాప్తు జరుగు తూండగానే కిట్ మేకర్ గదిలో మరో సారి దొంగతనం జరిగింది. అయితే ఈ సారి ఆకలి దొంగ చిన్న పొరపాటు చేశాడు. ఫ్రిజ్ లో నుండి దాన్ని బయటికి తీసుకు పోడానికి అవకాశం లేక పోయిందో లేక దొంగ ఆకలి మీద వున్నాడో ఏమో కానీ, కిట్ చేసి వుంచిన 'చాప్స్' ముక్కల్ని అక్కడే కూర్చొని తిన్నట్టుంది. ఒక ప్రక్క ఎముకలు, కొన్ని ముక్కలు పడి వున్నాయి.

దర్యాప్తు కోసం వచ్చిన ఇన్స్పెక్టర్కి ఆ ముక్కలు చూడగానే ప్రాణం లేచి వచ్చింది. పూర్తిగా తినకుండా, సగానికే వదిలివేసిన ముక్కల్ని ఏరి, అతి జాగ్రత్తగా వాటిని లేబరేటరీకి పట్టు కెళ్ళాడు. అక్కడి నిపుణులు ఆ ముక్కల మీద పడిన పళ్ళ గుర్తుల్ని ఫోటోలు తీశారు. ప్లాస్టర్ తో ఆ పళ్ళగుర్తుల నమూనాలను తయారు చేయించి ఇన్స్పెక్టర్కి అందించారు.

ఇన్స్పెక్టర్ తన దృష్టిలో వున్న ముగ్గురు అనుమానితుల్ని ఒక దంత వైద్యుడి దగ్గరకు తీసుకు వెళ్ళి వాళ్ళ పళ్ళ నమూనాలను, వాళ్ళు ఏదైనా తింటే, కొరికితే, పళ్ళ గుర్తులు ఎలా పడతాయో, అలాంటి వాటి నమూనాలను మైనంతో తయారు చేయించాడు.

అలా సంపాదించిన మైనపు నమూనాలతో, మాంసపు ముక్కలకి తీసుకున్న నమూనాలతో పోల్చి చూడగానే ఇన్స్పెక్టరికి తనకు కావలసిన దొంగ ఎవరో తెలిసిపోయింది. అతని పేరు ముల్లిన్స్. మొదట్లో తను అనుమానం మీద అరెస్టు చేసిన నిరుద్యోగులు లిదరిలో ఒకతను.

వెను వెంటనే కేసు అతని మీద నమోదైంది. మాంసపు ముక్క, ప్లాస్టర్ కేస్ట్, మైనపు నమూనా మొదలైనవి సాక్ష్యంగా, దంతవైద్యుడి సహాకారంతో కేసు బల పడింది.

చివరకు ముల్లిన్స్ తన నేరాలను అంగీకరించాడు.

అతను ఎక్కువగా చదువుకో లేదట. ఉన్న కొద్ది పాటి చదువు అర్హతలతో అతను ఉద్యోగం కోసం ఎన్ని విధాల ప్రయత్నించినా లాభం లేక పోయింది. చివరకు కడుపు కోసం వేరే దారి లేక ఇలాంటి పనుల్ని చేయవలసి వచ్చినందుకు తను సిగ్గు పడుతున్నట్టు కోర్టులో విన్నవించుకున్నాడు.

తినడానికి తిండీ, చేతిలో డబ్బు లేకపోయినా తను నిజాయితీని మాత్రం పోగొట్టుకో లేదన్నాడు. తనది ఒకప్పుడు బాగా బ్రతికిన కుటుంబమనీ, సత్ప్రవర్తనకి తాము మారు పేరనీ అన్నాడు. అందుకే అవకాశం వుండీ ఒక్కసారి కూడా పరాయి వాళ్ళ ఆస్తిని తను కాజేయ లేక పోయాననీ చెప్పుకున్నాడు.

చివరకు న్యాయాధికారి ముల్లిన్స్‌కి 18 నెలల కఠిన కారాగార శిక్ష విధించాడు.

స్మగ్లింగ్ కింగ్ వజ్రాయుధం జైలునుంచి తప్పించుకున్నాడు. ఇద్దరు వార్డెన్‌లను, యిద్దరు సెంట్రీలను బలి తీసుకుని మరీ పారిపోయాడు. అతను జైలు గోడల మధ్యనుంచి, ప్రపంచపు వెలుగులోకి రావడానికి, బయట వ్యక్తులు ఎవరో సహాయం చేసి వుంటారని పోలీసు ఆఫీసర్ల అభిప్రాయం. అతను జైలునుంచి తప్పించుకుని పది రోజులు మరుగువ పడ్డాయి.

వజ్రాయుధం పేరు మోసిన దొంగ. అతని పేరు వింటే చాలా మంది గుండెలు గుబగుబ లాడ్తాయి. అనేక బ్యాంకులు, జాగీర్లు దోచాడు. సడన్‌గా కొంత కాలం ఎవ్వరికీ కనపడకుండా, వినపడకుండా మాయమయ్యాడు. రెండుసంవత్సరాల తర్వాత స్మగ్లింగ్ కింగ్‌గా ప్రత్యక్ష మయ్యాడు. దొంగబంగారం నడుపుతున్నాడనే వార్తలు రాసాగాయి.

అతని ఆటలు కట్టించడాన్కి గట్టి ప్రయత్నం జరిగింది. ముగ్గురు పోలీసు ఆఫీసర్లు మరణించారు. ప్రభుత్వం ప్రైవేట్ డిటెక్టివ్ చక్రవర్తి సహాయం కోరింది. చక్రవర్తి సహాయంతో, పోలీసు అతన్ని బంధించింది. కాని, జైల్లో పెట్టిన వారం రోజులకు తప్పించుకుని పారిపోయాడు.

*   *   *

రామారావు, మధుమూర్తి, రాజశేఖర్—లాయర్లు. ముగ్గురూ కలిసి ప్రాక్టీసు చేస్తున్నారు. లాయర్ రామారావుకి వజ్రాయుధం మంచి వుత్తరం వచ్చింది.

"లాయర్ రామారావ్ !"

నా తరపున వాదించి. నన్ను రక్షించమని ఆకాశరామన్న ఉత్తరం వ్రాస్తే, నన్ను నిర్లక్ష్యం చేసావ్. అలా

చేయడం నీ ప్రాణాన్ని నిర్లక్ష్యం చేయడ మని తెల్సుకో లేక పోయావ్. త్వరలో నీ ప్రాణాలు పీకేస్తాను.

వజ్రాయుధం"

ఉత్తరం చూసుకుని రెండు నిముషాలు స్తంభించి పోయాడు రామారావు. వెంటనే తేరుకుని, రాజశేఖర్, మధుమూర్తులతో ఆ విషయం చెప్పి, ఉత్తరం చూపించాడు.

"రామారావ్, నీకేం భయంలేదు. నిన్ను కాపాడే బాధ్యత మాది." మధుమూర్తి అన్నాడు.

"డిటెక్టివ్ చక్రవర్తికి యీ విషయం చెబితే మంచిదేమో ననిపిస్తోంది." రామారావు ఏదో ఆలోచిస్తూ అన్నాడు.

"మంచి ఆలోచనే....కాని, నాదో సలహా" తక్కిన యిద్దరి వైపు చూసాడు రాజశేఖర్. "మనం లాయర్లం. చాలా మంది లాయర్లు డిటెక్టన్ కూడా చేస్తున్నారు. మనం ముగ్గురం కలసి వజ్రాయుధం అంతు తేలుద్దాం. ఒకే దెబ్బతో రెండు లాభలుగా వజ్రాయుధాన్ని పట్టుకున్న ఘనత, డిటెక్టివ్‌లుగా ప్రాక్టీసు పెరగడం—."

"గుడ్, బాగా చెప్పారు. డిటెక్టివ్‌గా పేరు తెచ్చుకోవాలని నాకూ కుతుహలంగా ఉంది."

వాళ్ల మాటలకు రామారావు వళ్లు మండింది. "ఏడ్సినట్లుంది మీ ప్లాన్. నేను ప్రాణభయంతో చస్తుంటే మీకు ఆటగా ఉంది" కోపంతో అరిచినట్లు అన్నాడు.

"సారీ, నీకు అంతగా కోపం వస్తుందను కోలేదు. నీ యిష్టం... ఆల్ రైట్.. చక్రవర్తిని కన్సల్ట్ చేద్దాం. నేను కూడా ప్రయత్నిస్తాను నీకు ఏ అపదా రానివ్వను." మధుమూర్తి అన్నాడు.

చక్రవర్తికి మధుమూర్తే స్వయంగా ఫోన్ చేసాడు. ఇరవై నిముషాల తరువాత చక్రవర్తి వచ్చాడు. అన్ని విషయాలు తెల్సుకున్నాడు చక్రవర్తి.

"మరేం కంగారు పడకండి. మీకు పోలీస్ రక్షణ కల్పిస్తాను." అని, అక్కడి నుంచే క్రైంబ్రాంచికి ఫోన్ చేసి, యిద్దరు కానిస్టేబుల్స్‌ని రామారావుకి రక్షణగా పంపమన్నాడు.

"అయిదు నిమిషాలలో వస్తారు. నేను మిమ్మల్ని తరువాత కలుస్తాను." అని తన రోల్స్ రాయిస్ ఎక్కి క్రైంబ్రాంచికి వెళ్ళాడు చక్రవర్తి.

*   *   *

చక్రవర్తి క్రైంబ్రాంచికి చేరగానే రామారావు చనిపోయాడని, తీగల ప్రక్కనుంచి ప్రాక్కుంటూ వార్త వచ్చింది.

వెంటనే చక్రవర్తి, పోలీస్ బృందం అక్కడికి చేరారు.

మధుమూర్తి చెప్పాడు. "మీరు అలా వెళ్ళగానే మేము మాగదులోకి వెళ్ళిపోయాము. సడన్‌గా ధన్ మని శబ్దమైంది. ఆ శబ్దం రామారావు గది నుంచే అని వూహించి యీగదివైపు పరుగెత్తాను. రామారావు క్రింద పడి ఉన్నాడు. గుండు తేతేసాడు. నాడి చూస్తే ప్రాణం లేదు. అపుడే పోర్టికోలోంచి ఒక కారు స్పీడుగా వెళ్ళడం చూసాను. మెట్లు దిగి క్రిందకు పరుగెత్తే సరికి అది అదృశ్యమైంది."

చక్రవర్తి శవం వైపే చూస్తున్నాడు.

"రామారావు గదిలోకి ఎవరైన వెళ్ళినదీ, లేనిదీ ఎవ్వరూ చూడలేదా!" ఇనస్పెక్టర్ రాజేశ్వరరావు

అడిగాడు.

"అయిదున్నర కల్లా అందరూ వెళ్ళిపోతారు. ఇక మేము ముగ్గురమే మిగిలాం. కనీసం రామారావు అరుపు కూడా మాకు వినపడలేదు." రాజశేఖర్ చెప్పాడు.

ఆ తర్వాత శవం పరీక్షకు పంప బడింది. ఇనస్పెక్టర్ అదృశ్యమైన కారు గురించి చుట్టుపట్ల విచారించాడు.

*　　　*　　　*

చక్రవర్తి తన ఆఫీస్ రూంలో కూర్చుని వజ్రాయుధం గురించి ఆలోచిస్తున్నాడు.

సడన్‌గా మెడ మీద ఏదో చల్లగా తగిలింది. గిరుక్కున వెనక్కి తిరగ బోయాడు. సాధ్య పడలేదు.

"వెనక్కి తిరక్క. తిరిగితే కనుపించేది నరుడు కాదు. నరకం." వెనుక నుంచి మాటలు వినిపించాయి.

ఆ కంఠం గుర్తు పట్టాడు చక్రవర్తి. వజ్రాయుధం కుడి భుజం జగ్గయ్య కంఠం అది. వజ్రాయుధం పట్టుబడ్డాడు కాని, జగ్గయ్య ఆమాకి ఎక్కడా దొరక లేదు.

"లేచి నిలబడు" ఆజ్ఞాపించాడు జగ్గయ్య.

అతను చెప్పినట్లు చేశాడు చక్రవర్తి.

"మిస్టర్ చక్రవర్తి! ఎంతో కష్టపడి వజ్రాయుధాన్ని విడిపించుకున్నాం. నువ్వు మా కోసం మళ్లా ప్రయత్నించడం మంచిది కాదు. వజ్రాయుధాన్ని గురించిన ఆలోచన నీ మనస్సులోంచి తుడిచెయ్. అలా చెయ్యక పోతే నీ వంటి నున్న తోలు తీసేస్తాం. జాగ్రత్త. జగ్గయ్య పగపడితే పాము పగే. ఈ సారికి వదిలేస్తున్నా."

"రామారావుని ఎందుకు చంపారు?" చక్రవర్తి అడిగాడు.

"ఛస్. అనవసరంగా మాట్లాడకు. నేను చెప్పినట్లు

విను. కుడి వైపు తిరుగు.... ముందుకు నడు..." బాత్ రూమ్ వరకు తీసుకెళ్లి, లోపలికు తోసి, తలుపులు మూసి పారిపోయాడు.

చక్రవర్తి లోపలి దృశ్యం చూసి ఆశ్చర్యపోయాడు. బోయ్ చిరంజీవి త్రాళ్లతో చుట్టబడి, నోట్లో గుడ్డలు కూరబడి ఉన్నాడు. వెంటనే చక్రవర్తి అతన్ని బంధ విముక్తుణ్ణి చేసాడు. తలుపులు బ్రద్దలు కొట్టి బయటకు వచ్చారు.

"ఆరు గంటల ప్రాంతంలో సురేఖ అనే అమ్మాయి మీకోసం వచ్చింది. మరో పది నిముషాలకు యిద్దరు యువకులు వచ్చారు. రెండు నిమిషాలుకూర్చుని సడన్‌గా ఒకతను నాపై కురికాడు. రెండో వ్యక్తి సురేఖను పట్టుకున్నాడు. నన్ను బంధించి బాత్ రూములో పడేసారు. వాళ్ళే సురేఖను తీస్కెళ్లి వుంటారు." బోయ్ చిరంజీవి చెప్పాడు.

"ఆమె ఎవరో, ఎందుకు వచ్చిందో చెప్ప లేదా?"

"లేదండి!"

చక్రవర్తి కుర్చీ వెనక్కి జారగిల బడి, కళ్ళుమూసి రెండు నిముషాలు ఆలోచించాడు. మళ్లీ కళ్ళు తెరిచాడు. "ఆల్ రైట్, బాగా ప్రొద్దుపోయింది. నువ్వు యింటికి వెళ్లు" అన్నాడు. చిరంజీవి వెళ్ళి పోయాడు.

అయిదు నిముషాల తరువాత ఫోన్ మ్రోగింది. చక్రవర్తి రిసీవర్ అందుకుని "యస్. చక్రవర్తి స్పీకింగ్" అన్నాడు.

"తెలుసు. జగ్గయ్యా మాట్లాడుతున్నాను. సురేఖను నేనే తీసుకెళ్ళాను. నువ్వు పరిశోధన మానెయ్యాలి. లేదా, నువ్వు పిచ్చి పిచ్చిగా ప్రవర్తిస్తే ఆమె ప్రాణాలు

పరలోకానికి ప్రయాణం కడ్తాయి."

"జగ్గయ్యా!" చక్రవర్తి శాపిగా పలికాడు. "చట్టంతో పవాల్ పనికిరాదు. నీ బాస్ జైలునుంచి తప్పించుకున్నాడని, తప్పించామని విర్రవీగద్దు. మళ్లీ అతన్ని పట్టుకోవడం పెద్ద కష్టం కాదు. ఈ సారి నీతో సహా అందర్ని పట్టుకుంటాం. అపరాధుల్ని పట్టుకోవడానికి అనేక మార్గాలున్నాయి..."

చక్రవర్తి మాట్లాడుతోండగా జగ్గయ్యా అన్నాడు. "చక్రవర్తీ! సింగినాదం కబుర్లు చెప్పకు. రామారావు హత్య చేయబడతాడని తెలిసి, రక్షించ గలిగావా? పదైనా అంతే. నువ్వు నన్ను ఏమీ చెయ్యలేవు. నా మాట విని, నీ పరిశోధన మానేసి కాళ్లు ముడుచుకుని కూర్చో" లైన్ డిస్కనెక్ట్ చేసాడు.

చక్రవర్తి రిసీవర్ హుక్ పై వుంచి,కుర్చీ వెనక్కి జారగిల బడి, కళ్లు మూసుకుని ఆలోచిస్తూ వుండిపోయాడు. మళ్ళీ టెలిఫోన్ మోగడంతో, ఆలోచన ఆపుచేసి కళ్లు తెరిచాడు. టైము చూసాడు. ఇక ఆ రోజు గడవటానికి గంట పద్దెనిమిది సెకన్లు వుంది.

రిసీవర్ అందుకుని, "హల్లో, డిటెక్టివ్ చక్రవర్తి స్పీకింగ్" అన్నాడు.

"నమస్తే చక్రవర్తీ! లాయర్ మధుమూర్తిని."

"యస్. చెప్పండి."

"నేను యింటికి వచ్చేసరికి నా భార్య నాకో కవరు యిచ్చింది. ఎవరో కుర్రాడు యిచ్చి వెళ్లాడట. వజ్రాయుధం వ్రాసాడు. జంట నగరాలలో వున్న లాయర్లను డిటెక్టివ్ లను చంపెయ్యాలనుకుంటున్నాడట. ఇప్పుడు నా వంతట. ఎప్పుడు చంపేదీ మళ్లా తెలియ జేస్తాడట

ఇప్పుడే క్రైం బ్రాంచికి ఫోన్ చేసి చెప్పాను. మీకూడా తెలియజేయడం మంచిదని ఫోన్ చేసాను. వీలయితే వెంటనే మాయింటికి రాగలరా ?"

చక్రవర్తి కళ్ళ ముందు మధుమూర్తి మెదిలాడు. అతనికి యాభై సంవత్సరాలుంటాయి. పొడుగ్గా లావుగా —భారీగా వుంటాడు. ఇద్దరు కొడుకులు. ముగ్గురు కూతుళ్ళు వున్నారు. అందరూ చదువుల్లో వుండి, వేరే వూళ్లో వున్నారు. అతని భార్యకు నలభై అయిదు సంవత్సరాలుంటాయి. వజ్రాయుధం యితరుల ప్రాణాలతో ఆటలాడుతున్నాడు.

ఆలోచనలు ఆపుచేసి "అయిదు నిముషాల్లో మీ దగ్గరుంటాను." అని రిసీవర్ హుక్ పై వుంచి తలుపులు మూసి, తాళం వేసి, రోల్స్ రోయిస్ ఎక్కాడు.

సరిగ్గా అయిదు నిమిషాల్లో మధుమూర్తి యింటి కాంపౌండులోకి కారు తిప్పాడు. మేడ లైట్లు వెలుగుతున్నాయి. క్రిందిభాగం చీకటిగా వుంది. కారు దిగి, ద్వారం దగ్గరకు వెళ్ళి తలుపు తట్టాడు. తలుపులు దగ్గరగా వుండటం వల్ల, తెరచుకున్నాయి. లోపల చీకటి వికటాట్టహాసం చేస్తోంది.

ఇంట్లో మధుమూర్తి, అతని భార్య మాత్రమే వుండాలి. చాలా నిశ్శబ్దంగా వుంది. లోపలకు రెండడుగులు వేసాడు. 'మధుమూర్తి' అని పిలుద్దా మనుకుంటుండగా మెడపై బలమైన దెబ్బపడింది. ఆ దెబ్బకు మెడ నరాలు తెగినట్లయి ఒక్కమూల్గులో క్రిందపడి పోయాడు.

* * *

చక్రవర్తి కళ్లు తెరిచాడు. సోఫాలో పడుకొని వున్నాడు. చటుక్కున లేచి కూర్చున్నాడు. ఒకసారి

వళ్ళు విరుచుకున్నాడు. మెడ నొప్పిగా వుంది.

"వెల్.... వెల్...వెల్, మిస్టర్ చక్రవర్తీ" జగ్గయ్య నవ్వుతూ చక్రవర్తి దగ్గరగా వచ్చాడు. చక్రవర్తి కెదురుగా ఒక కుర్చీలో కూర్చున్నాడు. జేబులో నుంచి సిగరెట్ పెట్టె, అగ్గిపెట్టె తీసి సిగరెట్ వెలిగించి చక్రవర్తికి కూడా ఆఫర్ చేసాడు. జగ్గయ్య సిగరెట్ పొగ హుషారుగా పీల్చి, "మిస్టర్ చక్రవర్తీ, ప్రపంచం లోని తెలివంతా నీ మెదడులోనే వుందని నీ వ్యూహ వ్యూహ యుధాన్ని వెదకాలనుకుని, నీ చావు వెదక్కున్నావ్." మరోసారి సిగరెట్ పీల్చి, పొగను గాలితో ఆడుకోవటానికి వదిలేసి "చక్రవర్తీ, సురేఖ నీతో ఏం చెప్పింది?" అన్నాడు.

"నాతో మాట్లాడకుండానే తీసుకొచ్చావుగా" అతను కూర్చున్న కుర్చీ తీరు పరీక్షిస్తూ అన్నాడు.

"చక్రవర్తీ,నీ మాటలు నమ్మాడాన్కి నేనేం చంటి పిల్లాడిని కాను. సురేఖ నీతో ఫోన్‌లో మాట్లాడి నప్పుడు"

చక్రవర్తి, జగ్గయ్య వైపు సూటిగా చూసాడు. ఆమె జగ్గయ్యతో అబద్దం చెప్పిందని గ్రహించాడు. సురేఖ లాయర్ రామారావు దగ్గర స్టెనోగా పని చేస్తోంది. ఆమెకు ఏదో రహస్యం తెలిసి వుండాలి. ఆలోచిస్తూనే "చెప్పాలంటావా?" ఎదురు ప్రశ్న వేసాడు. ఒక కాలు కొద్దిగా కదిపాడు.

"చెప్పక పోతే ఎలా చెప్పించాలో నాకు తెలుసు"

చక్రవర్తి చటుక్కున జగ్గయ్య కూర్చున్న కుర్చీని బలంగా తన్నాడు. కుర్చీతో సహా వెనక్కి పడి పోయాడు జగ్గయ్య. చక్రవర్తి లేచి నిలబడి, జేబులు తడుముకున్నాడు. పిస్తోలు లేదు. జగ్గయ్య పైకి లేవబోతూంటే

అతని ముఖంపై బూటుకాలితో బలంగా తన్నబోయాడు.

"కదల వద్దు!"

వెనుక నుంచి మాటలు వినిపించి ఆగిపోయాడు. వెనక్కు తిరిగి ఆశ్చర్యపోయాడు. లాయర్ రాజశేఖర్ పిస్తోలు పట్టుకుని నిలబడ్డాడు.

"ఓ! రాజశేఖర్! దొరలా వ్యవహరిస్తూ, దొంగలతో చేతులు కలిపావా!"

"దొంగలో, దొరలో తరువాత తేల్చుకుందాం. సురేఖ నీతో ఏం చెప్పిందో మాకు కావాలి" చక్రవర్తి ప్రక్కకు తిరిగి ఆశ్చర్యపోయాడు. మధుమూర్తి చేతిలో పిస్తోలు పళ్ళికిలిస్తోంది.

"న్యాయాన్ని రక్షించేందుకు పట్టాలు పుచ్చుకుని, అన్యాయాన్ని కౌగలించుకుని, పకపకా నవ్వుతున్నారు. మీ లాటి మూర్ఖులు నశిస్తే కాని, భారతదేశం బాగు పడదు." ఆవేశంగా అన్నాడు చక్రవర్తి.

జగ్గయ్య లేచి నిలబడి, వళ్లు దులుపుకున్నాడు. జేబులోంచి పిస్టల్ తీసి, చక్రవర్తికి గురిపెట్టాడు. "చక్రవర్తీ! మా రహస్యాలు తెలిసిన వ్యక్తులు బ్రతికి వుండ కూడదు. నా పిస్తోలుకు చాలా ఆకలిగా వుంది. నీ ప్రాణాలతో దాని ఆకలి తీర్చేస్తాను. చివరి సారిగా నీకేమైనా కోరిక వుంటే కోరుకో."

మూడు పిస్తోళ్ళు చక్రవర్తి వైపు గుర్రుగా చూస్తున్నాయి. మధ్యగా వున్నాడు చక్రవర్తి. "వజ్రాయుధాన్ని, సురేఖను చూడాలని వుంది."

"చచ్చు కోరిక" జగ్గయ్య హేళనగా అన్నాడు. "జాగ్రత్తగా చూస్తూ వుండండి" అని బయటకు వెళ్లాడు.

రెండు నిముషాలకు చేతులు వెనుక్కు విరిచి కట్ట బడిన వజ్రాయుధాన్ని తీసుకు వచ్చాడు. అతని వంటినున్న దుస్తులు చిరిగి పోయాయి. నుదిటి మీద, మోకాళ్ల పైన, చేతులు మీద రక్తం గడ్డ కట్టుకుని వుంది. ముఖం వాడి పోయింది. దుబ్బ లాంటి జుట్టు, బాగా పెరిగిన గడ్డం, తోతుకు పోయిన కళ్లతో దీనంగా చూసాడు.

చక్రవర్తి అతన్ని చూసి ఆశ్చర్య పోయాడు. ఏనుగులా వుండే వజ్రాయుధం, ఎలుకలా వున్నాడు.

"జాగ్రత్త" అని హెచ్చరించి, సురేఖను తీసుకు రావడాన్కి వెళ్లాడు జగ్గయ్య.

వజ్రాయుధం, చక్రవర్తికి కళ్లతో సౌంజ్ఞ చేసాడు. చక్రవర్తి అతని వుద్దేశ్యం గ్రహించాడు.

వజ్రాయుధం తన దగ్గర నేలపై పడి వున్న కుర్చీని కాలితోనే పైకెత్తి మధుమూర్తి పైకి విసిరాడు. అదే సమయంలో చక్రవర్తి రాజశేఖర్ పైకి వురికాడు. మధుమూర్తి కుర్చీ తగిలి క్రింద పడి పోయాడు. ముఖం పైన బలమైన దెబ్బ తగిలింది. పిస్తోలు దూరంగా పడి పోయింది. చక్రవర్తి, రాజశేఖర్ గెడ్డం క్రింద రెండు కిక్కులిచ్చి అతని పిస్తోలు లాక్కున్నాడు. చకచకా వజ్రాయుధం కట్లు విప్పి, అతనికో పిస్తోలిచ్చాడు.

సురేఖను తీసుకుని, ఆ గదికి వస్తున్న జగ్గయ్య, లోపలి దృశ్యం చూసి హడలి పోయి, పారిపో బోతుంటే, చక్రవర్తి అతని కాలి మడమ పైకి పిస్తోలు ప్రేల్చాడు. జగ్గయ్య క్రింద పడి పోయాడు.

* * *

"వజ్రాయుధం, జగ్గయ్య చేసిన దోపిడీల్లో, లాయర్ మధుమూర్తి, రాజశేఖర్ ల హస్తం కూడా వుంది. వాళ్ళు

సంపాదించినబంగారాన్ని వజ్రాయుధం ఎక్కడో దాచాడు. తరువాత అతను జైల్లో పడ్డాడు. జైల్లో వున్న అతన్ని బంగారం గురించి అడిగారు. తనను రక్షించ లేదనే కోపంతో వజ్రాయుధం తను ఎక్కడ దాచినదీ చెప్ప లేదు. తరువాత అతన్ని జైలునుంచి తప్పించి, బంధించారు. ఎంత హింసించినా వజ్రాయుధం చెప్పడం లేదని, జగ్గయ్య, మధుమూర్తికి ఫోన్ చేసాడు.

అదే సమయంలో మధుమూర్తి గదిలో నున్న రామారావ్ ఫో నెత్తాడు. రిసీవర్ ఎవరు తీసుకున్నదీ తెలుసుకో కుండా, జగ్గయ్య గబగబా మాట్లాడాడు. 'మధుమూర్తి,వజ్రాయుధాన్ని ఎంతహింసించినా చెప్పటం లేదు' అన్నాడు. రామారావుకి అర్థం కాక 'ఎవరు మాట్లాడేది' అన్నాడు. రామారావు మాటలు విని జగ్గయ్య అదిరి పోయాడు. వెంటనే ఫోన్ డిస్‌కనెక్ట్ చేసాడు. రామారావు మాటలకు మధుమూర్తి కూడా వులిక్కి పడ్డాడు.

రామారావు తను ఫోన్‌లో విన్నమాటలు చెప్పాడు. మధుమూర్తి వెంటనే చక్కటి ప్లాను ఆలోచించి, రెండు చేతులతో తల పట్టుకున్నాడు. "ఏం చెప్పమంటావ్ రామారావ్. రెండు రోజుల్నించి యిదే వరస. వజ్రాయుధం పట్టు బడగానే, నాకు ఎవరో ఆకాశ రామన్న ఉత్తరం వ్రాసి, వజ్రాయుధం తరుపున వాదించి, అతన్ని రక్షించమన్నారు. దొంగలకు సహాయం చేయడం మన నియమాలకు విరుద్ధం. అందుకే ఆ విషయం మీతో కూడా చెప్పకుండా, వూరుకున్నాను. రెండు రోజుల క్రితం ఒకతను ఫోన్ చేసి, పేరూ, వూరూ చెప్పకుండా, 'వజ్రాయుధాన్ని ఎంత హింసించినా, ఏ విషయం చెప్పడు. కాని అతను అంతకు పదింతలు హింసించి, యితరుల నుంచి సమాధానం

రాబట్ట గలడు' అని చెప్పి తనకు ఎందుకు సహాయం చేయ లేదని అడిగాడు. నేనేదో సమాధానం చెప్పేలోగా అవ తలి వ్యక్తి డిస్‌కనెక్ట్ చేసాడు. నిన్న కూడా ఎవరో ఫోన్ చేసి పిచ్చిపిచ్చిగా మాట్లాడారు. ఈ విషయాలు మీకు కూడా చెప్పి మిమ్మల్ని బాధ పెట్టడం యిష్టం లేక వూరు కున్నాను" అని చెప్పాడు.

"మధుమూర్తి మాటలు రామారావుకు రుచించ లేదు. ఏదో తిరకాసు వుందనుకున్నాడు. జరిగిన విష యాలు తన సైనో సురేఖతో చెప్పాడు. అతను ఆమెతో చెప్పడం రాజశేఖర్ విన్నాడు. రామారావు అడ్డు తొల గించుకోక పోతే తమకు ప్రమాదం అని వూహించి, వజ్రా యుధం వ్రాసి నట్లుగా ఉత్తరం సృష్టించి, సైనేడ్‌తో అతన్ని చంపారు. రామారావు చనిపోయినట్టు తెలిగానే సురేఖ నా దగ్గరకు వచ్చింది. తమ విషయాలు తెలిసిన సురేఖను వదల కూడదని ఆమెను కూడా బంధించారు.

"వజ్రాయుధం వాళ్ళ బాధలు భరించ లేక, వాళ్లను తప్పించుకోవడం కోసం నాకు సహాయం చేసాడు."

కేసు పూర్తిగా వివరించి, దోషులను పోలీసులకు వప్పగించాడు చక్రవర్తి.

కోర్టులో కేసు జరుగుతోంది.

"యువరానర్! నే నీ దొంగతనం చేయలేదనీ' నేను నిర్దోషి అని నిరూపించాలంటే మీరు కాస్త ఓపిక పట్టాలి. నా కొంత గడువు ఇప్పించండి" విన్నవించు కున్నాడు అతను.

"ఆల్ రైట్! 6 నెలలు ఇస్తున్నాను. జైల్లో కూర్చుని తీరికగా ఆలోచించుకో!" అంటూ ఉరిమాడు న్యాయాధికారి.

పాఠకుల పరిశోధన పోటీ

—శ్రీయుగంధర్

25. మాయమైన డబ్బు!

(బహుమతి రు. 25/—లు)

పాఠశాల అంతా ఒక్కటే హడావుడిగా వుంది. 'ప్లేగ్రౌండ్' నిండుగా విద్యార్థులు, విద్యార్థినులు కిటకిటలాడుతున్నారు. 'పోలీసులు-పరిశోధనలు' అనే విషయం మీద ఉపన్యసించడానికి హైద్రాబాద్ నుండి ప్రఖ్యాత డిటెక్టివ్‌లు జమదగ్ని, కర్ణలు వచ్చారని వినగానే వారికి ఎక్కడలేని ఉత్సాహం వచ్చిపడుతోంది.

అంతవరకు కథల్లో, సినిమాల్లో డిటెక్టివ్‌లను చూశారు కాని, స్వయంగా కలుసుకొని ఎరుగరు. అందుకే ఆ హడావుడి.

స్కూల్ హెడ్‌మాస్టర్ రామచంద్రరావు, డిటెక్టివ్ జమదగ్ని, కర్ణలను స్టేజిమీదకు తీసుకువెళ్ళాడు. తెర ఇంకా తొలగించలేదు కానీ బయట పిల్లల హడావుడి మాత్రం మిన్నుముట్టుతోంది. అసిస్టెంట్ కర్ణ, చిక్‌లెట్ నములుతూ, మొహం నిండుగా పడుతున్న చెమటను, వణుకుతున్న చేతులతో తుడుచుకో సాగాడు.

రామచంద్రరావు అదిగమనించి చిన్నగానవ్వాడు. "జమదగ్నిగారు ప్రసంగం ముగించిన వెంటనే, 'నేరము-శిక్ష' అనే విషయం మీద మేము నిర్వహించిన పోటీలో గెలుపొందిన వారికి మీ చేత బహుమతులు అందించాలను

కుంటున్నాను," అన్నాడు.

కర్ణ బిత్తరపోయాడు. బలవంతంగా నవ్వుతెచ్చుకొని, "అమ్మో! ఒక పదిమంది రౌడీలతో ఒంటరిగా ఎదుర్కొగలనేమో కానీ, ఒక్క స్టూడెంటుకు జవాబు చెప్పలేను. నో, ఐ వోంట్ టచ్ దెమ్. డాడీ వున్నారు...!" అన్నాడు.

ఆ మాటలతో అక్కడున్న వారంతా గొల్లుమన్నారు.

అప్పుడే ఒకతను లోనికి వచ్చాడు. "సార్! అంతా రెడీ. మైక్ కూడా ఫిట్ చేశాను." అన్నాడు.

రామచంద్రరావు తల పంకించాడు. "సరే! అన్నట్టు రంగా! ఆఫీసులో నీకోసం ఎవరో అర్ధగంట క్రితం టెలిఫోన్ చేశారట. సూర్యనారాయణ మేష్టారు మాట్లాడి మెసేజ్ రిసీవ్ చేసుకున్నారు. చిన్న కాగితం మీద వ్రాసి నా బల్లమీద రైటింగ్ పాడ్ పైన వుంచానన్నారు. వెళ్ళి చూసుకో!" అన్నాడు.

రంగా తలాడించి, తరువాత వెళ్తానని చెప్పి. వెళ్ళిపోయాడు.

"రంగడు మంచి ఎలక్ట్రిషియన్ లెండి. ఇక్కడ చేరి మూడు నెలలే అయినా అందరితోనూ బాగా కలిసిపోయాడు" అన్నాడు రామచంద్రరావు.

మరికొంత సేపటికి స్టేజీ మీద తెర తొలగింది. ఆ హాలంలోనే విద్యార్థుల చప్పట్లతో ఆ ప్రదేశమంతా మారు మ్రోగిపోయింది.

*   *   *

సుమారు ఒక గంట గడిచిపోయింది.

సమావేశం అప్పుడే ముగియ వచ్చింది.

స్టేజిమీదకు రంగ హడావిడిగా పరిగెత్తుకువచ్చాడు. అతని మొహం పాలిపోయివుంది. అతను రామచంద్రరావు దగ్గరకు వచ్చాడు. "సార్, ఆఫీసులో దొంగతనం జరిగినట్లుంది సార్! రాజారాం గారికి ఫోన్ చేయాలని వెళ్ళినప్పుడే గమనించాను. సమావేశం ఎప్పుడు అయిపోతుందా అని ఎదురు చూస్తున్నాను" అన్నాడు వణుకుతూ.

వెంటనే అందరూ ఆఫీసు గది చేరుకున్నారు. డిటెక్టివ్ జమదగ్ని కళ్ళు సెర్చ్‌లైట్‌లా గది నంతటినీ క్షుణ్ణ పరీక్ష చేశాయి.

గదిలో ఒక ప్రక్కగా వుంది ఆఫీసు టేబిల్. టేబుల్ మీద ఒక ప్రక్కన టెలిఫోన్, దాని ప్రక్కనే లెటర్ ట్రే వుంది.

టేబుల్ మధ్యన చిన్నసైజు రైటింగ్ పాడ్ వుంది. పాడ్‌ను కప్పేస్తూ పైన ఒక పెద్ద స్టీల్ బాక్స వుంది. ఆ పెట్టె మూత తెరిచి వుంది. ఆ మూతపైన 'బంగ్లాదేశ్ ఫండ్' అని రాసివున్న చిన్న లేబిల్ అంటించబడివుంది. ఎవరో బలవంతంగా దాన్ని తెరిచినట్టుగా మూత బాగా వంకర్లు తిరిగిపోయి వుంది. పెట్టెలో చిల్లిగవ్వ కూడా లేదు!

టేబిల్‌కి ఎదురుగా గోడ అంచున అల్మారాకూడా వుంది. అల్మారా నిండుగా ఒక అరలో పెద్ద పెద్ద బౌండు పుస్తకాలు, మరో అరలో రకరకాల ఫైల్లులు, కప్పులు వున్నాయి. గోడకు గాంధీ నెహ్రూలాంటి మహానాయకుల ఫోటోలు వ్రేలాడుతున్నాయి. కిటికీ అంచు మీద ఒక 'ప్రథమచికిత్స' మందుల పెట్టె వుంది. పెట్టె ప్రక్కన రక్తంతో అంటిన దూదికూడా పడివుంది. కిటికీ క్రిందవున్న

పొడుగాటి బెంచి మీద పుస్తకాలు, అటెండెన్స్ రిజిస్టర్లు, బ్యాగ్ లు వున్నాయి.

"ప్చ! ఎంత ఘోరమో చూడండి. డిటెక్టివ్ లు వున్నారన్న భయం కూడా లేకుండా పోయింది దొంగలకి. 'బంగ్లాదేశ్ ఫండ్' కని నెల రోజుల నుండీ పిల్లల దగ్గర వసూలు చేసిన చందా మొత్తం రెండు వేల రూపాయలు కొట్టేశారు వెధవలు" అన్నాడు హెడ్ మాస్టర్ మండి పడుతూ.

"నాకూ అదే విచారంగా వుంది. నేను ఆఫీసు గది లోకి అడుగు పెట్టిన వెంటనే దీన్ని చూశాను. అంతే! ఎదీ ముట్టుకోకుండా వెనక్కి తిరిగి వచ్చాను" అన్నాడు రంగ.

"నువ్వు ఇక్కడికి వచ్చినప్పుడు ఎవరైనా కని పించారా?" ప్రశ్నించాడు డిటెక్టివ్ జమదగ్ని.

"ఆఁ! ఎనిమిదవ తరగతిలో చదివే రాంబాబు కని పించాడు. నన్ను చూడగానే బిత్తర పడుతూ వెళ్ళి పోయాడు. ఆగ మన్నాను. వినిపించుకోలేదు" అన్నాడు రంగ.

"ఎక్కడ వాడు? వెళ్ళి పిలుచుకురా ఆ వెధవని." అన్నాడు హెడ్ మాస్టర్ మండి పడుతూ.

రంగ వెళ్ళి మరో నిముషంలో రాంబాబుని వెంట పెట్టుకొని వచ్చాడు. రాంబాబు మొహం నిండుగా చెమటలు పట్టేస్తోంటే కంగారు పడిపోతున్నాడు.

దొంగతనం విషయం ప్రశ్నించే సరికి ఏడ్చినంత పని చేశాడు. "అయ్యో! నాకేమీ తెలియదు సార్! నేను ఇక్కడ వున్నప్పుడు కాష్ బాక్స్ అల్మారా మీదే వుందండీ. అది టేబుల్ మీద లేదు సార్!" అన్నాడు.

"అయితే నువ్వెందుకిలా భయపడుతున్నావ్?

201.P



ఆఁ- మీ నాన్నగారు ఏవేవి సామాన్లు తెమ్మన్నారో లిస్ట్ చదువు బాబు!
ఒక కిలో పప్పు. రెండు కిలోల బెల్లం. బెల్లం తేడానికి లోనికి వెళ్ళినప్పుడు బల్లమీదున్న నాల్గు సబ్బులు సంచిలో జాగ్రత్తగా వేసుకో...



నీ హత్యలను లెక్కేడితే- నా కేసుల సంఖ్యను మించి పోయేలా ఉన్నాయి!
అవును మరి- 'మీలా' చేతులు కట్టుకుని ఇంట్లో కూర్చోతే నేను నేను!
Gopi

రంగడు ఆగమంటే ఆగకుండా ఎందుకు పరిగెత్తావ్. ఆపీసులో నీకేం పని?" గర్జించాడు హెడ్‌మాస్టర్.

రాంబాబు చివరకు నసుగుతూ అసలు విషయం బయట పెట్టాడు. గత వారం రోజుల్లోనూ రాంబాబు రెండురోజులు మాత్రమే స్కూలుకు హాజరయ్యాడట. సమయం దొరికిం దనుకొని, బెంచి మీదున్న తమ క్లాస్ అటెన్‌డెన్స్‌లో 'ఏబ్సెన్స్'గా మార్కు చేసి వున్న అయిదు రోజుల్లోనూ, మూడు రోజులు హాజరైనట్టుగా తనే గబ గబా అటెండెన్స్ దిద్దేశాడట. అది రంగడు చూశాడేమో నని భయపడి పారిపోయాడట.

"అబద్ధా కోరుగా తయారవుతున్నావ్! దొంగ తనం తప్పించుకోవాలని, ఈ ఎత్తువేశావ్. రాస్కెల్, నీ ఒళ్ళు చీరేస్తాను" అన్నాడు హెడ్‌మాస్టర్ మరింతగట్టిగా.

"నిజం ఇంతే సార్. నాకేమీ తెలియదు సార్. నేను ఇక్కడికి వచ్చే సరికి సుధాకర్ బయటికి వెళ్తూ కని పించాడు సార్!" అన్నాడు రాంబాబు.

"ఏమిటి వాడు మాత్రం ఇక్కడికి ఎందుకు వచ్చి నట్టు. వెళ్ళు. వాడ్నికూడా పిలువ్!" అన్నాడు గర్జిస్తూ హెడ్‌మాస్టర్.

డిటెక్టివ్ జమదగ్ని, అసిస్టెంట్ కర్ణకు సంజ్ఞ చేశాడు. కర్ణ తన కోటు జేబులో నుండి చిన్న అట్ట పెట్టెను, ఒక భూతద్దాన్ని తీశాడు. అయిదు నిమిషాల పాటు కాష్‌బాక్స్‌ని పరిశీలించాడు. "డాడీ! నో యూజ్. పెట్టెమీద ఒక్క ముద్ర అయినా లేదు. గాజులా శుభ్రంగా తుడిచి పెట్టారు" అన్నాడు కర్ణ పెదిమెలు విరుస్తూ.

డిటెక్టివ్ జమదగ్ని తల పంకించాడు.

కర్ణ ఆ పెట్టెను అందుకొని, అల్మారా మీద

పెట్టాడు. ఎత్తును చేతులతో కొలిచి "ఇది అందుకోడానికి సులభంగానే వుంది," అన్నాడు.

డిటెక్టివ్ జమదగ్ని రైటింగ్ పాడ్ మీద వున్న కాగితాన్ని అందుకున్నాడు. "ఎలక్ట్రిక్ స్టోర్స్ నుండి ఫోన్ వచ్చింది. రాజారాం ఫోన్ చేసి మాట్లాడ మన్నాడు. —సూర్యనారాయణ" అని వ్రాసివుంది. దాన్ని ఒక మూల పడేశాడు.

అంతలోనే రాంబాబు, సుధాకర్ ని వెంటబెట్టుకొని వచ్చాడు. సుధాకర్ బాగా ఎత్తుగా, హుషారుగా కనిపిస్తున్నాడు. లోనికి వచ్చి మాట్లాడకుండా నిలబడ్డాడు.

డిటెక్టివ్ జమదగ్ని ప్రశ్నించిన దానికి సమాధానంగా "పెన్సిలు చెక్కుతుంటే బ్లేడుతో వేలు కోసుకున్నాను సార్. ఆఫీసులో ఫస్ట్ ఎయిడ్ బాక్స్ వుంది కదా. టింక్చర్ పెట్టుకుందామని వచ్చాను. అంతే సార్, నా కింకేమీ తెలియదు సార్!" అన్నాడు, ఎడమ చేతి చూపుడు వేలుకి కట్టుకున్న బాండేజిని చూపిస్తూ.

"నువ్వు వచ్చినపుడు టేబిల్ మీద కాష్ బాక్స్ వుందేమో గమనించావా?" అడిగాడు హెడ్ మాస్టర్.

"లేదు సార్, నేను గమనించ లేదు సార్!" అన్నాడు సుధాకర్.

"ఈ దొంగతనం తేలేంత వరకు మిమ్మల్నెవర్నీ ఇంటికి పంపించను. మర్యాదగా దొంగలించిన డబ్బు తెచ్చి ఇచ్చేయండి. కల్లబొల్లి కథలతో మా కళ్ళు కప్పలేరు" అన్నాడు హెడ్ మాస్టర్ కోపంగా రాంబాబు, రంగ, సుధాకర్ ల వంక చూస్తూ.

"అబ్బే! వాళ్ళు చెప్పడం ఎందుకండీ! డబ్బును ఎవరు మాయం చేశారో, మా కర్ణ చెప్తాడు వినండి,"

అన్నాడు డిటెక్టివ్ జమదగ్ని నవ్వుతూ.

*　　*　　*

[ఇదీ కథ. డిటెక్టివ్ కర్ణ 'అసలు దొంగ' గా ఎవర్ని, ఏ కారణాలు చేత నిర్ణయించాడో మీరు చెప్ప గలరా? మీ జవాబులను సకారణాయుతంగా వ్రాసి యీ నెలా 15 వ తేదీలోగా మాకు చేరేటట్లు పంపండి. కరెక్టుగా వ్రాసినవారి పేర్లను వచ్చే సంచికలో ప్రకటిస్తూ, అత్యుత్తమంగా వ్రాసిన అయిదుగురికి, ఒక్కొక్కరికి రు. 5/లు చొప్పున బహుమతి కూడా పంపగలము. తుది నిర్ణయం సంపాదకులదే. ఫలితాలు వచ్చే సంచికలో ప్రకటించగలం —ఎడిటర్.]

పోటీ నెం. 24 [జవాబు]

క్రిందటి నెల ఇచ్చిన సమస్యలో వజ్రాల దొంగ స్వయంగా జగన్నాథమే! తన వజ్రాలు తనే దొంగిలించి, ఎవరో దొంగలు వచ్చినట్టుగా నాటక మాడాడు—అని డిటెక్టివ్ జమదగ్ని ఈ క్రింది కారణాల వల్ల తెలుసు కున్నాడు.

1. దొంగతనానికి వచ్చే వాళ్ళెవ్వరూ రాత్రి సమయంలో అంత తొందరగా తొమ్మిది గంటలకే రారు.

2. రాత్రి 9 గం. 10 ని. కు గడియారం ఆగిపోయింది. మళ్ళీ ఉదయం డిటెక్టివ్ లు వచ్చిన తరువాత, ఫ్యూజ్ బాక్స్ సరిచేసిన తర్వాత గాని కరెంటు రాలేదు. అయితే ఫ్రిజ్‌లో నుండి జగన్నాథం, ఆపిల్ జ్యూస్ కని ఐసు ముక్కల్ని తీసుకున్నాడు. కరెంటు లేకపోతే రాత్రి పనిమనిషి పెట్టిన నీళ్ళు ఐసు ముక్కలుగా ఎలా మారాయి? ఇది జగన్నాథం చేసిన పెద్ద పొరపాటు. దీన్ని

బట్టి రాత్రంతా కరెంటు వుందని సులభంగా తెలిసి పోతోంది.

3. జగన్నాథాన్ని చేతులు కట్టి, దొంగలు అతన్ని గదిలో పడేశారు. నోట్లో గుడ్డలు కుక్కారు. కాని కాళ్ళు కట్టి వేయలేదు. కాబట్టి దొంగలు వెళ్ళి పోయిన తరువాత బయటికి వచ్చి ఎవరి చేతనైనా కట్లు విప్పదీయించు కోవచ్చు. పోలీసు స్టేషనుకి వెళ్ళవచ్చు. అవేవీ చేయకుండా పని మనిషి వచ్చేంత వరకు అక్కడ అలాగే పడివుండటం తార్కికంగా అర్థం లేని విషయం.

4. సరే. దొంగలే వచ్చారను కుందాం. చీకట్లో వాళ్ళు ఏవేవి తీసుకు పోయారో జగన్నాథానికి తెలియదు. ఉదయమే ఇనప్పెట్టె చూసి వజ్రాలు దొంగలింప బడ్డట్టు తెలుసు కొని పోలీసులకు ఫోన్ చేసి వుండాలి కదా? అయితే పెట్టె మీద విధిగా అతని వ్రేలి ముద్రలు వుండాలి. కానీ వ్రేలి ముద్రల నిపుణులకు ఒక్కటైనా దొరకలేదు.

5. దొంగతనానికి వచ్చిన వాళ్ళు ఇనప్పెట్టెలో వుండే డబ్బు, నగలు విడిచి కేవలం ఇన్సూర్ చేసిన వజ్రాలే దొంగలించడం ఆశ్చర్యకరమే కాకుండా అసహజం కూడాను.

6. చివరి 'క్లూ' - బెదిరింపు ఉత్తరం. అది ఎక్సర్ సైజు నోటు బుక్కు సైజులో వున్న కాగితం. అది కేవలం మధ్యకు ఒక్క మడత మాత్రమే మడిచి వుంది. ఒక్క మడతతో ఉన్న ఆ కాగితం పోస్టలు కవరులో పట్టదు.

అంటే నిజానికి ఉత్తరమే రాలేదన్న మాట. దొంగ తనం సృష్టించి దానికి కారకులుగా 'దుష్ట చతుష్టయాన్ని' చూపెట్టాలని జగన్నాథం ప్లాను.

దొంగలింప బడినట్టుగా చెబుతున్న వజ్రాలు

'ఇన్సూర్' చేయబడ్డాయి. అంటే ఇటు వజ్రాలు, అటు డబ్బు రాబట్టాలని ఎత్తు వేశాడు. చివరకది బెడిసి కొట్టింది.

* * *

క్రిందటి నెల చాలామంది కరెక్టుగా వ్రాశారు వారిలో కెల్లా పై జవాబులతో అత్యుత్తమంగా వ్రాసిన ఈ క్రింది అయిదుగురికి మాత్రం ఒక్కొక్కరికి రు. 5-00లు చొప్పున బహుమతి మొత్తం పంచడమైనది. వీరికి బహుమతి సొమ్ము ఈ నెలాఖరులోగా అందజేయ గలము.

1. శ్రీ బూర్ల రాజేశ్వరరావు, ఇంటర్ మొదటి సం॥, తెలుగు మీడియం, అలియా జూనియర్ కళాశాల, హైద్రాబాద్-1.

2. శ్రీ బొల్లా సాంబి రెడ్డి, బి. ఏ., నూతక్కి పోస్టు, తెనాలి (ఆర్. ఎమ్. ఎస్.)

3. శ్రీ ఎస్. జయచంద్రబాబు, స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్, ధర్మపురి, కరీంనగర్ జిల్లా.

4. శ్రీ పోలవరపు ఆనందరావ్, కేరాఫ్ బి. కృష్ణ, 67, ముత్తు ముదలి స్ట్రీట్, రాయపేట, మద్రాసు-14.

5. శ్రీమతి బి. వి. పద్మావతి, కేరాఫ్ బి. రాజేశ్వర మూర్తి, చీలకలపూడి పోస్టు, కృష్ణ జిల్లా.

సరైన జవాబు పంపిన ఇతర పాఠకులు.

1. పూడిపెద్ది సూర్యనారాయణ, కె. కోటపాడు. 2. కె. రాంమోహన్, అలంపూర్. 3. బి. వెంకటేశ్వర శర్మ, వాల్టేర్. 4. వేలూరి విశ్వనాథం, కాకినాడ. 5 ఎమ్. కె కేశవరావు, తెనాలి. 6. బి. శ్యామలాగాంధీ, భీమవరం. 7. ఎమ్. కుప్పయ్య, బి పి. అగ్రహారం. 8 సి. రామమూర్తి, వరగాలి. 9. ఎమ్. రామిరెడ్డి, తాడిపత్రి. 10. వై. చిన్నారి, మద్రాసు.

11. కుమారి రాణిశ్రీ కామేశ్వరి, విజయవాడ. 12 ఆర్. నరసింహాచారి, కొడంగల్. 13.బి. గణేశ్వరరావు, విశాఖపట్నం. 4 సీతారాం, హైద్రాబాద్. 15. కె ఎన్.వి. ఆంజనేయులు, ఏలూరు. 16. జి రవీంద్రనాథ్, కడప. 17. వి. వెంకటగిరి, సిరిసిల్లా. 18.డి.పి. హనుమంతరావు, హైద్రాబాద్. 19. బి.నాగరాజు,రాయచూరు. 20. కె. పరమేశ్వరి, తురండి.

21.హీరో, రాజంపేట. 22 ఎ.బాలాజీ, రాయచూరు. 23. వి. చంద్రప్రకాష్,మద్రాసు. 24. పి.రామానుజయ్య బొల్లేపల్లి. 25. కె. పవన్‌కుమార్, హైద్రాబాద్. 26. రాణి సదాశివశర్మ, విజయవాడ. 27.కె.వి. దుర్గామోహన్‌రావ్, మిర్యాలగూడ. 28. వి.వి సత్యనారాయణ శెట్టి, తిరుపతి. 29. ఎస్. శివప్రసాద్ గుప్త, అనంతపురం. 30.సెక్రటరీ,యూత్‌సొసైటీ, కొత్తపాలెం.

31. నారపరాజు సత్యనారాయణ, బెంగుళూరు. 32.యం శంకర్ రెడ్డి, బెల్లంపల్లి. 33. ఎం. సుదర్శన్, మసానిపేట్. 34. డి ఫణీంద్రుడు, మహబూబ్‌నగర్. 35. హెచ్. గుండూరావు. బళ్ళారి, 36. ఎస్. శర్మ, బెంగుళూరు.37 వి ఆర్యన్, హైద్రాబాద్. 38. సునీతాదేవి ఇందల్వాయి. 39. ఎస్. కూర్మన్న, పిరిడి.

యజమాని కూతుర్ని గట్టిగా కౌగలించుకొని క్లర్కు ముద్దు పెట్టు కొంటూండగా, ఆఫీసులోకి హఠాత్తుగా యజమాని ఊడి పడ్డాడు.

" నేను ఇస్తున్న జీతం ఇందుకే అనుకున్నావా?" అంటూ గద్దించాడు యజమాని.

" అబ్బే. ఎందుకండీ? ఉచితంగా ఈమాత్రం రోజూ చేయమన్నా చేయగలనండీ!" అన్నాడుక్లర్కు నెమ్మదిగా.

రచయితతో బాతాఖానీ

ప్రముఖ సోషల్, క్రైమ్ & రేడియో నాటక రచయిత శ్రీ 'శివం' గారితో పరిచయం.

ప్ర: 'శివం' గారూ! మీ పూర్తి పేరేమిటండీ?

జ: టి. శివరామారావు.

ప్ర: మీ తొలి రచన ఏదండీ?

జ: ఒక కథానిక. పేరు సరిగ్గా గుర్తుకు రావడం లేదు.

ప్ర: ఆ రచన ఎప్పుడు వెలువడింది?

జ: అప్పట్లో మద్రాసు నుండి వెలువడిన 'ఆనంద వాణి' వార పత్రికలో, 1949 లో అనుకుంటాను.

ప్ర: మొట్టమొదటి సారిగా మీ రచనను అచ్చులో చూసుకొని ఎలా ఫీలయ్యారు?

జ: అందరి కొత్తరచయితలలాగే కొంత తృప్తిని, మరి కొంత ఆనందాన్ని ఫీలయ్యాను. సాధించ వల్సినవి ఎన్నోవున్నాయి. వాటిని సాధించగలనా అని నన్ను నేనే ప్రశ్నించుకున్నాను.

ప్ర: ఒక రచయితగా మీరు వెలుగులోకి రావడానికి మీకు ముఖ్యంగా సహకరించిందెవరు?

జ: శ్రీధనికొండ హనుమంతరావు, శ్రీ పి. శ్రీనివాసరావు, కీర్తిశేషులు ఎస్. జి. ఆచార్య గార్లు. వారిని

నేనెన్నడూ మరువలేను. కేవలం పత్రికా సంపాదకులుగానేకాక, ప్రియ మిత్రులుగా కూడా ఎంతో అభిమానించి, అవసర మైనప్పుడు సహృదయ మాటంగా విమర్శిస్తూ, నన్నెన్నో విధాల ప్రోత్సహించారు.

ప్ర: మీరు రేడియో నాటికలు కూడా చాలా వ్రాశారనుకుంటాను?

జ: అవును. నా మొట్టమొదటి నాటకం 1965లో 'జీవనరాగం' పేరుతో ప్రసారమైంది. ఇంతవరకు సుమారు ముప్పై నాటకాలు దాకా వ్రాశాను.

ప్ర: డిటెక్టివ్ నాటికలుకూడా ఏవైనా వ్రాశారా?

జ: పరదేశ్యక్రీతం 'విషఘడియలు' అనే సీరియల్ నాటకం ఒకటి వ్రాశాను.

ప్ర: రేడియో రచనకీ, పత్రికా రచనకీ స్థూలంగా వున్న భేదాలేమిటంటారు?

జ: పత్రికలో పడ్డ కథను చదువుకోవాలంటే కళ్ళు, బుర్ర కావాలి. రేడియోకి కళ్ళు అనవసరం చెవులు ముఖ్యంగా కావాలి. అలాగే ఒక కథలో వివిధ పాత్రల తీరుతెన్నులు, మనస్తత్వాలు, వాతావరణ వివరాలు అన్నీ కొన్ని వాక్యాలతో చెప్పి ముగించవచ్చు. రేడియో రచనలో ఇది కుదరదు. రచయిత రేడియో టెక్నిక్స్‌ను, సౌండ్ ఎఫెక్ట్సును బాగా ఆకళించుకొని వాటితో అష్టావధానం చేయగలగాలి అప్పుడుగాని మనం చెప్పదలచుకున్నదేమిటో శ్రోతలకు సరిగ్గా తెలియదు.

ప్ర: రెండింటిలోనూ అనుభవమున్న రచయితగా మీరు దేన్ని ఎక్కువగా ప్రిఫర్ చేస్తారు? ఎందువల్ల?

జ: వ్రాయడానికైతే రెండూ సులభమే. లాభ

14-అపరాధ పరిశోధన (ఫిబ్రవరి '72)

నష్టాలు రెండింటిలోనూ వుంటాయి. అయితే నేను పత్రికా రచననే ఎక్కువగా ఇష్టపడతాను. నేను మొదటి నుండీ వ్రాస్తున్నది కథలే. వీటికి సమయం తక్కువ తీసుకొంటుంది. దొరికే కొద్దిపాటి తీరికను దీనికి ఉపయోగించ వచ్చు. ఈ పత్రికా రచనల ఫలితాలు కూడా తొందరగా తేలి పోతాయి.

రేడియో రచనలకు సమయం, తీరిక పుష్కలంగా వుండాలి. చిన్న నాటకం వ్రాయాలన్నా కత్తి మీద సాము చేయవల్సి వస్తుంది. కాబట్టి కథలు వ్రాయడానికే నేను ఎక్కువ ఇష్ట పడతాను

ప్ర: ఈ మధ్య విడుదలవుతున్న క్రైమ్ చిత్రాలపై మీ అభిప్రాయం ఏమిటి?

జ: ఒకప్పుడు తెలుగు, హిందీ సినిమాలు విరివిగా చూసేవాణ్ణి. ఇప్పుడు ఆంగ్ల సినిమాలు మాత్రం చూస్తుంటాను.

ప్ర: మీకు మరో కలం పేరు ఏదైనా వుందా?

జ: అప్పుడప్పుడు 'పునర్వసు' అనే పేరు కూడా వాడు తూంటాను.

ప్ర: మీ హాబీ ఏమిటి ?

జ: తీరిక దొరికినపుడల్లా హాయిగా కూర్చొని పుస్తకాలు చదవడమే.

ప్ర: మీ అభిమాన రచయిత ఎవరు?

జ: ఆంగ్లంలో విలియమ్ సారోయాన్. తెలుగులో గుడిపాటి వెంకటా చలం.

ప్ర: మీ స్వస్థలం ఏమిటో చెబుతారండీ?

జ: పలూరు, పశ్చిమ గోదావరి జిల్లా.

ప్ర: మీ వయస్సు?

జ: నలభై ఏడు.

ప్ర. సంతానం వున్నా రనుకుంటాను?

జ: నలుగురు అబ్బాయిలు. ఇద్దరు అమ్మాయిలు.

ప్ర: రాజకీయాలలో మీకు ప్రవేశముం దాండీ?

జ: ఇంటరెస్టు వుంది. ఇంటర్ ఫియరెన్సు లేదు.

ప్ర: మూడవ ప్రపంచ యుద్ధ భయాన్ని రేకెత్తించిన 'బంగ్లాదేశ్' సమస్యపై మీ అభిప్రాయ మేమిటి?

జ: మన భారత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి ఈ విషయంలో చూపించిన చాకచక్యం, రాజనీతి నన్ను ముగ్ధున్ని కావించింది. ప్రపంచంలో మరే నాయకుడూ చేయలేని పనిని ఆమె సాధించారు. మన రక్షణ దళాల పై మన ప్రజ లుంచిన నమ్మకం కూడా తగిన ప్రతిఫలాన్నే పొందింది.

ప్ర: సాధారణంగా రేడియోలో డిటెక్టివ్ నాటికలు అతి తక్కువగా వినిపిస్తుంటాయి. ఎందుకు?

జ: ఈ ప్రశ్నకు సమాధానం రేడియో అధికారులే చెప్పాలి.

ప్ర: ఇప్పటి వరకు మీరు ఇంచుమించు ఎన్నికథలు వ్రాసి వుంటారు?

జ: పత్రికలో వ్రాసినవి సుమారు రెండు వందల కథలుంటాయి. అంతేగాక, నాలుగు నాటకాలు, మూడు నాటికలు, ఒక నవల వ్రాశాను. రేడియోకు ముప్పైకి పైగా నాటికలు వ్రాశాను.

ప్ర: మీ వృత్తి?

జ: సికింద్రాబాద్‌లో వున్న రైల్వే హెడ్ క్వార్టర్స్ ఆఫీసులో ఉద్యోగం.

ప్ర: మీ అభిప్రాయంలో ఈ డిటెక్టివ్ సాహిత్యం

సమాజ శ్రేయస్సుకు ఏవిధంగా ఉపయోగ పడుతుందంటారు?

జ: దీనిని ఉపయోగించే పద్ధతిని బట్ట, వయస్సును బట్టీ, చదివి అర్థం చేసుకొనే విధానాన్ని బట్టి వాటి ప్రయోజనాలు మారుతుంటాయి. ఇంతకంటే ఎక్కువగా చెప్పలేను.

ప్ర: చాలా మంది పెద్దలు డిటెక్టివ్ సాహిత్యం పై దురభిప్రాయాన్ని ప్రకటిస్తూంటారు ఇది సమంజసమేనా? మార్చాలంటే ఏం చేయాలి?

జ: పెద్దల అభిప్రాయాన్ని మనం మార్చలేం. ఈ పెద్దల్లోనే వంగ సాహిత్యం నుండి తెలుగులోకి చక్కటి డిటెక్టివ్ సాహిత్యాన్ని అందించిన వారు చాలా మంది వున్నారు. నేటి ప్రముఖ రచయిత లందరూ ఒకప్పుడు ఈ సాహిత్యంలో కూడా కొద్దో గొప్పో కృషి చేసిన వారే. పాశ్చాత్య రచయిత లందరూ కొద్దోగొప్పో ఈ డిటెక్టివ్ సాహిత్యంలో కృషి చేయనిదే తమ సాహితీ సేవకు పరిపూర్ణత చేకూర్చ లేదనుకుంటారు. మన కృషి మనం సవ్యంగా చేస్తే సాఫల్యత అదే చేకూర్తుంది.

పది మంది వున్న గుంపు ఒకటి బాగా తాగి, జోగుతూ అర్థ రాత్రి వేళ ఒక ఇంటి ముందు ఆగింది. వాళ్ళ ల్లోనుండి ఒకడు ఇంటి తలుపులు తట్టాడు. ఒక స్త్రీ తలుపు తెరిచింది.

"సుబ్బారావ్ ఇల్లేనాండి?" అడిగాడు తాగుబోతు.

"అవునండి!"

"మీరు సుబ్బారావ్ గారి శ్రీమతి గారేనా?"

"అవునండి!"

"అయితే మా పది మందిలోనూ సుబ్బారావ్ ఎవరో వెతికి కనుక్కోండి. మిగిలిన వాళ్ళం మా ఇళ్ళకు వెళతాం" అన్నాడు వాడు మరీ జోగుతూ.

ప్ర: మీవి ఏవైన నవలలు వెలువడ్డాయా అండీ?

జ: డిటెక్టివ్ నవలలు ఏవీ లేవు. ఒక సాంఘిక నవల 'అంతర్యాలు' వెలువడింది. ప్రపంచ మన్ననల నందుకొన్న రష్యన్ నవల 'క్రైమ్ అండ్ పనిష్మెంట్' తెలుగులోకి 'నేరమూ—శిక్షా' అనే పేరుతో తర్జుమా చేశాను. నేను వ్రాసిన కథలు కూడా మూడు సంపుటాలుగా వెలువడ్డాయి. 'నేరము-శిక్ష', 'వారసురాలు' అనే నాటకాలు కూడా వెలువడ్డాయి.

ప్ర: శివంగారూ. డిటెక్టివ్ సాహిత్యానికి శృంగారం అవసర మంటూరా?

జ: నిజానికి ఈ సాహిత్యంలో శృంగారంతో అవసరమే లేదని నా అభిప్రాయం. అయితే సందర్భాన్ని బట్టి హద్దులు దాటకుండా ఉపయోగిస్తే బాగానే వుంటుంది.

ప్ర: ఒక రచయితగా మీ అనుభవాలు ఏమైనా చెబుతారా?

జ: అనుభవాలు చెప్పడానికి చాలా వున్నాయి. అయితే స్థలాభావం, కాలాభావం నన్ను ఇంతటితో ఆపేస్తోంది. ఒక రచయితగా రాణించాలంటే దానికి తగ్గ అనుభవం, లోకజ్ఞానం, కృషి బాగా వుండాలి.

ప్ర: శివంగారూ, 'అపరాధ పరిశోధన' పాఠకులకు, యువ రచయితలకు మీరిచ్చే సలహా ఏమిటి?

జ: ఏ రచన చదివినా అది ఇతరుల చేత ఆలోచింప చేసి ఉన్నత అభిరుచుల్ని పెంపొందించేదిగా వుండాలి. వాటికిసరి యైన కృషి చేయ వలసిందిగా యువరచయితలను కోరుతున్నాను.

పాఠకులందరికీ నా నూతన సంవత్సర శుభాభినందనలు.

RIA..

ట్రిక్కులో తమాషాలు

బ్లాక్ మెయిలింగ్!!

(మొదటి బహుమతి రు. 10—లు పొందిన రచన)

"ఒరే, కైలాసం! ఉపాయం తట్టిందిరా," అన్నాడు వైకుంఠం.

"ఏమిటిరా?" ఆత్రంగా ప్రశ్నించాడు కైలాసం.

"బజారుకు వెళ్ళి పసి పిల్లల్ని పట్టుకొచ్చి, వాళ్ళ తండ్రి అడ్రసు తెలుసుకుని, ఇరవై వేల రూపాయలిస్తే గాని, మీ కొడుకుని ఇవ్వం అని ఫోను చేసి ......" వైకుంఠం చెప్పే మాటని పూర్తి చేయనివ్వ లేదు కైలాసం.

"ఓయ్ వైకుంఠం! నీ బుర్ర అమోఘంరా" అంటూ వైకుంఠాన్ని కావలించుకున్నంత పని చేశాడు.

ఇన్నాళ్ళకు డబ్బు సంపాయించే మార్గం దొరికిందని సంబర పడ్డా రిద్దరూ.

మిత్రు లిద్దరూ కూడబలుక్కుని, బజారుకి వచ్చారు. రిక్షాలో మెయిన్ రోడ్డుకు వెళ్ళి, ఒక సెంటరులో నిలబడ్డారు. కైలాసం రూపాయి పెట్టి మిఠాయి కొన్నాడు.

ఇంతలో ఒక పిల్లవాడు అటుగా వచ్చాడు. వయస్సు పదేళ్ళు ఉంటుంది. ఎర్రగా, బొద్దుగా ఉన్నాడు. తెల్లని చొక్కా తెల్లని లాగూ వేశాడు. ముద్దొస్తున్నాడు.

"కైలాసం. అలాంటి వాడేరా మనకావలసింది" గుటకలు మింగాడు వైకుంఠం.

వెంటనే కైలాసం ఆ పిల్లవాణ్ని దగ్గరకు పిలిచాడు.

అతను "ఏమిటి" అంటూ దగ్గరకు వచ్చాడు.

కైలాసం మిఠాయి తింటూ "ఏం బాబూ, ఇంత రద్దీలో ఒక్కడివీ వెళ్ళుతున్నావు?" అని అడిగాడు.

ఆ పిల్లవాడేమీ సమాధానం చెప్ప లేదు. అతని దృష్టంతా కైలాసం చేతిలోని మిఠాయి మీదే ఉంది. అది గమనించి నవ్వుకున్నారు మిత్రులు.

"ఏం బాబూ మిఠాయి తింటావా?" అడిగాడు కైలాసం.

"తింటా" అన్నట్టు తలూపాడా బుడుతడు.

కైలాసం తన చేతిలోని పొట్లం అతనికి ఇచ్చి వేశాడు. ఐదు నిమిషాల్లో మొత్తం తిన్నాడతను.

"ఇంకా కావాలా బాబూ?" అడిగాడు వైకుంఠం.

"కావాలి" అన్నాడా పిల్లవాడు.

"ఇక్కడ లేదుగా. మా వెంట మా గదికి వస్తావా పెడతాం" అన్నాడు వైకుంఠం.

"ఓ! మిఠాయి పెడితే ఎక్కడికైనా వస్తా" అన్నాడు పిల్లవాడు.

కైలాసం, వైకుంఠాలు తమ రొట్టె విరిగి నేతిలో పడిందనుకుంటూ రిక్షా పిలిచారు. ముగ్గురూ గది చేరారు. ఆ పిల్లి వాణ్ణి గదిలో కూర్చో పెట్టి, మరో రూపాయి మిఠాయి తెచ్చి పెట్టారు. అతను తిన్నంత తిని, "ఇక చాలు" అని మంచి నీళ్ళు తాగాడు.

"ఇప్పుడు చెప్పు బాబూ, మీ నాన్న గారి పేరే

మిటి!" అని అడిగాడు వైకుంఠం.

"నాకు తెలియదు" సమాధాన మిచ్చాడు ఆ పిల్లవాడు.

ముఖాముఖాలు చూచుకున్నారు మిత్రులు.

"పోనీ ఏం పని చేస్తుంటారో తెలుసా?"

"నాకు తెలియదు"

"పోనీ ఎక్కడ ఉంటాడో తెలుసా?"

"నాకు తెలియదు"

కోప మొచ్చింది వైకుంఠానికి. కోపంగా అడిగాడు.

"పోనీ బ్రతికి ఉన్నాడో చచ్చాడో తెలుసా"?

వైకుంఠం గద్దింపులకు దడిచాడు పిల్లవాడు.

"అదీ తెలియదండీ" అన్నాడు భయంగా.

మిత్రు లిద్దరూ బిక్క మొఖా లేశారు

"మీ అమ్మగారి విషయం తెలుసా నాయనా?" లాలనగా అడిగాడు కైలాసం.

"అది గూడా తెలియదండీ" సమాధాన మిచ్చాడు.

"అసలు నువ్వు ఎవరింట్లో ఉంటున్నావు బాబూ"

"ఇల్లు కాదండీ"

"ఆఁ... ఏమిటి?" ముఖం చిట్లించాడు కైలాసం.

"అనాథ శరణాలయం. బాపూజీ అనాథ శరణాలయం లేదూ ? అక్కడ ఉంటున్నాను" అభినయిస్తూ సమాధాన మిచ్చాడు బుడుతడు.

గుడ్లు వెళ్ళబెట్టారా మిత్ర ద్వయం.

ఆ వెళ్ళబెట్టిన కళ్ళ ముందు ఆ పిల్లవాడి కోసం రిక్షా ఛార్జీలతో సహా ఖర్చు పెట్టిన నాలుగు రూపాయలూ గిర గిర తిరిగాయి!

—జంపని రామమోహనరావ్, నారాకోడూరు.

సహాయం ?

(రెండవ బహుమతి రు. 5/-లు పొందిన రచన)

"దయామయుడైన డిటెక్టివ్ సుబ్బారావు గారేనా, మాట్లాడేది!" అవతల వైపు నుండి ఒక స్త్రీ, ఫోనులో అంది.

"అవును నేనే! ఏం కావాలి?" తనను దయామయుడైన డిటెక్టివ్ అన్నందుకు తెగమురిసి పోతూ అడిగాడు.

"మీరు నాకు ఒక సహాయం చేయాలి"

"యస్, ష్యూర్! నా శక్తి మేరకు చేస్తాను" అన్నాడు డంబాచారి సుబ్బారావు.

"ఇప్పుడు నేను చాలా కష్టాల్లో ఉన్నానండి."

"ఐతే నేను చేయవల్సిన సహాయం ఏమిటి?"

"ఒక ఐదు వందల రూపాయలు అరువుగా యిప్పిస్తే...?"

"ఆఁ... దిస్ ఈజ్ రాంగ్ నెంబర్" అంటూ ఠక్కున ఫోన్ పెట్టేశాడు డిటెక్టివ్ సుబ్బారావు దిగ్రేట్.

—సముద్రాల ఓంకార్, వరంగల్.

ప్రమాదం ?

టీచరు :- ఒరే, మోహన్! అరటాకు ముల్లుపై పడ్డా ముల్లు అరటాకుపై పడ్డా అరటాకు కే ప్రమాదం. అలాటిందే ఓ సామెత చెప్పరా?

విద్యార్థి:- పాక్ ఇండియా పై దాడిచేసినా, ఇండియా పాక్ పై దాడిచేసినా పాక్ కే ప్రమాదం సార్!

—బి. సునీతాదేవి, ఇంధల్వాయి.

'ది గ్రేట్ అసిస్టెంట్ డిటెక్టివ్!'

"డైరీలో లేదు. ఎక్కడ పెట్టావో సరిగా గుర్తుకు తెచ్చుకోరా బాబు! అది నా మొదటి కేసుకు వచ్చిన ఫీజు!" క్రొత్తగా పెట్టుకొన్న తన అసిస్టెంట్‌తో దీనంగా అన్నాడా డిటెక్టివ్.

"నిజంగా సార్! మన క్లయింట్‌గారు ఫీజుగా పది రూపాయల నోటు నా చేతి కివ్వగానే, ఈ టేబుల్ మీద వున్న మీ డైరీలో పెట్టాను. ఇంకా సరిగ్గా చెప్పాలంటే 71—72 పేజీల మధ్య పెట్టాను. మరింతలోనే ఏమయిందో?" ఆశ్చర్యంగా, అమాయకంగా అన్నాడా అసిస్టెంట్. చటుక్కున ఏదో గుర్తువచ్చిన వాడిలా డైరీలో పరీక్షగా చూసి మరుక్షణం ఉద్రేకంతో ఊగిపోయాడు డిటెక్టివ్.

"రాస్కెల్! నాకే టోపీ వేద్దామనుకున్నావా?" అంటూ తన అసిస్టెంట్ జేబులో ఉన్న పది రూపాయల నోటు లాక్కుని, తన్ని, బయటకు గెంటేశాడు.

71—72 పేజీలు ఒకే కాగితానికి ఇరు వైపులా వున్నాయి! అదే క్రయింలో తమాషా!!

—సి. హెచ్. దుర్గావరప్రసాద్, విజయవాడ.

సూపర్ డిటెక్షన్!!

(రైలులో)

ఒకతను:- ఏమండీ? మీరు టికెట్టు తీసుకోలేదు కదూ.......?

రెం. అతను:- అవును. మీరెలా కని పెట్టినారు?

ఒకతను:- మరేం లేదు టికెట్టు కలెక్టర్ మూడు

సార్లు రాగానే మీరు మూడు సార్లూ లా వెట్రిలోనికిపోయి బయటికి రావడం జరిగింది. అందుకని!!

—డి. రమేష్, హన్మకొండ.

అచ్చిరాని కాలం :

రైలు తెనాలి స్టేషను నుండి నెమ్మదిగా కదిలింది. ఇన్స్పెక్టర్ సురేంద్ర తన కంపార్ట్మెంటులోకి ఆదరా, బదరా ఎక్కిన వ్యక్తి కేసి చూశాడు. అతనెక్కడో చూశా ననిపించింది కాని ఎక్కడో ఏ సందర్భంలోనో గుర్తుకు రాలేదు.

సురేంద్ర గుంటూరులో ఎస్.ఐ. గా పని చేస్తున్నాడు.

ఇప్పుడు తన భార్య ప్రసవ మయిందని కబురందుకొని ఒక వారం రోజులు సెలవు పెట్టి తెనాలి వచ్చాడు. మళ్ళీ డ్యూటిలో జాయి నవటానికి తిరిగి వెళ్ళుతున్నాడు.

ఆ వ్యక్తి సురేంద్ర కేసి చూసి నవ్వి, "ఎక్కడ దాకా వెళ్ళు తున్నారు?" అని ప్రశ్నించాడు.

"గుంటూరు" అన్నాడు సురేంద్ర.

"అక్కడ ఏం చేస్తుంటారు?" అని తిరిగి ప్రశ్నించాడు అతను.

సురేంద్ర సమాధాన మిచ్చాడు.

ఆ తరువాత సంభాషణ దొంగల మీదకు మళ్ళింది.

"ఒకసారి, ఒక దొంగ మా పోలీసు శాఖకు దొరకకుండా ముప్పుతిప్పలు పెడుతున్నాడు. ఎప్పుడో ఒకసారి అతని ఫొటో చూశాను. ఒకసారి విజయవాడలో అతన్ని మారు వేషంలో చూశాను. అంతే! అతన్ని వెంటనే గుర్తించి బంధించాను" అని సగర్వంగా ఇన్స్పెక్టర్

సురేంద్ర తన పరిశోధన గురించి చెప్పాడు.

అంతలో ఆ వ్యక్తి సురేంద్రకు ఒక సిగరెట్టు ఆఫర్ చేశాడు. దాన్ని తీసుకొని వెలిగించాడు సురేంద్ర. తరువాత నెమ్మదిగా నిద్రలోకి జారి పోయాడు.

సురేంద్ర నెమ్మదిగా కళ్ళు విప్పాడు. రైలు గుంటూరును సమీపించ బోతున్నది. ఎదురు సీటులోకి చూశాడు కాని, ఆ వ్యక్తి లేడు. మధ్య ఏదో స్టేషనులో దిగి ఉంటా డనుకొని తన పెట్టెను సీటు క్రింద నుండి తీయ బోయాడు. కాని పెట్టె లేదు.

అనుమానంతో జేబు తడుము కొన్నాడు. తన పర్సు కూడా లేదు.

ఇదంతా ఆ వ్యక్తి పనే అయి ఉంటుంది. తామిద్దరు తప్పితే పెట్టెలో ఇంకో కళ్ళు ఎక్క లేదు. తనకు మత్తు మందు ఉన్న సిగిరెట్టు ఇచ్చి తన వస్తువులు దొంగిలించాడని గ్రహించాడు. చేసేదేమీ లేక చొక్కా మడతలో పెట్టినందుకు టికెట్టన్నా దక్కిందని సంతోషపడుతూ లేచాడు.

మార్నాడు సురేంద్ర డ్యూటిలో జాయినవటానికి వెళ్ళాడు.

అతని కళ్ళు అప్రయత్నంగా ఎదురుగా ఉన్న నేరస్థుల ఆల్బంలో ఒక ఫొటో మీదకు వెళ్ళాయి.

ఆ ఫొటోలో వ్యక్తి ఇటీవలే ఒక బ్యాంకు దొంగతనం చేసి తప్పించుకు పోతూ, ఇద్దర్ని హత్య చేసాడు. అతన్ని పట్టుకొన్న వారికి రు. 10,000లు బహుమతి కూడా ప్రకటించారు. అతన్ని పట్టు కోవటానికి పోలీసు శాఖ తీవ్రంగా ప్రయత్నిస్తున్నది.

ఆ ఫొటోలోని వ్యక్తే, తనకు రైలులో తారసిల్లిన

ముఖచిత్ర వ్యాఖ్యల పోటీ

(బహుమతి రు. 20/-లు)

ఈ నెల ముఖచిత్రాలను (1. అట్ట మీద బొమ్మ 2. అట్ట చివరి బొమ్మ) పరిశీలించండి. ఆ రెండు ముఖచిత్రాలకు సంబంధం వుండేటట్లుగా ఒక్క మాటలో గాని, చిన్న వాక్యంలోగాని వ్రాసి, యీ నెల 15వ తేదీలోగా "అపరాధ పరిశోధన, నారాయణ గూడ, హైద్రాబాద్-29" చిరునామాకు చేరేటట్లు పంపండి.

ఒక్కొక్కరు ఎన్ని వ్యాఖ్యలైనా పంపవచ్చు.

మాకు వచ్చిన వ్యాఖ్యలలో, అత్యుత్తమమైన వ్యాఖ్యకు రు. 20-00లు విలువచేసే ప్రముఖ రచయితల డిటెక్టివ్ నవలలు బహుమతిగా పంపుతాము.

ఈ విషయంలో ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపబడవు. తుది నిర్ణయం సంపాదకులదే. ఫలితాలు వచ్చే సంచికలో ప్రకటిస్తాము.

——×——

జనవరి '72 నెల పోటీ ఫలితాలు:

జనవరి '72 నెల "అపరాధ పరిశోధన" ముఖచిత్రాలకు బహుమతి పొందిన వ్యాఖ్య.

పడతిని చెరచలేవు !

పరుగు తీయలేవు!!

పంపినవారు: శ్రీ యం. శంకర రెడ్డి, కేరాఫ్ బ్రాందీషాపు, బెల్లంపల్లి పోస్టు, అసిఫాబాద్ తాలూకా, ఆదిలాబాద్ జిల్లా.

పై విజేతకు యీ నెలాఖరులోగా బహుమతి పుస్తకాలు అందజేయబడతాయి.

వాడని గుర్తు పట్టడానికి ఇన్స్పెక్టరుకు ఎంతో సేపు పట్ట లేదు. పాపం, పూర్ ఇన్స్పెక్టర్!

—వి. సుధీర్, గుంటూరు.

'బంగ్లా దేశ్'

అమాయకుడైన కొడుకు తండ్రితో—

కొడుకు: బంగ్లా దేశ్ అంటే ఏమిటి నాన్నా?

తండ్రి: ఆ ఊరిలో బంగ్లాలు బాగా వున్నాయి. అందుకే దానిని బంగ్లాదేశ్ అంటారు.

—వాలి లక్ష్మణరావు, హన్మకొండ,

ఎత్తుకు పైఎత్తు!?

క్రొవ్వొత్తి గ్రుడ్డి వెలుగులో సోఫాలోని శివ పాదం నవ్వుతున్నాడు. అది నవ్వు కాదు. విషపు నవ్వు.

ప్రసాద్ కోపంతో "మిష్టర్ శివపాదం! ఇన్నాళ్ళూ స్నేహితులుగానే మసలుతున్నాము. అంత మాత్రము చేత నీ అసలు స్వరూపం తెలీదనుకోవడం పొరపాటు. నాకు లాటరీలో రెండు లక్షలు రావడం, నాకూ రంగనాథం భార్య దమయంతికి మధ్య మొదటి నుండి సాగుతున్న ప్రేమకలాపం నీకివాళ తెలిసిపోవ డం— నీ గత జీవితం తెలిసిన వాళ్లో అనుమానం మొల కెత్తదూ! ధనదాహానికి అంకితమైన నువ్వు నన్ను మాత్రం వదలుతావా? నా రహస్యం చావాలంటే నువ్వు కూడ చావాలి!" అంటూ పిస్టల్ తీసాడు.

అంతా వింటున్న శివపాదం మొహంలో నవ్వు క్రొవ్వొత్తితో బాటు ఆరి పోయింది—

"ఢాం!!"—

"ప్రసాద్! ..అర్ధ రాత్రి యింటికి...పిలిపించి ..."
అంతే- అంతటితో శివపాదం స్వరం ఆగి పోయింది.

ప్రసాద్ వెళ్ళి యింటి ప్రాంగణంలో గబ గబా గుంత త్రవ్వుతున్నాడు.

శివపాదం శవాన్ని పూడ్చేస్తే, తన బ్రతుకు మళ్ళా సాఫీగా సాగుతుంది. దమయంతి, తనూ హాయిగా వుండ వచ్చు

"మిష్టర్ ప్రసాద్" ఎవరో వెనుక నుండి పిలిచారు.

ప్రసాద్ హడలి పోయాడు. వెనక్కి చూశాడు.

ఆ మనిషి మొత్తం ముసుగులో వున్నాడు. చేతిలో పిస్టల్ మెరుస్తున్నది. "శివపాదంతోసహా నీహత్యానేరాన్ని పూడ్చి వేయా లనుకోవడం చాలా పొర బాటు. దమయంతికి నీకూ వున్న సంబంధముతో బాటు, నీవు హంతకుడివై పోయావన్ననగ్న సత్యం తెలుసు.నదు." అన్నాడు.

ఇది తనకు పరిచయమైన స్వరమే అనుకుంటూనే "ఎక్కడికి?" అన్నాడు.

"నీ బ్రతుకు పోలీసు చేతుల్లో కుళ్ళి పోకూడదను కుంటే, లక్ష రూపాయ లివ్వు" అన్నాడు ఆగంతకుడు.

ప్రసాద్ గతుక్కు మన్నాడు.

తప్పదు. వీడు శివపాదం తాతలా గున్నాడు. ఆగంతకుడు ప్రసాద్ చేత ఇనపెట్టె తెరిపించి లక్ష రూపాయలు తీసుకున్నాడు.

"శివపాదం శవం మాయం చేశాను. యిక నీవు త్రవ్వుతున్న గుంటను బధ్రంగా పూడ్చేసెయ్? యిక వస్తా!" అంటూ ఆగంతకుడు వెళ్ళి పోయాడు.

మరునాడు క్లబ్బులో ప్రవేశించిన ప్రసాదుకు

పేకాటాడుతున్న శివపాదం కనిపించగానే తన కళ్ళను తనే నమ్మలేక పోయాడు.

ఆందోళనతో వున్న ప్రసాదును ప్రక్కకు పిలిచి శివపాదం నవ్వుతూ ఇలా చెప్పాడు.

"నీకు లాటరీలో రెండు లక్షలు రావడం, రమ యంతి సంబంధం నాకు తెలిసిందని నీకు తెలియడం, నీవు నా మీద కక్షకట్టడం, అందులో అర్ధరాత్రి నన్ను పిలవడం పిచ్చివాడా! బుల్లెట్ ప్రూఫ్ ధరించకుండా ఎలా వస్తా ననుకున్నావ్? పద. పేకాడుదాం!!"

—బుల్లోడు, హైద్రాబాద్.

జేబు దొంగలు!!

60 మైళ్ళ స్పీడులో మోటర్ సైకిల్ మీద వెళ్ళు తున్న డిటెక్టివ్ విజచయంద్ర సడన్ బ్రేక్ వేసి ఆగాడు.

ఎదురుగా ఒక సూట్ వాలా పరుగెత్తుకు వస్తు న్నాడు. వెనుక మరో యిద్దరు పరుగెత్తి వస్తూ "పట్టు కోండి. జేబు కొట్టేసి పారి పోతున్నాడు" అని అరుస్తు న్నారు.

వెంటనే డిటెక్టివ్ విజయచంద్ర మోటర్ సైకి ల్‌కు స్టాండు వేసి, అమాంతం ఎదురుగా వస్తున్న వ్యక్తిని వాటేసుకున్నాడు. అతడు విదిలించి పారి పోవా లని చూచాడు. కాని విజయచంద్ర బలమైన హస్తాల నుండి తప్పించుకోలేక పోయాడు.

ఇంతలో వెనుక వస్తున్న యిద్దరూ సమీపించారు. ఆ దొంగను వారికి అప్పచెప్పాడు. వాళ్ళిద్దరూ విజయ చంద్రకు కృతజ్ఞతలు తెలిపారు. విజయ గర్వంతో తిరిగి

మోటార్ సైకిల్ స్టార్ట్ చేసి ముందుకు సాగి పోయాడు విజయచంద్ర. వాళ్ళు ముసి ముసిగా నవ్వుకుంటూ వెళ్ళి పోయారు.

ఒక హోటల్ ముందాగి, టిఫిన్ చేసి బిల్ చెల్లించు టకు జేబులో చేయి పెట్టి చూచాడు విజయచంద్ర. పర్సు లేదు. అంతేకుప్పలా కూలి పోయాడు.

—విశ్వామిత్ర, నెల్లూరు.

అదృష్టవంతుడు !

"మా నాన్న ఎప్పుడూ ఈల వేసుకుంటూ పని చేస్తాడు తెలుసా?"

"ఎప్పుడూ సంతోషంగా వుంటాడు కాబోలు! అదృష్ట వంతుడు."

"కాదు! మా నాన్న ఒక ట్రాఫిక్ కానిస్టేబుల్"

—ఎమ్. జయంత్, సికింద్రాబాద్-26.

పరీక్ష

ఏ.సి. గారు సమర్థుడైన ప్రైవేట్ డిటెక్టివ్ కొరకు వెదక సాగారు. క్రొత్తగా బోర్డు కట్టిన ప్రైవేట్ డిటెక్టివ్ పాపారావు గారిని పిలిపించారు

ఏ.సి. గారు పాపారావు గారిని ఓ హత్యా ప్రదేశానికి తీసుకొని వెళ్ళి ఆ హత్యా కేసుని పరిష్కరించ మన్నాడు.

అక్కడ ఒక వ్యక్తి రక్తపు మడుగులో పడి యున్నాడు. ఆ వ్యక్తి బోర్లా పడి యున్నాడు. వీపులో కత్తి దిగబడి యుంది. ఆ ప్రదేశమంతా రక్తంతో నిండి పోయింది.

ప్రవేట్ డిటెక్టివ్ పాపారావు గారు ప్రదేశాన్ని క్షుణ్ణంగా పరిశీలించ సాగారు హతుని జేబులో వెది కాడు. పర్సు దొరికింది. దానిలో మూడు వదులు కొంత చిల్లర వుంది.

ఫోటోగ్రాఫర్లను పిలిపించి ఫోటోలు నలుమూలల నుండి తీయించాడు.

అంతలో ఓమూలగా కాశీమార్కు చుట్ట కాలుతూ ఉండడం చూశాడు. చటుక్కున ఆ చుట్టను జేబులోనికి దోపాడు. వేరె క్లూస్ ఏవీ దొరక లేదు, పాపారావుకు. ఇంట్లో ఉన్నవారినందరిని తిరిగి తిరిగి ప్రశ్నించాడు. కాని వారి వల్ల ఏమీ ఉపయోగం లేకపోయింది.

"సార్ రెండు రోజులు గడువు యివ్వండి. హంత కున్ని నా శాయశక్తుల ప్రయత్నించి పట్టిస్తాను." అని చెప్పి అచ్చట నుండి నిష్క్రమించాడు.

డిటెక్టివ్ పాపారావుగారి పరిశోధన ప్రారంభ మయింది. కాశీ మార్కు చుట్ట కేవలం ఒక కిష్టయ్య కొట్టులో అమ్ముతున్నట్టుగా తెలుసు కున్నాడు. కిష్టయ్యను వాకబు చేయగా, ఆ చుట్ట తాను ప్రత్యేకంగా గంగులు కొరకు తెప్పించు చున్నట్టుగా, గంగులు తప్ప మరెవ్వరూ కాల్చరన్నట్టుగా రూఢీగా చెప్పాడు కిష్టయ్య

డిటెక్టివ్ పాపారావు గారు. హంతకుడు చిక్కా డని సంతోష పడి పోయాడు. చివరికి ఏలాగునో గంగు లుని పట్టుకుని, ఏ.సి దగ్గరకు తీసు కెళ్ళి జరిగిన దంతా వివరంగా చెప్పాడు. తన తెలివికి తనే మురిసి పోతూ,

"సార్, వీడే హంతకుడు సార్! వీడి వేషం చూస్తుంటే ప్రాణాలు తీసె బంటులా కనబడు తున్నాడు" అన్నాడు రొప్పుతూ.

ఏ.సి. గారు చిన్నగా నవ్వాడు. "మీ పరిశోధన భలే గా వుంది. అసలు హాతుడు చ స్తే గదా? మీరు హంత కున్ని పట్టుకునేది. అదంతా యాక్ట్. కేవలం మీకు మనిషి చనిపోయినదీ, లేనిదీ తెలువదే! మీరు ఇక విదేశాలకు వెళ్ళి మాకు కావల్సిన ముఖ్యమైన పత్రాలను సంపా యించు కొస్తారు?" అన్నాడు ఏ.సి. నిరాశగా.

ప్రవేట్ డిటెక్టివ్ పాపారావు గారి ముఖం పాపం పాలిపోయింది.

—పి. అశోక్ రెడ్డి, నిజామాబాద్.

ది గ్రేట్ డిటెక్షన్ !!

ది గ్రేట్ డిటెక్టివ్ దిగంబరస్వామి, అసిస్టెంట్ అప్పల స్వామి, ఇద్దరూ తలలు పట్టుకుని కుర్చీలలో కూర్చున్నారు.

బోర్డు కట్టి ఆరు నెలలైనా ఒక్క కేసైనా రాలేదు. ఏం చేయాలో తోచక బుర్రలు బద్దలు కొట్టుకుంటున్నారు.

ఇంతలో బయట టక టక మని వినిపించింది. ఇద్దరు సర్దుకుని కుర్చీలో కూర్చున్నారు. పనిలో బిజీగా వున్న వారిలా ఏవో ఫైళ్ళు(పాతవి) తిరగేస్తూ గంభీరంగా కూర్చున్నారు. ఓ ముసలావిడ చేతి కర్ర టక టక లాడించు కుంటూ వచ్చింది.

"డిటెక్టివ్ లు ఎవరు నాయనా?" అంది లోపలికి వచ్చి. ఇద్దరు ముఖాలు చూసుకున్నారు.

"మేమేనమ్మా, ఏం కావాలి" అన్నాడు దిగంబర స్వామి.

"మీరు పరిశోధించాలి...?"

ఆ మాట వింటూనే ఇద్దరు ఉలిక్కిపడి "రండమ్మా" అంటూ ఆవిడను పట్టుకొచ్చి కుర్చీలో కూర్చోబెట్టారు.

"ఇప్పుడు చెప్పండి ఏం జరిగిందో....?"

"నిన్నేమో, నేను పాత చీర, చిరుగు చీర, కుడుతున్నాను సూదితో. ఆ సూది మా మామగారి తండ్రిగారికి ఆయన తండ్రిగారి తండ్రిగారు కొనిచ్చారట. అప్పట్నుంచి ఇప్పటి వరకి ఆ సూది వేము వాడుకుంటున్నాము. ఆ విధంగా ఆ సూది తర తరాలుగా మా ఇంట్లోనే వుంటూ వచ్చింది".

"ఆఁ...సూది... సూదా...?" డిటెక్టివ్ లిద్దరూ ఆశ్చర్యంతో నోర్లు తెరిచారు.

"అవునయ్యా. సూదంటే మీకు నవ్వులాటగా వుందా?" కోపంగా అరిచిందావిడ!

"అబ్బెబ్బే... లే...లేదండి.. చెప్పండి?"

"ఆఁ... ఎందాక వచ్చాను..."

"ఖర్మరా నాయనా" అంటూ తల బాదుకున్నారు. గట్టిగా ఏమైనా అంటె లేక లేక వచ్చిన ఒక్క కేసు ఎక్కడ పోతుందో అని భయపడుతూనే

"ఆఁ సూది నిన్న బట్టలు కుట్టిన తర్వాత ఎక్కడో పారేసుకున్నాను. ఇల్లంతా వెదికాను, కనిపించ లేదు. మీరు అది కనిపెట్టి ఎక్కడుందో తెచ్చి ఇవ్వగలరేమోనని మీ వద్దకు వచ్చాను."

"ఇంతకూ మీ సూది పరిశోధించి తెచ్చిమ్మంటారు. అంతేనా"

"అంతే" అంటూ లేచిందావిడ..

"మరి.... మరి... ఫీజు....?" అంటూ నీళ్ళు నములుతూ ఆమె వెంట బడ్డాడు అసిస్టెంట్ అప్పలస్వామి.

"ఫీజు ఎంటయ్యా.. 40 పై. ఇస్తాను..."

"కనీసం 75 పై. అయినా ఇవ్వండి" ప్రతిమాలారు డిటెక్టివ్‌లు.

"కుదరదయ్యా! అంతకు మించి ఒక్క పైసా ఇవ్వను."

"అమ్మమ్మ, కనీసం యాభై పైసలైనా ఇవ్వండి" అన్నారు ఇద్దరూ ఏడుపు ముఖాలతో.

"సరే"

"అడ్వాంస్" నసిగాడు దిగంబరస్వామి.

"ఈ పది పైసలు వుంచండి" అంటూ చెల్లని బిళ్ళ ఒకటి అతని చేతిలో వుంచింది.

డిటెక్టివ్‌లు నల్ల మొఖాలేసుకొని ఆ బిళ్ళ అందుకుని, "మామ్మగారు, నిన్న మీరు చీర కుడుతు వుండగా మీ వద్ద ఎవరైనా వున్నారా?" అడిగాడు దీనంగా.

"ఆఁ నా పద్నాల్గవ మనవడు నా ప్రక్కనే కూర్చున్నాడు"

లక్షాధికారి లక్ష్మయ్య ఒక చిన్న నేరం మీద అరెస్టు అయ్యాడు.

జడ్జి కేసు విచారించి వందరూపాయలు జరిమానా లేకపోతే పదిరోజుల జైలు శిక్ష నిర్ణమించాడు. లక్ష్మయ్య జైలు శిక్షకు అంగీకరించాడు.

"అయినా నీకు డబ్బుకు ఏం కొరత? లక్షాధికారివి జరిమానా కట్టి ఇంటికి పోరాదూ?" జడ్జి ప్రశ్నించాడు.

"అవుననుకోండి. అయితే వంటవాడు పదిరోజులు శెలవు పెట్టి నిన్ననే వెళ్ళాడు. కొత్త వాళ్ళెవరూ దొరక లేదట. అందుకని పాతవాడు వచ్చేంతవరకు నా భార్యే వంట వండుతుందట....." నసిగాడు లక్షాధికారి!

"సరే. రేపీపాటికి మీ సూది వెదికిస్తాము" అన్నారు.

ముసలావిడ వెళ్ళి పోయింది

సాయంత్రం డిటెక్టివ్ లిద్దరూ పరిశోధించడానికి గాను ఆ మామ్మ గారి ఇంటికి వెళ్ళారు.

ఇరవై మంది మామ్మ గారి మనవల్లో 14 వ వాడిని పట్టుకునే సరికి తల ప్రాణం తోకకు వచ్చింది. వాడిని లాలించి, బుజ్జగించి అడిగితే సూది మురుగు కాలువలో వేశానన్నాడు వాడు. వాడు అలా అనక పోయినా వాడి భాషకు అలాగే అర్థం చెప్పుకున్నారు. మురుగు కాలువ చాల లోతుంది. అయినా తప్పదుగా? అప్పలస్వామి కాలువలో గొంతు వరకు దిగిపోయాడు. మట్టినంతా దిగంబరస్వామి పైకి తీసుకుని అందులో సూది వెదుకు తున్నాడు. 3 గంటలు గడిచినా సూది జాడ కని పించ లేదు. బట్టలన్నీ బురద అంటుకుని నల్లగా అయ్యాయి. మామ్మగారి ఇంటి ముందున్న పిల్లలు వారిని చూస్తూ దడుసుకుని ఇంట్లో కెళ్ళి తలుపు లేసుకున్నారు. ఇద్దరూ ఇంటి కెళ్ళారు..

తెలవారుతునే ముసలావిడ మళ్ళీ వచ్చింది.

"పాపం, చాల కష్టపడ్డారులా వుంది నాయనా, నిన్న సూది కుడుతు కుడుతు అలాగే సిగలో పెట్టుకుని ఎదో పని మీద వెళ్ళాను. రాత్రి పడుకుంటె గుచ్చుకుంది. అప్పుడు జ్ఞాపకం వచ్చింది. అందుకని... మీకు... చెప్పి పోదామని..."

ఆ మాటలు పూర్తిగా వినక ముందే డిటెక్టివ్ లిద్దరూ నేల కూలారు—ఫీజు, ఒక జత బట్టలు పోయి నందుకు..

—వి. ప్రభాకరరావు, రామాజీపల్లి.

పైకి వెళ్ళు!

బిచ్చగాడు:- అయ్యా, ధర్మం బాబూ

ఇంటి ఆసామి:- ఖాళీ లేదు, అలా పై కెళ్ళు

బిచ్చగాడు:- పైకి వెళ్ళడానికి మెట్లు ఏ వైపు వున్నాయండి?

—మల్లి సూర్యనారాయణ, పుల్లేటికుర్రు.

చారుమతి-చామంతి దండ

అదొక పెద్ద మంటపం. మంటపం మధ్యలో ఒక స్టేజీ ఎంతో శోభాయమానంగా అలంకరించబడి వుంది. ఆ స్టేజీ మీద ఒక (వైణిక) విద్వాంసుడు వీణ వాయిస్తు న్నాడు. మంటపంలో వున్న శ్రోతలు ఎవరికి తోచిన కబుర్లు వాళ్ళు చెప్పుకుంటున్నారు. ఆ వచ్చిన వారిలో చారుమతి కూడా వుంది.

ఎవరో వచ్చి ఆ విద్వాంసునికి చేమంతి దండ వేశారు. ఆయన ఆ దండను తీసి వీణ సిహా తలాటానికి వేసి వీణ వాయించ సాగారు. చారుమతి వీణ మీద నుంచి దృష్టి తప్పకుండా సంగీతం వింటోంది. కచేరీ అయిపో యింది. ఆ విద్వాంసుడు స్టేజి దిగి నేరుగా చారుమతి దగ్గరకు వచ్చి యిలా అన్నాడు.

"అమ్మాయి! చారుమతీ, వీళ్ళందరి లోనూ ఎంతో శ్రద్ధగా నా చేతి కదలికలను గమనిస్తూ ఈ కచేరి విన్నది నువ్వే నమ్మా," అన్నాడు.

దానికా అమ్మాయి ఇలాగా సమాధానం చెప్పింది.

"అది కాదండీ గురువుగారూ! మీ వీణకు వేసిన

చేమంతి దండ చాలా బాగుందండీ. మీ కచేరీ ఎప్పుడౌతుందా, ఆ దండ ఎప్పుడడిగి పట్టు కెళ్దామాని అలా చూస్తూ కూర్చున్నా నండి!" అంది, చారుమతి ఆసక్తిగా చేమంతి దండ కేసి చూస్తూ అమాయకంగా.

—పమారి రాణి శ్రీకామేశ్వరి, విజయవాడ-3

అలా అనుకో-?

టీచరు:- రామూ, నీ దగ్గర అయిదు 'అపరాధ పరిశోధన' పత్రిక లున్నాయనుకో...?

రాము:- నా దగ్గర అసలే లేవు సార్!

టీచరు:. అలా అనుకో వోయ్!

రాము:- అలాగె సార్!

టీచరు.- అందులో రెండు పత్రికలు నాకిచ్చావనుకో, అయితే ఇంకా నీ దగ్గర ఎన్నుంటాయి?

రాము:- ఇంకా ఒక్కటి ఉంటుంది సార్!

టీచరు:- అదెట్లా?

రాము:- అలా అనుకోండి సార్!!

—చామల సుదర్శన్ రెడ్డి, శాలీగౌరారం.

ఆఫ్టరాల్ జేబుదొంగలు!

డిటెక్టివ్ మహావీర ఒకసారి ఒక పెద్ద ఉత్సవానికి వెళ్ళాడు. ఆ ఉత్సవానికి, అనేక ప్రాంతాల నుండి వేలాది ప్రజలు వచ్చారు. అ ప్రాంత మంతా గడ్డితో నిండిన బీడులా, ప్రజలతో క్రిక్కిరిసి ఉంది. నడవడం గూడా ఆ జన సమ్మర్దంలో కష్టంగా ఉంది.

మహావీర దృష్టి ఒక వ్యక్తి పై పడింది. అతను

తన బాల్య మిత్రుడు. బాల్య మిత్రులను చూసినా, పరిచయస్థున్ని చూచినా మహావీర పొంగి పోతాడు. తన సాహసాల్ని వాళ్ళకు వినిపించితే, అతనికి చంద్ర మండలం వెళ్ళి వచ్చినంత తృప్తి కల్గుతుందట:

కన్పించిన బాల్య మిత్రుడెక్కడ జారి పోతాడోనని, గడ్డి మొక్కల మధ్య దూసు కుంటూ పరుగెత్తే జింకలా, ఆ ప్రజా సమూహాన్ని త్రోసు కుంటూ బాల్య మిత్రుణ్ణి చేరాడు. చేరుతూనే భుజం మీద బాదాడు. బాదుతూనే "హాల్రేయ్" అని అరిచాడు.

మిత్రుడు మహావీరను గుర్తు పట్టాడు. గొప్ప సంతోషాన్ని వ్యక్తం చేయలేదు కౌగలించు కోలేదు. కుశల ప్రశ్నలు వేయలేదు. భోరున ఏడ్చాడు. ఏడుస్తూనే చెప్పాడు.

"రెండు వేల రూపాయల పర్సురా! ఆ డబ్బు నా ప్రాణం!...పోయింది. ప్రాణం ఉండగానే డబ్బు పోయింది. జేబు దొంగలు నన్ను ముంచార్రో."

మహావీర మిత్రుణ్ణి చూసి జాలి పడ్డాడు. డిటెక్టివ్ మహావీర మిత్రుడి కభయమిచ్చాడు, గయుడి కభయమిచ్చిన అర్జునుడి పోజు పెట్టి.

"విచారించకురా! నేను డిటెక్టివ్ ను. నేను చేసిన సాహస కృత్యాలు తెలుసుగా. ఒకసారి....'' ప్రవాహంలా సాగ బోయే మహావీర మాటలకు అనకట్టలా అడ్డు పడ్డాడు మిత్రుడు. "ఒకసారి సరే! తర్వాత చెప్పదువుగాని. ఇప్పటి సంగతి చూడు" అన్నాడు.

మహావీర తమాయించుకున్నాడు. "ఆఫ్టరాల్! జేబు దొంగలు. ఈ లక్షలాది ప్రజా సమూహంలో నీ

డబ్బు దొంగ లించిన వెధవ ఎక్కడున్నా క్షణంలో పట్టి తెస్తాను. నా మీద నమ్మక ముంచుకో" అన్నాడు.

మిత్రుడు స్థిమిత పడ్డాడు. "బాబ్బాబు, ఈ పరి శోధన చేసి పుణ్యం కట్టుకో! జేబు దొంగల నుండి నన్ను రక్షించు"

మిత్రుడి పరిస్థితికి జాలి పడ్డాడు మహావీర.

"అఫ్టరాల్ జేబు దొంగలు. మీ రంతా, అంటే నీలా జేబు దొంగల వలన మోస పోయే వాళ్ళంతా దద్దమ్మలు. చచ్చు దద్దమ్మలు. కాకుంటే, మనం మేలుకుని ఉన్నపుడే మరొకడు మన జేబులో చెయ్యి పెడితే కనుక్కోలేమా? హు.... మాలాటి వాళ్ళ జేబు తాకమను ఎవరినైనా? అసలు తాకలే రనుకో, తాకితే పట్టుకు నల్లిని నలిపి నట్లు నలిపేస్తాం. ఊఁ.... సరే నీ డబ్బు ఇక ఐదు నిమిషాలలో నీ దగ్గ రుంటుంది. ఐదు నిమిషాలు చాలు. ఇప్పుడు టైమెంతయింది?.. " అంటూ చేతి గడియారం చూసుకున్నాడు మహావీర. చూసుకున్న మహావీర అదిరి పడ్డాడు. చేతిన గడియారం లేదు ! గాభరాగా జేబులు తడుము కున్నాడు. పర్సు లేదు. కళ్ళ జోడు లేదు. చివరికి పెన్ను కూడా లేదు... కర్రాటలా నిలబడి పోయాడు మహావీర. నిలబడ్డ మహావీర నోటి నుండి వెలువడ్డ మాటలు.." అఫ్టరాల్!.... జే....బు... దొం..గ..లు !!".

—జంపని రామమోహనరావు, నారాకోడూరు.

మీకు తెలుసా?

(1) ప్రపంచంలో మొట్టమొదటి 'డిటెక్టివ్ బ్యూరో'ను స్థాపించినది సంస్కరణ పొందిన ఒక అమెరికన్ గజ దొంగ. అతడి పేరు విడోక్.

(2) 'సోవియట్ మిలటరీ ఇంటెలిజెన్స్'ను 'జి అర్ యు' (GRU) అంటారు.

(3) ప్రపంచ ప్రసిద్ధ నవలా రచయిత్రి అగాథా క్రిస్టీకి 1971లో DBE (Dev of British Empire) అనే అవార్డు లభించింది.

(4) డిటెక్టివ్ సాహిత్యం 1941 ఏప్రెల్ నెలలో నూరవ యానివర్సరి జరుపు కొంది.

(5) MGM అనే సినిమా సంస్థచే తీయబడ్డ 'క్రైమ్ డజన్ట్ పె' అనేచిత్రాన్ని 'ఎజుకేషనల్ పిక్చర్'గా అమెరికా ప్రభుత్వం గుర్తించింది.

(6) 'జాన్ రోడ్డ్' అనే డిటెక్టివ్ నవలా రచయిత చే ప్రవేశ పెట్టబడిన డాక్టర్ 'ప్రిస్ట్లీ' ఒక మాథమేటికల్ డిటెక్టివ్.

(7) అగాథా క్రిస్టి ఒక్క హెర్క్యూల్ పైరట్ తోనే గాక హార్లిక్విన్, మిస్. మార్‌పుల్, పార్కర్ పైన్ అనే డిటెక్టివ్ లతో గూడ డిటెక్టివ్ కథలు వ్రాశారు.

సేకరణ:

—ఐ.వి.యస్.రావ్, నర్సారావుపేట.

రక్తం చిమ్మిన రాత్రి

టెంపోనాథ్

సీరియల్

[జరిగిన కథ : 'వర్మ ఎంటర్ ప్రైజెస్' కంపెనీకి యజమాని అయిన రఘువర్మ, తన డ్రైవర్ ముకుందం ద్వారా ఒక వైద్యుని దగ్గర నుండి కొంత విషద్రావాకాన్ని తెప్పిస్తాడు. తన దగ్గరున్న ఒక విచిత్రమైన వజ్రపుటుంగరం లోకి ఆ విషాన్ని ఎక్కించి, తన స్వలాభానికై కొన్ని పథకాలను నిర్ణయించుకుంటాడు. విస్కీ ఒక కంపెనీలో గుమస్తా. ఒక రోజు అకస్మాత్తుగా అతనికో విచిత్రమైన శక్తి అబ్బుతుంది. తద్వారా అతను చెప్పేవన్నీ మంత్రించి నట్టుగా జరిగిపోతుంటాయి. అమాయకుడైన విస్కీ, పట్టుబడి పోవాలని పోలీసు ఇన్స్పెక్టర్ని కలుసుకుంటాడు. తన కబ్బిన ఆ విచిత్రమైన శక్తితో అక్కడి వారి నందర్ని రకరకాలుగా అబ్బురపరిచి అకస్మాత్తుగా కనిపించకుండా అదృశ్యమౌతాడు. బజారులో సుశీల అనే అమ్మాయిని చూసి మైమరచి, ఆమె వెంట పడతాడు. పిచ్చి వ్యామోహంలో పడి వామనరావ్ చాకచక్యం వల్ల, సుశీల గదిలో చిక్కుకుపోతాడు. —ఇక చదవండి.]

(గత సంచిక తరువాయి)

14

సుశీల 'డాడీ' అని అరిచిన అరుపుతో విస్కీకి మత్తు వదిలి పోయింది. బాధను నిగ్రహించు కుంటూ వామనరావ్ వంక చూశాడు.

తండ్రీ, కూతుళ్లిద్దరూ భయంతో నోరు వెళ్ళబెట్టి తన వంకే చూడటం గమనించగానే విస్కీకి అసలు విషయం బోధ పడింది. చటుక్కున తల త్రిప్పి జబ్బ వంక చూసుకున్నాడు. గాయంలో నుండి రక్తం కారుతోండటం కనిపించింది.

తన శరీరం తనకు మామూలుగానే కనిపిస్తోంది.

అంటే తనకున్న అదృశ్యశక్తి ఎగిరిపోయిందన్న మాట. ఆ ఆలోచన రాగానే విస్కీ పంజరంలో చిక్కుకొన్న పక్షిలా గజ గజ వణికిపోయాడు. ఆ గదిలో నుండి ఎలా బయటపడాలో అతనికి అర్థం కాలేదు.

"పిరికివాడా, మాయల మరాఠీలా వేషం వేసు కొచ్చి, మోసం చేయాలను కున్నావా? ఎవరు నువ్వు?" అని పిడుగులా ఉరుముతూ వామనరావ్ రెండడుగులు ముందుకు వేశాడు.

విస్కీ భయంతో ఒకడుగు వెనక్కు వేశాడు. పళ్ళు బిగించి పట్టుకొని, మొండి ధైర్యంతో, చటుక్కున జబ్బ లోకి దిగబడి వున్న కత్తిని కుడిచేతితో పట్టుకొని పైకి లాగాడు. కత్తి చేతికి వచ్చేసింది.

"ఆగు. అడుగు ముందుకి వేశావో ప్రాణాలు దక్కవు. నేనసలే దుర్మార్గుణ్ణి జాగ్రత్త!" అన్నాడు విస్కీ గర్జిస్తూ. కుడి చేతిని ముందుకి ఝళిపించి, వామనరావు గుండెలకు గురిపెట్టాడు.

వామనరావ్ క్షణకాలం ఆశ్చర్యపోయినా తరు వాత తమాయించుకున్నాడు. రక్తం కారుస్తూ, సగం చచ్చిపోయినట్టు కనిపిస్తున్న విస్కీ కళ్ళల్లోకి సూటిగా చూస్తూ మెల్లగా నవ్వాడు. మరో అడుగు ముందుకి వేశాడు. "యూ లిటిల్ రాస్కెల్" అన్నాడు.

విస్కీ ఇక తమాయించుకో లేక పోయాడు. ఎలా గైనా ఈ నరకంలో నుండి బయట పడవల్సిందే అను కున్నాడు. కత్తిని పైకెత్తి వామనరావు మీదకు బలంగా దించాడు. విస్కీ చేయి, వామనరావ్ అరచేతిలో ఇరుక్కు పోయింది.

అయినా విస్కీ వెనక్కు తగ్గలేదు. ఎడమ చేయి

పిడికిలి బిగించి వామనరావ్ కడుపులో గుద్దాడు. చటుక్కున కిందకు వంగి తలతో బలంగా గుండెల మీద కుమ్మాడు.

అకస్మాత్తుగా తగిలిన ఆ దెబ్బతో వామనరావ్, బాలెన్స్ తప్పి వెల్లకిలా పడి గోడకు కరుచుకు పోయాడు. పడుతూనే "సుశీలా! తలుపులు వేశెయ్! కనకమ్మను పిలువ్!" అన్నాడు.

సుశీల గుమ్మం దగ్గరకు పరిగెత్తింది. విస్కీ క్షణం ఆలస్యం చేయలేదు. మళ్ళీ వామనరావ్‌కి అందితే ఇక తాను బయట పడలేడు. విస్కీ విసురుగా వెళ్ళి సుశీల మీద పడ్డాడు జబ్బను పట్టుకొని, బలంగా వెనక్కు లాగి ఒక్క తోపు తోసాడు. సుశీల కెవ్వున కేక వేసి "కనకమ్మా!" అని అరిచింది.

విస్కీ తలుపులు తెరుచుకొని బయటకు వచ్చాడు. రాంకెట్ లా మెట్లుదిగి హాల్లోకొచ్చాడు. హాల్లో గుడ్డిగా లైటు వెలుగుతోంది.

అడుగు ముందుకు వేస్తూండగానే హాల్లో పెద్ద లైటు టక్కున వెలిగింది. స్విచ్ బోర్డు వద్ద కనకమ్మ నిలబడి బిత్తరపోతూ మెట్ల వంక చూస్తోంది.

విస్కీకి ముచ్చెమటలు పట్టేశాయి. "వెధవ లైట్లు లేకపోతే ఏం? ఇవి వెలగక పోతే బావుణ్ణు" అనుకుంటూ ముందుకి పరిగెత్తాడు

అంతే! ఇంట్లోని దీపాలన్నీ మంత్రం వేసినట్టుగా టక్కున ఆరిపోయాయి!

విస్కీ సుడిగాలిలా ముందుకు దూసుకు వెళ్ళాడు. తడుముకుంటూ తలుపులకున్న గొళ్ళెం తీసుకొని, బయటికి వెళ్ళాడు మళ్ళీ తలుపులు వేసి, గొళ్ళెం పెట్టేశాడు.

పరిగెత్తుకుంటూ, ఆయాసంతో రొప్పుతూ రోడ్డు మీదకు వచ్చాడు. జబ్బ మీద గాయం భగ భగ మని మండుతోంది. పద్మ వ్యూహంలో చిక్కుకు పోయిన వాడిలా మొహం పెట్టాడు. వామనరావ్ ఏ క్షణంలో అయినా బయటికి రావచ్చు. అక్కడి నుండి ఎంత తొందరగా పారిపోతే అంత మేలు అనుకున్నాడు.

రాత్రి సమయం 11 గంటలు దాటుతోంది కాబట్టి, బయట అట్టే అలికిడి లేదు. విస్కీ పెద్ద పెద్ద అంగలు వేసుకుంటూ నడవ సాగాడు.

అప్పుడే ప్రక్క నుండి ఒక స్కూటర్ రోడ్డు మీదకు వచ్చింది. దగ్గరే వున్న పాన్ షాపు వద్ద ఆగింది. స్కూటర్ వాలా బండిని గేర్ లోనే వుంచి, క్రిందకు దిగి, షాపు దగ్గరకు వచ్చాడు.

విస్కీకి ఆ స్కూటర్ కనిపించగానే బుర్రలో మెరుపులు మెరిశాయి. పరిగెత్తుకుంటూ వెళ్ళి స్కూటర్ మీద కూర్చున్నాడు. స్టాండు స్ప్రింగ్ తీసి ముందుకు ఉరికించడానికి రెండు సెకనుల కంటే ఎక్కువ పట్టలేదు!

స్కూటర్ వాలా, అరుస్తూ వెంట పడ్డాడు.

15

విస్కీ సరాసరి ఆ దొంగిలించిన స్కూటర్ మీదే తన గదికి చేరుకున్నాడు.

గదిలోకి వెళ్ళిన వెంటనే తన సూట్ కేసు తెరచి, బట్టలు సర్దుకోవడం ప్రారంభించాడు.

వామనరావు గదిలో అంత జరిగిన తరువాత, విస్కీలో మొండి ధైర్యం అణిగిపోయింది. వామనరావ్, పోలీసు కంప్లైంట్ ఇస్తాడనీ, పోలీసులు తనను వెతు

క్కుంటూ రాగలరని కూడా తెలుసు. తను ఈ స్థితిలో కనుక పోలీసులకు పట్టుబడితే తనను పిచ్చికుక్క కన్నా హీనంగా హింసిసారు.

తన గుమాస్తా జీవితానికి స్వస్తి చెప్పాలని, తనకు సంప్రాప్తించిన ఆ విచిత్రమైన శక్తితో అందినంత మేరకు ఇల్లు చక్కబెట్టుకొని, దర్జాగా జీవించాలని ఆ సాయంత్రమే నిర్ణయించుకున్నాడు. కాబట్టి చట్టధిక్కారణకు కూడా తను సిద్ధం కావలసిందే?

సూటుకేసులో కావలసినవన్నీ సర్దుకున్న తరువాత విస్కీ, జబ్బ మీద అయిన గాయాన్ని టించర్‌తో కడిగి బాండేజీ కట్టుకున్నాడు అది కనిపించకుండా వుండాలని పైన కోటు కప్పుకున్నాడు.

సాధ్యమైనంతవరకు వేషం మార్చుకున్నాడు. తరువాత సూట్ కేసు అందుకొని బయటికి నడిచాడు. స్కూటర్‌ని ఇంటి ముందే వదిలి పెట్టాడు. పాంటు జేబులో ఆ సాయంత్రం నగల దుకాణంలో దొంగిలించిన రెండు నోట్ల కట్టలు బరువుగా వున్నాయి.

"అయ్యా! గుడ్డివాణ్ణి. ఒక రూపాయి దానం చేసి ఈ ముసలివాడిని ఆదుకోండి బాబూ!" అంటూ ఒక బిచ్చగాడు రోడ్డు పక్కన నిలబడ్డాడు.

"ఏంటోయ్! గుడ్డివాణ్ణి అంటావ్. ఒక కన్ను కనిపిస్తోందే?" అన్నాడు ఒక దానయ్య.

"అయితే, అర్ధ రూపాయి ఇవ్వండి బాబూ! చాలు" అన్నాడు బిచ్చగాడు.

ఆ రాత్రే చార్మినార్ ప్రాంతంలో వెలసిన ఒక మధ్య తరగతి హోటల్లో ఒక గదిని అద్దెకు తీసుకున్నాడు.

గదిలోకి ప్రవేశించిన వెంటనే లోపల గొళ్ళెం పెట్టి, తొడుక్కున్న బట్టలు కూడా విడవకుండా బెడ్ మీద వాలి పోయాడు విస్కీ.

16

ఉదయం 9 గంటల సమయం.

రేడియోగ్రామ్ లో నుండి పాశ్చాత్య సంగీతం సుమధురంగా విన్పిస్తోంది.

డిటెక్టివ్ జోక్స్ బాండ్ సోఫాలో కూర్చొని పనామా సిగరెట్ ని, తన దగ్గరున్న ఆరు అంగుళాల పొడవు గల సిగరెట్ హోల్డర్ లో ఇరికించి అంటించు కున్నాడు. గుండెల నిండా పొగపీల్చి బయటికి వదిలాడు.

టీపాయ్ మీద కాఫీ ట్రే పొగలు కక్కుతోంది. బాండ్ ముందుకు వంగి కప్పులో కాఫీ కలుపుకొని నెమ్మ దిగా చప్పరించసాగాడు.

అప్పుడే బయట కాలింగ్ బెల్ మ్రోగింది.

బాండ్ కాఫీ త్రాగి, కాళీ కప్పుని ట్రేలో వుంచి, లేచి నిలబడ్డాడు. రిస్టు వంక చూసుకున్నాడు. తొమ్మిది గంటల తొమ్మిది నిముషాలైంది. చక చక అడుగు లేసు కుంటూ గుమ్మం దగ్గరకు వెళ్ళాడు. తలుపులు తెరిచాడు.

బయట నిలబడి వున్న వారిని చూడగానే జోక్స్ బాండ్ మొహం వికసించింది.

"హల్లో మిస్టర్ బాండ్! గుడ్ మార్నింగ్!" అన్నాడు వామనరావ్ నవ్వుతూ.

" వెరీ గుడ్ మార్నింగ్! రండి!" అంటూ జోక్స్

బాండ్ వారిని లోనికి ఆహ్వానించాడు.

వామనరావ్ లోనికి అడుగు పెడుతూనే, తనతో పాటే వున్న యువతిని చూపిస్తూ. "మా అమ్మాయి సుశీల, గుర్తుందను కుంటా!" అన్నాడు.

డిటెక్టివ్ జోక్స్‌బాండ్ మందహాసం చేశాడు

"నమస్కార మండీ!" అంది సుశీల చేతులు జోడించి.

బాండ్ ప్రతి నమస్కారం చేసి, ఇద్దర్నీ సోఫాలో కూర్చోమన్నాడు. తను కూడా వారికి ఎదురుగా వున్న మరో సోఫాలో కూర్చున్నాడు.

డిటెక్టివ్ జోక్స్‌బాండ్ ది ముప్ఫయి పళ్ళకు మించని వయస్సు. స్ఫురద్రూపి. ఆజాను బాహువు. సూటు బూటులో హిందీ హీరోలా కనిపిస్తాడు. పెదవులపై ఎప్పుడూ చిరునవ్వు తొణికిసలాడు తుంటుంది.

వామనరావ్ కి డిటెక్టివ్ బాండ్ తో ఇది వరకే పరిచయం వుంది. ఆ పరిచయాన్ని పురస్కరించుకొని, క్రితంరాత్రి తమ ఇంట్లో జరిగిన విచిత్రాన్ని చెప్పడానికి, కూతుర్ని వెంట బెట్టుకొని వచ్చాడు.

వామనరావ్ తనకు తెలిసినంత వరకు అన్నీ బాండ్ కి వివరించాడు.

"మిస్టర్ బాండ్! అదీ కథ. ఐ హేవ్ డన్ ఎ మిస్టేక్. తలుపులు గొళ్ళెం పెట్టక పోవడంతో ఆ మాయలఫకీరు పారిపోయాడు," అని ముగించాడు.

బాండ్ చెవు లప్పగించి ఆశ్చర్యంతో విన్నాడు "విచిత్రంగా వుంది" అన్నాడు.

"ఆఁ! విచిత్రమే! మరో విషయం చెప్పడం మరిచాను. వాడు పారిపోతూంటే సుశీల మా ఇంట్లో పని

మనిషైన కనకమ్మ కోసం కేక వేసింది అన్నానుగా. ఆమె, అమ్మాయి కేక విని లేచివచ్చింది. హాల్లో మైన్ లైటు స్విచ్ ఆన్ చేసింది. లైట్లు వెలిగాయి. అయితే అతను ఆమె కెదురుగా నిలబడి ఏదో గొణిగాడట. అంతే టక్కున లైటు ఆరిపోయింది. అతను బయటికి పారిపోయిన మరు క్షణం మళ్ళీ అదే లైటు తనంతట తానే వెలిగింది కరెంటు పోయిందేమో అని అనుకోడానికి కూడా వీలు లేదు. ఎందుకంటే సుశీల గదిలో లైటు మాత్రం అలా వెలుగుతూనే వుంది. రెండు గదుల్లోని వైర్లు ఒకే మెయిన్ కే కనెక్షన్. అలా జరగడం ఎలా సాధ్యమో నా కంతు పట్టడం లేదు." అన్నాడు వామనరావ్ నిట్టూరుస్తూ.

"అయితే, అతనే ననుకుంటా విస్కీ..." అన్నాడు బాండ్ క్షణం ఆలోచించి.

"ఏమిటన్నారు? విస్కీయా... విస్కీ ఏమిటి?" ప్రశ్నించాడు వామనరావ్ ఆత్రుతగా.

డిటెక్టివ్ జోక్సబాండ్ లేచి వెళ్ళి, బల్ల మీదున్న దిన పత్రికను అందుకున్నాడు. ఆ ఉదయమే విస్కీని గురించిన వార్తలు ప్రముఖంగా ప్రచురించబడ్డాయి. ఇన్స్పెక్టర్ భక్తవత్సలం ఎదుటనే విస్కీ మాయమై పోవడం గురించి కూడా వివరంగా వ్రాసి వున్నారు.

" దీన్ని చదవండి. అర్థం అవుతుంది" అని అంటూ పేపర్ని వామనరావ్ కి అందించాడు.

పది నిమిషాల్లో పేపరు మొత్తం తిరగేసి, ఆశ్చర్యపోతూ సుశీల, బాండ్ మొహాల్లోకి మార్చి మార్చి చూశాడు.

"దసీజ్ ఎన్ ఎయిత్ వండర్. మనిషి చెపుతున్నది జరిగిపోవడం ఏమిటి? ఫోటో పట్టినా ఫిల్మ మీద రాక

పోవడం, బరువు లేకపోవడం, మూసిన పెట్టెలో నుండి కనిపించకుండా మాయం కావడం అంతా అబ్సర్డ్... నో... నేను నమ్మను" అన్నాడు వామనరావ్.

" మీరే కాదు.. నిజం చెప్పాలంటే ఎవ్వరూ నమ్మలేరు. అయినా జరిగింది అది. ఇన్స్పెక్టర్ భక్తవత్సలం లాంటి పోలీసు అధికారులు వఠిగానే పొరపడరు కదా? అంతెందుకు... రాత్రి మీ ఇంట్లో జరిగింది మాత్రం అందరూ నమ్మగలిగేదేనా?" ప్రశ్నించాడు జోక్స్ బాండ్ సిగరెట్ పీల్చుతూ.

సుశీల పేపరు చదువుతూ మౌనంగా వుండి పోయింది వామనరావ్ నిముషం పాటు ఆలోచిస్తూ వుండి పోయాడు.

"ఏమైనా విస్కీమనిషే గొప్ప మాయల ఫకీరేమో అని నా అనుమానం. అందర్నీ వదిలి పెట్టి మా ఇంటికే ఎందుకు వచ్చాడో, అతని రాకలో దాగిన రహస్యం ఏమిటో నాకు అంతుపట్టడం లేదు. విస్కీ ఎవరో, అతని పూర్తి వివరాలేమిటో మీరు నా తరుపున పరిశోధించవలసిందిగా కోరుతున్నాను" అన్నాడు వామనరావ్.

డిటెక్టివ్ జోక్స్ బాండ్ 'అలాగే' నంటూ తల పంకించాడు.

17

ఉదయం 10 గంటలైంది.

'వర్మ ఎంటర్ ప్రైజెస్' ఆఫీసులో ముందు గదిలో కూర్చొని టైపిస్ట్ లీల టేబుల్ మీదున్న కాగితాలను సర్దుకొంటోంది.

ఆఫీస్ బాయ్ యాకూబ్ చేతిలోని డస్టర్ తో

సోఫాలు, అవీ దులిపి పెడుతున్నాడు.

లీల తన చేతికున్న రిస్టు వాచీ వంక చూసుకొంది. పది గంటల అయిదు నిముషాలు. ఇక ఏ క్షణంలో అయినా తన బాస్ రఘువర్మను తీసుకొని ముకుందం రావచ్చు ఆ లోగానే తాను చేయవలసింది చేసెయ్యాలి.

లీల కుర్చీలో అసహనంగా కదుల్తూ, యాకూబ్ వంక విసుగ్గా చూసింది. యాకూబ్ మాత్రం మెల్లగా తన పనిని తాను చేసుకుపోతూనే వున్నాడు.

ముందు గదిలో వున్న సోఫాలను, టీపాయ్‌ని, ఫ్లవర్ వేజ్‌ని దులిపి యాకూబ్ బాస్ గది లోకి ప్రవేశించాడు. మెత్తటి కుషన్ తో అధునాతనంగా వున్న టేబుల్, దాని వెనుక వున్న రివాల్వింగ్ ఛెయిర్ వంక యాకూబ్ కసిగా చూశాడు.

దగ్గరకు వెళ్ళి అన్నింటినీ జాగ్రత్తగా తుడిచాడు. రివాల్వింగ్ చెయిర్ తుడుస్తోంటే బాస్ రూపం అతని కళ్ళ ముందు కదు లాడింది.

"ఎవరైనాసరే, పెట్టిపుట్టాల్సిందే. లేకపోతే అల్లా అందరికీ ఇలాంటి భోగ భాగ్యాలు ప్రసాదిస్తాడా" అను కుంటూ యాకూబ్ లేచి నిలబడి, అటు 'ఇటూ' చూసి, నెమ్మదిగా కుర్చీలో కూర్చున్నాడు. సంతోష పడిపోతూ కాళ్ళతో కుర్చీని ప్రక్కకు కదిల్చాడు. కుర్చీ గిర్రున వెనక్కి తిరిగి ది.

ముందు గదిలో లీల మరోసారి రిస్టువాచీ చూసు కొంది. లోపలకు వెళ్ళిన యాకూబ్ ఇంకా రాడేం అను కుంటూ లీల అసహనం, ఆదుర్దా నిండిన కంఠంతో "యాకూబ్! ఇలారా!" అని పిలిచింది.

ఆఫీసు గదిలో వున్న యాకూబ్, లీల కంఠం విని

ఉలిక్కి పడ్డాడు. 'బాస్ వచ్చేశారేమో' అనుకుంటూ దిగ్గున కుర్చీలో నుండి లేచి బయటకు వచ్చాడు.

లీల తలవంచుకొని కణతలు నొక్కుకుంటూ వుంది గదిలో ఆమె తప్పితే మరెవ్వరూ లేరు. 'హామ్మయ్య' అను కుంటూ ఆమె దగ్గరకు వచ్చాడు.

"ఏమిటమ్మగారూ!" అన్నాడు.

లీల తలపైకెత్తి యాకూబ్ మొహంలోకి చూసింది. కణతలు నొక్కుకుంటూ 'అబ్బ! ఒకటే తల నొప్పిగా వుందిరా!" అంది.

"కాఫీ తీసుకు రమ్మంటారా?" యాకూబ్ అడిగాడు.

"ఆఁ! కాఫీతో పాటే రెండు పాల్జిన్ బిళ్ళలు కూడా పట్రా. పాడు తలనొప్పి పొద్దున్నే పట్టుకొంది" అంది లీల.

యాకూబ్ తలాడించి, ఆ ప్రక్కనే వున్న చిన్న సైజు కేబిన్‌లో నుండి ఫ్లాస్కు తీసుకొని లీల అందించిన రూపాయి తీసి జేబులో వేసుకున్నాడు.

"యాకూబ్! టాబ్లెట్ పేరు మరిచి పోవద్దు. పాల్జిన్! రోడ్డు చివరన వుండే మందుల దుకాణంలో దొరుకుతుంది" అంది లీల.

యాకూబ్ తలాడించి, బయటకు వెళ్ళి పోయాడు.

యాకూబ్ గదిలో నుండి బయటకు వెళ్ళగానే లీల దిగ్గున లేచి నిలబడింది. హాండ్ బ్యాగ్ తెరిచి సిగరెట్ ప్యాకెట్ అంత సైజులో వున్న చిన్న పరికరాన్ని తీసి తన టేబుల్ సొరుగులో దాచి పెట్టింది. బ్యాగ్‌లో నుండి పచ్చరంగులో వున్న ఒక పెన్సిలు కూడా అందుకొని, బల్ల మీదున్న ఫైళ్ళను అందు

కొని ఆఫీసు గదిలోకి అడుగు పెట్టింది.

లీల గుండెలు తీవ్రంగా కొట్టుకో సాగాయి. పెన్సిలును చూస్తూంటే ఆమెకు తెలియకుండానే చేతులు వణక సాగాయి.

లీల బాస్ టేబుల్ దగ్గరకు వచ్చింది.

అందమైన పెద్ద టేబుల్. ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కి కావలసిన హంగామాతో, సరంజామాలతో టేబుల్ నిండి వుంది.

ఎర్ర, పచ్చ రంగుల్లో వున్న టెలిఫోన్లు ఇంటర్‌కం మీటర్. లెటర్ ట్రే. పెన్ స్టాండ్. లో ఆరు రంగుల్లో వున్న గోల్డ్ ప్లేటెడ్ పెన్నులు. పెన్ స్టాండ్ ప్రక్కనే మరో సిల్వర్ గ్లాస్ లో పది రకాల పెన్సిళ్ళు వున్నాయి. పెన్సిళ్ళన్నీ రంగు రంగుల్లో వున్నాయి.

తన బాస్ వర్మకు అదో అలవాటు. తను వాడే ప్రతి ఫైలుకీ ఒక్కొక్క రంగు పెన్సిలు వాడుతూంటాడు. ఎక్కువగా ఆయన వాడేది రెడ్, బ్లూ కలర్ పెన్సిళ్ళు మాత్రమే. మిగిలినవి ఎప్పుడో కాని ఉపయోగ పడవు.

లీల ఆలోచనల నుండి తేరుకొని తన చేతిలో వున్న పచ్చరంగు పెన్సిలును సిల్వర్ గ్లాస్‌లో వున్న పెన్సిళ్ళతో కలిపి, అందులో వున్న పచ్చరంగు పెన్సిలుని అందుకొని, ఫైళ్ళు మీదకు పెట్టుకొని, గబగబా బయటికి వచ్చేసింది.

తను తెచ్చిన పెన్సిలును బ్యాగ్ లో పడేసుకొని కుర్చీలో కూలబడింది.

'సగం పని అయింది. ఇంకా సగం పని బాకీ. యాకూబ్ తిరిగి వచ్చే లోపల ముగించెయ్యాలి' అనుకుంది. తెలివిగా తలనొప్పి నాటకమాడి, అతన్ని బయ

టికి పంపించింది. అతను కాఫీ తీసుకొని, తను తెమ్మన్న టాబ్లెట్స్‌ను కొనుక్కు రావడానికి చాలా టైము పడుతుందని తనకు తెలుసు.

లీల నెమ్మదిగా సొరుగు లాగి లోనపెట్టిన ఓ పరికరాన్ని అందుకొంది. మీదవున్న ప్లాస్టిక్ కవర్ని తొలగించింది.

అది ఒక పవర్ ఫుల్ టేప్ రికార్డర్. అంత చిన్న సైజులో వున్నా అది అత్యంత పటిష్టమైనది దానికి తగ్గట్టుగా బాస్ గదిలో పెన్సిళ్ళ మధ్య పెట్టిన పచ్చరంగు పెన్సిల్‌లో కూడా ఒక సున్నితమైన మైక్రోఫోను అమర్చబడి వుంది. తను ఈ టేప్ రికార్డర్‌కి వున్న స్విచ్ నొక్కితే చాలు. లోపల బాస్ గదిలో అయే ఎటువంటి సన్నని శబ్దమైన సరే రికార్డు అయి పోతుంది.

లీల ఆ పరికరాన్ని జాగ్రత్తగా అరచేతిలో పెట్టుకొని తన టేబుల్ క్రిందకు తెచ్చి, రికార్డర్‌కి వున్న 'స్టిక్-టేప్' తో అంటించింది. అంతే! ఇక తన పని అయిపోయినట్టే!

తన బాస్ కు తానెన్నడూ ఇలా ద్రోహం తలపెట్టా లనుకోలేదు. కాని విధి వైపరీత్యం. పరుల చేతుల్లో పడి, తన మాన ప్రాణ సంరక్షణకై ఈ నీచకార్యానికి తల దించ వలసి వచ్చింది.

"ఏమిటీ! ఒక్క రూపాయ కోసం అతన్ని చంపేశావా? ఎందుకు?" జడ్జి ఆశ్చర్యంగా అడిగాడు.

"చిన్న చిన్న నీటి బొట్లు కలిసి వాగవుతుంది, యువరానర్! ఇక్కడో రూపాయ్. అక్కడో రూపాయ్, మహా అంటూ ఒక వంద మందిని చంపితే చాలు. ఎంచక్కా వంద రూపాయలు జమ చేసుకోవచ్చు!" అన్నాడా హంతకుడు నిబ్బరంగా.

ఆలోచిస్తున్న లీల తన బల్ల మీద టెలిఫోన్ మోగేటప్పటికి ఉలిక్కి పడింది. రిసీవర్ అందుకొని, "హలో! 'వర్మ ఎంటర్ ప్రైజెస్' హియర్!" అంది.

"మిస్ లీలా?"

ఫోనులో బాస్ వర్మ కంఠం వినేసరికి లీలలో నిద్ర మత్తు తొలిగి పోయింది. "యస్ సార్!" అంది.

"డ్రైవర్ ముకుందం అక్కడకు వచ్చాడా?"

"లేదు సార్!"

"లేదూ! అరే! అయితే వాడేమైనట్టు. కారు తీసుకొని రోజూ ఇంటికి వచ్చే వాడు. ఈ రోజు ఎందుకు రానట్టు?"

"నాకు తెలీదు సార్!"

"ఆల్ రైట్! నేను టాక్సీలో బయలుదేరి వస్తాను. ఆఫీసు బోయ్ యాకూబ్‌కి, ముకుందం ఇల్లు ఎక్కడో ఒకవేళ తెలిసి వుంటే, వెంటనే వెళ్ళి రమ్మని చెప్పు!"

"యస్ సార్!" అంది లీల.

వర్మ అటు ప్రక్క ఫోను పెట్టేయగానే లీల కూడా రిసీవర్ని క్రెడిల్ చేసేసింది.

మరో పది నిముషాలకల్లా వర్మ ఆఫీసులోకి అడుగు పెట్టాడు.

వచ్చిందే తడవుగా లీల వంక తేరిపార చూశాడు. "యాకూబ్‌ని డ్రైవర్ ఇంటికి పంపించావా?" ప్రశ్నించాడు.

"లేదు సార్! నాకు తల నొప్పిగా వుంటే కాఫీ తీసుకరమ్మని చెప్పి బయటికి పంపించాను. ఇంకా రాలేదు" అంది లీల.

"సరే! వాడు వస్తే లోనికి పంపించు" అని అంటూ వర్మ తన గదిలోకి వెళ్ళి పోయాడు.

సార్-సార్ మీ ఇన్స్పెక్టర్ గారి ముందు
ఊరికి వెలుపలి మర్రి చెట్టు క్రింద పేకాడి
అదే మర్రి చెట్టు
క్రింద వీడు డబ్బులు పెట్టి పేకాడుతున్నాడు!
లాకప్ లో వెయ్యనా! సార్!!



అతను తిడితే నువ్వు
తిట్టాలి! కానీ
ఎందుకు కొట్టావు?
అచ్చే - వాడు చెవిటి
వాడండి - తిడితే విని-
పించదు!

మరి కొంత సేపటికి యాకుబ్ కాఫీ ఫ్లాస్కుతో వచ్చాడు. లీల వాటిని అందుకొని బాస్ వచ్చిన సం చెప్పి అతన్ని లోనికి పంపించింది.

యాకుబ్ అటు వెళ్ళగానే లీల టేబుల్ క్రిందకు చేయి దూర్చి, టేప్ రికార్డర్‌కు వున్న ఒక స్విచ్‌ను నొక్కింది. అంతే! ఇక లోపల గదిలో ఏం మాట్లాడినా అది అతి చక్కగా రికార్డు అయి పోతుంది.

లీల ఆత్రుతతో మరో స్విచ్ కూడా నొక్కింది. వెంటనే స్పీకర్ ఆన్ చేసి నట్టుగా గదిలో బాస్ చెబుతున్నవన్నీ లీలకు కూడా అతి తక్కువ శబ్దంలో, స్పష్టంగా విన్పించ సాగింది.

బాస్, యాకుబ్‌ని డ్రైవర్ ముకుందం గురించి అడుగుతున్నాడు.

లీల చెవులు రిక్కించి పెట్టి జాగ్రత్తగా వినసాగింది.

—[సశేషం]

ఎండిపోయిన నది ఒడ్డున నిలబడి ఒక అమాయక రావ్ ఆత్రుతగా దేనికోసమో వెతుకుతున్నాడు.

దారినే పోతున్న రామయ్య అది చూసి "ఏం బాబూ! దేని కోసం వెతుకు తున్నావ్?" అని ప్రశ్నించాడు.

"నా పర్సు ఇక్కడ పడిపోయిందండీ"

"ఎప్పుడూ?

"నెల రోజుల క్రితం!"

"అయితే ఇప్పుడు వెతుకుతున్నా వెందుకు?" అడిగాడు రామయ్య ఆశ్చర్యపోతూ.

"అప్పుడు నది నిండుగా నీళ్ళుందండి, లోతు కదా? అందుకని ఆగాను" జవాబిచ్చాడు అమాయక రావ్!